4-6Pg1exHMNWJQE.qxd:4-6Pg1exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

4-6-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 123 పేజీలు: 16 వెల: 6.50

జి-7 సమావేశాలకు ఆహ్వానం లేదా?

24 గంటల్లో 1430 మంది ఉక్రెయిన్ సైనికులు హతం 5లో



## ఐపిఎల్ విజేత ఆర్సీబీ

ఫలించిన 18 యేళ్ల నిరీక్షణ 2లో

కప్పును ముద్దాడిన రాయల్ ఛాలెంజర్స్

6 పరుగుల తేడాతో పంజాబ్‌కింగ్స్ ఓటమి

# మరో 4 పోర్టులు, 4 హార్బర్లు

తొలిదశలో అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం

పిపిపి విధానంలో రహదార్ల విస్తరణ

జాతీయ రహదారులతో అన్ని రాష్ట్ర రహదారుల అనుసంధానం

పోర్టుల నిర్వహణపై సమీక్షలో సిఎం చంద్రబాబు



మంగళవారం పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూన్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మచిలీపట్నం, రామయపట్నం, మూలపేట పోర్టుల మొదటి దశ పనులు, అలాగే కాకినాడ గేట్ వే పోర్టు పనులు వచ్చే ఏడాది డిసెంబర్ కల్లా పూర్తి చేయాలని. సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జువ్వల దిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల మొదటి దశ పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు నిర్దేశించారు.. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు మన రాష్ట్ర సంపదని అన్నారు. వాటి నిర్మాణం త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పోర్టుల ఆపరేషన్ మెయింటెనెన్స్‌పైనా అధికారులతో చర్చించారు. మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా...ఆ ప్రాంతానికి మరింత ఆదాయం సమకూర్చేలా ఫిషింగ్ హార్బర్లను మైనర్ పోర్టులుగా అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**గిరిజన ప్రాంతాల్లో హెలీ పోర్టులు**

రాష్ట్రంలో కొత్తగా నిర్మించ తలపెట్టిన కుప్పం, దగదర్తి, అమరావతి, శ్రీకాకుళం(పలాస) ఎయిర్ పోర్టుల నిర్మాణం ముందుగా చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. >>2

## తుని కేసుపై అప్పీలుకు వెళ్లం: ప్రభుత్వం

**విజయవాడ,జూన్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** తుని కేసుకు సంబంధించి ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తుని కేసు తిరగదోడే ఉద్దేశం లేదని ప్రభుత్వం తేల్చిచెప్పింది. తుని కేసు కొట్టేస్తూ రైల్వేకోర్టు ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే యోచనలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఏ స్థాయిలో ఆమోదంతో ఫైల్ నడిచిందనే విషయంపై సర్కార్ ఆరా తీసింది. కేసుపై ఆర్‌పిజి సీనియర్ డివిజినల్ సెక్యూరిటీ కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్టు గుర్తించింది. ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని ప్రభుత్వం నుంచి అధికారులకు హెచ్చరికలు జారీ అయ్యాయి. జీవోను రద్దు చేస్తూ ఉత్తర్వులను ప్రభుత్వ వెల్లడించనున్నది.

## ఇంజినీరింగ్ విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్య

**రాజమహేంద్రవరం, సిటీ జూన్ 3(ప్రభాతవార్త):** రాజానగరం సమీపంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న పరుచూరి ప్రగతి (19) వసతిగృహం గదిలో ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన జరిగింది. ఈమె నెల్లూరు జిల్లా నర్సాపురం మండలం గుడ్లూరుకు చెందిన విద్యార్థినిగా పోలీసులు తెలిపారు. సంఘటనా సమయంలో వసతిగృహంలో ప్రగతి ఒక్కత్తే ఉందని రూమ్మేట్స్ బి.టెక్ రెండో సంవత్సరానికి చెందిన వారు కావడంతో వారింకా వసతిగృహానికి రాలేదు. సోమవారం నుంచి రెండొవ సెమిస్టర్ తరగతులు ప్రారంభంకావడంతో ప్రగతి స్వగ్రామం నుంచి ఆదివారమే వసతిగృహానికి చేరుకుంది. మొదటి సెమిస్టర్‌లో నాలుగు పరీక్షలు ఫెయిల్ అయ్యానని, దాంతో మానసికంగా ఆందోళనగా ఉందని, అంతేగాక ఒంటరితనం ఫీలవుతున్నానని తల్లిదండ్రులను జాగ్రత్తగా ఉండమని రాసిన ఆత్మహత్య లేఖ సంఘ >>2

## మెగా డిఎస్సీని ఆపలేం.. రాత పరీక్షలు నిలిపి వేయలేమన్న హైకోర్టు

'స్టే' కోరుతూ వేసిన అనుబంధ పిటిషన్లు కొట్టివేత

**విజయవాడ,జూన్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మెగా డిఎస్సీ-2025 నోటిఫికేషన్ ఆధారంగా ఈ నెల 6నుంచి నిర్వహించనున్న రాత పరీక్షలను నిలిపివేయడానికి (స్టే) హైకోర్టు నిరాకరించింది. పరీక్షలపై స్టేవిధించాలని కోరుతూ దాఖలైన అనుబంధ పిటీషన్లను కొట్టేసింది. డిఎస్సీ పరీక్షల నిర్వహణను నిలిపి వేయడానికి సహేతుకమైన కారణాలు కనిపించడం లేదని పేర్కొంది. విస్తృత ప్రజాప్రయోజనాలు, డీడీకెస్సీ పరీక్షలను నిర్వహించే ప్రక్రియ తుది దశలకు చేరుకున్న నేపథ్యంలో స్టేఇవ్వలేమంది. హాల్‌టిక్కెట్లు జారీ చేయడం, పరీక్ష నిర్వహణకు అన్నిఏర్పాట్లు పూర్తి చేశారని గుర్తుచేసింది. ఉద్యోగాల భర్తీ విషయంలో విధానపరమైన నిర్ణయం తీసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంటుందని స్పష్టం చేసింది. అత్యవసరంగా (హౌస్ >>2

## మంగినపూడి బీచ్‌లో రేపటి నుంచి

# మసులా ఉత్సవాలు

జాతీయ స్థాయిలో అద్భుతంగా నిర్వహిస్తాం: మంత్రి కొల్లు రవీంద్ర



మంగళవారం మీడియాతో మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్రలో నిలిచిపోయే విధంగా మంగినపూడి బీచ్‌లో మసులా ఉత్సవాలను ఈనెల 5 నుండి 8వ తేదీ వరకు జాతీయ స్థాయిలోఅత్యద్భుతంగా నిర్వహిస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ఆయన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావుతో కలిసి నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో మసుల ఉత్సవాల ఏర్పాట్లపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం ఈనెల 5, 6, 7, 8 తేదీలలో 4 రోజులపాటు మంగినపూడి బీచ్‌లో 'మసుల ఫెస్ట్ 2025' నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశంలోనే అతిపెద్ద ఉత్సవంగా పర్యాటక పురోభివృద్ధి దిశగా అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

ఈ ఉత్సవాల్లో భాగంగా జల క్రీడలు, సాహస క్రీడలు, వినోద కార్యక్రమాలు, బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ వంటి జాతీయ క్రీడలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోటీలలో 24 రాష్ట్రాల నుండి స్త్రీ, పురుష క్రీడాకారుల బృందాలు పాల్గొంటున్నాయన్నారు. కయాకింగ్ జల క్రీడలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలిసారిగా మంగినపూడి బీచ్‌లో నిర్వహిస్తున్నామన్నారు. జాతీయస్థాయి పోటీలలో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాల నుండి ఉత్తమ క్రీడాకారులు 2000 మంది వస్తున్నారన్నారు.ఈనెల 5వ తేదీన ఉదయం 9 గంటలకు మసులా వుత్సవాలు ప్రారంభిస్తామని, అందులో భాగంగా 60 అడుగుల అమరావతి అసెంబ్లీ టవర్‌ను పోలిఉన్న ముఖద్వార నిర్మాణాన్ని తొలుత ప్రారంభిస్తామన్నారు. తదుపరి 100 అడుగుల జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేస్తామన్నారు. అదే రోజు సాయంత్రం వివిధ రకాల ప్రదర్శనశాలలు ప్రారంభిస్తామన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్రస్థాయిలో పలువురు ప్రముఖులు రాబోతున్నారన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని, ఇతర ప్రముఖులను, వివిధ రాష్ట్రాల ప్రముఖులను ఉత్సవాలకు ఆహ్వానించామన్నారు. ఇందు కోసం 2కె రన్ నిర్వహించామన్నారు. ఈ పరుగులో భైరవం చిత్ర యూనిట్ నారా రోహిత్, మంచు మనోజ్ , బెల్లం కొండ సాయి శ్రీనివాస్, దర్శకులు పాల్గొంటున్నారన్నారు. వినోద కార్యక్రమాలు ఈనెల 6 వ తేదీ సాయంత్రం నుండి మొదలవుతాయన్నారు. ప్రముఖ సంగీత కళాకారులు, సినిమా కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

తెలుగు సంస్కృతి ప్రతిబింబించే విధంగా కలంకారి వస్త్రాలు, ఏటికొప్పాక వస్తువులతో పాటు 100 ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల ఆహారపు అలవాట్లకు తగ్గట్టుగా పలు రకాల వంటకాలను ప్రదర్శనశాలల్లో ఏర్పాటు చేస్తామన్నారు. ఉత్సవాల్లో 25 వీడియో కెమెరాలు, వినియోగించి అత్యద్భుతంగా ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సముద్రస్నానంచేసేపర్యాటకులకు ఎలాంటి >>2



## అమరావతిలో భారీగా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్లు

రూ. 3673 కోట్లతో నిర్మాణం: మంత్రి నారాయణ

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో రూ.3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి ఎల్1 టెండర్లను ఖరారు చేస్తూ సిఆర్డిఏ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రూ.882 కోట్లతో నిర్మించే జిఏడి టవర్ నిర్మాణాన్ని ఎన్‌సిసి, రూ.1,487 కోట్లతో నిర్మించే హెచ్‌ఓడి టవర్1 2 నిర్మాణాన్ని షాపూర్జీ అండ్ పల్లంజీ మరియు రూ.1,304 కోట్లతో నిర్మించే హెచ్‌ఓడి టవర్3 4 నిర్మాణాన్ని ఎల్ అండ్ టి కంపెనీలు దక్కించుకున్నాయని, త్వరలో నిర్మాణ పనులను కూడా ఆయా కంపెనీలు ప్రారంభిస్తాయని "ఎక్స్' వేదికగా నారాయణ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 48వ సిఆర్డిఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని, ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించిన పలు టెండర్లను ఆమోదించడం జరిగిందన్నారు. ప్రజలు పలు చోట్లకు తిరుగకుండా ప్రజా పరిపాలన సులువుగా ఉండేందుకై పరిపాలన అంతా ఒకేచోట జరిగే విధంగా ఈ ఐదు టవర్ల నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. 2014-19 మధ్య కాలంలో రూపొందించిన డిజైన్ల ప్రకారమే ఈ టవర్ల నిర్మాణాల పనులు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. రెండో దశలో 40 వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్‌కు చర్యలు. హైదరాబాదులో నిర్మించిన శంషాబాద్ ఎయిర్ పోర్టు తరహాలో అమరావతిలో ఐదు వేల ఎకరాల్లో అంతర్జాతీయ ఎయిపోర్టును, 2,500 ఎకరాల్లో స్మార్టు ఇండస్ట్రీస్‌ను మరియు మరో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడా సిటీని నిర్మించేందుకు దాదాపు 10 వేల ఎకరాల భూమి కావాల్సి ఉందని మంత్రితెలిపారు. ఇందుకు కావాల సిన భూమిని రైతుల నుండి భూసేకరణ చేయాలా లేదా ల్యాండ్ పూలింగ్ ద్వారా సేవకరించాలా అనే నిర్ణయాన్ని ఇప్పటి వరకూ తీసుకోవడం జరగలేదన్నారు. ఇందుకై గ్రామసభలు నిర్వహిస్తూ రైతుల అభిప్రాయాన్ని సేవకరించడం జరుగుచున్నదన్నారు. ఈ గ్రామసభలో రైతులు ల్యాండ్ పూలింగ్‌కే మొగ్గుచూపుతున్నారని, ఇప్ప >>2

## సోదాలు సరే.. చర్యలేవి?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కొండనాలుకకు మందేస్తే ఉన్ననాలుక ఊడిందనే చందంగా హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో తొలిసారిగా పదినెలల క్రిందట ప్రభుత్వ విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వరుసగా చేసిన సోదాల వివరాలు ఏమయ్యాయనేది ఇప్పుడు టిటిడి వర్గాల్లో సంచలన చర్చనీయాంశంగా మారింది.



మొన్నటికిమొన్న మళ్లీ టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఏకంగా గత ఐదేళ్లలో తులాభారంలో కోట్లాది రూపాయలు స్కామ్ జరిగిందని, ఆ నిధులు పక్కదారి పట్టాయని విజిలెన్స్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేయడం తెలిసిందే. గత విచారణలో ఎంత వరకు అక్రమాలు జరిగాయి? ఏమిటనేది పూర్తిస్థాయిలో బయటకు రాలేదు. పైగా మళ్లీ ఇప్పుడు తులాభారం అక్రమాలు ఏమిటనేది ఉద్యోగవర్గాల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. తిరుమల వేంకటేశ్వరస్వామికి భక్తులు కానుకలుగా సమర్పించే కోట్లరూపాయలు నిధులు వడ్డీకాసులవాని ఖజానాకు చేరుతాయి. ఈ ఖజానా నుండి గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో నిధులు దుబారా చేశారని, లెక్కకు మించి ఇంజనీరింగ్ పనులకు నిధులు కేటాయించారనే ఆరోపణలపై రాష్ట్ర విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ గతంలో అధికారులు సోదాలు చేశారు. టిటిడిలో నిధుల దుబారాపై, ఇంజనీరింగ్ పనులకు కేటాయించిన పెద్దమొత్తంలో అక్రమాలు జరిగాయని, శ్రీవాణి దర్శనాలతోబాటు ఆర్జితసేవల టిక్కెట్లు వ్యాపారంపై అందిన ఫిర్యాదులతో విజయవాడ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఎస్పీ, ఇద్దరు డిఎస్పీలు,ఐదారుగురు సిఐలు గతంలోనే తిరుమల జెఇఒ కార్యాలయం, తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని ఇంజనీరింగ్ విభాగం కార్యాలయాల్లో వరుస తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో గత ఐదేళ్లలో టిటిడి ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా (2019-2023జులై వరకు) వ్యవహరించిన వైవి సుబ్బారెడ్డి నేతృత్వంలో కేటాయించిన నిధులు ఏమేరకు ఖర్చుచేశారు, ఇంకా జరగాల్సిన పనులు ఏవి?2023 ఆగస్టులో నూతనంగా ఏర్పాటైన టిటిడి బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో కేటాయించిన నిదులు, ఏఏ పనులకు ఎంతమేరకు నిధులు తరలించారు అనేకోణంలో ఈ తనిఖీలు జరిగాయనేది సమాచారం. 2023-24లో తక్కువకాలంలోనే ఇంజనీరింగ్ పనులకు సంబంధించి 1,500 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగినట్లు రికార్డుల ద్వారా గుర్తించారు. అయితే సాధారణంగా ప్రతి ఏటా ఇంజనీరింగ్ పనులకు కేటాయించే బడ్జెట్ నిదులు ఎంత?ఆ ఐదారు నెలల్లో కేటాయింపులు ఎన్ని >>2

## తెనాలిలో 'గంజాయ్ల సుడిగాలి!

జగన్ పర్యటనలో నిరసనల హోరు..

పరామర్శను అడ్డుకున్న దళిత సంఘాలు..

ఐతానగర్ ఉదంతంపై తీవ్రవిమర్శలు..



**ప్రభాతవార్త,ప్రతినిధి-విజయవాడ బ్యూరో:** ఆంధ్రా పారిస్,కళల కాణాచి 'తెనాల్లి.. ప్రస్తుతం రాజకీయ నిప్పుల కుంపటిగా మారింది. అధికార,ప్రతిపక్ష పార్టీల రాజకీయ కేళికి, బలా,బలాల వ్యవహాళికి వేదికైంది. వైసీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మంగళవారం తెనాలి పర్యటనకు రావడంతో తీవ్ర ఉద్రిక్త,ఉద్విగ్న పరిస్థితులకు లోనైంది. వై.ఎస్.జగన్ పరామర్శ పర్యటనకు,ప్రత్యామ్నాయంగా దళిత సంఘాల ధర్నాలు, రాస్తారోకోలు, మానవహారాలు, నిరసనలు పట్టణ వాతావరణాన్ని ఒక్కసారిగా వేడెక్కించాయి. విపక్ష,అధికారపక్ష నేతల పరామర్శలతాకిడికి తెనాలిజనాలకు ప్రశాంతత కరువై అసహనం తప్పడం లేదు. ఇక్కడి ఐతానగర్‌లో ఇటీవల వెలుగుచూసిన పోలీసు లాఠీల విన్యాసం ఇరు పార్టీల రాజకీయ లబ్ధికి ఆయాచిత వరమైంది.

**ఎక్కడైనా..బడుగుల బిడ్డలే బలిపశువులు**

అమెరికాలోని మిన్నియాపాలిస్‌లో ఐదేళ్ల క్రితం జరిగిన జార్జి ఫ్లూయిడ్ ఉదంతం అయినా.. తెనాలిలోని ఐతానగర్ ఇటీవలి తాజా ఉదంతం అయినా.. బడుగుల బిడ్డలే బలిపశువులు అనేది మరోమారు రుజువైంది. ఐదేళ్ల క్రితం ఇదే రోజుల్లో అమెరికా మిన్నెసోటా..మిన్నియాపాలిస్‌లో నల్లజాతి యువకుడు జార్జి ఫ్లూయిడ్‌పై అక్కడి శ్వేతజాతి పోలీసులు మెడలు వంచి.. అదుపులో తీసుకునే క్రమంలో ఊపిరాడక చనిపోయాడు. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర సంచలనం కల్గించిన ఈ ఉదంతం ప్రభావం అప్పటి ట్రంప్ సర్కారు ఓటమికి కారణమైంది. నల్లజాతీయుడి చావుకు కారణమైన పోలీసు అధికారికి 22 ఏళ్ల కఠిన జైలు శిక్షను అక్కడి న్యాయస్థానాలు విధించాయి. గంజాయి నేరాలకు అలవాటు పడ్డ ముగ్గురు యువకులను తెనాలి పోలీసులు బహిరంగంగా, అత్యంత అమానవీయంగా దండించిన వీడియోలు ఆలస్యంగా వెలుగుచూసి.. సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ గావడంతో.. ఆ అమానుషం తెలుగు రాష్ట్రాలో ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమైంది.

**రాష్ట్రాన్ని గడగడలాడిస్తున్న గంజాయి నేరాలు**

రాష్ట్రంలోని కోస్తా ప్రాంతాల్లో పండించిన గంజాయితో పాటు, గిరిజన ప్రాంతాల నుంచి పలుమాదక ద్రవ్యాలను.. ఆ తరహా మాఫియా వివిధ ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకాకుండా చేర్చి, యువతను, ముక్కు పచ్చలారాని విద్యార్థులను వ్యసనపరులుగా మారుస్తున్న ఉదంతాలు రాష్ట్ర వ్యాప్తంగా అనేకం. ఓ మాటలో చెప్పాలంటా గంజాయి నేరాలు స్థానిక శాంతి భద్రతలను అతలాకుతలం చేస్తున్నాయి. పట్టణాలు, నగరాలతో నిమిత్తం లేకుండా, గ్రామీణప్రాంత యువతరంసైతం గంజాయికిబానిసలుగా మారడంతో అనేకానేక నేరపూరిత సంఘటనలు తరుచూవెలుగు చూస్తు >>2



## మీరేమైనా చరిత్రకారులా? క్షమాపణ చెప్పండి..

కమల్ హాసన్‌ను మందలించిన కర్ణాటక హైకోర్టు

చెప్పను.. నా సినిమాను కర్ణాటకలో విడుదల చేయను - మొండికేసిన కమల్

4-6pg2exHMNWJQE.qxd:4-6pg2exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1





మంగళవారం యోగాంధ్రపై సమీక్షలో సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్, అనిత

# పంచ కర్మలను లయం చేసే ప్రక్రియ యోగా: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** యోగా అన్న విషయాన్ని ప్రపంచానికి మరోసారి చాటి చెప్పడానికి ఆంధ్రప్రదేశ్ పునరంకితమవుతోందని సిఎం చంద్రవాబు నాయుడు స్పష్టం చేసారు పంచ కర్మలను లయం చేసే ప్రక్రియ యోగా.. ఈ సనాతన సత్యాన్ని మన పూర్వీకులు క్రీ.పూ. 5,000 సంవత్సరాల నుండి అనుసరిస్తూ మనకు అందించిన వారసత్వ సంపద అనాఉ. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21న జరిగే కార్యక్రమాన్ని గ్లోబల్ రికార్డు నెలకొల్పే విధంగా ఒక ఛాలెంజ్ గా తీసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు ప్రత్యేకంగా మన పర్యాటక ప్రాంతాలకు విస్తృతమైన ప్రచారం రావడంతోపాటు ఆయా ప్రాంతాలకు టూరిస్టులు కూడా అధిక సంఖ్యలో వచ్చే అవకాశాలు ఏర్పడ్డాయి, వసతులు ఆధునికీకరించబడ్డాయి.. ప్రస్తుత వత్తిడి జీవితంలో మనకు మనపై నియంత్రణ కలిగి, ప్రశాంతతో, ఏకాగ్రతతో, శారీరక, మానసిక ప్రశాంతతో అందరూ యోగాను అనుసరించి ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలనే ధృడ సంకల్పంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఉన్నారు. రాష్ట్రంలో నెలరోజులపాటు జరిగే ఈ బృహత్తర యజ్ఞంలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రంలోని మారుమూల పల్లెల్లో కూడా యోగా ను నేడు ఆచరిస్తున్నారు. ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేయడానికి ప్రజలందరికీ యోగాను చేరువ చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యంగా పనిచేస్తున్నారు..ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం సన్నద్ధతపై ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష జరిపారు. మంత్రులు నారా లోకేష్ కందుల దుర్గేష్ వంగలపూడి అనిత డోలా బాలవీరాంజనేయస్వామి సత్యకుమార్ యాదవ్ సీఎస్ విజయానంద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా హాజరయ్యారు. అధికారులు ఉచ్ఛ్వాస, నిశ్వాసల నియంత్రణే యోగా.. మన ఉచ్ఛ్వాస, నిశ్వాసలను నియంత్రిం చడం ద్వారా, మనం మన శరీరం, మనస్సు, ఆత్మల మధ్య సామరస్యాన్ని సాధించగలమని యోగా తెలియజేస్తుంది. యోగా కేవలం వ్యాయామమే కాదు, అది ఒక జీవన విధానం. ఈ సత్యాన్ని గ్రహించిన ఎంతోమంది అనుభవజ్ఞులు ప్రపంచ వ్యాప్తంగా తమ అనుభవాలను యోగా ద్వారా మంచి ఆరోగ్యం, శరీర దారుఢ్యం, మానసిక ప్రశాంతత కలుగుతోందని ప్రచారం చేస్తూనే ఉన్నారు.

**ఎపికి ప్రపంచంలో ఒక గుర్తింపు...**

ప్రభుత్వం చేపడుతున్న యోగా కార్యక్రమాల వల్ల యోగాంధ్ర గా రాష్ట్రానికి ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే అవకాశం ఉంది. నెల రోజుల పాటు రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో, బీచ్ ల్లో, పర్యాటక ప్రాంతాల్లో యోగాను పెద్ద ఎత్తున ఆచరించే విధంగా ప్రతి రోజూ ఒక థీమ్ తో, వినూత్నంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యోగా కార్యక్రమాల్లో రాజకీయ నాయకులు, మంత్రుల భాగస్వామ్యం వల్ల యోగాతో రాష్ట్రం మొత్తం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా ప్రాంతాలు యోగా కార్యక్రమాలతో దద్దరిల్లుతున్నాయి.. ముఖ్యంగా ఆల్ ఇండియా సర్వీస్ అధికారులతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా యోగా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఎంతో ప్రాముఖ్యత లభిస్తుందన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు 5న ప్రత్యేక సెలవు

**విజయవాడ,జూన్3. ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 5న నిర్వహించనున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యే వివిధ శాఖలకు చెందిన ఉద్యోగ ప్రతినిధులకు ఒకరోజు స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం జిఒఆర్‌టి నెంబరు 1084ని విడుదల చేసింది. ఈ ఉత్తర్వులను ఉద్యోగ ప్రతినిధులు వినియోగించుకోవచ్చునని ఎపి జిఇఎ నాయకులు తెలిపారు.

## ఉరివేసుకుని ఆత్మహత్య

>> టనా స్థలంలో లభించిందని సిఐ ఎస్ ప్రసన్న వీరయ్యగౌడ్ తెలిపారు. వసతిగృహం లోని పక్కగదిలో ఉంటున్న స్నేహితులు తరగతులకు వెళ్లగా ప్రగతి తాను బయటకు కనిపించకుండా దుప్పటి అడ్డుగా ఏర్పాటు చేసుకుని బట్టలు ఆరేసుకునే హుక్కుకు చున్నీని బిగించుకుని ఉరివేసుకుందని పోలీసులు తెలిపారు. సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తల్లిదండ్రులకు సమాచారం అందించామని వారు వస్తున్నారని పోలీసులు తెలిపారు.

## మెగా డిఎస్సీని ఆపలేం..

>> మోషన్ల్)దాఖలైన వ్యాజ్యాలపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుంచం మహేశ్వరరావు ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. 2024 ఫిబ్రవరి 12న జారీ చేసిన డిఎస్సీ-2024 తాము వయసుపరంగా అర్హులమని, దానిని రద్దుచేసి ఈ ఏడాది ఏప్రిల్ 20న జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం అర్హులమయ్యామనిపేర్కొంటూ కొందరు హైకోర్టులో వ్యాజ్యం దాఖలుచేశారు. డిఎస్సీ-2024కు వయసు టపరంగా అర్హులై...అప్పట్లో ధరఖాస్తు చేసుకున్న వారందరిని ప్రస్తుత డిఎస్సీకి అర్హులుగా ప్రకటించాలని కోరారు. సిబిఎస్ఇ(పదో తరగతి)లో మొదటి భాషగా ఆంగ్ల,రెండో భాషగా తెలుగును చదివామని, డిఎస్సీ-2025 నోటిఫికేషన్ ప్రకారం వివిధ పోస్టుల భర్తీకి మొదటి భాషగా తెలుగు చదివి ఉండాలనే కారణంతో తమ ధరఖాస్తులను తిరస్కరించారంటూ ఎమ్మిగనూరుకు చెందిన వెలికంటి సాంబశివ వ్యాజ్యం వేశారు. మరి కొందరు వ్యాజ్యం దాఖలు చేస్తూ బిఇడి చివరి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న వారిని డీఎస్సీ నుండి మినహాయించడం చట్ట విరుద్ధమన్నారు. మెగా డిఎస్సీ పరీక్షల నిర్వహణకు కేవలం 45 రోజుల షెడ్యూలు ప్రకటించడం సహేతుకం కాదన్నారు.



మంగళవారం సిఎం చంద్రబాబును హీరో నాగార్జున మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం

# సిఎం చంద్రబాబుతో నాగార్జున భేటీ

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబును సినీ హీరో అక్కినేని నాగార్జున మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లిలోని సిఎం చంద్రబాబు క్యాంప్ కార్యాలయానికి వెళ్లిన నాగార్జున.. ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తన చిన్నకుమారుడు అక్కినేని అఖిల్ వివాహ ఆహ్వాన పత్రికను సిఎం చంద్రబాబుకు అందజేసిన నాగార్జున.. తన కుమారుడి పెళ్లి రావాలంటూ ఆహ్వానించారు. గతేడాది అక్కినేని నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య, శోభితా వివాహ బంధంలోకి అడుగుపెట్టగా.. ఇప్పుడు ఆయన చిన్న కుమారుడు అఖిల్ కూడా పెళ్లి చేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ప్రముఖ బిజినెస్ మెన్ జుల్ఫీ రవ్‌డ్జీ కుమార్తె జైనబ్‌తో గతేడాది నవంబర్ 26వ తేదీన అక్కినేని అఖిల్ నిశ్చితార్థం జరిగింది. ఈ నెల 6వ తేదీన అక్కినేని అఖిల్, జైనబ్‌లకు వివాహం జరగనుంది. జైనబ్ హైదరాబాద్‌కు చెందిన అమ్మాయి.. కొన్ని ఏళ్లుగా అఖిల్‌తో ప్రేమలో ఉన్నారు.. ఇప్పటికే తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులను కలిసిన అక్కినేని నాగార్జున వారందరినీ ఆహ్వానించిన విషయం విదితమే. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో అఖిల్ జైనబ్ వివాహం జరగనున్నట్టుగా తెలుస్తుంది. ఆ తర్వాత రాజస్థాన్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ ప్లాన్ చేశారని సమాచారం.

# మసులా ఉత్సవాలు

>> ప్రమాదం సంభవించకుండా మెరైన్, పోలీసు, మత్స్యశాఖల సంయుక్త ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన సురక్షితమైన ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఉత్సవాలతో ఈ ప్రాంతంలో (జిడిపి) స్థూల ఆదాయ ఉత్పత్తి పెంచుకునే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ మసుల ఉత్సవాలను ఎంతో ఘనంగా వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిరోజు సాయంత్రం అన్ని రకాల సాంస్క ృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. జిల్లా ఎస్పీ గంగాధర్ రావు మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 1000 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో నియమిస్తున్నామన్నారు. మొత్తం 4 చోట్ల పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజల అవగాహన కోసం వాహనాల రూట్ మ్యాప్ ముందుగా పత్రికలకు విడుదల చేస్తామన్నారు. అమరావతి ముఖద్వారం ఐకానిక్ నిర్మాణం, 100 అడుగుల జాతీయ పతాకము ఏర్పాటు బీచ్ ఉత్సవాలతో ప్రతి వారాంతపు సెలవు రోజుల్లో రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా వెలుగొందుతుందన్నారు. ఈ బీచ్ ఉత్సవాలు అందరి మదిలో జీవితాంతం గుర్తుండిపోయే విధంగా అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు.

# మరో 4 పోర్టులు, 4 హార్బర్లు

>> రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు మొత్తం కలిపి 20కి తగ్గకుండా, అలాగే 14 ఎయిర్ పోర్టులు ఉండేలా చూడాలని చెప్పారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టాలని, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి సూచించారు. పిపిపి విధానంలో వీటిని అభివృద్ధి చేయాలన్నారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధే లక్ష్యంగా త్వరలో ఎపి లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధి చెందేలా హెలీ పోర్టుల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. శరవేగంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తి కాగా వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సిఎంకు వివరించారు. రామయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటి దశ పనులు 46.59 శాతం, కాకినాడ గేట్ వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. అలాగే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72 శాతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20 శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94 శాతం పూర్తయ్యాయని అధికారులకు సిఎంకు తెలియజేశారు. సమీక్షలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ అధికారులు పాల్గొన్నారు.

# సోదాలు సరే.. చర్యలేవి?

>> వందలకోట్లరూపాయలు అనే కోణంలో విజిలెన్స్ అధికారులు ఆరా తీసి కొన్ని రికార్డులు, ఆధారాలు కూడా సేకరించారు. సహజంగా టిటిడిలో 2కోట్ల రూపాయల వరకు ఇంజనీరింగ్ పనులకు సంబంధించి ఆమోదం తెలిపి నిధులు విడుదల చేసే అర్హత టిటిడి ఇఒకు ఉంది. ఆ పై నిధులు కేటాయింపు జరగాలన్నా టిటిడి బోర్డులో ప్రతిపాదించి ఆమోదించిన తరువాత నిధులు విడుదల చేస్తారు. అయితే గత ఐదేళ్ళవైసిపి పాలనలో,పాలకమండలిలో పూర్తిగా టిటిడిలో తనదైన రీతిలో సర్వంతానై వ్యవహరించిన ఓ అధికారి చెప్పిందే వేదంగా బోర్డు కూడా బడ్జెట్ నిధులు కేటాయింపులు జరిగినట్లు విజిలెన్స్ ఆరాలో తేలింది. అయితే ఇంత భారీ మొత్తంలో నిధులు గోల్‌మాల్ జరగడం, ఆపై విచ్చలవిడిగా ఖర్చుచేశారనే ఒక అంచనాకు విజిలెన్స్ అధికారులు నిర్ధారణకు వచ్చారనేది అప్పట్లోనే గుప్పుమంది.

**నిధులు దుబారా ఎవరి మెడకు చుట్టుకోనుందో!?:**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి సమర్పిస్తున్న కానుకల ద్వారా టిటిడి వార్షిక ఆదాయం గణిస్తారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 5,141.74కోట్ల రూపాయల అంచనాతో బడ్జెట్‌ను ఆమోదించారు. ఇందులో ఒక్క హుండీద్వారానే 1,611కోట్ల రూపాయలు రాబడి వస్తుందని అంచనావేశారు. ఇంజనీరింగ్ పనులకు 350కోట్ల రూపాయలు కేటాయించేలా అంచనా తయారుచేసిన విషయం విదితమే. గతంలో 100కోట్ల నుండి 150కోట్ల రూపాయల వరకు ఉండే ఇంజనీరింగ్ కేటాయింపులు ఈ బడ్జెట్‌లో ఏకంగా 350కోట్ల రూపాయలుకు పెంచడం కూడా గతంలో దుమారం రేపింది. తిరుపతి అలిపిరి వద్ద నూతన ంగా మార్కెటింగ్ గోడౌన్‌ల నిర్మాణానికి 11.05కోట్ల రూపాయలు టెండర్లు ఆమోదించడం, తిరుపతి రేణిగుంటరోడ్డులో 80అడుగుల రోడ్డు విస్తరణకు 15.12కోట్లు రూపాయలు మంజూరు, పుదిపట్ల నుండి వకుళమాత ఆలయంవరకు జాతీయరహదారికి నాలుగులేన్లరోడ్డుకు 21.10కోట్లతో టెండర్లుఆమోదం, స్విమ్స్‌లో నూతన కార్డియో న్యూరోబ్లాక్ నిర్మాణానికి 74.24కోట్లతో టెండర్లు ఆమోదం, స్విమ్స్ ఆస్పత్రి భవనాల ఆదునీకరణకు, పునర్నిర్మాణానికి మూడేళ్ళలో దశలవారీగా 197కోట్ల రూపాయలు అనుమతికి ఆమోదం తెలపడం వంటివి ప్రధానంగా విజిలెన్స్ దృష్టిపెట్టింది.

# ఐపిఎల్ విజేత ఆర్సీబీ

**అహ్మదాబాద్,జూన్ 3:** ఐపిఎల్ 18వ సీజన్ విజేతగా రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు నిలిచింది. పంజాబ్‌కింగ్స్‌పై జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆర్సీబీ ఆల్‌రౌండ్ ట్యాలెంట్‌ను చూపించి విజయంసాధించింది. 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్సీబీకి ఐపిఎల్ ఛాంపియన్‌ట్రోఫీ దక్కింది. గతంలో మూడుసార్లు ఫైనల్‌వరకూ వెళ్లినా ట్రోఫీ చేజిక్కించుకోలేదు. నాలుగో ప్రయత్నంలో సాధించింది. పంజాబ్‌కింగ్స్‌పై ఆరు పరుగుల తేడాతో ఆర్సీబీ కప్పును గెలుచుకుంది. ఆర్సీబీ కెప్టెన్ రజత్‌పటీదార్‌జట్టు అభిమానుల్లో తన స్థానం సుస్థిరం చేసుకున్నాడు. ఇక విరాట్ కోహ్లీ ఐపిఎల్‌లోనూ కింగే అని నిరూపించాడు. మొన్నటివరకూ తన కెరీర్‌లో వెలితిగా ఉన్న ఐపిఎల్‌ట్రోఫీని కూడా తాను టీమ్‌లో ఉండగానే తన జట్టు సొంతంచేసుకుంది. 191 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్‌కింగ్స్ 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 184 పరుగుల మాత్రమేచేసింది. శశాంక్‌సింగ్ 30 బంతుల్లో 61 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రెండుఫోర్లు, మూడు సిక్సర్లుకూడా చేసి బ్యాట్‌ఝుళిపించాడు. జాష్ ఇంగ్లీష్ 23 బంతుల్లో ఒకఫోర్, నాలుగు సిక్స్‌లతో 39 పరుగులుచేసాడు.

ఇక ఇతరత్రా మిగిలినప్లేయర్లందరూ కూడా నిరాశపరిచారు. ఆర్సీబీ బౌలర్లలో కృనాల్‌పాండ్యా రెండు, భువనేశ్వర్‌కుమార్ రెండు వికెట్లు సాధించారు. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ తొమ్మిది వికెట్ల నష్టానికి 190 పరుగులుచేసి ప్రత్యర్థి పంజాబ్‌కింగ్స్‌కు 191 లక్ష్యం విధించింది. ఫిల్‌సాల్ట్ 16, విరాట్‌కోహ్లీ 35 బంతుల్లో 43 పరుగులుచేసారు. మయాంక్ అగర్వాల్ 18 బంతుల్లో 24 పరుగులుచేస్తే రజత్‌పటీదార్ 16 బంతుల్లో 26 పరుగులుచేసాడు. లియామ్ లివింగ్‌స్టోన్ 15 బంతుల్లో 25 పరుగులు, జితేశ్‌శర్మ 10 బంతుల్లో 24పరుగులు, రొమారియో షెపర్డ్ 9 బంతుల్లో 17 పరుగులుచేసి తలా ఒక చేయి వేసి జట్టు విజయానికి తోడ్పడ్డారు.

ఒకదశలో ఆర్సీబీకి నిరాశతప్పదేమోననిపించింది. కానీ టైటిల్‌ను ఒడిసి పట్టుకుంది. సమిష్టిప్రదర్శనతో తొలి ఐపిఎల్ టైటిల్ ముద్దాడింది. 2009, 2011, 2016ల్లో తుదిపోరుకు అర్హత సాధించినా దక్కన్ ఛార్జర్స్, చెన్నై సూపర్‌కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌జట్లచేతిలో ఓటమి చవిచూసి రన్నరప్‌గా నిలిచింది. తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ ఫైనల్‌కు చేరిన ఆర్సీబీ ఎట్టకేలకు అనుకున్నది సాధించింది. అటు 11 ఏళ్ల తర్వాత ఐపిఎల్‌ఫైనల్‌కు చేరిన పంజాబ్‌కింగ్స్‌కు నిరాశ తప్పలేదు. టోర్నీ ఆద్యంతం అద్భుత ప్రదర్శనచేసిన ఆజట్టు ఫైనల్‌లో మాత్రం ఓటమిని అంగీకరించింది.

## బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. బుగ్గమఠం భూముల అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజరు కరోల్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

వారం రోజుల్లోగా పెద్దిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్ పై వారం రోజుల్లోగా పిటిషనర్ రిజాయిండర్ దాఖలు చేయాలని ధర్మాసనం గడువు ఇచ్చింది. అప్పటివరకు భూములపై యధాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని సుప్రీం ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

# తెనాలిలో 'గంజాయ్ఝ సుడిగాలి!

>> న్నాయి. గత ఐదారేళ్లుగా గంజాయి దుష్ఫలితాలు మరింత రెట్టింపవడం దరిమిలా.. అప్పటి, ఇప్పటి అధికార,విపక్ష నేతల మధ్య 'గంజాయ్ఝ అంశం.. 'తిలా పాపం తలా పరికెడ్జు చందమై విమర్శలు, ప్రతి విమర్శల దాడికి కీలకమైంది. గంజాయి నేరాల నమోదు అప్పటికీ,ఇప్పటికీ అటూ..ఇటుగా ఒకేలా ఉన్నప్పటికీ, ఐతానగర్ ఉదంతంతో ఇరుపార్టీలు మధ్య నిప్పు,ఉప్పు చిటపటలు స్థాయి దాటి కయ్యానికి సై అంటున్నాయి.

**రాజకీయ రణరంగంలో గంజాయి అస్త్రం**

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని., దళితులు, మైనార్టీలపై పోలీసుల దమన కాండ పెచ్చురిల్లిందని తెనాలి పరామర్శ పర్యటనలో జగన్ మండిపడ్డారు. ముఖ్యమంతి చంద్రబాబు నాయుడు ఓ పథకం ప్రకారం పోలీసుల వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని, ప్రశ్నిస్తున్న గొంతులను అణిచి వేస్తున్నారని, వైఎస్సార్సీ మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలపై అక్రమ కేసులు బనాయిస్తూ జైళ్లకు పంపుతున్నారని విమర్శించారు. జగన్ పర్యటనను స్వాగతిస్తూ తెనాలి పట్టణ నుంచే కాక చుట్టుపక్కల నుంచి వేలాది మంది జనం తరలిరావడంతో పట్టణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరామర్శ కాస్తా వైఎస్సార్సీ శ్రేణుల కోలాహలంగా మారడంతో.. అదే స్థాయిలో ఎంఆర్‌పిఎస్‌కు చెందిన దళిత సంఘాలు జగన్ పర్యటనను వ్యతిరేకిస్తూ ధర్నాలు.. రాస్తారోకోలు,మానవ హారాలు నిర్వహించాయి. జగన్ కాన్వాయ్‌ని అడ్డుకునే ప్రయత్నం చేస్తూ జగన్ గో బ్యాక్ వంటి నినాదాలతో హోరెత్తించాయి. శాంతి భద్రతల పరిస్థితి చేయిదాటకుండా,కవ్వింపు చర్యలు జరగకుండా తెనాలి పోలీసులు గట్టి భద్రతా చర్యలు తీసుకున్నారు. పోలీస్ మార్కు ట్రీట్‌మెంటులో దళిత యువకులే బాధితులు కాగా జగన్ పరామర్శ పర్యటనను దళిత సంఘాల యువకులే వ్యతిరేకించడం ఇక్కడ కొసమెరుపు. జగన్ వ్యతిరేక నిసనలకు దళిత వర్గానికి ప్రాతినిధ్యం వహించే ఎం.ఆర్.పీ.ఎస్.ఆధ్వర్యం వహించగా, దళితసంఘాల నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావడం మరో విశేషం. జగన్ పరామర్శకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విశేషంగా ప్రసారమవుతున్నాయి. బాధితులుగా ప్రచారం జరుగుతన్న యువకులు మానవ మృగాలని,అన్నింటా రాటు తేలిన నేరస్తులని స్వయంగా దళిత సంఘాల నేతలు విమర్శిస్తున్నారు.

గంజాయి వ్యసపరులు, హంతకుల ఆగడాలకు విసిగి వేసారిని స్థానిక పోలీసులు తగు రీతిని బుద్ధిచెప్పితే మాజీ ముఖ్యమంత్రి స్థాయి కల్గిన వై.ఎస్. జగన్ పరామర్శించడంలో ఔచిత్యాన్ని ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద జగన్ పర్యటనను తాము వ్యతిరేకిస్తున్నట్లు దళిత సంఘాలు ప్రకటించినా... ఈ తంతంగ మంతటిలో దళిత సంఘాల పాత్రల తెరవెనుక అదృశ్య హస్తం లేక పోలేదనే అభిప్రాయం పరిశీలకుల్లో వ్యక్తమవుంది.

ప్రస్తుత కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టే క్రమంలో.. ఈ నెల 4 నుంచి వైఎస్సార్సీ రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అధినేత వై.ఎస్.జగన్ వ్యూహాత్మకంగా.. తెనాలి ఐతానగర్ ఉదంతాన్ని పరామర్శ సాకుగా.. తనకు అనుకూలంగా మలుచుకున్నారనే అభిప్రాయం రాజకీయ పరిశీలకుల్లో వక్తమవుతోంది. తెనాలి..అమానుష ఉదంతం పరిణామాలు,పర్యవసనాలు,రానున్న రోజుల్లో ఎలా రూపాంతరం చెందనున్నా.. ఐతానగర్ యువకులకు అక్కడి పోలీసుల అమానుష ట్రీట్‌మెంట్., న్యాయవ్యవస్థ పరిధిని అతిక్రమించిందనే అభిప్రాయం న్యాయనిపుణులనుంచి వ్యక్తమౌతోంది.

## వారం - వర్జ్యం

తేది : 04-06-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
నవమి రా.11.56
ఉత్తరఫల్గుణి రా.3.36
వర్జ్యం ఉ.11.02-2.50
దు.ఉ.11.41-మ.12.33
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయంసాధిస్తారు. ఆర్థిక లావాదేవీలు అనుకూలంగా ఉంటుంది.

**మిథునం:** వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో ఆర్థిక లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** సన్నిహితుల నుండి వచ్చిన వార్తవల్ల కొంత ఆనందం కలుగుతుంది. వస్తువులు కొనుగోలు.

**సింహం:** ముఖ్యమైన వ్యవహారాలలో తొందరపాటు వద్దు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**కన్య :** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్ధవంతంగా నిర్వహిస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**తుల :** దూర ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. రుణాలు తీరి ఊరటచెందుతారు. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** ఆకస్మికంగా ప్రయాణాలలో నూతన పరిచయాలు. సంతానం నుండి ధనలాభం పొందుతారు.

**మకరం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు. వాహనాల విషయాలలో జాగ్రత్త అవసరం.

**మీనం :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై చికాకులుపెడతాయి. కోప తాపాలకు దూరంగావుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భారీగా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్లు

>> టికే దాదాపు 36 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చేందుకు పలువురు రైతులు ముందుకు రావడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి కావలసిన 10 వేల ఎకరాలకుగాను రైతుల నుండి దాదాపు 40 వేల ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాల్సి ఉందని మంత్రి తెలిపారు. ఇప్పటికే అమల్లో ఉన్న ల్యాండ్ పూలింగ్ చట్టంలోని నియమ నిబంధనల మేరకు 217 చ.కి.మి. కే అనుమతి ఉందని, ఈ పరిధిని మరింత పెంచేందుకు నేడు జరిగిన అథారిటీ సమావేశంలో ఆమోదం పొందడం జరిగరిదని ఆయన తెలిపారు. అదే విధంగా ఎడ్యుకేషన్ మరియు హెల్త్ ఇన్స్టిట్యూట్ల రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపు పై కూడా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న మూడు సంవత్సరాల్లో అమరావతి కోర్ క్యాపిటల్ ప్రాంతంలోని అన్ని నిర్మాణాలను పూర్తి చేయడం జరుగుతుందని, రెండో దశ ల్యాండ్ పూలింగ్ ను కూడా పూర్తిచేసి అభివృద్ధి పర్చడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# కాకాణిపై తీర్పు 5వ తేదీకి వాయిదా

**నెల్లూరు క్రైమ్, జూన్ 3, ప్రభాతవార్త :** క్వార్ట్జ్ కుంభకోణం కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీస్ కస్టడీ పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. కస్టడీ పిటిషన్, అలాగే బెయిల్ పిటిషన్‌పై ఈనెల 5న న్యాయస్థానం తీర్పు వెలువరించనుంది. కాకాణిని కస్టడీలోకి తీసుకుంటే కేసులో పూర్తి వివరాలు తెలుస్తాయని డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ తెలిపారు. కేసులో ముద్దాయిలు ఇచ్చిన సమాచారం మేరకు కాకాణినికస్టడీకి తీసుకుంటే లోతైన సమాచారం సేకరించవచ్చున్నారు. కోర్టులో ఇరుపక్షాల వాదనలు న్యాయమూర్తివిన్నారని, పోలీస్ కస్టడీకిఇస్తారన్న నమ్మకంఉందని డీఎస్పీ శ్రీనివాస్ చెప్పారు.

# లక్ష మంది టెక్ అప్రెంటీస్‌ల శిక్షణా కార్యక్రమం

## నాస్కామ్ ప్రతినిధులతో భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదన

**విజయవాడ,జూన్3.ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా ఐటీ పరిశ్రమ స్థితిగతులు, ఏపీలో టెక్ అవకాశాలపై నాస్కామ్ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించారు. సచివాలయంలో నాస్కామ్ అధ్యక్షుడు రాజేష్ నంబియార్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ శ్రీనివాసన్ , నాస్కామ్ ఆర్ అండ్ డీ హెడ్ శివప్రసాద్ ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఐటీ రంగంలో ఏపీని ముందుకు తీసుకువెళ్లేందుకు స్థానికంగా మౌలిక సదుపాయాల కల్పన, నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని ప్రోత్సహించాల్సిన అంశాలపై సీఎం నాస్కామ్ ప్రతినిధులతో చర్చించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ, ప్రభుత్వ పాలనా వ్యవహారాల్లో సాంకేతికత జోడింపు వంటి అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఐటీ పరిశ్రమకు అవసరమైన టెక్ నిపుణుల్ని తయారు చేసేందుకు టెక్ అప్రెంటీస్ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టాల్సిందిగా నాస్కామ్‌ను సీఎం కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో లక్ష మంది టెక్ అప్రెంటిస్లకుశిక్షణా కార్యక్రమం నిర్వహించటంద్వారా ఐటీ కంపెనీ లకు అవసరమైన మానవ వనరులను అందించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. విశాఖ, తిరుపతిలలో ఏఐ డిస్ట్రిక్ట్ టెస్ట్ బెడ్స్ విశాఖ, తిరుపతిలో జిల్లాస్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిస్ట్రిక్ట్ టెస్ట్ బెడ్ ఏర్పాటుకు నాస్కామ్ ప్రతిపాదన చేసింది. భూ సంబంధిత అంశాలు, వైద్యారోగ్యం, విద్యారంగాల్లో ఓపెన్ ఏఐ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి పౌరసేవల్ని అందించొచ్చని వెల్లడించింది. బిల్డ్ ఇండియా ఇన్నోవేషన్ పైప్ లైన్ కార్యక్రమాన్ని బలోపేతంచేసేలా గ్రామీణ టెక్‌సొల్యూషన్స్‌కు అవకాశంఉందని నాస్కామ్ వివరించింది.

# విశాఖలో వేడుకలకు నోడల్ అధికారుల నియామకం

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న విశాఖలో నిర్వహించనున్నా భారీ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వర్ల్ రికార్డులో చోటు దక్కించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు గిన్నిస్ సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసేందుకు ఎపిఐఐసీ ఎండి అభిషిక్త్ కిశోర్, ఎపిటిఎస్ ఎండి సూర్యతేజలను నోడల్ అధికారులుగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. సూరత్‌లో 2023లో 1.53 లక్షల మందితో గిన్నిస్ రికార్డు సాధించిన యోగా కార్యక్రమాన్ని అధిగమించేలా విశాఖలోఏర్పాట్లు చేస్తున్నట్లు సీఎస్ పేర్కొన్నారు.

04-06Pg3fV.qxd:04-06Pg3fV.qxd 1/1/02 6:44 AM Page 1






# అన్నపూర్ణ థియేటర్ పాక్షికంగా ధ్వంసం

**విజయవాడ క్రైం,జూన్ 3,ప్రభాతవార్త** బెజాడలో రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న అన్నపూర్ణ థియేటర్ పాక్షికంగా జెసిబిలతో ధ్వంసం కావడం నగరంలో సంచలనం సృష్టించింది. సేకరించిన వివరాల ప్రకారం అన్నపూర్ణ థియేటర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు జెసిబిలతో దాడి చేశారు. గేటు పగులగొట్టి లోపలకు జెసిబిలతో వచ్చి పలు నిర్మాణాలను ధ్వంసం చేసినట్లు సమాచారం. అయితే ఈ ఘటనపై సంబంధిత యజమాని పోలీసులకు సమాచారం అందించారని తెలిసింది. దీనిపై వివరణ కోరగా తమకేమీ ఇంత వరకు ఫిర్యాదు దీనిపై రాలేదని,దాయాదుల మధ్య ఘర్షణ వాతావరణం నేపథ్యంలో ఇది జరిగినట్లు సమాచారం ఉందని సంబంధిత సిఐ తెలిపారు.



# నేటి నుంచి అనంతపురం బెంగళూరు రైలు ప్రారంభం

**గుంతకల్లు రైల్వే,జూన్ 3,ప్రభాతవార్త** ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల సౌకర్యార్థం రైల్వే శాఖ అనంతపురం–బెంగళూరుల మధ్య నేటి నుంచి మరో మెమో పాసింజర్ రైలు సర్వీసులను ప్రవేశపెడుతున్నట్లు రైల్వే అధికారవర్గాలు తెలిపాయి. ప్రస్తుతం బెంగళూరు–సత్యసాయి ప్రశాంతి నిలయం(పుట్టపర్తి)–బెంగళూరు మధ్య తిరిగే మెమో పాసింజర్ రైలు సర్వీసులను అనంతపురం వరకు పొడిగిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో ఈ రైలు సర్వీసులను బుధవారం మధ్యాహ్నం అనంతపురం రైల్వే స్టేషన్‌లో జరిగే కార్యక్రమంలో ఎంపి అంబికా లక్ష్మినారాయణ ఈ రైలు సర్వీసులను పచ్చజెండా ఊపి ప్రారంభిస్తున్నారు. ఈ నెల 4న బుధవారం అనంతపురం నుండి బెంగళూరు వెళ్లే నెంబర్ 66560మెమో పాసింజర్ అనంతపురం నుంచి మధ్యాహ్నం 2.10గంటలకు బయలుదేరి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)కు 3.28/30గంటలకు, బెంగళూరుకు రాత్రి 7.50గంటలకు చేరుకుంటుంది. బెంగళూరు నుండి అనంతపురం వెళ్లే నెంబర్ 66559 మెమో పాసింజర్ ఈ నెల 5నుంచి ప్రారంభమవుతుంది. ఈ రైలు సర్వీసులు ప్రతిరోజు 8.35గంటలకు బెంగళూరులో బయలుదేరి సత్యసాయి ప్రశాంతి నిలయం(పుట్టపర్తి) 11.41/42గంటలకు, అనంతపురంకు మధ్యాహ్నం 1.55గంటలకు చేరుకుంటుంది.

# తెల్లకార్డులతో పనిలేని ఎన్టీఆర్ వైద్యసేవకార్డులు!

### పరిశీలిస్తున్నామన్న డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా ఫిర్యాదుల కమిటి ఛైర్మన్ రఘురామకృష్ణరాజు

**సచివాలయం,జూన్ 3,ప్రభాతవార్త :** తెల్ల రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులను జారీచేస్తే రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను పూర్తిస్థాయిలో అరికట్టే అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ శాసన సభ పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీ ్వకర్ కె.రఘు రామకృష్ణ రాజు తెలిపారు.మంగళవారం రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలోని తమ చాంబర్‌లో కమిటీ సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ,విశాఖపట ్నం ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజుతో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.ప్రభుత్వ ఉద్యోగులు మినహా తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఏడాదికి రూ.25లక్షల వరకు ఆరోగ్యభీమాని ప్రభుత్వ కల్పిస్తున్న నేపధ్యంలో ఎన్టీఆర్ వైద్య సేవ కార్డులు పొందేందుకు ప్రజలకు పెద్దఎత్తున మక్కువ చూపుతున్నారన్నారు.ఇందుకై వారికి తెల్లరేషన్ కార్డు అవసరం లేకపోయాని పొందుతున్నారన్నారు.ప్రతి ప్రభుత్వ పథకాన్ని తెల్లరేషన్ కార్డు ప్రాతిపదికగా తీసుకోవడం వల్ల తెల్లరేషన్ కార్డు అవసరం లేని వారు కూడా ఈ కార్డును తీసుకోవడం వల్ల రేషన్ బియ్యం దుర్వినియోగం అవ ్వడమే కాకుండా భారీ ఎత్తున రేషన్ బియ్యం స్మగ్లింగ్ కు దారీతీస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇదే విషయాన్ని ఆయా శాఖల ఉన్నతాధికారులు కూడా ఒప్పుకుంటూ హెల్త్‌కార్డు జారీ విషయంలో తెల్లరేషన్ కార్డులు డిలింక్ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయనే అభిప్రాయాన్ని వారు కూడా వ్యక్తం చేశారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1.70కోట్ల ఫా ్యమీలీలు ఉన్నాయని,వాటిలో దాదాపు 1.48కోట్ల కుటుంబాలకు తెల ్లరేషన్ కార్డులు ఉన్నట్లు ఆయన తెలిపారు.ఎటువంటి సహకారం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీకై దాదాపు రూ.5,100కోట్లను వెచ్చిస్తుందని,దీనిలో దాదాపు రూ.2వేల కోట్లు ఆదా చేసే అవకాశం ఉంటుందన్నారు.ఆ డబ్బులను విద్య,వైద్యంపై ఖర్చుపెట్టేందుకు అవకాశం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు.ఒక్క ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులకే కాకుడా ఎన్టీఆర్ భరోసా ఫించన్లు మరియు ఇతర ప్రభుత్వ పథకాల మంజూరి విషయంలో రేషన్ కార్డులను డిలింక్ చేస్తే మంచి ఫలితాలు ఉంటా యనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు.

# తిరుమల సమాచారం

## స్మార్ట్‌స్టిక్స్ శబ్దాలతో చిరుతల పరార్!
## అలిపిరి టిటిడి ప్రయోగాత్మకం

**తిరుమల,జూన్ 3ప్రభాతవార్తప్రతినిధి:** గోవిందనామస్మరణలతో నిత్యం భక్తులతో రద్దీగా ఉండే అలిపిరి కాలినడక మార్గంలో ఇటీవల చిరుతలు సంచారంతో భక్తులు భయపడుతున్నారు. భక్తుల రక్షణకు టిటిడి అధికారులు సాంకేతిక చర్యలు తీసు కుంటున్నారు. భక్తుల రక్షణకు స్మార్ట్‌స్టిక్స్ అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇవి శబ్ధం చేయడం, కాంతులతో విరజిమ్మడం చేస్తుంది. ఈ కాంతి,శబ్ధానికి చిరుతులు, ఏనుగులు దూరంగా పరుగులుతీస్తాయి. అత్యవసరానికి విద్యుత్ షాక్ వ్యవస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుతం కాలినడక దారిలో 20 స్టిక్స్ ఉండగా మరో 30వరకు రానున్నాయి. కాలినడక మార్గంలో ఏడోమైలు వద్ద చిరుతల సంచారం. శ్రీవారిమెట్టుమార్గంలో చిరుత



ఉండటంతో భక్తుల రక్షణ అత్యవసరంగా చర్యలు తీసుకుంటున్నారు. గాలిగోపురం నుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం పరిసరాల్లో మరింత భద్రత కల్పిస్తున్నారు.

## ఎస్వీప్రాణదాన ట్రస్ట్‌కు - రూ.54లక్షలు విరాళం

**తిరుమల,జూన్ 3ప్రభాత వార్తప్రతి నిధి:** ధార్మికసంస్థ టిటిడి విద్య వైద్యరంగాలకు కూడా ఇతోధికంగా ఆర్థికసాయం అందించడం, పలు వురు పేదరోగులకు ప్రాణదానం చేయడం జరుగుతోంది. ఈ నేప ధ్యంలో టిటిడి ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు కర్నాటక మంగళూరుకు చెందిన విద్యారవిచంద్రన్ దాత 54లక్షలు రూపాయలు డిడిని విరాళమిచ్చారు. ఈ



విరాళాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి దాత అందజేశారు. దాతను అదనపు ఇఒ అభినందించారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు 4 వేలుపైగా పదోన్నతులు

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల్లో భాగంగా పాఠశాల విద్యాశాఖ వివిధ స్థాయిల్లో 4755 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించింది. బదిలీల కోసం 42248 మంది ఎస్జీటీలు దరఖాస్తు చేసుకున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 9607 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో మిగులుగా తేలిన స్కూల్ అసిస్టెంట్లలో 4693 మందిని ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో ప్రధాన ఉపాధ్యాయులుగా సర్దుబాటు చేయనున్నారు.ఈ ప్రధానోపాధ్యాయ పోస్టులకు 10500 మంది ఎస్ఏలు దరఖాస్తు చేసుకున్నారు. మిగులుగా తేలిన వారిని సర్దుబాటు చేస్తారు. ఇంకా హెచ్ఎం పోస్టులు మిగిలితే మగా డీఎస్సీలో వచ్చే ఎస్ఏలను నియమిస్తారు. ఆయా జిల్లాల్లో ఏయే సబ్జెక్టుల్లో ఎంతమంది మిగులు టీచర్లు ఉన్నారో ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ లెక్క తేల్చింది. దీని ప్రకారం ఆయా సబ్జెక్టుల వారకే ఆదర్శ ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలుగా అవకాశం ఇస్తారు. సబ్జెక్టు టీచర్లు ఐచ్ఛికం ఇవ్వకపోతే ఆ జిల్లాల్లో జూనియర్‌ను ఆదర్శ ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలుగా నియిమంచాలని మొదట భావించిన క్షేత్రస్థాయిలో ఇబ్బందుల దృష్ట్యా పాఠశాల విద్యాశాఖ ఈ నిర్ణయాన్ని విరమించుకుంది. ఇప్పటికే 10వేలకుపైగా ఎస్ఏలు ఐచ్ఛికాలు ఇచ్చినందున 4693 పోస్టులకు సరిపోతారని భావిస్తున్నారు. ఒకవేళ పోస్టులు మిగిలితే మెగా డీఎస్సీ వారితో భర్తీ చేస్తారు. ఎస్ఏల బదిలీలకు 43033 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో తప్పనిసరిగా బదిలీ కావాల్సి న వారు 23113 మంది ఉన్నారు. మిగతా వారు అభ్యర్థన బదిలీల కింద దరఖాస్తు చేసుకున్నారు.మిగులుగా తేలిన 4693 స్కూల్ అసిస్టెంట్లను ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా సర్దుబాటు చేసింది. బదిలీల్లో ఇప్పటి వరకు ప్రధానోపాధ్యాయులు, ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల బదిలీలు పూర్తయ్యాయి. స్కూల్ అసిస్టెంట్ల బదిలీలకు తుది జాబితా సిద్ధమైంది. పాఠశాలల ఎంపికకు రెండు రోజులపాటు ఐచ్ఛికాలు ఇచ్చి, బదిలీలు పూర్తి చేయనున్నారు.

గత పభుత్వంలో తీసుకొచ్చిన విధ్వంసక జీఓ-117 రద్దు చేసిన కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన బదిలీల చట్టం ప్రకారం మొదటిసారి బదిలీల ప్రక్రియ జరుగుతోంది. పదోన్నతులు, బదిలీలను ఈ నెల 10 నాటికి పూర్తి చేయనున్నారు. ఈ ఉపాధ్యాయులు పాఠశాలలు పునఃప్రారంభమయ్యే 12వ తేదీ నాటికి కొత్త బడుల్లో చేరిపోయేలా ప్రణాళిక రూపొందించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
Rc.No.32/2025/A3, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 29.05.2025
ఐటమ్: పార్వతీపురం రేంజ్‌లో పార్వతీపురం సెక్షన్ యొక్క బీట్, గుర్‌చిమి వద్ద RF గుర్‌చిమి Compt No. 195 మరియు 196లో 5 కిమీల పొడవుగా టెంటకిల్ హ్యాంగింగ్ సౌర విద్యుత్ ఫెన్సింగ్ నెలకొల్పుట. అంచనా ధర: రూ.30.90 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 10.06.2025 ఉ.10.00 గం. తదుపరి వివరాలకు https://tender.apeprocurement.gov.in వీక్షించండి.
సం/- జిల్లా అటవీశాఖాధికారి, పార్వతీపురం మన్యం
DIPR.No.16598/CL/Advt/1/1/2022-23, తేది: 03.06.2025

# వ్యాపారవేత్తలుగా కుల వృత్తిదారులు : మంత్రి సవిత

### ఆదరణ 3 కింద అధునాతన పరికరాల అందజేత .. కుట్టు శిక్షణతో మహిళలకు ఆర్థిక భరోసా

విజయవాడ,జూన్3,ప్రభాతవార్త ప్రతినిధి: కుల వృత్తుదారులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దీనిలో భాగంగా మూడో విడత ఆదరణ పథకం కింద అధునాతన పరికరాలు అందివ్వనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత మరియు జౌళి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో వివిధ జిల్లాలకు ఈడీలతో మంత్రి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు అందిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ గురించి జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత టైలరింగ్ శిక్షణతో కుట్టు మిషన్లు అందజేస్తోందన్నారు. కుట్టు శిక్షణకు హాజరవుతున్న మహిళలను పథకంపై సంతృప్తి వ్యక్తం చేస్తుండడంపై మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. కుట్టు శిక్షణా కేంద్రాలను తరుచూ సందర్శించాలని ఈడీలకు మంత్రి సవిత ఆదేశించారు. లబ్ధిదారుల హాజరు వంద శాతం ఉండేలా చూడాలని, పకడ్బందీగా ఎఫ్.ఆర్.సి చేయించాలని స్పష్టం చేశారు. మహిళలకు అత్యు త్తమ శిక్షణ అందివ్వడంతో పాటు వారు తయారు చేసే వస్త్రాలకు మార్కెట్ సదుపాయం కూడా కల్పించేలా చర్యలు తీసు కోవాలని మంత్రి సవిత ఆదేశించారు.అధునాతన ఆదరణ పరికరాలుమూడో విడత ఆదరణ పథకం కింద కుల వృత్తుదారులకు సంప్రదాయ పరికరాలకు బదులు అధునాతన పరికరాలు అందివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి సవిత తెలిపారు. కుల వృత్తుదారులను వ్యాపారులుగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా ఆదరణ3 అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రాంతాల వారీగా లబ్ధిదారులు ఎటువంటి పరికరాలు ఆశిస్తున్నారో వివరాలు సేకరించాలన్నారు. ఆ వివరాలను రాష్ట్ర బీసీ కార్పొరేషన్ అధికారులకు ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. కుల వృత్తుదారులకు సద్వినియోగమయ్యేలా ఆదరణ3 అమలు చేయబోతున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఉమ్మడి జిల్లాలకు ఈడీలు, బీసీ కార్పొరేషన్ అధికారులు హాజరయ్యారు.

# మాజీ సిఎం జగన్‌వి శవరాజకీయాలు

### - విశ్రాంత ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతి నిధి:** మనుషుల్ని వాళ్ల జీవితాల్ని, శవాలను తొక్కుకుంటూ రాజకీయాలు చేసే జగన్మోహన్ రెడ్డిపై రాయిదాడి తార్కాణమని విశ్రాంత ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డిపై రాయి దాడి కేసులో విచారణ ఎదుర్కొంటున్న బాధితులను రిటైర్డ్ డీజీ వెంకటేశ్వరరావు పరామర్శించారు. లేనిపోని దాన్ని తీసుకుని మభ్య పెట్టే పని జగన్ చేశారని దుయ్యబట్టారు. ఒక వడ్డెర కులస్తుడు జీవితాన్ని అతని కుటుంబాన్ని నాశనం చేశారని ఆక్షేపించారు.

కెనరా బ్యాంక్ Canara Bank
మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ (13844)
డి.నెం.49-52-5/4. శ్రీ కన్య టవర్స్, శంకరమఠం రోడ్డు, శాంతిపురం, విశాఖపట్నం-530016. ✆ 9440905181

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్), మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ వారికి ఋణగ్రహీత: మెస్సర్స్ ఇంటెగ్రిటీ మైనింగ్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్లు: 1. శ్రీమతి గరికపాటి శ్వేత, భర్త: కోయ ప్రవీణ్ మరియు 2. ఉదయ్ భాస్కర్ కొండవీటి, తండ్రి: కొండవీటి VLNP చౌదరి వారు 30.05.2025 తేదీ నాటికి చెల్లించవలసిన బకాయి రూ.1295.50 లక్షలు + వడ్డీ మరియు ఇతర ఛార్జీలను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారిచే లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని 18-06-2025 వ తేదీన "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 18-06-2025 ఉ॥ 11.00 గం. నుండి మ॥ 12.00 గం.ల వరకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, విశాఖపట్నం వారి అకౌంట్ నెం: 209272434, IFSC Code: CNRB0013844 వారికి తేది: 17-06-2025, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

ఒక వేళ ఎన్‌కంబరెన్స్‌లు ఏవైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి పూర్తి వివరములు:

1 విశాఖపట్నం, గాజువాక సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, షీలానగర్ దగ్గర, శ్రీ సాయిబాలాజీ నగర్, నరవ గ్రామము, సర్వే నెం. 7/4ఎమ్ 4 పార్ట్, వుడా యల్‌పి నెం.1/2008, టిడి నెం.3072 నందు 800 చ॥గ॥ లేదా 668.90 చ॥మీ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.72, 73, 74 & 75 భూమి యావత్తు. హద్దులు: తూర్పు: 33 అడుగుల వెడల్పుగల రోడ్డు; దక్షిణం: ప్లాట్ నెం.71, 76; పడమర: 33 అడుగుల వెడల్పుగల రోడ్డు; ఉత్తరం : ప్రస్తుతంవున్న రోడ్డు. కొలతలు: తూర్పు: 60 అ॥ లేదా 18.28 మీ॥; దక్షిణం: 120 అ॥ లేదా 36.57 మీ॥; పడమర: 60 అ॥ లేదా 18.28 మీ॥; ఉత్తరం: 120 అ॥ లేదా 36.57 మీ॥. ఒక్కో ప్లాట్ విస్తీర్ణం 200 చ॥గ॥, మొత్తం 800 చ॥గ॥లు శ్రీమతి గరికపాటి శ్వేత, భర్త : కె.ప్రవీణ్ పేరునగల ఆస్తి.
రిజర్వు ధర: రూ. 1,02,60,000/- ధరావత్తు సొమ్ము: రూ. 10,26,000/-

2 ఐటెం నెం.1: తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ సబ్-రిజిస్ట్రీ, కాకినాడ మండలం, తూరంగి గ్రామపంచాయితీ మరియు గ్రామం, ఎస్ నెం. 97/3 నందు ఎ. 0.99 సెంట్లు మరియు ఎస్ నెం. 98/1 నందు ఎ. 0.74 మరియు ఎస్ నెం. 97/7 నందు ఎ. 0.06 సెంట్లు కలిపి మొత్తం ఎ. 1.79 సెంట్లు, కొలతల ప్రకారం ఎ. 1.87 సెంట్లను ఇంటి స్థలాలుగా వేసిన దానిలో ప్లాట్ నెం. 4 నందు 337 ½ చ॥గ॥లు దారి, నీరు, వినియోగం మొదలగు అనుషంగిక హక్కులతో. హద్దులు: తూర్పు: వై అనసూయమ్మ యొక్క భూమి – 45 అ॥లు, పడమర: ప్లాట్ నెం.3 – 45 అ॥లు, దక్షిణం: 20 అ॥ల వెడల్పు రోడ్డు – 67.6 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.2 – 67.6 అ॥లు. ఈ ఆస్తి శ్రీ పోతన శేషగిరిరావు పేరున గలదు.
ఐటెం నెం.2: తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ సబ్-రిజిస్ట్రీ, కాకినాడ మండలం, తూరంగి గ్రామపంచాయితీ మరియు గ్రామం, ఎస్ నెం. 97/3 నందు ఎ. 0.99 సెంట్లు మరియు ఎస్ నెం. 98/1 నందు ఎ. 0.74 మరియు ఎస్ నెం. 97/7 నందు ఎ. 0.06 సెంట్లు కలిపి మొత్తం ఎ. 1.79 సెంట్లు, కొలతల ప్రకారం ఎ. 1.87 సెంట్లను ఇంటి స్థలాలుగా వేసిన దానిలో ప్లాట్ నెం. 3 నందు 337 ½ చ॥గ॥లు దారి, నీరు, వినియోగం మొదలగు అనుషంగిక హక్కులతో. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.4 – 45 అ॥లు, పడమర: 25 అ॥ల వెడల్పు ప్రతిపాదిత రోడ్డు– 45 అ॥లు, దక్షిణం: 20 అ॥ల వెడల్పు రోడ్డు – 67.6 అ॥లు, ఉత్తరం: సంగీత విద్యాసాగర్‌కు అమ్మిన ప్లాట్ నెం.1 స్థలం – 67.6 అ॥లు. ఈ ఆస్తి శ్రీ పోతన శేషగిరిరావు పేరున గలదు.
రిజర్వు ధర: రూ. 1,44,88,875/- ధరావత్తు సొమ్ము: రూ. 14,48,887/-

3 గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, విశాఖపట్నం జిల్లా, వాల్తేర్ వార్డు, టి.యస్.నెం.1035, టిపి నెం.200/59, ప్లాట్ నెం.17, డి.నెం.9-1-252/11 నందు బాలాజీ టవర్స్, 5వ అంతస్తులో (బాల్కనీలు మరియు కామన్ ఏరియాలు కలుపుకొని 1190 చ॥అ॥లు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లు కలిగిన) తూర్పువైపున ఫ్లాట్ మరియు 610 చ॥గ॥ మొత్తం విస్తీర్ణములోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 22 చ॥గ॥ లేదా 18.39 చ॥మీ॥ విస్తీర్ణము గల స్థలముతో సహా యావత్తు. దీనికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.24 పార్ట్ మరియు ప్లాట్ నెం.25 పార్ట్; దక్షిణం: ప్లాట్ నెం.18; పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు; ఉత్తరం: ప్లాట్ నెం.17 లో మిగిలిన 40 చ॥గ॥ అమ్మకందారులకి చెందిన షాప్స్. కొలతలు: తూర్పు నుండి పడమరకు 90 అ॥ లేదా 27.432 మీ॥; ఉత్తరం నుండి దక్షిణంకు 61 అ॥ లేదా 18.592 మీ॥. బాలాజీ టవర్స్ 5వ అంతస్తులో తూర్పువైపున రెసిడెన్షియల్ ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశము; దక్షిణం: ఖాళీ ప్రదేశము; పడమర: మెట్లు; ఉత్తరం : ఖాళీ ప్రదేశము. ఈ ఆస్తి మెస్సర్స్ ఇంటెగ్రిటీ మైనింగ్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున గలదు.
రిజర్వు ధర: రూ. 62,01,000/- ధరావత్తు సొమ్ము: రూ. 6,20,100/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 9440905181 / 0891-2788833 / 8919942404 / 8618493861.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పీఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com
తేది: 30.05.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# రాయలసీమ పారిశ్రామికాభివృద్ధికి విమాన సర్వీస్ ఎంతో కీలకం :మంత్రి టి.జి.భరత్



విమాన సర్వీసుల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి టిజి భరత్

**సచివాలయం,జూన్ 3,ప్రభాతవార్త :** రాయలసీమను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఎంతో కృషిచేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపిఐఐసీ కార్యాలయంలో మంత్రి టిజి భరత్ విజయవాడ-కర్నూలు విమాన సర్వీసుల షెడ్యూల్ పోస్టర్‌ను విడుదల చేశారు.జూలై 2వ తేది నుండి విజయవాడ నుండి కర్నూలు జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయానికి విమాన సర్వీసులు నడిపేందుకు ఇటివలె కేంద్ర విమానయాన శాఖ అంగీకరించింది.వారంలో మూడు రోజులపాటు ఈ విమాన సర్వీసు నడుస్తుందని ఇండిగో ప్రతినిధులు తెలిపారు.విజయవాడలో మధ్యాహ్నం 03.45కు బయలుదేరి ఓర్వకల్లుకు 04.50గంటలకు చేరుకు ంటుందని, 05.10కు ఓర్వకల్లులో బయలుదేరి విజయవాడకు 06.15గ ంటలకు చేరకుం టుందని తెలిపారు.విమాన టిక్కెట ్ ధర రూ.2533/- నుండి మొదలవుతాయన్నారు.ఈ సందర్భంగా మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ రాయలసీమలో భారీగా పరిశ్రమలు రానున్నాయని తెలిపారు.లేపాక్షి నుంచి కొప్పర్తి,ఓర్వకల్లు వరకు ఇండస్ట్రీయల్ కారిడార్ ఎంతో అభివృద్ధి చెందనుందని చెప్పారు.ఈ ప్రాంతంలో డిఫెన్స్,డ్రోన్,ఎలక్ట్రిక్,గ్రీన్ ఎనర్జీకి సంబంధించి పరిశ్రమలు వస్తాయన్నారు.ఇప్పటికే వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు.ఓర్వకల్లులో సెమీకండక్టర్ల పరిశ్రమ రాబోతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం 2.0పాలసీ విడుదల చేసిన వెంటనే ఈ పరిశ్రమకు సంబంధించిన పనులు ప్రారంభమవుతా యన్నారు. ఓర్వకల్లుకు విమాన సర్వీసు ఉండడం వల్ల పారిశ్రామికవేత్తలు,సీనియర్ ఐఏఎస్ అధికారుల రాకపోకలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.త్వరలోనే హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి టి.జి.భరత్ తెలిపారు.హైకోర్టు బెంచ్‌ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోందన్నారు.మొదటగా ప్రతి సోమ,బుధ,శుక్రవారాల్లో ఇండిగో విమాన సర్వీసు నడుస్తుందన్నారు.రానున్న రోజుల్లో ప్రతి రోజూ విమాన సర్వీసు అందుబాటులో ఉండేలా తమ ప్రభుత్వం కృషిచేస్తుందని మంత్రి టిజి భరత్ చెప్పారు.కార్యక్రమంలో ఇండిగో విజయవాడ సేల్స్ మేనేజర్ మోహిత్‌కృష్ణ,కర్నూలు సేల ్స్ మేనేజర్ రవిబాబు,విమానాశ్రయ అసిస్టెంట్ మేనేజర్ సుభాని,సుజన్ లు పాల్గొన్నారు.

# నకిలీ ధ్రువపత్రాలు జారీ చేస్తే కఠిన చర్యలు: శాప్ ఛైర్మన్‌రవినాయుడు

విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి: మెగా డీఎస్సీలో క్రీడా కోటా కింద భర్తీ చేయనున్న 421 ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించి నకిలీ ధృవపత్రాలు జత చేసే అభ్యర్థులు,వాటిని జారీ చేసే క్రీడా సంఘాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు తప్పవని రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ(శాప్)ఛైర్మన్ రవినాయుడు హెచ్చరించారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన స్క్రీనింగ్ కమిటీని ఆదేశించారు. ఉపాధ్యాయ పోస్టులకు ధరఖాస్తు చేసిన అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలనకు సంబంధించిన ఏర్పాట్లను రవినాయుడు సోమవారం సమీక్షించారు. ఉద్యోగానికి అర్హత కల్గిన ఏ ఒక్క క్రీడాకారుడూ నష్టపోకుండా నిష్పక్షపాతంగా అవినీతికి తావులేకుండా ఎంపిక ప్రక్రియ చేపట్టాలి. మెగా డీఎస్సీని అడ్డు పెట్టుకుని,ఇప్పటికే కొన్ని క్రీడా సంఘాలు,సమాఖ్యలు నకిలీ ధృవపత్రాలు ఎరవేసి సొమ్ము చేసుకుకుంటున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఇలాంటి వాటిని ఉపేక్షించేదది లేదు.డీఎస్పీ స్థాయి అధికారితో క్రీడాకారుల ధృవపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించేలా ఏర్పాటు చేస్తున్నాం. ఫోర్జరీ సంతకాలు,నకిలీ ధృవపత్రాలను జారీ చేసే క్రీడా సంఘాల అధ్యక్ష,కార్యదర్శులను జీవిత కాలం నిషేధిస్తాం.భవిష్యత్తులో నకిలీ ధృవపత్రాల సమర్పణకు తావు లేకుండా డిజిలాకర్ విధానం అమలు చేస్తాం అని చైర్మన్ రవినాయుడు చెప్పారు.

కోయిర్ బోర్డ్
సూక్ష్మ, లఘు & మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం
75 Years of Constitution

బోర్డ్ యొక్క నాలుగు వివిధ కేంద్రాల వద్ద పీచు పరిశ్రమ శిక్షణా కోర్స్ నిమిత్తం దరఖాస్తులు కోరబడుతున్నవి

కోయిర్ టెక్నాలజీలో నిపుణులైన హస్త వృత్తి కళాకారుల సంబంధిత ఆరు నెలల సర్టిఫికెట్ కోర్స్: NSQF లెవెల్ 3.
(6 నెలలు + 1 నెల ఇంటర్న్‌షిప్) (జూలై నుంచి డిసెంబర్ 2025కు)

దరఖాస్తు స్వీకరణకు చివరి తేది 19.06.2025

ఎంపికై శిక్షణ పొందే వారికి నెలకు రూ.3,000/- యొక్క ఉపకార వేతనానికి అర్హులు

- వయస్సు : 18 నుంచి 50 సంవత్సరాల మధ్య.
- కోయిర్ ఫ్యాక్టరీ/కోయిర్ సహకార సొసైటీలచే ఆర్థిక ప్రోత్సాహ అభ్యర్థులకు R & L నిబంధనలు 1958 ప్రకారం ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
- SC/ST అభ్యర్థులకు 20% సీట్లు రిజర్వ్ అయి ఉన్నాయి.

బయట ఉండే అర్హులైన అభ్యర్థులకు నెలకు రూ.500/- మొత్తం వెనక్కి తిరిగి చెల్లించబడుతుంది. (అలప్పుఝా వద్ద పురుష అభ్యర్థులు మరియు రాజమండ్రి వద్ద అందరూ అభ్యర్థులకు)

ఈ క్రింది కేంద్రాలలో ఉచిత హాస్టల్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.
1. భువనేశ్వర్, 2. తంజావూర్, 3. అలప్పుఝా (మహిళల కొరకు మాత్రమే)

కోయిర్ బోర్డ్ యొక్క వెబ్‌సైట్ www.coirboard.gov.in నుండి దరఖాస్తు ఫారం డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.
గమనిక : అన్ని కమ్యూనికేషన్‌లు ఇ-మెయిల్ ద్వారా మాత్రమే జరుపబడును.
CBC 25131/12/0006/2526

కోచి 29.05.2025
సం/- సెక్రటరీ, కోయిర్ బోర్డ్

వార్త

చదువు డబ్బు లాంటిది. ఎంత సంపాదించినా అంతకంటే ఎక్కువ సంపాదించడానికి మనస్సు ఉబలాటపడాలి.

-జోసఫ్ బిల్లింగ్స్

# చేటు తెచ్చిన పొల్లు మాట!

కాలుజారితే తీసుకోవచ్చు. నోరుజారితే తీసుకోవడం చాలా కష్టం. అది ఇతరుల మనోభావాలను ఏ మేరకు గాయపరుస్తుంది. పర్యవసానాలేమిటి అన్న విషయాలను ఆలోచించకుండా ఏదేదో మాట్లాడేస్తే ఎలాంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందో నిన్నమొన్నటి కమల్‌హసన్ వ్యాఖ్యలే చెబుతున్నాయి. కన్నడిగుల మనోభావాలను తక్కువగా అంచనా వేసారని కర్ణాటక హైకోర్టు మండిపడింది కూడా. అందరూ అనుకున్నట్లుగానే హైకోర్టు ధర్మాసనం కూడా 'సినిమా విడుదల సాఫీగా సాగాలంటే కన్నడిగులకు క్షమాపణ చెబితే సరిపోతుంది కదా! అని ఒక్క ముక్కతో తేల్చేశారు. 75యేళ్ల క్రితం ఇలాంటి చర్చ చేయడానికి కమల్ చరిత్రకారులు కానీ భాషావేత్త కూడా కాదని నేరుగానే చెప్పింది. అంతస్పష్టంగా క్షమాపణ మించింది లేదని చెప్పినా కమల్ అందుకు ససేమిరా అంటున్నారు. శ్రీ రాజగోపాలచారి అంతటివారే ఇలాంటి సందర్భమే వస్తే ఇతరుల మనోభావాల గురించి అర్థం చేసుకుని క్షమాపణ చెప్పారని కమలహసన్‌కు హితవు చెప్పారు. పార్లమెంట్‌లో తమిళవాణి వినిపించేందుకు సిద్ధమవుతున్న హీరో కమల్‌హసన్‌కు పొరుగు భాషాభిమానులతో పెద్ద చిక్కొచ్చిపడింది.ద్రవిడ భాషలన్నీ ప్రాచీన భాషలన్న విషయం అందరికీ తెలిసింది. భాష, పుట్టుక, లిపి, దాని పరిమాణ క్రమం గురించి పెద్దపెద్ద పరిశోధనల ఉద్గ్రంధాలే అందుబాటులో ఉన్నా, శాసనాల పరిభాషలో వాటి పుట్టుపుర్వోత్తరాలు లిఖించినా, కూడా ఎప్పుడూ కొత్త కొత్త విషయాలు జోడవుతూనే ఉంటాయి. కానీ చరిత్ర గతులను మార్చలేరు. ప్రాచీన భాషల విషయమై తమది గొప్పంటే తమదని చెప్పుకునే క్రమంలో దొర్లుతున్న అతి సామాన్య విషయాలు ఒక్కొక్కప్పుడు అపార్థాలకు దారి తీస్తాయి. మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత తమిళనటుడు కమల్‌హసన్ 'తమిళం నుంచి కన్నడం పుట్టిందనే ధోరణిలో ప్రసంగించారు. కానీ అవే వివాదాస్పదమయ్యాయి. ఆయన నటించిన 'దగ్‌లైఫ్' చిత్రాన్ని నిషేధించాలని కర్ణాటక ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ (కెఎఫ్‌సిసి) సంచలన నిర్ణయం తీసుకొంది. అదే అమలైతే కర్ణాటకలో ఆ సినిమా విడుదల ఆగిపోతుంది. సాధారణంగా అగ్రనటులు తమ సినిమాలు విడుదలైన సందర్భంలో అటు ముందు కాని, తర్వాత కానీ ఎలాంటి వివాదాలకుపోరు. ఆచితూచి మాట్లాడతారు. ఇటీవల కమల్‌హసన్ తమిళనాడు నుంచి రాజ్యసభకు వెళ్లేక్రమంలో డిఎంకెతో కలిసి నడిచేందుకు అంగీకారం కుదిరింది. ఆ నేపథ్యంలో తాను పార్లమెంట్‌లో తమిళవాణిని వినిపించనున్నట్లు చెప్పారు. అయితే కమలహసన్ యధాలాపంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గతవారం చెన్నైలో జరిగిన 'ధగ్‌లైఫ్' ఆడియో ఫంక్షన్‌లో కమల్ చేసిన సదరు వ్యాఖ్యానాలపై కన్నడ సంస్థలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కమల్ క్షమాపణలు చెప్పి తీరాల్సిందేనని డిమాండ్ చేశారు. కాగా తన వ్యాఖ్యల్లో తప్పేమీ లేదని, తప్పుంటే తానే క్షమాపణ చెప్పేవాడినని మాత్రమే వివరిస్తూ క్షమాపణకు నిరాకరించారు. కమల్ తన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పేంతవరకూ ఆయన నటించిన తాజా చిత్రానికి విడుదల మోక్షం కనిపించేటట్లు లేదు. కమల్ క్షమాపణ కోరుతున్న కర్ణాటక రక్షణవేదిక, ఇతర కన్నడసంస్థలు గట్టి పట్టుతోఉన్నాయి. తమ మనోభావాలు దెబ్బతిన్న సందర్భాలలో ఏ ప్రాంత ప్రజలైనా ఇలాగే స్పందిస్తారని గత చరిత్రలు చెబుతూనే ఉన్నాయి. కమల్ ఏ సమాచారంతో అలా మాట్లాడినా ప్రస్తుత అంశంలో సమయం,సందర్భం లేకుండా ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యల పట్ల కన్నడీగులు తీవ్రంగా స్పందించారు. నిజానికి కమల్‌హసన్‌కు దేశమంతటా సినీ అభిమానులున్నారు. ఆయన సినిమాలు యువత ఒకటికి రెండుసార్లు వీక్షించిన సందర్భాలున్నాయి. జనంలో ఆయనకు అంత ఆదరణఉంది. కానీ తాజా వ్యాఖ్యలు వికటించాయి. తప్పితే ' తన వ్యాఖ్యలు ఎవరినైనా బాధిస్తే ఉపసంహరించుకుంటున్నా'ను అనే చిన్నపాటి క్షమాపణ చెప్పేందుకు కూడా ఆయన ముందుకు రాలేదు. దాంతో విషయంపై గలాభా చిలికిచిలికి గాలివానలా మారింది. అదెంతవరకు వెళ్లిందంటే కమల్‌హసన్ చెల్లని నాణెం వంటి వాడని కర్ణాటకకు చెందిన కేంద్ర మంత్రి, శోభా కరంద్లాజె విమర్శించేస్థాయికి తన సినిమాను ప్రోత్సహించుకోవడం కోసం కన్నడ భాషను అవమానించడం సరికాదన్నారు. ప్రస్తుతకాలంలో ఇలాంటివి సాధారణమైపోయాయి. మొన్నటికి మొన్న మధ్యప్రదేశ్ మంత్రిఒకరు ప్రధాని నరేంద్ర మోడీని కీర్తించే ఉత్సాహంలో సైన్యం వీరోచిత పోరాటాన్ని వివరిస్తున్న అధికారుల మీద నోరు పారేసుకుకుని సుప్రీంకోర్టు చేత చీవాట్లు తిన్న విషయమూ మనకు తెలుసు. ఆయన పక్కనే ఉన్న కన్నడ హీరో శివరాజ్‌కుమార్ కూడా ఇప్పుడు ఇరకాటంలో పడ్డారు. అంతా మన వాళ్లే కనుక కమల్‌హసన్ పెద్ద మనసుతో వారి మనోభావాల గురించి ఆలోచించడం సర్వశ్రేయోదాయకం. కమల్‌హసన్ తన సొంత చిత్ర 'ధగ్‌లైఫ్' విడుదల కోరుతూ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఎంతో సున్నితమైన విషయాన్ని గోటితో పోయే దానికి గొడ్డలితో పరిష్కరించుకోవాలని చూడడం దుస్సాహసమే. కమల్‌హసన్‌కు కన్నడిగుల్లో చాలా మంది అభిమానులున్నందున ఈ అంశానికి తెరదించుకోవడమన్నది 'నాయగన్' చేతుల్లోనే ఉంది. ఆ దిశగా కృషి చేయడమే మేలు. కోర్టు స్పష్టంగా జరిగినదానికి కేవలం క్షమాపణ మాత్రమే పరిష్కారమని దానివల్ల ఆ చిత్రానికి కోట్లాది రూపాయల ఆదాయంకూడా వస్తుంది కదా! అని అనునయంగా చెప్పినా కమల్‌హసన్ మరో ప్రయత్నానికి దిగారు. నేల విడిచి సాము చేయడమంటే ఇదే.

మీ ఆలోచనలు సదాచారమార్గం నుంచి మిమ్మల్ని దూరం చేసే సంకేతాలను ఇస్తున్నాయంటే దురదృష్టం మీకై కాచుకు కూర్చుంది అని భావించండి.



తిరుక్కురళ్

ఏమైనా సాధించడానికి మీ వద్ద సమయం అంటూ ఉండదు. అందుకే సమయాన్ని కల్పించుకోవాల్సి ఉంటుంది.



చార్లెస్ బర్గెస్

# వన్యప్రాణులకు కవ్వాల్ స్వర్గధామమేనా?

**అభయారణ్యంలో వన్యప్రాణుల కదలికలను అటవీశాఖకు అందించే వెసులుబాటును కలిగించేట్రాప్ కెమెరాల పరిస్థితి అంతంత మాత్రంగానే వుండడం, వాటి నిర్వహణ తడిసి మోపెడౌతున్నా ఉన్నతాధికారులు నిధులను సమకూర్చడం లేదనే క్రిందిస్థాయి ఉద్యోగుల ఆవేదనను అర్థంచేసుకునేవారే లేకపోవడం బాధాకరం. వన్యప్రాణుల సంరక్షణకోసం ఏర్పాటు చేసిన అభయారణ్యాల నుండి ప్రజలను అనివార్యంగా ఖాళీ చేయించాల్సిందే. అయితే వారికి చట్ట నియమాలను అనుసరించి సరైన పునరావా సాన్ని కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే. పరిస్థితులు డిమాండ్ చేసినప్పుడు అట వీశాఖ అధికారులకు అవసరమైన ఆయుధాలను సమకూర్చడంతో పాటు పోలీసు శాఖ సహకారంతో, యాంటీ పోచింగ్ స్క్వాడ్ సహకారంతో అటవీశాఖ సిబ్బంది క్షేత్రస్థాయి నుండి ఉన్నతస్థాయి అధికారుల వరకు అందరు పరిపూర్ణ సమన్వయంతో పనిచేస్తూ నిరంతర నిఘాతో వాటి రక్షణ బాధ్యతను అంగీకరించినప్పుడే పులులతో పాటు ఇతర వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమౌతుంది.**



డాక్టర్ నీలం సంపత్

తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం అటవీ విస్తీర్ణత కలిగిన అదిలాబాద్ జిల్లాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా వున్నప్పుడే 2012వ సంవత్సరంలోనే దేశంలో 42వ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌గా జన్నారం అటవీ డివిజన్లో పులుల సంరక్షణ కోసం కవ్వాల్ పులుల అభయారణ్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఓ వైపు జీవనది గోదావరి మరో వైపు మహారాష్ట్ర మధ్యలో 2015.45 చ.కిలో మీటర్ల విస్తీర్ణతలో ఏర్పాటైంది. కాగా దాని కోర్ జోన్ 893 చ.కిలోమీటర్ల పరిధిగా గుర్తించడమైనది. కాగా మిగతా 1122 చ.కిలోమీటర్ల అటవీ ప్రాంతం బఫర్ జోన్‌గా ప్రకటించబడి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించివుండడం గమనార్హం. మండు వేసవిలో గరిష్ఠంగా 47 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో,చలికాలంలో 6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో సగటున 100 మిల్లీ మీటర్ల వర్ష పాతంతో మధ్య భారతంలోని ఆకురాలే స్వభావం కలిగిన అడవి 673 రకాల వృక్షజాతులు,10 రకాల ఉభయ చరాలు,34 రకాల సరీ సృపాలు,310 రకాల పక్షిజాతులు,68రకాల క్షీరదాలతో అలరారుతూ పులుల శాశ్వత ఆవాసానికి అవసరమైన వెదురుతో కూడిన దట్టమైన అడవిగా గుర్తించబడినది. పులుల జీవనానికి అవసరమైన జింకలు, దుప్పులు,మెకాలు,అడవి దున్నలు, నీలుగాయిలు, సాంబారులు, అడవి పందుల లాంటి శాఖాహార జంతువుల లభ్యత పుష్కలంగా వుంటుంది. ఈ నేపథ్యంలో పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలోని తాడోబా, తిప్పేశ్వర్ టైగర్‌రిజర్వ్ ఫారెస్టుల నుండి కాగజ్ నగర్ టైగర్ కారిడార్ ద్వారా కవ్వాల్ పులుల అభయారణ్యానికి పులులను ఆకర్షించాలనేది అటవీశాఖ అధికారుల, వన్యప్రాణుల సంరక్షణ నిపుణుల లక్ష్యం. ఐతే వారి అంచనాలను కొంతమేర నిజం చేస్తూ తాడోబా, తిప్పేశ్వర్ పులుల అభయారణ్యాల నుంచి పులులు వలసబాట పట్టి కాగజ్ నగర్ టైగర్ కారిడార్‌లోకి ప్రవేశించడంతో పాటు ఆ ప్రాంతంలోనే స్థిర నివాసం ఏర్పరచుకోవడం జరిగింది. ఆ పులులలో ఒకటైన ఫాల్గుణ మరో మగపులి ద్వారా రెండు దఫాలుగా గర్భం దాల్చి ఎనిమిది పిల్లలకు జన్మనిచ్చి సూపర్ మామ్‌గా పేరు తెచ్చుకున్న వైనం గమనార్హం.ఈ సంఘటనతో పులుల సంరక్షణలో దేశ చరిత్రలో కాగజ్ నగర్ కారిడార్ గొప్పస్థానాన్ని సంపాదించుకుంది. ఈ ప్రాంత రాజకీయ నాయకులు, అధికారులు సైతం దానిని తమ విజయంగా క్లెయిమ్ చేసుకోవడం జరిగింది. ఐతే స్వల్పకాలంలోనే వారి సంతోషాన్ని ఆవిరి చేస్తూ ఆ టైగర్ కారిడార్‌లో నివసిస్తున్న ప్రజలకు, పులులకు మధ్య ఘర్షణ ప్రారంభమైంది. ఆ వైరుధ్యంలోనే గతంలో దరిగాంలో రెండు రోజుల వ్యవధిలో రెండు పులులు విష ప్రయోగం తో హత్యకు గురైనవి. తదనంతరం చెన్నూర్‌లో మరోపులి కొద్దికాలం తర్వాత ములుగులో మరోపులి ఆ తర్వాత నిన్నటికి నిన్న పెంచికల్ పేట్ రేంజ్‌లో స్థిర నివాసమేర్పరచుకుని జీవిస్తున్నమరోపులికె 8 వేటగాళ్ల చేతిలో విద్యుద్ఘాతంతో ప్రాణాలను కోల్పోయిన వైనం దిగ్భ్రాంతిని గొలిపేదే. ఈ తరహా సంఘటనలతో కవ్వాల్ బఫర్ జోన్, కారిడార్‌లోనే ఐదు పులుల కథ కంచికి చేరడంతో పాటు మిగతావి మిస్సింగ్ పులుల కోటాలో చేరుతున్న ఫలితంగా కవ్వాల్ పులుల అభయారణ్యం నిర్వహణపై పలు సందేహాలు తలెత్తుతున్న వైనం బాధాకరం. ఈ దురదృష్ట కర పరిణామాలతో 2012 నుండి



2022 వరకు కవ్వాల్ కోర్ ఏరియాలోకి ఒక్క పులి కూడా ప్రవేశించలేదు.ఎట్ట కేలకు 2022లో కడంలోని పెద్దూర్ రేంజ్‌లో చాలా తక్కు వ కాలంపాటు ఓ మైగ్రంట్ పులి బసచేసిందని అటవీశాఖా ధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత కవ్వాల్ టైగర్ సాంక్చువరీ అధికారుల ఎదురు చూపులకు తెరదీస్తూ గత సంవత్సరం కె.12 గా పిలవబడుతున్న మరోపులి కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్‌లోని కోర్ జోన్‌లోకి ప్రవేశించిందని అధికారులు ధృవీకరించడం జరిగింది. వివిధ రకాలైన విలువైన ఖనిజాల తవ్వకాలకోసం చేసే బ్లాస్టింగ్, కలప స్మగ్లింగ్, పశువులను మేపడం, అడవుల కాల్చివేత, బొగ్గుల తయారీకి చెట్లనరికి వేత, జింకలు, మెకాలు, సాంబారు, కుందేళ్ల వేట, రిజర్వ్‌అడవులలో పోడు నెపంతో గిరిజనేతరుల ప్రవేశం ద్వారా మానవాళి కదలికలు, అడవిలో మంటలు లాంటి కార్యకలాపాల మూలాన పులుల ఆవాసాలకు నష్టం కలుగుతుంది. తద్వార సదరు వన్యమృగాలు నూతన ఆవాసాల వేటలో జనావాసాల వైపు చొచ్చుకువచ్చే ప్రమాదాలు పెచ్చుమీరుతున్నాయి. ఈ నేపథ్యంలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కేంద్రంగా కొనసాగుతున్న జన్నారం ఫారెస్ట్ డివిజన్‌లో వన్యప్రాణుల సంరక్షణ కోసం యఫ్.డి.ఓ పర్యవేక్షణ అత్యంత కీలకమైనపాత్రను పోషించేదేననే దాంట్లో ఏ సందేహం అక్కరలేదు. ఐతే దురదృష్ట వశాత్తూ రెండేళ్లుగా జన్నారం ఫారెస్ట్ డివి జన్ ఇన్‌ఛార్జ్ యఫ్.డి.ఓ ల పాలనలో కునారిల్లుతోంది. ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే మెరికల్లాంటి ఐ.యఫ్. యస్ ఆఫీసర్లు అటవీశాఖలో అందుబాటులో వున్నప్పటికీ,వారిని సమర్థత, వృత్తిపరమైన సామర్థ్యాలతో సంబంధం లేని గురుకులాల నిర్వహణకో, హైదరాబాద్ అందాలకు మెరుగులు దిద్దే ఉద్యానవన శాఖలోనో నియమిస్తూ వారి సేవలను వినియోగిస్తున్నారు. మరోవైపు క్షేత్ర స్థాయిలో అటవీరక్షణ కోసం పనిచేసే యఫ్.యస్.ఓ ల,యఫ్.బి.ఓ ల కొరత మూలాన ఒక్కొక్కరు రెండు,మూడు సెక్షన్లు, బీట్లకు ఇన్ ఛార్జీలుగా పనిచేయాల్సి వస్తుండడంతో వారి పై ఒత్తిళ్లు పెరిగి తమ విధులకు న్యాయం చేయలేకపోతు న్నారు. నిన్నటికి నిన్న పెంచికల్ పేట రేంజ్‌లో విద్యు ద్ఘాతంతో పులి హత్య చేయబడిన సందర్భంగా ఆపెంచికల్ పేట్ రేంజ్ ఆఫీసర్ గత కొన్ని నెలలుగా కాగజ్‌నగర్ రేంజ్ కి సైతం ఇన్ఛార్జి రేంజ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నందున పని ఒత్తిళ్ల తో తన రేంజ్‌లో పులి కదలికలపై ఫోకస్ చేయలేక పోయాడేమోననే భావన కలుగుతోంది.అందుకేనేమో తన క్షేత్ర స్థాయి సిబ్బందికి తగు సూచనలను, ఇస్తూ దాని పగ్ మార్క్‌లను ట్రాక్ చేస్తూ,ట్రాప్ కెమెరాల ద్వారా దాని ప్రతి కదలికను గమనిస్తూ ఆ పులి ఏ వైపుకు పయనిస్తుందో, నిజానికది రిజర్వ్ ఫారెస్ట్‌లో వుందో లేదా ఆ సరిహద్దులను దాటి రెవెన్యూ భూములలోకి ప్రవేశించిందో లేదో తెలుసుకోవడంలో కాసింత ఆలస్యమైనందున ఆ పులి సజీవంగా కాకుండా మరణించిన స్థితిలోదొరికింది. ఈదుస్థితికి కారణంప్రభుత్వం అటవీశాఖ లో సముచిత సంఖ్యలో అధికారులను నియామకం చేయకపోవడం,ఆర్థిక వనరుల కొరత దృష్ట్యా ఒక అధికారికే రెండు మూడు బాధ్యతలను అప్పగించడమేనా ? లేదా రాజకీయ ఒత్తిళ్లతోనే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయా? అనేది మిలియన్ డాలర్లప్రశ్నగా మిగిలిపోతుంది. ఎందుకంటే గతంలో కాగజ్‌నగర్ ప్రాంతంలో ఎంతోఅంకిత భావం తో అటవీరక్షణ కోసం పనిచేసిన డి.యఫ్.ఓ లను తమ మాట వినడం లేదనే నెపంతో అధికార పార్టీకిచెందిన ప్రజాప్రతినిధులు చెప్పి మరీ బదలీ చేయించిన వైనం బహిరంగ రహస్యమే. అభయారణ్యంలో వన్యప్రాణుల కదలికలను అటవీశాఖకు అందించే వెసులుబాటును కలిగించేట్రాప్ కెమెరాల పరిస్థితి అంతంత మాత్రంగానే వుండడం, వాటి నిర్వహణ తడిసి మోపెడౌతున్నా ఉన్నతాధికారులు నిధులను సమకూర్చడం లేదనే క్రిందిస్థాయి ఉద్యోగుల ఆవేదనను అర్థంచేసుకునేవారే లేకపోవడం బాధాకరం. వన్యప్రాణుల సంరక్షణకోసం ఏర్పాటు చేసిన అభయారణ్యాల నుండి ప్రజలను అనివార్యంగా ఖాళీ చేయించాల్సిందే. అయితే వారికి చట్ట నియమాలను అనుసరించి సరైన పునరావాసాన్ని కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే. పరిస్థితులు డిమాండ్ చేసినప్పుడు అటవీశాఖ అధికారులకు అవసరమైన ఆయుధాలను సమకూర్చడంతో పాటు పోలీసు శాఖ సహకారంతో, యాంటీ పొచింగ్ స్క్వాడ్ సహకారంతో అటవీశాఖ సిబ్బంది క్షేత్ర స్థాయి నుండి ఉన్నతస్థాయి అధికారుల వరకు అందరు పరిపూర్ణ సమన్వయంతో పనిచేస్తూ నిరంతర నిఘాతో వాటి రక్షణ బాధ్యతను అంగీకరించినప్పుడే పులులతో పాటు ఇతర వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమౌతుంది. ●

# ప్రజల అభివృద్ధికి, సంస్కృతికి భాషే ఆధారం

డా.యండి.మహబూబ్ పాషా

మానవుడు ఇతర జంతువులతో పోలిస్తే అత్యున్నత స్థాయికి ఎదగడానికి కారణాల్లో భాష ప్రధానమైనది. అనాగరికత నుండి మానవుడికి నాగరికతవైపు నడిపించేది భాష. భాష మానవుని అస్తిత్వ స్వరూపం. ఇది వ్యక్తికి ఆలోచనలు, భావ వ్యక్తీకరణకు, అనుభూతులు జ్ఞానాన్ని ఇతరులతో పంచుకునే అవకాశాన్ని కలిగిస్తుంది. మనజ్ఞానం తరం నుంచి తరం ప్రయాణించడానికి భాషే అత్యంత ప్రధానం. వేదాలు, ఇతిహాసాలు పవిత్ర గ్రంధాలు పాశ్చ గ్రంథాలు అన్నీ భాషకు ప్రతిరూపాలే. అధ్యయనాలు, శాస్త్ర విజ్ఞానం ఇవన్నీ భాష ఆధారితమే. అటువంటి భాష బోధనల మనుగడకు ఇప్పుడు ప్రమాదం పొంచిఉంది. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు బోధన, పుస్తకాల రచన, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, చరిత్ర ఇవన్నీ భాష ద్వారానే సాధ్యమవుతున్నాయి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన భాషా శాస్త్రాలను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి విస్మరించే ప్రయత్నం చేస్తుంది. మాతృభూమి నుండి మానవ సంబంధాలను దూరం చేస్తున్నట్టు భాషా శాస్త్రాలను విద్యార్థులకు దూరం చేస్తున్న ప్రయత్నం జరుగుతుంది. డిగ్రీ విద్యా వ్యవస్థలో భాషా బోధనలపై తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల పై పలు అనుమానాలకు తావిస్తోంది. ఉన్నత విద్యా మండలి డిగ్రీ విద్యావ్యవస్థలో క్రెడిట్‌ల క్రీడ మొదలుపెట్టింది. యుజిసి ఆదేశాలంటూ లాంగ్వేజ్ మనుగడని ప్రశ్నార్థకం చేసే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం డిగ్రీవ్యవస్థలో భాషా శాస్త్రాల బోధనకు 20 క్రెడిట్లతో భాషా బోధనలు జరుగుతున్నాయి. అవి ఫస్ట్ఇయర్లో 4+4 క్రెడిట్‌లు సెకండ్ ఇయర్‌లో 3+3 క్రెడిట్‌లు థర్డ్ ఇయర్లో 3+3 క్రెడిట్‌లుగా మొత్తం 20 క్రెడిట్లో భాషాబోధన జరుగుతున్నాయి. అలాంటిది భాషా బోధనల క్రెడిట్లను కుదించే కుట్ర జరుగుతుంది. ఇదే జరిగితే తెలుగు,ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, సంస్కృతం భాషా బోధనలు చేసే అధ్యాపకుల జీవితాలు ఛిద్రమైపోతాయి. ప్రభుత్వ, ఎడెడ్, ప్రైవేటు ఇలా ప్రతి కళాశాలలో సగానికి సగం భాషా పండితులు రోడ్డున పడతారు. అంతే కాకుండా డిగ్రీ తర్వాత పీజీ చేయాలనే విద్యార్థుల ఆకాంక్షకు క్రెడిట్‌ల కోత అడ్డుకట్ట వెయ్యనుంది. దీనిని యావత్తు భాష ప్రేమికులు ముక్తకంఠంతో క్రెడిట్‌ల కోతను వ్యతిరేకిస్తున్నారు. డిగ్రీలో భాషా బోధనకు 20 క్రెడిట్ లేకుంటే విద్యార్థి భావోద్వేగం, మానవీయ విలువలు, విజ్ఞాన వికాసంకుంటుపడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విజ్ఞాన రంగ పోకడలు పెరిగిపోతున్న తరుణంలో కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న భాషా బోధనలను క్రెడిట్‌ల పేరుతో కోత పెడితే భాషా శాస్త్రాలు అధోఃపాతాలానికి తొక్కబడతాయని, మానవుని చరిత్ర,సంస్కృతి సాంప్రదాయాల ఆయుపట్టు భాషా శాస్త్రాలు. ఇంతటి ప్రాశస్తం కలిగిన భాషా శాస్త్రాలను విస్మరిస్తే మానవ జీవన గమనంలో వచ్చేమార్పులు అత్యంత భయానకంగా ఉంటాయి. టెక్కు హైటెక్ విద్యాభ్యాసం చేస్తున్న ప్రస్తుత విద్యార్థికి, మానవ విలువలు జోడించి టెక్నాలజీని సహితం మానవాళి వికాసానికి వినియోగించేలా చేసే బోధనలు భాషా బోధనా శాస్త్రాలు. ఇటువంటి భాష శాస్త్రాలను విస్మరిస్తే మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం పొంచి ఉంది. దేశభాషలందు తెలుగు లెస్స అని గర్వంగా చెప్పుకునే తెలుగోడి తెలుగు భాషను అభివృద్ధిపరిచి భావితరానికి అందించాలనే ఆలోచన లేనిపాలకవర్గాలు ఒక్కసారి ఆలోచించాలి. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి భాషా బోధనలను పూర్తిస్థాయిలో కొనసాగిస్తూ, తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, సంస్కృతం భాషా బోధనల క్రెడిట్లను యధాతథంగా ఉంచి మానవ సంబంధాలను, డిగ్రీలో భాషా బోధనలను బలోపేతానికి కృషి చేయాలి. ●

# ప్రజావాక్కు



## నైతిక విద్యను బోధించాలి

ఈరోజుల్లో విద్యార్థులు విజ్ఞానంలో, సాంకేతికతలో అభివృద్ధి చెందుతున్నా, నైతికవిలువల విషయంలో వెనుకబడిపోతున్నారు. ఇది మన సమాజానికి ప్రమాదకరమైన పరిణామం. విద్యకేవలం ఉత్తీర్ణతలకు పరిమితం కాకుండా, మంచివ్యక్తిత్వాన్ని రూపుదిద్దే దిశగాసాగాలి. అందుకే నైతికవిద్యను ప్రతిపాఠశాలలో తప్పనిసరిగా బోధించాలి. ఈసందర్భంలో మన తెలుగు సాహిత్యంలో అమూల్యమైన సుమతీ శతకంగురించి చెప్పుకోవాలి. బద్దెన కవి రచించిన ఈ శతకం చిన్న పద్యాలలో గొప్ప జీవన సత్యాలను బోధిస్తుంది. "తన కోపమే తన శత్రువు' "అప్పిచ్చువాడు వైద్యుడు' వంటి పద్యాలు చిన్న పిల్లలకే కాదు, పెద్దలకు కూడా మార్గదర్శకాలు.ఈశతకం సహజమైనభాషలో నైతికతను బోధిస్తూ మంచి జీవన పాఠాలను అందిస్తుంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## సొమ్మొకరిది సోకొకరిది

ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద స్థావరాలపైదాడి చేసి వాటిని ధ్వంసం చేయటమేకాక అక్కడ తలదాచుకుంటున్న ఉగ్రవాదులను హతమార్చారు.త్రివిధ దళాలు. ఆ తరువాత జరిగిన యుద్ధంలో తమ విశ్వరూపాన్ని చూపించి పాకిస్థాన్ సైనికులకు చెమటలు పట్టించారు. ఇక చేసేదేమీలేక పాకిస్థాన్ కాల్పుల విరమణకు సిద్ధపడింది. ఈసందర్భంగా మనదేశ సైనికుల శక్తి సామర్థ్యాలను, ధైర్య సాహసాలను ప్రతిఒక్క భారతీయుడు ప్రశంసించాలి. వారికి సెల్యూట్ చేయాలి.అయితే గతంలో ఇలాంటిసందర్భాలను ప్రభుత్వాధినేతలు తమ రాజకీయ లబ్ధికోసం ఉపయోగించుకున్నారు. సైనికులు సాధించిన విజయాన్ని తమ విజయంగా చెప్పుకున్నారు.

- మిథునం, హైదరాబాద్

## మాదకద్రవ్యాలపై నియంత్రణ అవసరం

మద్యం, మాదకద్రవ్యాలు ఊరూరా విచ్చలవిడిగా లభిస్తూ నవతరాన్ని దారితప్పిస్తున్నాయి. వీటిని అణచివేసేందుకు ఉక్కుపాదం మోపాలి. నవతరాన్ని కాపాడాలి. మద్యం, మాదకద్రవ్యాలు యువతకు అందకుండా ప్రభుత్వం నిఘా ఏర్పాటు చేయాలి. ఎవరైనా వీటిని అమ్మినట్లు తెలిసినా, చూసినా వారిని వెంటనే అదుపులోకి తీసుకొని కఠిన శిక్షలు విధించాలి.

- ఎం.రాజేష్, నల్గొండజిల్లా

## ప్రధానులపై విమర్శలెందుకు?

కాంగ్రెస్ పార్టీ మంచి కార్యక్రమాలతో సంక్షేమ పథకాలతోప్రజలకు దగ్గర అవుతుంది. ఆ పార్టీ నాయకులు ప్రజలను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. దేశవ్యాప్తంగా బలపడి తన పూర్వ వైభవాన్ని సాధించాలని ప్రయత్నిస్తున్నారు. దీంతో దడుసుకున్న బిజెపి తన అంబుల పొదిలో ఉన్న ఇ.డి అనే అస్త్రాన్ని ప్రయోగించి ఆపార్టీని నేలకూల్చాలని చూస్తోంది.మళ్లీ లేవకుండా చేయాలనే ఉద్దేశ్యంతో కుట్రలు, కుతంత్రాలు పన్నుతోంది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టి ఆ తరువాత శత్రుదేశాలతో పోరాడి విజయం సాధించి దశాబ్దాల పాట దేశానికి సేవ చేసి చివరికి దేశ సేవ చేస్తూనే తమ ప్రాణాలను విడిచిన దివంగత ప్రధానులను విమర్శల పాలు చేస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## వికలాంగుల నైపుణ్యాలు మెరుగుపరచాలి

వైకల్యం అనేది శరీరాలకి కానీ మనసుకు, నైపుణ్యాలకు, చైతన్యానికి అడ్డు కాదని వికలాంగులు వివిధ రంగాలలో నిరూపిస్తున్నారు.వికలాంగులలో ఉన్నతవిద్యావంతులు, రచయితలు, గాయకులు,ఆర్టిస్ట్, క్రీడలు,నటన,చిత్రకారులు, వివిధ సంస్కృతికరంగాలలో అద్భుతమైన ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయా రంగాలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో ఉన్న పేరు ప్రతిష్టలు పొందిన వారి చేత వికలాంగులకు ఉన్న వివిధ రకాల ఆసక్తి అభిరుచి కలిగిన రంగాలలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి. నైపుణ్య మెలకువలు నేర్పించాలి. వారి వెన్ను తట్టి ప్రోత్సహించాలి. ప్రభుత్వం ప్రోత్సహిస్తే అనేక రంగాలలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తారు.

- డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రపంచంలో ఊబకాయంతో బాధపడుతున్న వాళ్ల కోకొల్లలు. మనదేశంలో కూడా తక్కువేమీకాదు. ఈ ఒబెసిటికి ప్రధాన కారణం వ్యాయామలేమి. జంక్‌ఫుడ్ ఎక్కువ తీసుకోవడం అని నిపుణులు చెబుతుంటారు. మంచి ఆరోగ్యం పొందాలంటే చిరుతిళ్లు నిద్ర ముఖ్యంగా మానసిక ప్రశాంతత ఎంతో అవసరం. రోజుకు కనీసం పది నిమిషాలపాటు ధ్యానం చేయాలి. కష్టాలు కలకాలం ఉండవని గ్రహించాలి. నీరు ఎక్కువగా తాగాలి. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలి. పొగతాగడం, మందు వగైరాలకు వెంటనే స్వస్తి పలకాలి.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోనే బాల్యానికి స్వేచ్ఛ

రామ కిష్టయ్య సంగన భట్ల

ఇష్టం లేని పనిని వివిధ కారణాల వల్ల బలవంతంగా చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేయడమే బానిసత్వం. పిల్లలతో బలవంతంగా పని చేయించుకోవడం, బలవంతపు పెళ్ళిళ్లు, ఇళ్ళల్లో వెట్టి చాకిరి, వ్యవసాయ కూలీలు, పిల్లలను అమ్మడం, ఇటుక బట్టీలు, బలవంతపు పడుపువృత్తి, పిల్లల అక్రమ రవాణా లాంటి వివిధ రూపాలలో బానిసత్వం కనిపిస్తున్నది. భయ పెట్టీ, హింసించి, మోసగించి, బెదిరించి, వివిధ రకాలుగా శ్రమదోపిడీ జరగడం అనునిత్యం జరుగుతున్నదే. బాల కార్మికవ్యవస్థ నిర్మూలనకు కృషి జరిగితే తప్ప పరిష్కారం లేదని విజ్ఞుల భావన. ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాలకార్మికులుగానే ఉండిపోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవిఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమతలేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేనిస్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధరంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలుచేయాల్సిన పనులను సైతం వీరేచేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మిక శాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలనిభారత రాజ్యాంగంలోని 24వ నిబంధన స్పష్టంచేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసిపిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల




చేత పనిచేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసేచోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించక పోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరాధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపుపిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికిమించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియమించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. 1959 నవంబర్ 20న బాలల హక్కుల ప్రకటనను ఐరాస సర్వసభ్య సభ రూపొందించిన సందర్భంగా బాలలదినోత్సవాన్ని ప్రపంచ మంతటా జరుపుకోవాలని నిర్ణయించారు. 1989లో పిల్లల హక్కులపై నవంబర్ 14న ఓ బిల్లును ఐరాస ఆమోదించింది. ఈ బిల్లును ఆమోదిస్తూ 191 దేశాలు సంతకాలు పెట్టాయికూడా.బాలల హక్కుల సంబంధిత కఠిన చట్టాలు ఎన్నిఉన్నా చాలామంది పిల్లలు బాలకార్మికులుగానే మిగిలిపోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్ననిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతుమందిమన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా.దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5నుండి 15 సంవత్సరాల లోపు వయసుగల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదుకాని, మధ్యలో మాని వేసిన,అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకుకార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లల నందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్రమాన్నిఅమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం.అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి, నిర్బంధ ప్రాథమిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవగాహన కలిగించాలి. బాల కార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటుచేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధారపడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి. ●

# మీరేమైనా చరిత్రకారులా? క్షమాపణ చెప్పండి




## కమల్‌హాసన్‌ను మందలించిన కర్ణాటక హైకోర్టు

### క్షమాపణ చెప్పను.. కర్ణాటకలో 'థగ్‌లైఫ్' విడుదల ఆపేస్తా: కమల్

**బెంగళూరు, జూన్ 3:** తమిళ స్టార్ కమల్ హాసన్ వివాదంలో చిక్కుకున్నారు. తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. కమల్ వ్యాఖ్యలపై కర్ణాటకహైకోర్టు తీవ్రఆగ్రహం వ్యక్తం చేసింది. వాక్ స్వాతంత్ర్య హక్కును ప్రజల మనోభావాలను దెబ్బతీసేందుకు ఉపయోగించొద్దంటూ హెచ్చరించింది. ఈవివాదం నేపథ్యంలో కమల్ హాసన్ తాజా చిత్రం 'థగ్‌లైఫ్' ప్రదర్శనను నిషేధిస్తున్నట్లు 'ది కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్' ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై కమల్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తన రాబోయే చిత్రం థగ్ లైఫ్‌ను రాష్ట్రంలో విడుదల చేసి ప్రదర్శించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు.

ఈ పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు ఇవాళ విచారణ జరిపింది. విచారణ సందర్భంగా కమల్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

'క్షమాపణలు చెప్పకుండా కోర్టుకు వచ్చారా..?' అంటూ తీవ్రంగా మండిపడింది. 'మీరు కమల్ హాసన్ కావొచ్చు.. ఎంత పెద్ద నటుడైనా కావొచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు మీకు లేదు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. నీరు, భూమి, భాష ఇవి ప్రజలకు ముఖ్యమైనవి. ఈ దేశ విభజన భాషా ప్రాతిపదికన జరిగింది. ఏ భాష మరొక భాష నుంచి పుట్టదు. మీ వ్యాఖ్యలతో కర్ణాటక ప్రజల మనోభావాలను దెబ్బతీశారు. మీరేమైనా చరిత్రకారులా, లేక భాషావేత్తనా, ఏ ఆధారాతో ఆ వ్యాఖ్యలు చేశారు, కన్నడ ప్రజలు మిమ్మల్ని ఏమి అడిగారు, కేవలం క్షమాపణలే కదా. ఈ వ్యవహారంలో ఒక్క క్షమాపణ చెబితే సమస్య మొత్తం పరిష్కారం అవుతుంది అని న్యాయ మూర్తి నాగప్రసన్న వ్యాఖ్యానించారు

గురువారం విడుదలకానున్న కమల్ హాసన్ సినిమా థగ్ లైఫ్‌ను ఈ సందర్భంగా న్యాయస్థానం పరోక్షంగా ప్రస్తావించింది. కన్నడ భాషను ఉద్దేశించి మీరు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోండి. కర్ణాటకలోనూ కోట్లు సంపాదించుకోవచ్చు. మీకు కన్నడ ప్రజలు అక్కర్లేదని భావిస్తే ఆదాయాన్ని వదులుకోండని కమల్‌ను హైకోర్టు కోరింది. పబ్లిక్ సెంటిమెంటును ఎవరు దెబ్బతీసినా తాము ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చింది. కన్నడ ప్రజలను బాధ పెట్టేలా మాట్లాడింది మీరు, ఇప్పుడేమో క్షమాపణ చెప్పనని వాదిస్తున్నారు. కర్ణాటక ప్రజల సెంటిమెంట్‌ను మీరు తక్కువ అంచనా వేశారు. నా మాటల వల్ల ఎవరికైనా బాధ కలిగి ఉంటే క్షమించండి అనిమీరుప్రకటించండి అని కమల్‌కు న్యాయమూర్తి నిర్దేశించారు. కన్నడ ప్రజలకు కమల్ హాసన్ క్షమాపణ చెప్పకుంటే థగ్ లైఫ్ సినిమాను తమ రాష్ట్రంలో రిలీజ్ చేయనిచ్చేది లేదని కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వార్నింగ్ ఇచ్చింది. అయితే తాను క్షమాపణ చెప్పేది లేదని ఇప్పటికే కమల్ స్పష్టం చేశారు. తాను మాట్లాడిన దాంట్లో తప్పేం లేదన్నారు. ఇది ప్రజాస్వామిక దేశమని, చట్టంపై తనకు నమ్మకం ఉందన్నారు. ఇదే విషయమై కర్ణాటక ఫిలింఛాంబర్‌కు లేఖరాసారు. తమిళ, కన్నడ ప్రజలు ఒకే కుటుంబం అన్నదే తన ఉద్దేశ్యం తప్ప కన్నడ భాషను తక్కువచేసి మాట్లాడాలన్నది నా అభిమతం కాదని అన్నారు.

**కర్ణాటకలో విడుదలచేయడంలేదు...!**

కాగా థగ్‌లైఫ్ సినిమాను కర్ణాటకలో విడుదల చేయకూడదని కమల్‌హాసన్ నిర్ణయించారు. థగ్‌లైఫ్ సినిమా ఈవెంట్‌లో కన్నడభాషపై చేసిన వ్యాఖ్యల పట్లరేగిన దుమారంపై కర్ణాటక హైకోర్టుకూడా కమల్‌కు చురకలు వేసింది. ఈక్రమంలో సిని మాను నిషేధిస్తామని ప్రకటించిన కర్ణాటక ఫిలిం ఛాంబర్‌కు ధీటుగా ఈ సినిమాను ఇప్పటికిప్పుడు కర్ణాటకలో విడుదలచేయాలని భావించడంలేదని కమల్ హాసన్ స్పష్టంచేసారు.

వివాదం ఇలాగేఉంటే కర్ణాటకలో థగ్‌లైఫ్ సినిమా విడుదల చేయరని న్యాయవాది కోర్టుకు తెలిపారు. కెఎఫ్‌సిసితో సంప్రదింపులు జరిపేందుకు గాను వారం గడువు ఇవ్వాలని నిర్మాత న్యాయవాది కోరడంతో తదుపరి విచారణను న్యాయస్థానం ఈనెల 10కి వాయిదావేసింది.

# జి-7 సమావేశాలకు ఆహ్వానం లేదా?



## ప్రధాని హాజరుపై ఇంకా సందిగ్ధం

### కెనడాలోని అల్బెర్టాలో 15 నుంచి శిఖరాగ్ర సదస్సు

**న్యూఢిల్లీ, జూన్ 3:** కెనడా ఆతిథ్యమిస్తున్న ప్రతిష్ఠాత్మక జీ7 కూటమి శిఖరాగ్ర సమావేశానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈసారి దూరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇది దౌత్యపరమైన వైఫల్యమని పేర్కొంది. ఆరేళ్ల కాలంలో ప్రధాని మోడీ జీ7 సమావేశానికి హాజరుకాకపోవడం ఇదే తొలిసారి. కెనడాలోని అల్బెర్టా ప్రాంతంలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితులు, రష్యా ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం, ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఇతర కీలక సవాళ్లపై సభ్యదేశాల అధినేతలు చర్చించనున్నారు. అయితే, ఈ కీలక భేటీకి హాజరు కావాల్సిందిగా భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ఆహ్వానం అందలేదు.

ఒకవేళ చివరి నిమిషంలో ఆహ్వానం లభించినప్పటికీ, ప్రస్తుతం భారత్ కెనడా మధ్య నెలకొన్న ఉద్రిక్త సంబంధాల నేపథ్యంలో ప్రధాని మోడీ ఈ పర్యటనకు సుముఖత చూపకపోవచ్చనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే, గతఆరేళ్లలో ప్రధాని మోడీ జీ7 సదస్సుకు హాజరుకాని తొలి సందర్భం ఇదే అవుతుంది. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో స్పందించింది. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్‌మాట్లాడుతూ, జీ7 కూటమి సభ్య దేశాలైన అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, జపాన్, ఇటలీ, కెనడా దేశాధినేతలతో పాటు బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా వంటి దేశాలకు కూడా ఆహ్వానాలు అందాయనితెలిపారు. 2014కు ముందు జీ8గా ఉన్న సమయంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు క్రమం తప్పకుండా ఆహ్వానాలు అందేవని, 2014 తర్వాత కూడా ఈ సంప్రదాయం కొనసాగిందని గుర్తుచేశారు. అయితే, ఆరేళ్లలో తొలిసారి భారత ప్రధానికి ఆహ్వానం అందకపోవడం దౌత్యపరంగా ఎదురైన భంగపాటేనని ఆయన విమర్శించారు.

భారత్ పాకిస్థాన్ మధ్య వర్తిత్వానికి అమెరికాను అనుమతించడం వంటి పరిణామాల తర్వాత ఇది మరో దౌత్యపరమైన వైఫల్యంగా ఆయన అభివర్ణించారు. జీ7 కూటమిలో భారత్ సభ్యదేశం కానప్పటికీ, ఆతిథ్య దేశాల ప్రత్యేక ఆహ్వానంమేరకు భారత ప్రధానులు గతంలో పలుమార్లు ఈ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొన్నారు. గత ఏడాది ఇటలీలో జరి గిన జీ7 సదస్సుకు భారత్‌తో పాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికాకు చెందిన పలు అభివృద్ధి చెందు తున్న దేశాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు.



# 24 గంటల్లో 1,430 మంది ఉక్రెయిన్ సైనికులు హతం

## రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడి

**మాస్కో, జూన్ 3:** ఒకవైపు రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం చర్చలకు సన్నాహాలు జరుగుతున్నప్పటికీ మరోవైపు ఇరదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. గత 24 గంటల్లో ఉక్రెయిన్‌పై తమ బలగాలు చేసిన దాడుల్లో 1,430 మందికిపైగా ఆ దేశ సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కీవ్‌లో డ్రోన్లు, క్షిపణులు, సాయుధ పోరాట వాహనాలు, ఫిరంగి తుపాకులను ధ్వంసం చేశామన్నారు. మరోవైపు మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధంలో తమ సైన్యం దాదాపు 1 మిలియన్ రష్యన్ సైనికులను హతమార్చిందని ఉక్రెయిన్ సాయుధ దళాల జనరల్ స్టాఫ్ ఆఫీస్ ప్రకటించింది. యుద్ధంలో మొత్తం 9,90,800 మంది రష్యన్ సైనికులు మరణించారని.. అందులో 1,100 మంది సైనికులు గత 24 గంటల్లో మరణించారని పేర్కొంది. తమ దాడుల్లో రష్యా 10,881 ట్యాంకులు, 22,671 సాయుధ పోరాట వాహనాలు, 50,607 ఇంధన ట్యాంకులు, 28,623 ఫిరంగి వ్యవస్థలు, 1,402 బహుళ ప్రయోగ రాకెట్ వ్యవస్థలు, 1,176 వైమానిక రక్షణ వ్యవస్థలు, 384విమానాలు, 41 యుద్ధ విమానాలు, 336 హెలికాప్టర్లు, 38,748 డ్రోన్లు, 28 నౌకలు, ఒకజలాంతర్గామిని కోల్పోయిందని ఉక్రెయిన్ జనరల్ స్టాఫ్ తెలిపారు.

రష్యా, ఉక్రెయిన్ మధ్య సోమవారం తుర్కియేలోని ఇస్తాంబుల్‌లోని సిరగాన్ ప్యాలెస్‌లో తుర్కియే విదేశాంగ శాఖ మంత్రి హకన్ ఫిదాన్ అధ్యక్షతన సోమవారం రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. కాల్పుల విరమణ షరతులపై వారు చర్చించారు. అవి ఫలితమిచ్చినట్లు ఏ వర్గమూ ప్రకటించలేదు. ఈ చర్చలకు ముందు ఉక్రెయిన్ రష్యాపై అతిపెద్ద దాడి చేయడం గమనార్హం. దీనిని ప్రతిగా మాస్కో సైతం ఉక్రెయిన్‌లో 1,000 కిలోమీటర్ల దూరం వెళ్లి.. 472 డ్రోన్‌లతో విరుచుకుపడింది.

# విద్యార్థులకు ఒకటో తరగతి నుంచే బేసిక్ మిలటరీ శిక్షణ

## మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి వెల్లడి!

**ముంబయి, జూన్3:** మహారాష్ట్రలో ఇకపై 1వ తరగతి నుంచే విద్యార్థులకు బేసిక్ మిలిటరీ శిక్షణ నివ్వాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లోదేశభక్తి, క్రమశిక్షణ, శారీరక వ్యాయామం వంటి సద్గుణాలు పెంపొందించడానికి బేసిక్ మిలిటరీ శిక్షణ ఇస్తామని మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి దాదా భూసే పేర్కొన్నారు. దీనిద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే విషయంపై వారికి అవగాహన ఉంటుందన్నారు. దీనికోసం విద్యార్థులకు మాజీ సైనికులతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో మాజీ సైనికులు విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశం పట్ల ప్రేమ పెరుగుతుందని వ్యాఖ్యానించారు. ఈ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారని విద్యాశాఖ మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి క్రీడా ఉపాధ్యాయులు, నేషనల్ క్యాడెట్ కార్ప్స్, స్కౌట్స్, గైడ్స్‌తో పాటు 2.5 లక్షల మంది రిటైర్డ్ సైనికుల సహాయం తీసుకుంటామని దాదా భూసే పేర్కొన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి, అనంతరం భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఈ ప్రతిపాదనను తీసుకువచ్చినట్లు తెలిపారు.

# మేము మీ భాగస్వామిగా ఉంటాం

## చైనాకు యూనస్ వినతి



**ఢాకా, జూన్ 3:** చైనా అత్యధిక పెట్టుబడులు పడితే తమ దేశ ఆర్థిక వ్యవస్థ మలుపు తిరుగుతుందని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ పేర్కొన్నారు. చైనా-బంగ్లా వాణిజ్యం, పెట్టుబడులకు సంబంధించిన సదస్సును యూనస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ ఇన్వెస్ట్‌మెంట్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. దీనికి చైనా వాణిజ్య మంత్రి వాంగ్ వెంటావో ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనస్ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా తయారీరంగంలో చైనా కంపెనీలు పేరుగాంచాయన్నారు. చైనాతో కలిసి పనిచేయాలనుకుంటున్నట్లు వ్యాఖ్యానించారు. తమ దేశంలో బీజింగ్ పెట్టుబడులు పెడితే దేశ ఆర్థికవ్యవస్థ మలుపు తిరుగుతుందన్నారు. ఇక, దేశ ఆర్థిక వృద్ధిని మెరుగుపరిచి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంగా తాము ఉన్నట్లు తెలిపారు. పెట్టుబడులు మెరుగుపరచడం, చట్టాలను క్రమబద్ధీకరించడం, వ్యాపార కార్యకలాపాలకు అనుకూలమైన వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యం పెరుగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని చైనా కంపెనీలకు సూచించిన ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌కు యూనస్ కృతజ్ఞతలు తెలిపారు.

నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఇటీవల యూనస్ చైనాలో పర్యటించిన విషయం విదితమే. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కూడా భేటీ అయ్యారు. బంగ్లా ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి చైనా నుంచి పెట్టుబడులను పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తీస్తా నది సమగ్ర నిర్వహణ, పునరుద్ధరణ ప్రాజెక్టులో పాల్గొనడానికి చైనా కంపెనీలను బంగ్లాదేశ్ స్వాగతించింది. డ్రాగన్ ఇస్తున్న రుణాలకు వడ్డీలను తగ్గించాలని, ఆ దేశ నిధులు అందుతున్న ప్రాజెక్టులకు కమిట్‌మెంట్ ఫీజ్‌ను మాఫీ చేయాలని, పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

# హనీమూన్‌కు మేఘాలయ వెళ్లిన జంట అదృశ్యం!



## భర్త మృతదేహం లభ్యం, ఆచూకీ తెలియని భార్య..

**భోపాల్, జూన్ 3:** గత నెల 20న హనీమూన్ కోసం మేఘాలయ వెళ్లిన ఓ జంట అదృశ్యమైన 11 రోజుల తర్వాత భర్త రాజా రఘువంశీ (29) మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అతడి భార్యసోనమ్ ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మే 23న సోహ్రాలోని ఈస్ట్ కాశీ హిల్స్ జిల్లాలో ఈ జంట అదృశ్యమైన ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. నోంగ్రియాట్ గ్రామంలోని ఓ అతిథిగృహం నుంచి బయటకు వెళ్లిన కొద్ది గంటల్లోనే వీరు అదృశ్యమైనట్లు అధికారులు తెలిపారు. అయితే సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో రఘువంశీ మృతదేహాన్ని గుర్తించినట్లు వెల్లడించారు. నోంగ్రియాట్ గ్రామం నుంచి 20 కిలోమీటర్ల దూరంలో అతడి మృతదేహాన్ని గుర్తించి హత్య కేసుగా నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌పోర్టు వ్యాపారి రాజా రఘువంశీ మృతిపై అతడి సోదరుడు సచిన్ రఘువంశీ ఇండోర్‌లో స్పందించాడు. 'నా సోదరుడి హత్య కేసు మిస్టరీని ఛేధించేందుకు సిబిఐతో దర్యాప్తు చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. నా సోదరుడిని కోల్పోయా కానీ నా మరదలు సోనమ్‌ని పోగొట్టుకొనేందుకు సిద్ధంగా లేము. ఆమె ఎక్కడ ఉందో ప్రభుత్వం గుర్తించాలి. సెర్చ్ ఆపరేషన్‌లో సైన్యం సహాయం తీసుకోవాలని నేను మొదటి నుంచీ డిమాండ్ చేస్తున్నా. నా సోదరుడి మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండటంతో గుర్తించడం కష్టమైంది. కానీ అతడి పేరును 'రాజా' అని చేతిపై టాటూ వేయించుకున్నాడు. మేఘాలయలో భారీవర్షాలు కురుస్తుండటంతో నా వాటర్ ప్రూఫ్ స్మార్ట్‌వాచ్ పెట్టుకుని వెళ్లాడు ఆ వాచి చేతికి ఉండటంతో అతడేనని గుర్తించడం సులువైంది. అని వివరించాడు. 'నా సోదరుడి హత్య, అతడి భార్యఅదృశ్యం కేసులో మేఘాలయలోని స్థానిక హోటల్, రెస్టారెంట్ సిబ్బంది, గైడ్‌లు, ద్విచక్రవాహనాలు అద్దెకు ఇచ్చే వ్యక్తులపై అనుమానం ఉంది. వారిని పోలీసులు గట్టిగా విచారించాలి ' అని కోరాడు. రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగగా, 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయాకు వెళ్లారు. అయితే ఈ జంట మే 22న ఓ ద్విచక్రవాహనాన్ని అద్దెకు తీసుకుని మౌలాకియాత్ అనే గ్రామానికి చేరుకున్నట్లు మేఘాలయ అధికారులు తెలిపారు. ద్విచక్రవాహనాన్ని అక్కడపార్క్‌చేసి అక్కడే ఉన్న ప్రసిద్ధిగాంచిన 'లివింగ్ రూట్ వంతెన'ను చూసేందుకు వెళ్లారనితెలిపారు. రాత్రిఅక్కడబసచేసి మర్నాడు ఉదయం బయటకు వెళ్లారని వివరించారు. ఈ జంట ప్రయాణించిన ద్విచక్రవాహనాన్ని మే 24న షిల్లాంగ్ , సోహ్రా రోడ్డులో ఓ కేఫ్ వద్ద గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం గ్రామస్థుల సహకారంతో గాలింపు చర్యలు కొనసాగించినట్లు చెప్పారు.

# జస్టిస్ వర్మను ప్రాసిక్యూట్‌చేయాలి

## చీఫ్‌జస్టిస్‌కు బాంబే లాయర్స్ అసోసియేషన్ లేఖ


**న్యూఢిల్లీ, జూన్ 3:** జడ్జి ఇంట్లో నోట్లకట్టల వ్యవహారంపై విచారణ ఎదుర్కొంటున్న హైకోర్టు జడ్జి యశ్వంత్‌వర్మను ప్రాసిక్యూట్ చేయాలని కోరుతూ బాంబే లాయర్స్ అసోసియేషన్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయికి లేఖరాసింది. అప్పటి చీఫ్‌జస్టిస్ సంజీవ్ ఖన్నా ఇటీవలే రాష్ట్ర పతి ద్రౌపదిముర్ము, ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాసారు. ముగ్గురుసభ్యుల కమిటీ సిఫారసులు, జడ్జి స్పందనను కూడా తెలియజేస్తూ లేఖరాసారు. కాగా బాంబే లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అహ్మద్ ఎం అబ్ది, కార్యదర్శి ఏక్‌నాథ్ ఆర్ ధోకలేలు సంతకంచేసిన లేఖను అసోసియేషన్ చీఫ్‌రుస్టిస్‌కు పంపించింది. ఇప్పటికే సర్వోన్నత న్యాయస్థానం గతనెల 21వ తేదీ దాఖలయిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని తిరస్కరించడంతో బిఎల్ఎ లేఖరాసింది. విచారణకు ముందుగానే దాఖలుచేసిన పిల్ అని సుప్రీం కోర్టు కొట్టివేసింది. పిటిషనర్లు సరైన అధికార యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచించింది. జడ్జిపై క్రిమినల్ ప్రాసిక్యూషన్‌తో పాటు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని డిమాండ్‌చేసింది.

# నెతన్యాహు మోస్ట్ వాంటెడ్ ఢిల్లీలో వెలిసిన పోస్టర్లు

**న్యూఢిల్లీ,జూన్ 3:** గాజాపై ఇజ్రాయెల్ సైనిక చర్యలు తీవ్రమవుతున్న వేళ, దేశ రాజధాని ఢిల్లీలో ఒక అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును వాంటెడ్ అంటూ పేర్కొంటూ వెలసిన పోస్టర్లు, బెల్జియం దౌత్య కార్యాలయ ప్రాంగణంలో కనిపించడం సంచలనంగా మారింది. ఈ ఘటనకు బాధ్యుడని భావిస్తున్న ఎంబసీ సిబ్బంది ఒకరిని ఢిల్లీపోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చాణక్యపురి లోని దౌత్యవేత్తల నివాస ప్రాంతంలోని బెల్జియం ఎంబసీ కాంపౌండ్‌లోని రెండు స్తంభాలపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఫోటోతో కూడిన వాంటెడ్ పోస్టర్లు దర్శనమిచ్చాయి.

# 'సిందూర్'పై ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటుచేయాలి

## ప్రధానికి 16 ప్రతిపక్షాల డిమాండ్



**న్యూఢిల్లీ, జూన్ 3:** ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు ప్రత్యేకపార్లమెంటు సమావేశం ఏర్పాటుచేయాలని దేశంలోని 16 ప్రతిపక్ష పార్టీలు డిమాండ్‌చేసాయి. ఇండియాకూటమి పార్టీలు ఈ సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రధాని నరేంద్రమోడీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసాయి. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆర్జేడి, సమాజ్‌వాదిపార్టీ, శివసేన(యుబిటి) పార్టీలప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇండియా కూటమి ఎంపిలు ఇందుకు సంబంధించి ఒక లేఖపై సంతకాలుచేసి ప్రధానమంత్రికి అందించాలని నిర్ణయించారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి ఆపరేషన్ సిందూర్, పహల్గాంవ్ దాడి జమ్ము సరిహద్దుల్లో ఇళ్లు నష్టపోయినవారికి సాయం వంటి వాటిపై చర్చించాలని పట్టుబట్టారు. కాంగ్రెస్ ప్రతినిధి జైరామ్‌రమేష్, దీపేంద్ర హుడా, టిఎంసి నేత డెరెక్ ఓబ్రెయిన్, ఎస్‌పీ రామ్‌గోపాల్ యాదవ్, ఆర్‌జెడి మనోజ్‌ఝా, శివసేన యుబిటి సంజయ్‌రౌత్‌లు ఈ సమా వేశంలో పాల్గొన్నారు. డిఎంకె పార్టీ ఎంపిలు కూడా సమావేశానికి వచ్చారు. కరుణానిధి శతజయంతి కార్యక్రమాలుండటంతో సంతకాలు చేసి వెళ్లిపోయారు. ఎన్సీపీ, సిపిఎం, ఐఎంఎల్, సిపిఐ, ఆర్ఎస్‌పీ, విడుదలై చిరుతైగల్ కట్చి, కేరళ కాంగ్రెస్, ఎండిఎంకె, సిపిఐఎంఎల్, లిబరేషన్ వంటివారు కూడా ఈ లేఖపై సంతకాలుచేసారు. ఆమ్ ఆద్మీపార్టీ మాత్రం సమావేశానికి హాజరుకాలేదు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేయాలని ప్రత్యేక లేఖరాయాలని నిర్ణయించింది. ఎన్సీపీ ఎస్‌పి కూడా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేయాలన్న పార్టీల కూటమిలోకి రాలేదు. ప్రతిపక్ష పార్టీలు ఎక్కువశాతం పహల్గాంవ్ ఉగ్రదాడి తర్వాత ప్రత్యేక సమావేశాలు ఎందుకు ఏర్పాటు చేయడంలేదన్న వాదనలు లేవదీస్తున్నారు.

# భారత్‌ను టార్గెట్ చేసేవారికి దూరంగా ఉండండి

## కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్

**ఒట్టావో, జూన్ 3:** భారత్‌ను టార్గెట్ చేస్తున్న వేర్పాటువాద శక్తులతో సంబంధాలు తెంచుకోవాలని కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్ ఆ దేశంలోని రాజకీయ పార్టీలకు సూచించారు. కెనడాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకునే ఏ పార్టీ అయినా భారత్‌తో సమస్యలు సృష్టించిన వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోకపోతే న్యూఢిల్లీతో.. కెనడా ఎప్పటికీ స్నేహపూర్వకమైన, బలమైన సంబంధాలను కొనసాగించలేదన్నారు. భారత్‌ను విభజించాలని చూసే అరాచక శక్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని రాజకీయ పార్టీలకు సూచించారు. వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోవడానికి ఇప్పటివరకు వివిధ రాజకీయ పార్టీలు ఎందుకు ఆలస్యం చేశాయో తనకు తెలియదని హార్పర్ అన్నారు. తన పదవీకాలంలో ఇటువంటి విషయాలకు దూరంగా ఉన్నామని.. ప్రస్తుత రాజకీయ పార్టీలు కూడా అదే విధానాన్ని పాటిస్తాయని తాను భావిస్తున్నానని తెలిపారు. ఎన్నో యేళ్లుగా కెనడాకు మిత్ర దేశంగా ఉన్న భారత్‌తో తిరిగి బలమైన సంబంధాలు ఏర్పచుకోవాలంటే ఇప్పటివరకు కెనడాకు, భారత్‌కు ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని, జిహాదీలు, యాంటీసెమిట్‌లు, ఖలిస్థానీలు వంటి విభజన సమూహాలను ప్రోత్సహించడం ఆపాలన్నారు. ఇది మాత్రమే ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు.

# ప్రీమియం ప్రభుత్వానిది.. బెనిఫిట్ అదానీకి!



## రాహుల్ తీవ్ర ఆరోపణలు

**న్యూఢిల్లీ, జూన్ 3:** ప్రభుత్వరంగంలోని ఎల్ఐసి ఆదానిగ్రూప్‌లో ఐదువేల కోట్లు పెట్టుబడులు కుమ్మరించడంపై తీవ్ర ఆరోపణలుచేసారు. ప్రీమియం ప్రభుత్వానిది, బెనిఫిట్ ఆదానికి అని వ్యాఖ్యలుచేసారు. ప్రైవేటు సంస్థలకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వ సంస్థల నిధులు దుర్వినియోగంచేస్తున్నారని, ప్రభుత్వసంస్థల నిధులు భారీ మొత్తంలో పెట్టుబడులు ఎందుకు పెట్టారో తెలియజెప్పాలన్నారు. మనీ, పాలసీ, ప్రీమియంలు ప్రభుత్వానివని, సెక్యూరిటీ, సర్దుబాటు, బెనిఫిట్ మొత్తం ఆదానికి చేకూరుస్తున్నారని రాహుల్ తన సోషల్ మీడియాలో పోస్టు చేసారు. ఆదాని పోర్టులు, స్పెషల్ ఎకనమిక్ జోన్‌లు భారత్‌లోని అతిపెద్దసమీకృత రవాణా సంస్థగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 15 ఏళ్ల నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్లను ఆదాని సెజ్ ఎల్ఐసినుంచి సమీకరించింది. ఈ ఎన్‌సిడి లకు సాలీనా7.75 కూపన్‌రేటును ప్రకటించింది.

ఆప్‌సెజ్ ఆర్థిక స్థిరత్వం పటిష్టంగా ఉందని, దేశీయంగా క్రెడిట్‌రేటింగ్ స్థిరంగాను, ట్రిపుల్ ఎ రేటింగ్‌తో ఉంది. కాగా వీటిని ఎల్ఐసి పూర్తిగా కొనుగోలుచేసింది. బిఎస్ఇలో ఈ డిబెంచర్లను లిస్టింగ్ చేస్తున్నట్లు ఆప్‌సెజ్ ప్రకటించింది. ప్రజలనుంచి ప్రీమియం రూపంలో వసూలు చేసిన సొమ్మును ఎల్ఐసి భారీ ఎత్తున ఆదాని గ్రూపులో పెట్టుబడులుపెట్టిందని ఆరోపించారు. ఎల్ఐసి ప్రభుత్వరంగంలోని ఆర్థిక సంస్థ కాగా భారతీయ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతోంది.

# నగర, పట్టణ ప్రాంతాల్లో చెత్త సమగ్ర నిర్వహణపై ప్రత్యేక ప్రణాళిక

**విజయవాడ,జూన్ 3,ప్రభాతవార్తప్రతినిధి:**, నగర,పట్టణ ప్రాంతాల్లో అధ్వాన్నంగా మారుతున్న చెత్త సమగ్ర నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించింది. సర్క్యులర్ ఎకానమి పేరుతో ప్రస్తుతం సేకరిస్తున్న చెత్త నుండి తొమ్మిది రకాల వస్తువులను ఆదాయ వనరులుగా గుర్తించింది. అక్కడే చెత్తను నిర్వహించడంతోపాటు సేకరించిన వస్తువులనూ అక్కడికక్కడే కొనుగోలుదారులకు అమ్మే విధంగా ప్రణాళిక సిద్ధం చేసింది. మిగిలిన పొడిచెత్త నుండి విద్యుత్ తయారీకి గుంటూరు, విశాఖపట్నంలో ఉన్న చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు తరలించాలని నిర్ణయించారు. దీనిపెముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. చెత్త నుండి సేకరించే మెటీరియల్ ఎవరు కొంటారు, ఎవరికి అమ్మాలనే అంశాలపై సంస్థ ప్రతినిధులు సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు. ప్రస్తుతం నగర ప్రాంతాల్లో సేకరిస్తున్న చెత్త నుండి ప్లాస్టిక్, గ్లాసు, పేపర్, కార్డ్‌బోర్డు, క్లాత్ వంటి తొమ్మిది రకాల వస్తువులను వేరు చేయనున్నారు. దీనికోసం ప్లాంట్లలో ఆధు నాతన పద్ధతితో యంత్రాలను వినియోగించ నున్నా రు. అక్కడ మానవ వినియోగాన్ని తగ్గించనున్నారు. మిగిలిన చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు. దీనికోసం కడప, కర్నూలు, విశాఖపట్నం, గుంటూరులో ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. దీంతోపాటు కంపోస్ట్ ఎరువుల తయారీ కూడా చేపట్టనున్నారు. చెత్త సేకరణ ద్వారా వచ్చే ఆహార వ్యర్థాల ద్వారా కంపోస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకో నున్నారు. సేంద్రీయ ఎరువుల ద్వారా పొలాల్లో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. డంపింగ్ యార్డులు లేకుండా చర్యలు చెత్త నిర్వహణలో భాగంగా నగర ప్రాంతాల్లో డంపింగ్ యార్డులు ఎత్తేయనున్నారు. ఇప్పటికే చెత్త నిర్వహణ పట్టణ ప్రాంతాలకు పెద్ద సమస్యగా ఉంది. నగరాల్లో తయారయ్యే చెత్తను చుట్టుపక్కల గ్రామాల సమీపాల్లోని ప్రభుత్వ స్థలాల్లో వేస్తున్నారు. అక్కడ ఇదొక పర్యావరణ సమస్యగా తయారవుతోంది. దీని తరలింపు కూడా ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా ఉండటంతో చెత్తను ఎక్కడికక్కడ సేకరించి ఆదాయ కేంద్రాలకు తరలించనున్నారు. భవిష్యత్‌లో డంపింగ్ యార్డులు లేకుండా చేయాలనేది తమ ఉద్దేశంగా ఉం దని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు చెప్పారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 1000 టన్నులకుపైబడి చెత్త ఉత్పత్తి అవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో వస్తున్న చెత్తను కూడా కలిపితే ఇది ఇంకా పెరుగుతుంది. ప్రస్తుతం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ చెత్త నిర్వహణపై దృష్టి సారించారు. సేకరించిన చెత్తను రాష్ట్రంలో 52 పాయింట్లకు తరలించనున్నారు.

అక్కడ చెత్త నుండి తొమ్మిది రకాల వస్తువులను వేరుచేసి వాటిని అమ్మడం ద్వారా సంపద సృష్టి కేంద్రాలుగా మార్చనున్నారు.

## ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలి : మంత్రి అనగాని

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** వెన్నుపోటు దినమంటూ జగన్ కొత్త నాటకానికి తెరలేపారని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు . ఐదేళ్ల ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. జూన్ 4న వైకాపా నేతలు పశ్చాత్తప దినంగా నిర్వహించుకోవాలి. కూటమి ప్రభుత్వ పాలన చూసి ఆ పార్టీ నేతలు ఓర్వలేకపోతున్నారు. అలవాటు ప్రకారం అసత్యాల ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. తల్లి చెల్లిని వెన్నుపోటు పొడిచిన జగన్‌ను ప్రజలు నమ్మట్లేదు. ఇదే వైఖరి కొనసాగితే వైకాపా పరిస్థితి గుండుసున్నానే అని అనగాని విమర్శించారు. దళితులను జగన్ దగా చేసిన చరిత్రను ప్రజలు ఎవరూ మర్చిపోలేరని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. కుట్ర పూరిత రాజకీయాలను ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు.



## డ్రగ్స్ దందాపై అత్యున్నత విచారణ జరపాలి

### - ఎంపి డాక్టర్ గురుమూర్తి

**వెంకటగిరి, జూన్ 3, ప్రభాతవార్త** డ్రగ్స్ దందాపై అత్యున్నత విచారణ జరపాలని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దెల గురుమూర్తి డిమాండ్ చేశారు. సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రికి లేఖ లేక రాసినట్లు తెలిపారు. తిరుపతి నగరంలోని ఎమ్మార్‌పల్లిలో ఏఆర్ కార్యాలయంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్ డ్రగ్స్ వ్యవహారంలో పట్టుబడితే, నా దగ్గర విధులలో లేని వ్యక్తికి సంబందించిన వ్యవహారాన్ని నాకు అంటగట్టాలని చూడడం టీడీపీ దగాకోరుతనానికి నిదర్శనమని ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఒకప్పుడు తన దగ్గర గన్‌మ్యాన్‌గా పని చేసిన ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్‌ను, ఈ ఏడాది ఫిబ్రవరి 26న ప్రభుత్వానికి తిరిగి పంపానని గుర్తు చేశారు. ఇవన్నీ తాను చెప్పడం కాదని, సంబంధిత రికార్డులు ప్రభుత్వం వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ అంశంపై సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి లేఖ రాసినట్లు తెలిపారు. ప్రజలిచ్చిన బాధ్యతల్ని నిర్వర్తించడం మినహా, తనకు ఇతర అంశాల గురించి తెలియదని స్పష్టం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రాలైన తిరుపతి, తిరుమలలో శాంతిభద్రతలు కొరవడ్డాయని, తగిన చర్యలు తీసుకోవాలని ఇటీవల కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షాకి లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసేవాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకూ పోరాడుతానని ఆయన హెచ్చరించారు.




# వెన్నుపోటు దినం విజయవంతం చేద్దాం!

## చంద్రబాబు హామీలు..లోకేష్ రెడ్‌బుక్‌పై నిలదీద్దాం!

## చిత్తూరు జిల్లా వైసిపి అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి

**చంద్రగిరి, జూన్ 3 ప్రభాతవార్త:** వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని వైసిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక నాగాలమ్మ మలుపు వద్ద గల ఓ కల్యాణ మండపంలో మంగళవారం వైసిపి చంద్రగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కో+సం చంద్రబాబు అలివిగాని హామీలను ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన చంద్రబాబు నిధులు లేవని చెప్పడం ప్రజలను నిలువునా మోసం చేయడమే అన్నారు. నయవంచనతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసిపి చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో బుధవారం (జూన్ 4న) వెన్నుపోటు దినం కార్యక్రమం ద్వారా టవర్ క్లాక్ వద్ద నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పార్లమెంట్ పరిశీలకుడు, ప్రత్యేక ఆహ్వానితుడు చావా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం చంద్రగిరి నుండే అమలు చేయడం ప్రారంభించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఫలితాలు వెల్లడికాగానే వైసిపి నాయకులు, కార్యకర్తలపై భౌతికదాడులు, ఆస్తుల విధ్వంసం చేపట్టినట్లు దుయ్యబట్టారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరిలో మాఫియా రాజ్యమేలుతొందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇప్పటి వరకు ఎంత మందికి ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు.

# అపోలో యాజమాన్యం నుండి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి విముక్తి కల్పించండి

### - నిజ నిర్ధారణ కమిటీ ఎదుట ప్రభుత్వ ఆసుపత్రి పోరాట కమిటీ నాయకులు

**చిత్తూరు, జూన్ 3 ప్రభాతవార్త:** చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో యాజమాన్యం నుండి విముక్తి కల్పించి సామాన్య రోగులకు నాణ్యమైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిజ నిర్ధారణ కమిటీ ఎదుట చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి పోరాట కమిటీ సభ్యులు కోరారు. చిత్తూరు అపోలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల చోటు చేసుకున్న నిర్లక్ష్య వైద్య సేవలపై అందిన ఫిర్యాదుల మేరకు ప్రభుత్వం నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సభ్యులు మంగళవారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి విచారణ నిర్వహించడంతో ప్రభుత్వ ఆసుపత్రి పోరాట కమిటీ సభ్యులు కమిటీ సభ్యులను కలిసి అపోలో ఆసుపత్రి వైద్యులపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పోరాట కమిటీ సభ్యులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో యాజమాన్యం వ్యాపార కేంద్రంగా మార్చి అది ఒక రీసెర్చ్ సెంటర్‌గా రెఫరల్ ఆసుపత్రిగా తప్ప పేద బడుగు వర్గాల ప్రాణాలతో చెలగాటమడుతున్నదని సాక్ష్యాలతో కమిటీ సభ్యులకు వివరించారు. ఇటీవల చిత్తూరు ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన దుర్గను ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు వున్నప్పటికీ ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా కట్టు కట్టి పంపడంతో ఆమె మృతి చెందిందని కమిటీ కో-ఆర్డినేటర్, మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మన్ షణ్ముగం కమిటీ సభ్యులకు వివరించారు. అలాగే రెండు రోజుల క్రితం యానాది కులానికి చెందిన 4 సంవత్సరాల పసిపాప సర్జరీ చేసుకోవడానికి అసుపత్రికి వస్తే ఇక్కడ చేయడం సాధ్యం కాదని రెఫర్ చేశారని, తాను దగ్గరుండి ప్రైవేటు ఆసుపత్రిలో డబ్బులు చెల్లించి సర్జరీ చేయడం జరిగిందన్నారు. ఒక నిరుపేద మహిళ తలకు గాయమై సోమవారం చికిత్స నిమిత్తం చిత్తూరు అపోలో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ఎలాంటి పరీక్షలు నిర్వహించి కుట్లు కుట్టి పంపడం జరిగిందన్నారు. ఆసుపత్రి పోరాట కమిటీ సభ్యులు చెప్పిన విషయాలను ఆలకించిన కమిటీ సభ్యులు ఇక్కడ చెప్పిన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిల నుండి పేద ప్రజలు వైద్యం కోసం వస్తుంటారని, అపోలో సంస్థ వ్యాపార ధృక్పదంతో ఆసుపత్రిని నిర్వహిస్తుండటంతో రోగులకు సరైన న్యాయం జరుగడం లేదని, నిష్పక్షపాతంగా నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని పోరాట కమిటీ సభ్యులు కమిటీ సభ్యులను కోరారు. ఇప్పటికే చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో నుండి రక్షించాలని కోరుతూ 27 వేల మందికి పైగా ప్రజలు సంతకాలు చేశారన్నారు.

# క్రీడలతో మానసిక-శారీరక ఆరోగ్యం: ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జూన్ 3, ప్రభాతవార్త :** క్రీడలతో మానసిక-శారీరక ఆరోగ్యం, క్రీడాస్ఫూర్తి, స్నేహభావాలు పెంపొందుతాయని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జివిజె జెడ్‌పి బాలుర హైస్కూలులో మంగళవారం సమ్మర్ క్రికెట్ కోచింగ్ పూర్తిచేసుకున్న క్రీడాకారులకు శిక్షణ సర్టిఫికెట్లను మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి రాజగోపాల్ పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు. కృష్ణా డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచ్ రాజేంద్ర నెల రోజుల సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపు నిర్వహించటం అభినందనీయమని ప్రశంశించారు. హైదరాబాద్‌లో జరిగిన ఈతల పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ముగ్గురు బాలురు విశేష ప్రతిభ ప్రదర్శించి 14 పతకాలు సాధించటంపట్ల ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అభినందించారు. జగ్గయ్యపేట, మణుగూరు బాలురు పొలది వివేక్, కూచిపూడి సుబ్రహ్మణ్య కృష్ణ, కూచిపూడి రేవంత్ హైదరాబాద్ నల్లగండ్ల ఎపిస్టెమో వికాస్ లీడర్‌షిప్ టోర్నిలో పాల్గొని ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విషయం విదితమే. ఈసందర్భంగా మంగళవారం తనను కలిసిన విజేతలతోపాటు, కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు, పొట్టాబత్తిన సందీప్‌లను వీరు అభినందించారు. జగ్గయ్యపేట పట్టణంలో బైపాస్ రోడ్డు కూడలివద్ద ప్రధాన రహదారిపై ఏర్పాటుచేస్తున్న ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహావిష్కరణకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌ను ముఖ్య అతిధిగా ఆహ్వానించినట్లు విగ్రహ ప్రతిష్ట కోర్‌కమిటి ప్రతినిధులు మంగళవారం తెలిపారు.

## గుకేశ్‌ది చరిత్రాత్మక విజయం ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** నార్వే చెస్ టోర్నీలో ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించి ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ చరిత్ర సృష్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. ఈ సందర్భంగా గుకేశ్‌ను అభినందించారు. గుకేశ్ చరిత్రాత్మక విజయం సాధించారు. భారత చెస్ రంగంలో ఇదో స్ఫూర్తివంతమైన అధ్యాయం. ఏపీలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది. అంతర్జాతీయంగా గుర్తింపురావడానికి కృషి చేస్తుంది అని "ఎక్స్"లో పేర్కొన్నారు.

# ఆస్ట్రేలియా కౌన్సిల్ జనరల్ సిల్లైజకి సిఎస్ కె.విజయానంద్‌తో భేటీ

**విజయవాడ,3 జూన్.ప్రభాతవారప్రతినిధి:** అస్ట్రేలియా కౌన్సల్ జనరల్ సిలైజకి, డిప్యూటీ కౌన్సల్ జనరల్ డేవిడ్ ఈగిల్సన్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.ఈసందర్భంగా వారు వివిధ అంశాలకు సంబంధించి కొద్ది సేపు సిఎస్ కె. విజయానంద్ తో చర్చించారు. రాష్ట్రానికి ఆయా రంగాల్లో పరిపూర్ణ సహకారం అందిస్తామని అస్ట్రేలియా కౌన్సల్ జనరల్ సిలైజకి,డిప్యూటీ కౌన్సల్ జనరల్ డేవిడ్ ఈగిల్సన్ తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న సాకే శైలజానాథ్

# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏం చేసిందని సంబరాలు చేసుకుంటారు?

### - మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్

**అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ఏం చేశారని సంబరాలు చేసుకుంటారు..? సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి అమలు చేయనందుకా, ఇంటింటికి వచ్చి రేషన్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిలుపుదల చేసినందుకా..? అని మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ ప్రశ్నించారు. ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చకుండా దగా చేసిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాలుగో తేదీన వెన్నుపోటు దినాన్ని నిర్వహిస్తున్నట్లు ఋణ వెల్లడించారు. మంగళవారం అనంతపురం వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడితే అమరావతి అంటున్నాడని, ఒక ప్రాంతం అభివృద్ధి పేరుతో ఇతర ప్రాంతాలను దూరంగా నెట్టివేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. సీఎంకు అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలు కనపడవా అని ఆయన ప్రశ్నించారు. గాలేరు నగరి ప్రాజెక్టు గురించి పట్టించుకోలేదని, రాయలసీమ ఎత్తి పోతల పథకం ఊసే లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కనిపించని భయానక వాతావరణం కనిపిస్తోందన్నారు. ఇన్నాళ్లు వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారులకు సహాయం అందుతోందా..? సూపర్ సిక్స్ పథకాలు తమకు అందేది ఎన్నడూ అని ప్రజలను భయం వెంటాడుతోందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచేందుకు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా ఒత్తిడి తెచ్చేందుకు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళన చేసేందుకు వైసిపి యత్నిస్తోందని, అందులో భాగమే జూన్ 4వ తేదీన నిరసన కార్యక్రమాలు అన్నారు. శింగనమల నియోజకవర్గానికి సంబంధించి నార్పల మండల కేంద్రంలో నాలుగో తేదీన పెద్ద ఎత్తున వెన్నపోటు దినాన్ని నిర్వహిస్తున్నామని.. ఈ కార్యక్రమంలో కార్యక్రమం, ప్రజలంతా హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ హామీల పేరుతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా లక్షా40వేల కోట్ల వరకు అప్పులు చేశారన్నారు. ఏడాది కాలంలో 70 వేల కోట్ల రూపాయలు ప్రజలకు నేరుగా అందాల్సి ఉన్నా... ఒక రూపాయి కూడా అందించలేదన్నారు. గతంలో ఇంటి వద్దకే రేషన్ అందిస్తుంటే ఈరోజు మళ్లీ రేషన్ దుకాణాల వద్దకు ప్రజలను పిలిపించి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు అని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.. ఓవైపు అమరావతి అంటూ మరోవైపు అనంతపురం జిల్లా వంటి వెనుకబడిన ప్రాంతాలకు ద్రోహం చేస్తున్నారని విమర్శలు చేశారు. ప్రజలకు ఏమి చేయకుండా అన్ని తానే చేశానని మళ్లీ మాటలు చెప్పుకుంటున్న చంద్రబాబుకు బుద్ధి చెప్పే విధంగా వెన్నుపోటు దినాన్ని నిర్వహిస్తున్నట్లు శైలజనాథ్ తెలిపారు. వైసీపీ ఆధ్వర్యంలో నాలుగో తేదీన జరిగే నిరసన కార్యక్రమాలు అన్ని శాంతియుత పద్ధతుల్లో జరుగుతాయన్నారు. ఆయా నియోజకవర్గాల్లో వైసిపి కార్యకర్తలు, నాయకులు ప్రజలతో కలిసి ర్యాలీలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## మూడు సర్వజన ఆసుపత్రుల్లో క్యాథ్ ల్యాబ్‌లు

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** నెల్లూరు. శ్రీకాకుళం, తిరుపతిలోని సర్వజన ఆసుపత్రుల్లో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో గుండె పరీక్షల నిర్వహణకు సంబంధించిన క్యాథ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటితో పాటు విశాఖలోని చాతీ ఆసుపత్రిలో తొలిసారిగా సీటీ స్కాన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకు రూ.27 కోట్లు వెచ్చించనున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. క్యాథ్ ల్యాబ్‌లయంత్రాల ఖరీదుకు రూ.17 కోట్లు ఖర్చు చేయనుంది.

## వేదోక్తంగా ప్రారంభమైన నవగ్రహ మండప ప్రతిష్ఠ

**ఇంద్రకీలాద్రి, జూన్ 3, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మవారి ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయ ప్రాంగణంలో మంగళవారం నవగ్రహ మండప ప్రతిష్ట కార్యక్రమాలు వేదోక్తంగా నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ, రుత్విక్ వరుణ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, అంకురార్పణ, క్షీరాధివాసం, మండప పూజలు, మూలమంత్ర హవనములు, అధివాసములు వేదమంత్ర పఠనాల నడుమ నిర్వహించారు. కార్యక్రమంలో ఇఓ వికె శీనా నాయక్, ఆలయ ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్, మల్లేశ్వర శాస్త్రి, ఉప ప్రధాన అర్చకులు కోట ప్రసాద్, వేదపండితులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.



నవగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పూజాదికాలు నిర్వహిస్తున్న దృశ్యం

# 'అమృతపథకం'లో భారీస్థాయిలో అవినీతి

## :కావలి ఎమ్మెల్యే దగుమాటి



**కావలి (నెల్లూరు), జూన్ 3, ప్రభాతవార్త :** కావలి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రవేశపెట్టిన అమృతపథకం పనుల్లో వైసిపి పాలనలో భారీస్థాయిలో అవినీతిచోటుచేసుకుందని, కోట్లాదిరూపాయలు దిగమింగారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తనదైనశైలిలో తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణాస్త్రాలు సంధించారు. జూన్ 4వ తేదీకి ఎమ్మెల్యేగా విజయం సాధించి సంవత్సరం అవుతున్న సందర్భంగా మంగళవారం ఆయన వివిధ పార్టీల నేతలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పురప్రముఖులు, వివిధ వర్గాలవారికి ఏడాదిలో జరిగిన అభివృద్ధి, వైసిపిపాలన 5యేళ్ల కాలంలో జరిగిన విధ్వంసంపై కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్‌రెడ్డి, నారాయణ కళ్యాణమండపంలో "పవర్‌పాయింట్ ప్రజంటేషన్" ఇచ్చారు. జర్నలిస్టుల ముసుగులో అమృతపథకం పైలాన్ విధ్వంసం చేశారని దుయ్యబట్టారు. అమృతపథకం పైలాన్ కూల్చబోతున్నారన్న సమాచారం తెలుసుకుని, దానిని కూల్చవద్దని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, అప్పటి డిఎస్పీ, కమీషనర్, తహశీల్దార్లకు 2020 ఏప్రిల్ 10వ తేదీన జర్నలిస్టులు వినతిపత్రాన్ని అందచేయడం జరిగిందన్నారు. అదే రోజున ఆనాటి వైసిపి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి జూన్ 12వ తేదీన ప్రెస్‌క్లబ్ ఏర్పాటు శంకుస్థాపన చేస్తానని తెలిపిన వీడియో, 11వ తేదీరాత్రి జరిగిన విధ్వంసం, మందాటి చెరువులో వాటి శిథిలాల వీడియోను ఎమ్మెల్యే దగుమాటి ఈ సందర్భంగా బహిర్గతం చేశారు. పైలాన్ స్థలంలో ప్రెస్‌క్లబ్ వద్దని, జర్నలిస్టులు వాదించినా మాజీ ఎమ్మెల్యే పెడచెవినపెట్టారని, 11వ తేదీ అర్ధరాత్రి పైలాన్‌ను కూల్చివేసి 12వ తేదీ ఆ స్థలంలో శంకుస్థాపనకు రావడం కూడా జరిగిన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు మాజీ ఎఎంసి ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి తెలిపిన వీడియోను ఈ సందర్భంగా ప్రదర్శించారు. పైలాన్‌లో జరిగిన అవినీతి కనబడకుండా ఉండడానికి జర్నలిస్టులను అడ్డుపెట్టుకుని ప్రెస్‌క్లబ్ ఏర్పాటుచేస్తానని వారిని నమ్మించి మోసం చేయడం జరిగిందన్నారు. ఈ కూల్చివేత విషయంలో జర్నలిస్టులు మౌనంగా ఉండడంతో అప్పట్లో వార్తలు వెంటనే రాలేదన్నారు. ప్రభుత్వ ఆస్తి పైలాన్ ధ్వంసమైతే ఆ పైలాన్‌ను ఆర్ట్రాల్ అంటూ ప్రతాప్‌రెడ్డి మాట్లాడడం దుర్మార్గమన్నారు. 57.92 కోట్లతో అమృతపథకం టెండర్లను కెఎస్ఎల్ఆర్ కంపెనీ దక్కించుకుందన్నారు. ట్యాంకులు మాత్రమే కట్టారన్నారు. 160 కిలోమీటర్ల పైప్‌లైనుకుగాను 83 కిలోమీటర్ల పైప్‌లైను వేయకుండా 13కోట్లు దోచుకున్నారన్నారు. ఈ డబ్బులు ఎవరిజేబుల్లోకి వెళ్లాయో నిజం బయటకు రావాలన్నారు. పైప్‌లైన్ వేయకుండా త్రాగునీటి కొరత సృష్టించడం ద్వారా గత వైసిపి ప్రభుత్వం 5యేళ్లు నీటి ట్యాంకర్లతో 9.55కోట్లరూపాయల నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. పనులు జరగకపోవడంవల్ల అమృతపథకం కింద ప్రజలనుండి వసూళ్లు కావాల్సిన నీటిపన్ను 4.51కోట్లరూపాయలను కోల్పోవలసి వచ్చిందన్నారు.

## పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు వివరాలు వెల్లడించాలి : సిపిఎం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం -బనకచర్లల ప్రాజెక్టు పూర్తి వివరాలను బహిరంగంగా వెల్లడించాలని సిపిఐ(యం) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి మంగళవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్టును స్వీయ ఆర్థిక (సెల్ఫ్ ఫైనాన్స్) ప్రాజెక్టుగా ముఖ్యమంత్రి చెప్పినట్లు అధికారులు ప్రకటించారు.. అంటే దీని అర్థం ఏమిటి ? ఇది ఎలా అమలవుతుంది ? ప్రజలపై భారాలు వేస్తారా ? పూర్తి ప్రాజెక్టు వివరాలను బహిరంగంగా వెల్లడించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఆచరణ సాధ్యం కాని ఈ భారీ ప్రాజెక్టు చుట్టూ తిప్పి తక్షణం పూర్తి చేసుకోగలిగిన వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడే నీటి ప్రాజెక్టుల నిర్లక్ష్యం తగునా ? అని ప్రశ్నించారు.

## విపత్తుల నిర్వాణలో అత్యంత కచ్చితమైన సమాచారం

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇస్రో సహకారంతో ఆర్టీజీఎస్ అవేర్ ప్లాట్‌ఫాంను మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాలనలో స్పేస్ టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించుకోవడంతో పాటు వ్యవసాయ వాతావరణ, విపత్తుల నిర్వహణ, పట్టణ ప్రణాళిక తదితర 42 కు పైగా అప్లికేషన్లలో ఇస్రోతో కలిసి పనిచేయనుంది. దీనిలో భాగంగా షార్ ఆర్టీజీఎస్ మధ్య సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఒప్పందం కుదిరింది. షార్ డైరెక్టర్ రాజరాజన్, ఆర్టీజీఎస్ ఈఈఓ ప్రఖర్ జైన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు .

## వెన్నుపోటు- గొడ్డలివేటు పేటెంట్ జగన్‌రెడ్డికే పరిమితం

### కుంభకోణాల నుండి ప్రజల దృష్టిని మళ్ళించేందుకే వైఎస్ఆర్సీపి ధర్నాల డ్రామా : టిడిపి ధ్వజం

**జగ్గయ్యపేట, జూన్ 3, ప్రభాతవార్త :** నవరత్నాల పేరుతో నవ మోసాలుచేసి పేద ప్రజలకు వెన్నుపోటు పొడిచిన వైఎస్ జగన్మోహనరెడ్డి తాను చేసిన అవినీతి కుంభకోణాల నుండి ప్రజల దృష్టిమరల్చేందుకు ధర్నాల డ్రామా మొదలుపెట్టిందని, వెన్నుపోటు-గొడ్డలివేటు పేటెంట్ జగన్‌రెడ్డికే సొంతమని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ నివాసంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో రఘురామ్, స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పలువురు నియోజకవర్గ నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఇంత వరకు ఏప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలను కూటమి ప్రభుత్వం అమలుచేసిందన్నారు. బిసిల వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బెరైటీస్ గని యజమాని అయ్యిందన్నారు. కాంగ్రెస్ పార్టీని అడ్డంపెట్టుకుని లక్షకోట్లు దోచుకుని అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి శివకుమార్ స్థాపించిన వైసిపిని కబ్జాచేసి అతడ్ని వెన్నుపోటు పొడిచిన ఘనుడు జగన్‌రెడ్డి అంటూ విమర్శించారు. ఎత్తుకుని పెంచిన బాబాయిని గొడ్డలివేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్తసంబంధానికి వెన్నుపోటు పొడిచి, ఆస్తికోసం తల్లి, చెల్లిని ఇంటి నుండి గెంటేసి కుటుంబ వ్యవస్థకు వెన్నుపోటు పొడిచిన జగన్‌రెడ్డి గురించి రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. అన్నక్యాంటీన్లు రద్దుచేసి పేదల వెన్నుపోటు పొడిచి, ఐదేండ్ల పాలనలో 85 శాతం హామీలకు ఎగనామంపెట్టి, మద్యపాన నిషేదంపై మాటతప్పి విషపూరిత మద్యాన్ని అమ్మకాలుచేసి ప్రజల ఆరోగ్యాలకు వెను న్నిపోటుపొడిచి, మెగా డిఎస్సీ హామీపై యువతకు వెన్నుపోటు పొడిచిన జగన్‌రెడ్డి చరిత్ర చెప్పుకుంటూపోతే గంటల వ్యవధి పడుతుందని విమర్శించారు.

## మహిళా ఎంటర్ ప్రెన్యూర్‌లు వీర నారీ మణులు

### సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ వి. వెంకటరెడ్డి

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటక రాష్ట్రంలో దేశ రక్షణలో సైనిక కల్నల్ చనిపోవటం స్ఫూర్తిగా తీసుకొని వారి కుటుంబాలకు ఆదరణ కల్పించేందుకు వీర రత్న ఫౌండేషన్ ను స్థాపించడం జరిగిందని రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకటరెడ్డి తెలిపారు. రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో వీర నారీ మణులను చైతన్యవంతులను చేసే అవగాహన కార్యక్రమాన్ని కర్ణాటకకు చెందిన వీర రత్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో, గ్రాండ్ మినర్వ హోటల్ లో మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకటరెడ్డి వీర నారీ మణులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ రక్షణలో వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలే వీర నారీ మణులు అని వారిలో చైతన్యం తీసుకురావడంతోపాటు వారి కుటుంబాలకు మేమున్నామని ఆదరణ కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలకు కావాల్సిన వనరులను అందించి, వారి కుటుంబాల్లోని వీర నారీ మణులను మహిళా ఎంటర్ ప్రెన్యూర్ లుగా తీర్చిదిద్ది, వారి కుటుంబాలకు ఆసరాగా నిలచేందుకు వీర రత్న ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ సంస్థ కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలతోపాటు ఆంధ్రపదేశ్ లోను వారి సేవలను విస్తరించే విధంగా వీర నారీ మణులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.



## జగనే పెద్ద వెన్నుపోటు దారుడు

జిల్లా టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి

వివరాలు 8లో..



## గుణపాఠం నేర్వని జగన్

వెన్నుపోటుకు కేరాఫ్ వైకాపా అధినేత రాష్ట్ర ప్రభుత్వ విప్ గణబాబు ఎద్దేవా...

వివరాలు 8లో..

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలి..

ప్రతి పారశాలలో తప్పనిసరిగా క్రీడా మైదానం ఉండాలి...

నూతన పారశాల విద్యా విధానంలో వారంలో మూడో శనివారం నో బ్యాగ్ డే...

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

ఎలమంచిలి ,జూన్ 03, ప్రభాతవార్త:



పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ బోదుపు గోవింద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారు పుట్టుకతోటే దేవుడితో సమానమని అన్నారు. ఎమ్మెల్యేగా పదవి చేపట్టిన అప్పటినుండి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఏదో ఒకటి చేయాలని ఉద్దేశంతో అప్పటినుండి ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం

తరువాయి 8లో..

## విశాఖ జూ అభివృద్ధిపై మాండై వైల్డ్ లైఫ్ ప్రతినిధుల పర్యటన

ఎంపీ శ్రీభరత్ ఆహ్వానం మేరకు విచ్చేసిన సింగపూర్ ప్రతినిధులు



విశాఖపట్నం, జూన్ 3, ప్రభాత వార్త :

సింగపూర్‌కు చెందిన మాండై వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధులు విశాఖపట్నంలోని ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్‌ను సందర్శించారు. ఈ పర్యటన విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ ఆహ్వానంపై నిర్వహించబడింది. ఈ సందర్భంగా, మాండై ప్రతినిధులు జూ అభివృద్ధి, నిర్వాహణ, పర్యాటక ప్రమోషన్, మరియు వన్యప్రాణుల సంరక్షణపై లోతుగా అవగాహన కలిగి, పార్క్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్ క్యూరేటర్ మంగమ్మ, జూ ప్రస్తుత సౌకర్యాలు, ప్రాజెక్టులు, మరియు భవిష్యత్తు అవసరాలపై వివరంగా చెప్పారు. ఈ సందర్శనలో మాండై వైల్డ్ లైఫ్ గ్రూప్ సీఈవో మైక్ బార్క్లే, మార్క్ క్రెమెడ్స్, సుభాష్ చంద్రన్, కెరిన్ ఎన్జ్ కా యీ పాల్గొన్నారు. పర్యాటక ఆకర్షణగా విశాఖ జూను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ఎంపీ శ్రీభరత్ ఈ సందర్భంగా వివరించారు. సింగపూర్ మాండై జూ వంటి అంతర్జాతీయ ప్రమాణాల పర్యాటక కేంద్రముగా విశాఖ జూను తీర్చిదిద్దే దిశగా పలు సూచనలు చేశారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలతో విశాఖ జూ అభివృద్ధికి తోడ్పాటు కల్పించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.





## డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్‌ను కలిసిన కె.కె. రాజు



విశాఖపట్నం, జూన్ 3, ప్రభాత వార్త :

విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు గారి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు విశాఖపట్నం అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేపు జరుగు వెన్నుపోటు దినం అని నిరసన ర్యాలి కి అనుమతి కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, నియోజకవర్గ తూర్పు సమన్వయకర్త మొల్లి అప్ప రావు, పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, జిల్లా ఎస్.సి విభాగం అధ్యక్షులు బోని శివరామకృష్ణ, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీవత్సవ, జిల్లా అధికార ప్రతినిధి పళ్ళ దుర్గ, సీనియర్ నాయకులు సతీష్ వర్మ ,తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులు రీ సర్వే మర్చిపోయారా?

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

పాడేరు,జూన్3 ప్రభాతవార్త,:

రెవెన్యూ అధికారులు భూములు రీ సర్వే ప్ర క్రియ మర్చిపోతున్నారని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. భూముల సర్వే సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. జూన్ నెలాఖరునాటికి మ్యుటేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రీ సర్వే చేయడానికి 13 నోటిఫికేషన్ జారీ చేయకపోతే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని తాహాశీల్దారులను హెచ్చరించారు. మంగళవారం క్యాంపు కార్యాలయం నుండి 22 మండలాల రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మ్యుటేషన్ల ప్రక్రియ పక్కాగా చేపట్టాలన్నారు. వ్యవసాయ భూములకు నీటి వినియోగం చేసే చోట నీటి పన్నులను వసూళ్లు చేయాలని ఆదేశించారు. రంపచోడవరం డివిజన్లో మ్యుటేషన్లు, రీ సర్వే ప్రక్రియ సంతృప్తికరంగా జరగడం లేదని వేగం పెంచాలన్నారు. మ్యుటేషన్ల రికార్డులను



సక్రమంగా నిర్వహించాలన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ భూముల ఆక్రమణలను తొలగించాలన్నారు. ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూమలను సర్వే చేసి రిపోర్టు సమర్పించాలన్నారు. రెవెన్యూ అధికారులు, ఎంపిడి ఓలు, పంచాయతీ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి దురాక్రమణ చేసిన భూములను గుర్తించాలని చెప్పారు. అభ్యంతరకరమైన పోరంబోకు భూములను ఆక్రమిస్తే తొలగించి అభ్యంతరంలేని పోరంబోకు భూములలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. గతంలో జారీ చేసిన ఇళ్ల స్థలాల పట్టాలను పునఃపరిశీలించాలని ఆదేశించారు. ఇళ్ల పట్టాలు ఇచ్చిన వారికి వేరే చోట ఇళ్లు లేదా ఇళ్ల స్థలాలు ఉంటే గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలను రద్దు చేసి ఇళ్లు లేని పేదలకు కేటాయించాలని స్పష్టం చేసారు. ఈ సమావేశంలో పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ ( పర్చువల్ డి ఆర్ ఓ కె. పద్మలత, సర్వే సహాయ సంచాలకులు కె. దేవేంద్రుడు, 22 మండలాల తాహాశీల్దారులు, సర్వేయర్లు, వి ఆర్ ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలను అమలు చేసిన కూటమి ప్రభుత్వం.. ప్రగడ

ఎలమంచిలి ,జూన్ 03, ప్రభాతవార్త :

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ కుంభకోణాల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి వైసిపి పార్టీ డ్రామాలు ఆడుతున్నదని, వైసీపీ ప్రభుత్వంలో తొలి ఏడాదిలో 10 శాతం హామీలు కూడా అమలు చేయకుండా అప్పటి ప్రభుత్వం వ్యవహరించిందని, మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి ఏడాదిలోనే 70% హామీలను అమలు చేసిందని, ఐదేళ్లలో 85% హామీలను అప్పటి ప్రభుత్వం ఎగనామం పెట్టిందని, జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని లక్షల కోట్లు దోచుకున్నారని,ఎత్తుకొని పెంచిన బాబాయిని గొడ్డలు తో వెన్నుపోటు పొడిచారని, ఆస్తి కోసం తల్లిని , చెల్లిని ఇంటి నుండి గెంటేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచారని, గత ఐదేళ్ల పాలనలో 85% హామీలను ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, మద్యం నిషేధమని మాట చెప్పి విషపూరిత మద్యం ను పేదలకు అందజేశారని, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ అని పేరు చెప్పి వెన్నుపోటు పొడిచారని, అన్నా క్యాంటీన్ రద్దుచేసి పేదలకు ,కార్మికులకు వెన్నుపోటు పొడిచారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచారని, కూటమి పాలనలో మొదటి నెలలోనే పింఛను నాలుగువేలకి పెంచి అమలు చేశారని, నెలకు 2720 కోట్లు అదేవిధంగా ఏడాదికి 34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని, 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేసి మాట నిలబెట్టుకున్నారని, దీపం పథకం క్రింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని, ఇప్పటికీ కోటి సిలిండర్లు



ఇచ్చారని, ఈ పథకం కోసం ఏడాదికి 2684 కోట్లు ఖర్చు చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టారని, ఇప్పటికీ 1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్లు రోడ్లు బాగు చేశారని,మళ్లీ వర్షాలు వచ్చి దెబ్బతిన్న రోడ్లను బాగు చేస్తున్నారని ఇది నిరంతర ప్రక్రియ అని, మృత్యు కార్లు ఉపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు చేశారని, మృత్తికారుల సేవలో పథకం ద్వారా 20వేల ఆర్థిక సాయం కింద 259 కోట్ల రూపాయలు ఇప్పటికే అందజేశారని, 203 అన్నా క్యాంటీన్లు తెరిచి పేద వాళ్లు కడుపు నింపుతున్నారని, 21 దేవాలయాల్లో నిత్యం అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్నారని, చెత్త పన్నును రద్దు చేశారని, గత ప్రభుత్వం పన్ను వేసింది గాని 83 లక్షల టన్నుల చెత్తను తీయలేదని, ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టినా 1674 కోట్లు విడుదల చేశారని, కూటమి ప్రభుత్వంలో 990 కోట్లు పంచాయతీలకు కేటాయించారని, 4500 కోట్లతో గ్రామాలలో 30 వేల పనులకు శ్రీకారం చుట్టారని, 94 కేంద్ర ప్రయోజీత పథకాలలో 73 పథకాలను పునరుద్ధించారని, 2025 26 బడ్జెట్లో బీసీల కోసం 47,456 కోట్లు కేటాయించారని, నాయి బ్రాహ్మణుల వేతనాలు 25వేలకు పెంచారని, చేనేతలకు జీఎస్టీ ఎత్తివేసారని, పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు, హ్యాండ్లూమ్స్ కు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా అందిస్తున్నారని, గీత కార్మికులకు 10% మద్యం షాపులు కేటాయించారని, స్వర్ణకారులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 వేల కిలో వాట్లు గాను మొత్తం 98 వేల సబ్సిడీ అందిస్తున్నారని, అధికారంలోకి వచ్చే తొలి ఏడాదిలోనే 70% హామీలను చేసిన ప్రభుత్వం మరొకటి లేదని, సంక్షేమం అభివృద్ధి సమపాలన లో చేయిస్తున్న నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. అసలైన వెన్నుపోటు దారుడు జగన్మోహన్ రెడ్డి , వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్టుగా ఉందని, జగన్మోహన్ రెడ్డి , వైసీపీ పార్టీ చేస్తున్న దుష్ప్రచారం తిప్పి కొట్టి ప్రజలు అభివృద్ధి సంక్షేమ వైపు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి , యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, ఎలమంచిలి మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గొర్లి నానాజీ ,ఆదిమూర్తి పాల్గొన్నారు.

## హేమాంబిక అమ్మవారిని దర్శించుకున్న విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్...



ఎలమంచిలి జూన్03, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలో గల పెద్దపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వేమాంబికా అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఆడారి ఆనంద్ కుమార్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జగనే పెద్ద వెన్నుపోటు దారుడు

## జిల్లా టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి

**విశాఖపట్నం, జూన్ 3, ప్రభాత వార్త :**

కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాను అని రాష్ట్ర కో–ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపికి వెన్నుపోటు దినం నిర్వహించే నైతిక హక్కు లేదని, జగనే పెద్ద వెన్నుపోటు దారుడు అని పేర్కొన్నారు. శివ కుమార్ కి వెన్నుపోటు పొడిచి పార్టీ ని జగన్ తీసుకున్నాడని, బాబాయ్య కి గొడ్డలి పోటు పొడిచి ఇప్పుడు వెన్నుపోటు దినం నిర్వహిస్తావా? అని ఎద్దేవా చేశారు. సొంత చెల్లికి, తల్లికి వెన్ను పోటు పొడిచింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. వైసిపి హయంలో రాష్ట్రం సర్వనాశనం అయింది. పెన్షన్ 4 వేలు చేసింది కూటమి ప్రభుత్వం కదా? వైసిపి హయంలో 1000 పెంచడానికి 5 ఏళ్ల సమయం తీసుకున్నారు అని గుర్తు చేశారు. ఉచిత గ్యాస్ అమలు చేశాం అన్నదాత సుఖీ భవ, తల్లి కి వందనం, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తాం అని చెప్పారు. అమరావతిని సర్వనాశనం చేశారు మూడు రాజధానులు అని చెప్పి ప్రజలను మభ్యపెట్టారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని, ఇప్పటికే 70 శాతం హామీలు అమలు చేశాం అని తెలిపారు. రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సీతం రాజు సుధాకర్ మాట్లాడుతూ జగన్ అధికారంలోకి రావడంతోనే విధ్వంసంతో పాలన మొదలుపెట్టాడని, ఆపాలనను చూసి రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందు రాలేకపోయారని అన్నారు. చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేసినప్పుడు 100 దేశాలలో నిరసన తెలిపారని, అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి విధ్వంసం తప్ప ఎటువంటి అభివృద్ధి చేయలేకపోయాడని అన్నారు. వాలంటీర్లు నియామాకం చేసి వాళ్ళ భవిష్యత్తు మీద దెబ్బ కొట్టాడు వారు ఎక్కడ ఉద్యోగం చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్రంలో ఏదైనా సంఘటన జరిగితే గద్దలాగా వాలిపోదామని ఎదురుచూసే వ్యక్తిత్వం జగన్ ది అని మండిపడ్డారు. నేను నా అనే ధోరణితో వైసిపి కార్యకర్తలు కూడా రోడ్డుమీద పడే పరిస్థితికి తీసుకొచ్చాడు జగన్ అని అన్నారు.

# గుణపాఠం నేర్వని జగన్

## వెన్నుపోటుకు కేరాఫ్ వైకాపా అధినేత

## రాష్ట్ర ప్రభుత్వ విప్ గణబాబు ఎద్దేవా...

**గోపాలపట్నం, జూన్ 3, ప్రభాతవార్త:**

అహంకారంతో కూడిన అవినీతి పాలనపై గత ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన గుణపాఠాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటికీ గ్రహించలేకపోతున్నారని, దొంగే దొంగ అన్న చందంగా వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన జగన్ ఎదుటి వారిపై బురదజల్లేందుకు ప్రయత్నించడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఎద్దేవా చేశారు. మంగళవారం స్థానిక నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అడ్డుపెట్టుకుని కోట్లాది రూపాయలకు పడగలెత్తి అదే పార్టీకి వెన్నుపోటు పొడిచింది జగన్మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. గద్దె నెక్కకముందు ఇచ్చిన హామీలులో 10 శాతం కూడా అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని విమర్శించారు. అసలు జగన్మోహన్ రెడ్డి రక్తంలోనే వెన్నుపోటు స్వభావం ఉందని, ఆయన తాత రాజారెడ్డి బై రైటీస్ గనులను దొడ్డిదారిని ఆక్రమించుకునేందుకు జింక వెంకట నరసయ్య అనే వ్యక్తిని హత్య చేశాడనేది చరిత్ర చెబుతుందన్నారు. స్వయంగా బాబాయి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. చివరకు మానవత్వానికి మచ్చ తెచ్చే విధంగా కన్నతల్లికి, తోడబుట్టిన చెల్లికి అన్యాయం చేయడం వెన్నుపోటు కాదా అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం, మెగా డీఎస్సీ వంటి హామీలను తుంగలోకి తొక్కిన జగన్ చివరికి పేదవాడి నోటి దగ్గర కూడును తీసే విధంగా అన్నా క్యాంటీన్లను కూడా మూసివేయించడం అమానవీయమన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్ టి సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి ఆయా వర్గాలకు అన్యాయం చేశారని ఆరోపించారు. రాష్ట్రం పూర్తి లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ కూడా గత ఏడాదిగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను చేపడుతుందన్న విషయాన్ని గణబాబు గుర్తు చేశారు. గద్దెనెక్కిన మొదటి నెలలోనే పెన్షన్ను పెంచిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ఏడాదికి 34 వేల కోట్లు కేటాయించడం, 16,347 పోస్టుల ఎంపికకు మెగా డీఎస్సీని అమలు చేసే ప్రక్రియ, 1200 కోట్లతో రహదారుల అభివృద్ధి, 990 కోట్ల రూపాయలతో 4500 గ్రామాలలో అభివృద్ధి పనులు ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ, మరోపక్క రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ, జగన్ చేసిన ఘోర తప్పిదాలను సవరిస్తూ పరిపాలన చేస్తుండడాన్ని చూసి ఓర్వలేకే ఈ తరహా తప్పుడు ఆరోపణలకు దిగుతున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇప్పటికైనా వాస్తవాన్ని గ్రహించి, ప్రజలు ఇచ్చిన తీర్పుని శిరసావహించి, నలుగురు కాకుండా ఒక్కరైనా మెచ్చే విధంగా ప్రవర్తించకుంటే జగన్మోహన్ రెడ్డికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలి..

(7వ పేజీ నుంచి తరువాయి)

కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి అధికారుల దృష్టికి మంత్రుల దృష్టికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నానని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో చాలాచోట్ల ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. ఎంఈఓ తో మాట్లాడుతూ పాఠశాలలోని రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంలో భాగంగా మూడో శనివారం నో బ్యాగ్ డే తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలలోని విధిగా వ్యాయామ ఉపాధ్యాయుడు తప్పనిసరిగా పిల్లలకు క్రీడల మీద వ్యాయామం మీద ప్రత్యేక దృష్టి సారించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అధికారులైన రాజకీయ నాయకులైన ఎవరైనా ప్రజలకు సేవ చేయడానికి ఉన్నామని వారికి సేవ చేయాలనే ఉద్దేశం ఉంటే నాతో కలిసి పనిచేయాలని సూచించారు. మండలంలోని వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు ఆయా శాఖలలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పథకాలు మీద ఈ సమావేశంలో పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజాన శేషు, ఎంపీడీవో కొండలరావు, ఎమ్మార్వో వరహాలు, పట్టణ జనసేన నాయకులు ఉటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గుర్రాల శేఖర్, మండలంలో గల పంచాయతీ సర్పంచులు, ఎంపిటీసీలు,వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## 98 వార్డ్ వైస్సార్ పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**సింహాచలం ప్రభాత వార్త జూన్ 3...**

98 వార్డ్ లో పైడితల్లి అమ్మవారి పండగ సందర్బంగా వైస్సార్ పార్టీ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం అయింది. వైస్సార్ పార్టీ సీనియర్ నాయకులు బోర మోహన్ రెడ్డి ఆర్థిక సహాయం తో నిర్వహిస్తున్న టోర్నమెంట్ విజినిగిరిపాలెం లో ఘనంగా ప్రారంభం అయింది. మొదటి బహుమతి 15,000 రూపాయలు, రెండు వ బహుమతి 10,000 రూపాయలు అందజేస్తున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకుడు బోర మోహనరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్సార్ నాయుకులు బోర ప్రసాదరెడ్డి,లంక సత్తిబాబు, సిరిపురపు సురేష్, బోర లక్ష్మణరెడ్డి, ఎన్. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6న శ్రీ విశ్వేశ్వరస్వామి వారి కళ్యాణవేడుకలు

**విశాఖపట్నం, జూన్ 3. ప్రభాతవార్త**



జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో జూన్ 6వ తేదీన శ్రీ విశ్వేశ్వర స్వామి, శ్రీ బాల త్రిపుర సుందరి అమ్మవార్ల కళ్యాణాన్ని నేత్ర పర్వంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ అడపా దేముళ్ళు తెలియజేశారు ఆరోజు ఉదయం విఘ్నేశ్వర పూజ మండపరాధన, త్రిశూల పూజ, సాయంత్రం ధ్వజారోహణం, స్వామివారి కల్యాణం జరుగుతుందన్నారు. 7వ తేదీ సాయంత్రం హెరీమాలు, 8న సాయంత్రం హెరీమాలు,సదస్యం, తొమ్మిదో తేదీ ఉదయం మరియు సాయంత్రం హెరీమాలు పదవ తేదీ సాయంత్రం ఐదు గంటలకు కూడా హెరీమాలు నిర్వహిస్తామని 12వ తేదీ రాత్రి 8 గంటలకు పుష్పాంజలి సేవతో కల్యాణోత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆ రోజు మధ్యాహ్నం శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో అన్న సమారాధన జరుగుతుందని చెప్పారు.శ్రీ స్వామివారి కల్యాణ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అడపా దేముళ్లు విజ్ఞప్తి చేశారు. కళ్యానోత్సవాలు సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం లలితా మహిళా మండలి వారిచే లలితా, విష్ణు సహస్రనామ పారాయణం12వ తేదీన సాయంత్రం 6 గంటలకు నాట్యఝరీ సంగీత నృత్యాలయ వారి సాహితీరవళి శిష్యబృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## ఘనంగా ముగిసిన పద్మనాభం గ్రామ దేవత బంగారమ్మ తల్లి ఉత్సవం..





**పద్మనాభం, జూన్ 3, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన పద్మనాభం గ్రామంలో కొలువు దీరిన బంగారమ్మ తల్లి ఉత్సవం మంగళవారం రాత్రి ఘనంగా ముగిసింది. ఏడు సంవత్సరాల తరువాత ఈ పండగను చేయడంతో చిన్నగ్రామమైనా బందువులు, చుట్టాలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.దీంతో పద్మనాభం రెండురోజులు కళకళలాడింది. అయితే అనుపోత్సవం సందర్భంగా రథోత్సవంను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామం నుండి ప్రజలు పసుపు కుంకుమలతో బయలుదేరి జంక్షనులో ఉన్న అమ్మవారి ఆలయానికి తరలివెళ్లి ప్రత్యేక పూజలు చేసారు. అలాగే భీమిలి వైసీపీ ఇనచార్జి మజ్జి శ్రీనివాసరావు కుమార్తె సిరి సహస్ర, ఎంపీపీ రాంబాబు, సర్పంచ్ పాప, ఎంపీటీసీ కె.లక్ష్మీనాయుడు, పూజలు చేసారు.

## జేఈఈ లో వేదాంతు విధ్యార్థి దక్ష్ కి జాతీయస్థాయి 15 ర్యాంకు

**విశాఖపట్నం, జూన్ 3 ప్రభాతవార్త**

భారత దేశంలో ఉన్న జె ఈ ఈ తయారీ ప్లాట్ఫామ్ లలో అగ్ర హామీగా ఉన్న వేదాంతు విద్యాసంస్థ తాజాగా విడుదలైన జేఈఈ అడ్వాన్సడ్ 2025 లో ఫలితాల్లో ప్రతిభ చూపింది. ఈ సందర్భంగా వేదాంతు సహ వ్యవస్థాపకులు , విద్యావేత్తల అధిపతి ఆనంద్ ప్రకాష్, వంశీకృష్ణ మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో బెంగుళూరు కి చెందిన వేదాంతు విద్యార్థి దక్ష్ తయలియా ఇండియా మొత్తం లో 15 ర్యాంక్ ని సాధించారని చెప్పారు. గణితం లో 120 మార్కులు స్కోర్ చేసి కర్ణాటకా రాష్ట్రం లో మొదటి ర్యాంక్ తో నిలిచాతన్నారు. వేదాంతు యొక్క 3 సంవత్సరాల లాంగ్ టర్మ్ బ్యాచ్ కి చెందిన విధ్యార్థి దక్ష్ తో పాటూ గోరఖ్పూర్ నుంచి వచ్చిన ప్రఖర్ సింగ్ కూడా ఆల్ ఇండియా స్థాయిలో 92 వ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. వీరు మాత్రమే కాకుండా జేఈఈ లో వేదాంతు విద్యార్థులు 8 మంది టాప్ 100లో, 20 మంది టాప్ 500లో, 83 మంది టాప్ 5,000లో స్థానం సంపాదించారన్నారు. ఆన్లైన్, ఆఫ్ లైన్ విధానంలో వేదాంతు విద్యార్థులు మంచి ప్రతిభ చూపారన్నారు. వేదాంతు దాని ఆఫ్లైన్ లెర్నింగ్ సెంటర్( వీఎల్ సీ )లను ఇండియా అంతటా విస్తరించిందన్నారు. ఈ కేంద్రాలు మంచి చదువు ని, నిర్మాణాత్మక కార్యక్రమాలు, సాంకేతికతతో కూడిన వాతావరణంలో లోతైన మార్గదర్శకత్వం ఎల్ వాటి ప్రధాన భాగంలో అత్యధిక వ్యక్తిగత శ్రద్ధ, వారి మొదటి పూర్తి విద్యా కార్యక్రమాల్లో అద్భుతమైన ఫలితాలను అందిస్తున్నాయన్నారు.

# రోగనిరోధక శక్తి సహజసిద్ధంగా పెరుగుదలకు బాదం తోడ్పాటు

**విశాఖపట్నం జూన్ 3 ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా కోవిడ్ మరియు ఫ్లూ కేసులు పెరుగుతున్న వేళ, రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవటం చాలా ముఖ్యం అని, రోగ నిరోధక శక్తి పెరగడానికి బాదం తరహా పోషకాలు కలిగిన ఆహారాన్ని రోజువారి తీసుకోవాలనిపోషకాహార నిపుణురాలు డాక్టర్ రోహిణి పాటిల్ సూచించారు. సోమవారం జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ కాలానుగుణంగా వచ్చే ఇన్ఫెక్షన్లు కారణంగా తరచుగా దగ్గు, జలుబు, జీర్ణ సమస్యలు మరియు మొత్తం మీద బలహీనమైన రోగనిరోధక శక్తి వంటి అనేక ఆరోగ్య సవాళ్లు ఎదురవుతాయి. బాదం, పసుపు , అల్లం వంటి పోషకాలు అధికంగా ఉండే సూపర్ఫుడ్లను మీ ఆహారం లో చేర్చుకోవడం ద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవటం తో పాటుగా ఈ విపత్కర సమయంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో గణనీయంగా సహాయపడు తుందన్నారు. ఈ ఇన్ఫెక్షన్ల సమయంలో శరీరంను ఈ ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుకోవటానికి సాధారణ ఆహారంలో రోగనిరోధక శక్తిని పెంచే సూపర్ఫుడ్లను డాక్టర్ రోహిణి సిఫార్సు చేశారు.

## నిరుద్యోగ యువతకు విదేశీ ఉపాధికి కృషి చేస్తున్న

# శిక్షణ సంస్థలకు అండగా ఉంటాం..

## ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



**గాజువాక,జూన్ 03,ప్రభాతవార్త :**

నిరుద్యోగ యువతకు విదేశాలల్లో ఉపాధి కోసం శిక్షణ ఇస్తున్న సంస్థల సమస్యలు పరిష్కరించి వారికి అండగా ఉంటామని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును నగరంలోని ఆయన నివాసం వద్ద కలిసి ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువా కప్పి,పుష్ప గుచ్చానిచ్చి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో జీవించాలని,రాజకీయంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుకరణం కనకారావు,ప్రధానకార్యదర్శి చట్టివెంకటరమణ, కోశాధికారి చెన్నూరి ప్రసాద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ బొండా అచ్చిబాబు,సభ్యులు ఆర్ టి నాయుడు,బాలు తదితరులు ఉన్నారు.

## సాంకేతిక శిక్షణ సంస్థలకు ఆర్థిక చేయూతనందిస్తాం



**గాజువాక,జూన్ 03,ప్రభాతవార్త :**

విదేశాలల్లో ఉపాధి కోసం నిరుద్యోగ యువతకు శిక్షణ ఇస్తున్న సాంకేతిక సంస్థలకు అవసరమైన ఆర్థిక సహాయాన్నిరుణాలుద్వారా అందిస్తామని డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు అన్నారు. జన సేన నేత,పి ఎ సి సభ్యులు కోన తాతారావు డీసీసీబీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన సందర్భంగా మంగళవారం కోన తాతారావును కలిసి ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువా కప్పి,పుష్ప గుచ్చానిచ్చి అభినందనలు తెలిపారు. మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆర్థిక పరమైన పలు సమస్యలు ఆయన దృష్టి కి తీసుకెళ్లారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని కోన తాతారావు హామీ ఇచ్చినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుకరణం కనకారావు,ప్రధానకార్యదర్శి చట్టివెంకటరమణ, కోశాధికారి చెన్నూరి ప్రసాద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ బొండా అచ్చిబాబు,సభ్యులు ఆర్ టి నాయుడు,బాలు తదితరులు ఉన్నారు.

# పుస్తక పఠనం వల్ల సమస్యలను పరిష్కరించే శక్తి వస్తుంది



**గాజువాక,జూన్ 03,ప్రభాతవార్త:**

పుస్తక పఠనం వల్ల విషయ పరిజ్ఞానం పెరగడమే కాక, విశ్లేషణా శక్తి, విమర్శనాశక్తి, సమస్యా పరిష్కార శక్తి కూడా అభివృద్ధి చెందుతాయని ములగాడ మండల విద్యాధికారి వెంకట్రావు అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణా శిబిరంలో మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ– పుస్తకాలు ఎక్కువగా చదవడం వల్ల భావప్రకటనా శక్తి పెరుగుతుందని, నాయకత్వ లక్షణాలు వస్తాయని అన్నారు. చిన్న వయసులో చదివిన విషయాలు ఎప్పటికీ మర్చిపోమని, అందుకే చిన్న వయసులోనే ఎక్కువ పుస్తకాలు చదవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షులు టి. శ్రీరామ్మూర్తి, గ్రంథాలయాధికారి వి. అజయ్ కుమార్, జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి కూడా ప్రసంగించారు. అనంతరం బాలలు నృత్యాన్ని, ప్రాజెక్టులు తయారు చేయడాన్ని అభ్యసించారు.

# పట్టపగలే జనవాసాల మధ్య మందు బాబుల చిందులు

## కంచరపాలెంలో కరువైన విజిబుల్ పోలీసింగ్



**(విశాఖ క్రైమ్–ప్రభాతవార్త):**

పట్టపగలే జనవాసాల మధ్య మందు బాబులు చిందులు వేస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ కరువవడంతో మందుబాబులు ఆగడాలకు హద్దేలేక పోతుంది. కంచరపాలెం పరిధిలోని మురళి నగర్ మసీదు వద్ద గల వైశాకి క్యాటరింగ్ పక్కన గల పబ్లిక్ ప్లేస్ మందుబాబుల అడ్డాగా మారిపోయింది. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు మందుబాబులు మద్యం సేవిస్తూ చిందులేయడం విశేషం. సుమారు పదిమంది మందు బాబులు మసీదు పైన వైశాకి క్యాటరింగ్ పక్కన తాగి చెట్టు కొమ్మలను విరిసి రోడ్డు మీద పడవేసి స్థానికులను భయభ్రాంతులకు గురి చేశారు. అంతే కాకుండా తాగిన మద్యం సీసాలను రోడ్డు మీద చితగ్గొట్టి విసిరేసి అలజడి సృష్టించడం గమనార్హం. విజిబుల్ పోలీసింగ్ చేయాల్సిన బ్లూ కోట్స్ సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో ఈ ప్రాంతంలో మందుబాబుల ఆగడాలు పెట్రేగి పోతున్నాయి. ఇప్పటికైనా పోలీసులు స్పందించి ఈ ప్రాంతంపై దృష్టి సారించి మందుబాబుల ఆగడాలకు చెక్ పెట్టాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

# చైన్ స్నాచర్స్ అరెస్ట్

## మూడు తులాల బంగారు గొలుసు స్వాధీనం



**(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)**

చైన్ స్నాచింగ్ కు పాల్పడిన నిందితులను క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు.. పోలీసుల సమాచారం మేరకు అక్కయ్యపాలెం,ఎన్జీవోస్ కాలనీ,గెలాక్సీ అపార్ట్ మెంట్ లో గుజ్జి వెంకట రమణమ్మ (54) తమ కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు.ఈ మేరకు ఈనెల 1వ తేదీ రాత్రి సుమారు 8 గంటలకు ఆమె సండే బజార్ నుంచి ఎన్జీవోస్ కాలనీ లోని తమ అపార్ట్మెంట్ కు వెళుతూ తమ అపార్ట్మెంట్ రోడ్డుకు ఎదురుగా చేరుకోగా, ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు స్కూటీ మీద వచ్చి ఆమె మెడ లో వేసుకున్న సుమారు 3 తులాల బంగారు గొలుసును లాగుకుని పరారయ్యారు.. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.. ఈస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ సీఐ రాజులనాయుడు ఆధ్వర్యంలో ఫోర్త్ టౌన్ క్రైమ్ ఎస్సై సల్మాన్ తమ సిబ్బందితో కలిసే బృందంగా ఏర్పడి సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులు దాడి జోసన్ కుమార్, రాయిపల్లి షణ్ముఖరావు. లను పట్టుకుని, అరెస్ట్ చేశారు.. వారి నుండి సుమారు 3 తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు

# "వెన్నుపోటు దినం" విజయవంతం చేయండి!

## 41 వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్

**విశాఖపట్నం, జూన్ 3, (ప్రభాతవార్త):**



నేడు జరగనున్న వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కోడిగుడ్ల శ్రీధర్ పిలుపునిచ్చారు. జ్ఞానపురం జంక్షన్ నుండి జిల్లా వైఎస్ఆర్సిపి నిరసన వరకు భారీగా కార్యకర్తలు, అభిమానులందరూ హాజరుకావాలన్నారు. అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం 12 నెలల కాలంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచింది అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సులు, తల్లికి వందనం, యువతకు నిరుద్యోగ భృతి, 50 ఏళ్లకే పెన్షన్ వంటి అనేక హామీలు ఇచ్చి మోసం చేశారన్నారు. సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ఆడిన డ్రామాలు తేటతెల్లమైపోయాయన్నారు. విస్తు పోయిన ప్రజలు మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్లు తెలిపారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 6/4/2025 1:00 AM Page 1






## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు..

**ఎలమంచిలి, జూన్ 3, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వేమాంబిక అమ్మవారి పండుగ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు అమ్మవారి చిత్రపటం తో పాటు తీర్థప్రసాదాలను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, బోద్ధపు గణేష్, కృష్ణ, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, గంధం శివ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గూడుపమ్మకు ప్రత్యేక పూజలు

**నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త**



మండలంలోని రేబాక గూడుపమ్మతల్లి ఆలయాన్ని మంగళవారం పెద్ద సం ఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారి ఆలయానికి వచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆలయం వద్ద సందడి చేశారు. మరికొందరు ఆలయ పరిసరాల్లో వంటలు తయా రు చేసుకుని భోజనాలు చేశారు. ఆలయంలో అమ్మవారికి మహిళా భక్తులు కుంకుమ పూజలు చేశారు. శ్రీ సూక్తం, దుర్గా సూక్తం, అష్టోత్తరశత నామార్చన పూజలు చేశారు. ఆలయాన్ని దర్శించుకున్న భక్తులకు గాజులు, పసుపు కొమ్ములు పంపిణీ చేశారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు.



## కొబ్బరికి సమగ్ర యాజమాన్యం అవసరం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సాగులో సమగ్ర యాజమాన్య చర్యలు పాటించడం ద్వారా నాణ్యమైన దిగుబడి సాధించవచ్చని వికసిత కృషి సంకల్ప అభయాన్ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు, అధికారులు తెలిపారు. మంగళవారం పెద్ద తీనార్ల, లక్ష్మీపురం గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని బిసిటికృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహించారు. వాణిజ్య పంటల పరిశోధన సంస్థ, రాజమండ్రి నుంచి విచ్చేసిన, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ . ప్రభాకర్ మాట్లాడుతూ కొబ్బరి వంటి దీర్ఘకాలిక తోటలలో విత్తన ఎంపిక చాలా కీలకం కాబట్టి నాణ్యమైన రకాలను పొట్టి రకాలను ఎంపిక చేసుకోవడం ద్వారా కాయల దింపు కూడా సులభంగా ఉంటుందని వివరించారు. అందుబాటులో ఉన్న మన ప్రాంతానికి అనువైన నూతన వరి రకాలను తెలియజేశారు. బిసిటి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు బండి నాగేంద్ర ప్రసాద్, డాక్టర్ ఎం.శివ మాట్లాడుతూ కొబ్బరిలో తట్టుకాయల నియంత్రణ, కొమ్ము పురుగు, ఎర్రముక్కు పురుగు, బంక తెగులు, తెల్ల దోమల యాజమాన్య చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు టీ. రాము,యస్. కొములు, రాజు,సత్యనారాయణ ఎంపిటీసీ, వీరబద్రం పోస్టుమాన్, రాజుబాబు సర్పంచ్ అభ్యుదయ రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది వరలక్ష్మీ పాల్గొన్నారు.

## కనిపించకుండా పోయిన తల్లి కొడుకు

**గొలుగొండ, జూన్ 3, ప్రభాతవార్త**



మండలంలో అమ్మపేట గ్రామానికి చెందిన తల్లి కొడుకు కనిపించకుండా పోయారని గొలుగొండ ఎస్ ఐ పి రామారావు తెలిపారు. గతమే నెల మూడో తేదీన తల్లి తుళ్ళి జయ(25) తన 16 నెలల కుమారుడి విగ్నేష్ తో బయటకు వెళ్లి ఇప్పటివరకు తిరుగు రాలేదని వివరాలు తెలియజేశారు. ఎప్పటినుంచి బంధువులు, తెలిసిన వాళ్ళ వద్ద విచారించామని అప్పటికి ఆచూకీ దొరకకపోతే పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి విచారిస్తున్నామని ఎస్ ఐ అన్నారు. ఆచూకీ తెలిస్తే9449094215 ఈ నెంబర్కు సంప్రదించి వివరాలు తెలియజేయాలని కోరారు.

## రీజనల్ లైబ్రేరియన్ పద్మావతి సేవలు అమూల్యం

**చోడవరం, జూన్ 3, ప్రభాతవార్త**



మూడు దశాబ్దాల పాటు వివిధ గ్రంథాలయాలలో విశేషమైన సేవలు అందించి పదవీ విరమణ చేసిన బీవీ పద్మావతి దేవి సేవలు అమూల్యమని జిల్లా గ్రంధాల సంస్థ పెన్షన్ అసోసియేషన్ నాయకులు బి ఆనందరావు, పి మల్లేశ్వరరావు, కే త్రిమూర్తులు విశేషమని కొనియాడారు విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగిన బీవీ పద్మావతి దేవి పదవి విరమణ అభినందన సభ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రి దివంగత రాజం రాజు విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థలు లైబ్రరీగా పనిచేశారని తన తండ్రి అడుగుజాడల్లో పనిచేసిన పద్మావతి దేవి అందరు మన్ననలను పొందారని ఈ సందర్భంగా గుర్తు చేశారు జిల్లా స్థాయి అధికారిగా పనిచేసిన ఏనాడూ కూడా అధికార దర్పం ప్రదర్శించలేదని అలాగే పద్మావతి దేవి తన శేష జీవితాన్ని సమాజ సేవకు ఉపయోగించాలని వక్తల ఆకాంక్షించారు గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు ప్రాంతీయ గ్రంథాలయ ఉద్యోగులు బంధువులు పద్మావతి దంపతులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్వీ నరసింహారావు, ఆనందరావు ఉద్యోగ సంఘ నాయకులు, మాజీ ఉద్యోగ సంఘం అధ్యక్షులు జి మురళీకృష్ణ, పాల్గొన్నారు అనంతరం కన్నబాబు వందన సమర్పణ చేయగా ప్రముఖ సాహితీవేత్త విశ్లేషకులు దామోదర వెంకట సూర్యారావు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రచయిత సిహెచ్ చిన సూర్యనారాయణ, మస్తాన్ రెడ్డి, తుని వర్తక సంఘ నేత సత్యనారాయణ రాజు పెన్వనర్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం..

**- దర్శించుకున్న పలువురు ప్రముఖులు**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఉపమాక శివారు మన బాల వాణి పాలెం గ్రామంలో దుర్గమ్మ ఆలయ 13వ వార్షికోత్సవం వేలాదిమంది భక్తులు నడుమ మంగళవారం ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న భక్తులు దర్శించుకున్నారు. ముక్కు బడులు చెల్లించుకున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని నక్కపల్లి పట్టణానికి చెందిన ప్రముఖులు దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తో పాటు మాజీ సర్పంచ్ మన బాల తాతారావు, జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేశ్వరరావు, వార్డు సభ్యులు గొడుగుల బంగారాజు, అల్లాడ కొండబాబు, కొల్లాటి నానాజీ, ఎంపీటీసీ మన బాల దేవుళ్ళు దర్శించుకున్నారు.



# ప్రజల కోరిక మేరకే మళ్ళీ తెరుచుకున్న రేషన్ షాపులు

**- చోడవరంలో రేషన్ డిపోలను ప్రారంభించిన అనకాపల్లి ఎంపి డాక్టర్ సీఎం రమేష్**

**చోడవరం, జూన్ 3, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో రేషన్ షాపులు ఆదివారం నుంచి మళ్లీ తెరుచుకున్న నేపథ్యంలో సోమవారం చోడవరం మండలం ముద్దుర్తి గ్రామం లో రేషన్ డిపోనీ రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ ప్రారంభించి, స్వయంగా లబ్ధిదారులకు సరుకులును పంపిణి చేశారు. ఈ సందర్భంగా సి.ఎం రమేష్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సరళమైన విధానంతో సరుకులు అందుబాటు లోకి తెచ్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేసారు.గత ప్రభుత్వంలో రేషన్ వాహనాల పేర్లతో కమిషన్ల కోసం కక్కుర్తి పడ్డారు అని దుయ్యబట్టారు. వాలంటరీ వ్యవస్థ లేకుండా పెన్షన్ పంచడమే అసాధ్యం వైయస్సార్సీపీ నాయకులు రకరకాలుగా ప్రచారం చేశారు. కానీ నేడు ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా ఒక్క రోజులోనే నూటికి నూరు శాతం పంపిణీ సాధ్యం అని కూటమి ప్రభుత్వం నిరూపించింది అని పేర్కొన్నారు. రేషన్ దుకాణాలు పున ప్రారంభించడం పట్ల ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అదేవిధంగా గత ప్రభుత్వం చేసిన అనవసర వ్యయాన్ని తగ్గిస్తూ అద్భుతంగా పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు ప్రశంసలు అందజేస్తున్నట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లా అభివృద్ధి కొరకు జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తో పలు అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించి త్వరలోనే అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు అమలు కొరకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, కార్పొరేషన్ చైర్మన్లు పీలా గోవింద్ సత్యనారాయణ,మల్ల సురేంద్ర, డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, జనసేన చోడవరం ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందర్ప రమణమూర్తి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ షేక్ ఆయేషా, ప్రభుత్వ అధికారులు,స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు వైసిపి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం..

*- సంవత్సరం కాలం గడుస్తున్న ఏ ఒక్క హామీ నెరవేర్చని ప్రభుత్వం*

*- మహానాడు కాదు మహామాయ. కరణం ధర్మశ్రీ, యువి రమణమూర్తి రాజు*

**ఎలమంచిలి, జూన్ 3, ప్రభాతవార్త**

సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అటవీక పాలన నిరసిస్తూ నేడు రాష్ట్రంలోనూ అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ పరిధిలోను వెన్నుపోటు దినంగా నిరసనలు తెలపాలని పార్టీ అధినాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ప్రతి నియోజకవర్గ మండల కేంద్రాలు నిరసన ర్యాలీలో తెలుపుతూ తాసిల్దార్ వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని అనకాపల్లి జిల్లా వైయస్ఆర్సీపీ పార్లమెంటరీ పార్టీ సమన్వయకర్త కర్ణం ధర్మశ్రీ అన్నారు. పట్టణంలోని మంగళవారం వైయస్సార్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కర్ణం ధర్మసరి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు అధికారంలో వచ్చాక పూర్తిగా మర్చిపోయి అటవీక, అబద్దాల పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. పిల్లలకు అమ్మ ఒడి, మహిళలకు ఉచిత బస్సు, విద్యా దీవెన, గ్యాస్ బండలు, డీఎస్సీ అమలు



చేస్తామని దగా చేసింది. నేడు వైసీపీ నాయకులు కార్యకర్తలు వెన్నుపోటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ ఒటమి ప్రభుత్వం హామీలన్నీ తుంగలోకి తొక్కి ప్రజలను మోసగించిందని, ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, నియోజవర్గంలోని గతంలో చేసిన అభివృద్ధి కనిపిస్తుంది తప్ప కొత్తగా ఏ అభివృద్ధి కనిపించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, సత్యనారాయణ, కొటారు కొండబాబు, జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి, దూది నరసింహ మూర్తి, అచ్చుతాపురం మండల పార్టీ అధ్యక్షుడు డి శంకరరావు పాల్గొన్నారు.

## మళ్లీ రేషన్ షాపుల్లో రేషన్ సరుకులు పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ వ్యాన్ తో రేషన్ సరుకులు పంపిణీకి స్వస్తి పలికి పాత విధానంలో రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ ప్రతిష్టాత్మంగా మండలంలోని తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ మేరకు మండలంలోని గునుపూడి గ్రామంలో సర్పంచ్ అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు) రేషన్ డిపోను ప్రారంభించి ఆయన చేతుల మీదుగా సరుకులను పంపిణీ చేశారు. తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, డీటీ నారాయణరావు పర్యవేక్షణలో ఆయా గ్రామ వీఆర్వోలు సమక్షంలో రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాలను అన్ని గ్రామాల్లో ప్రారంభించారు. వీఆర్వో అప్పారావు ఉన్నారు.

# సుపరిపాలనకు ఏడాది పండుగ చేసుకుందాం కార్యక్రమం

**నర్సీపట్నం, జూన్ 3, ప్రభాతవార్త**

జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు నర్సీపట్నం నియోజకవర్గంలో ఈ నెల 4న సుపరిపాలనకు ఏడాది పండుగ చేసుకుందాం అనే కార్యక్రమం చేపట్టబోతున్నామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజక వర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర తెలిపారు. మంగళవారం నర్సీ



పట్నంలో నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 4 నాటికి కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న శుభ సందర్భంలో ఒక పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమంకు తలపెట్టడం జరిగిందన్నారు. ఆ రోజు నర్సీపట్నం టౌన్ పరిధిలో గల రామారావుపేట రామకోవెల వద్ద మహిళలతో ముగ్గులు వేసే కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అదే రోజు సాయంత్రం 6 గంటల నుండి నాతవరం గ్రామంలో దీపాలంకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా ఆనందోత్సవాలతో సుపరిపాలనకు ఏడాది ఉత్సవం చేపడుతున్నామని తెలియజేశారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చెప్పిన విధంగానే పెంచిన పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని, అన్నా క్యాంటీన్లు ప్రారంభించడమే జరిగిందని గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు పూర్తయ్యాయని చెప్పావనరు. ఒకేరోజు ఒకేసారి గ్రామసభలు నిర్వహించి ఒక రికార్డు నెలకొల్పడం జరిగిందని చెప్పారు. ఈ నెలలోనే తల్లికి వందనం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, తరువాత అన్నదాత సుఖీభవ కార్యక్రమం కూడా చేపట్టబోతున్నామని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి కార్యక్రమం చేసి చూపెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, శాసనసభస్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సూచనల మేరకు ప్రతి కార్యక్రమం దిగ్విజయం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో జనసేనపార్టీ విశాఖ ఉమ్మడి జిల్లా ఉపాధ్య క్షులు ఊడి చక్రవర్తి, వైస్ ఎంపీపీ ఇన్నం రమణ, పార్టీ జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్, సీనియర్ నాయకులు యర్రంశెట్టి పాపారావు, పోలుపర్తి శ్రీనివాసరావు, ములగాల వెంకటరమణ, గొలుగొండ మండల అధ్యక్షులు గండం దొర బాబు,మోపాడ సోమేశ్,మోపాడ సత్యప్రసాద్,అప్పలనాయుడు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హోమ్ గార్డ్ మృతి

**నర్సీపట్నం,జూన్ 3,ప్రభాతవార**



గుండె పోటుతో హోంగార్డు మృతి చెందిన ఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం కి చెందిన జనపాల అప్పల్నాయుడు (59) నర్సీపట్నం డి.ఎస్.పి. బంగ్లాలో హోంగార్డుగా విధులు నిర్వహిసున్నారు. మంగళవారం ఉదయం అస్వస్థతకు గురి కావడంతో సి.ఐ రేవతమ్మ పోలీస్ శిబ్బంధితో కలసి నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గుండె పోటుతో మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. హోంగార్డు అప్పల్నాయుడు మృతితో సొంత గ్రామంలో విషాదం అలుముకుంది.ఆయన కుటుంబీకులు బోరున విలపించారు. హోంగార్డు అప్పల్నాయుడు 35 సంవత్సరాలు కు పైగా పోలీస్ శాఖలో విధులు నిరహించారు.ఆయన మృతి పట్ల జిల్లా పోలీస్ అధికారులు సంతాపం తెలిపారు. సి.ఐ రేవతమ్మ పోలీస్ శిబ్బంధి సొంత కుటుంబ సభ్యుడుగా ధగ్గిర వుండి కార్యక్రమం పనులు చూసుకున్నారు. డీఎస్పీ శ్రీనివాసరావు,టౌన్ సీఐ జీ.గోవింద, ఎస్ఐ దామోదర్ నాయుడు, పోలీస్ శిబ్బంధి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# కాపులను పక్కదోవ పట్టించడమే వైసీపీ చేస్తున్న కుట్ర: టిడిపి నేత కొప్పిశెట్టి

**నక్కపల్లి, ప్రభాతవార్త**

గతంలో జరిగిన కాకినాడ జిల్లా తుని రైలు దహనం కేసును ప్రభుత్వం మళ్లీ బయటకు తీస్తుందని జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు చేస్తున్న ప్రచారం మానుకోవాలని పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు నక్కపల్లిలో మంగళవారం సాయంత్రాన్ని విలేకరులతో మాట్లాడుతూ ఆ తప్పుడు ప్రచారాన్ని దృష్టిలో పెట్టుకుని, కొంతమంది భయంతో ఆందోళన చెందుతున్నారని, కూటమి ప్రభుత్వం కాపులకు వ్యతిరేకమని జనసేన టిడిపి పార్టీలు మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మాట్లాడదాం దారుణం అన్నారు. అసలు కూటమి ప్రభుత్వం రావడానికి కాపులు పాత్ర ఎంతో, టిడిపిలో ఉన్న కాపులు, జనసేనలో ఉన్న కాపులు, బిజెపిలో ఉన్న కాపులు అందరూ కలిసికట్టుగా గత ప్రభుత్వానికి నామరూపాలు లేకుండా చేశారని అన్నారు. కాపులు అందరూ ఏకమై కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని వెంకటేష్ అన్నారు. రైల్వే అధికారి ఎవరో ఈ కేసు ఎలా జరిగిందని ఆరా తీశారని, అది రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి రావడంతో ఆ కేసును ప్రభుత్వంరద్దు చేయడం కూడా జరిగిందని అధికారికి తెలియజేయడం కూడా జరిగిందని చెప్పారు. ఈలోపే రాష్ట్రంలో ఉన్న వైసీపీ నాయకులు, స్థానికంగా ఉన్న వైసీపీ నాయకులు, ఏదో జరిగిపోతుందని హడావుడి చేస్తున్నారని అన్నారు, మళ్లీ ముద్రగడ పద్మనాభం నీ కాపు ఉద్యమం పేరుతో బయటికి తీసుకువచ్చి ఆయనను మళ్లీ బలి చేద్దామని ఆలోచనతోనే, వైసిపి నాయకులు ఈ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. మీరు ఎన్ని



కుట్రలు పన్నిన ప్రయోజనం ఉండదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాపులకు వ్యతిరేకమని చాలా సందర్భాల్లో చెప్తున్నారు. చంద్రబాబు నాయుడు కాపులకి కార్పొరేషన్ కల్పించి వారికి లోన్ ఇచ్చి యువతకు ఉపాధి కల్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని అన్నారు, కాపులకి న్యాయం చేస్తున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడని అన్నారు. జనసేన, బిజెపి తెలుగుదేశం పార్టీలను విభజించాలని చూస్తే, మీ పార్టీ కుట్రలు కుతంత్రాలు రాష్ట్ర అందరికీ తెలుసని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోసూరి శ్రీనివాస రావు,టీడీపీ పట్టణ అధ్యక్షులు అడ్డురి లోవరాజు,టీడీపీ నాయకులు కర్రీ వెంకట సత్యనారా యణ, అడ్డూరి రవి, శంకర్,అడ్డురి శ్రీనివాస్ రావు, అడ్డురి భూషణం, కొప్పిశెట్టి వీరబాబు, కొల్నాటి నాని, సకూరు భాస్కరావు తదితరులు ఉన్నారు.

### కాపులపై కక్ష సాధింపుకు పాల్పడితే

# ప్రతిఘటన తప్పదు: కాపు నేత "వీసం"



**నక్కపల్లి, ప్రభాతవార్త**

రాష్ట్రంలో బలంగా ఉన్న కాపులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తే మంచి పద్ధతి కాదని ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాష్ట్ర వైకాపా నాయకులు వీసం రామకృష్ణ అన్నారు. నక్కపల్లి వైకాపా కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాపు ఉద్యమంలో కాకినాడ జిల్లా తుని రైలు దహనం కేసులో రైల్వే కోర్టు పూర్తిస్థాయిలో విచారణ చేసి కేసు కొట్టేసిందని గత ప్రభుత్వం కాపు నేతలు పై పెట్టిన కేసులు ఎత్తి వేసిన విషయం తెలిసినదే.ఈ కేసు కొట్టువేసి సంవత్సరం అవుతుందని,మళ్లీ సియం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఈ కేసులు బయటకు తీసి కాపు ఉద్యమ నేతలను తిరిగి జైలు కి పంపే ప్రయత్నం చేయాలని చూడడం సరైన పద్ధతి కాదని, రాష్ట్రంలో ఇటువంటి పరిణామాలు ఏనాడు జరగలేదని, ఇది ముఖ్యమంత్రి గమనించాలని రామకృష్ణ అన్నారు. కోర్టులో అప్పీల్ చేయాలని నిర్ణయం తీసుకోవడం దారుణం అన్నారు. కాపు జాతిని కాపులను రాజకీయంగా లేకుండా చేయాలనే ఆలోచనతో చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నారని, అలా ఆలోచిస్తే రాష్ట్రంలో మరో ఉద్యమం తప్పదని తప్పదని అన్నారు. కోర్టు కేసులు కొట్టేసి, పోలీసులు పెట్టిన కేసులను అప్పటి సియం జగన్మోహన్ రెడ్డి కొట్టువేస్తే అటువంటి ఈ కేసులో ప్రముఖ కాపు నేతల ఉండటం వలన వారిని జైలు కి పంపిస్తే టిడిపికి ఎదురు ఉండదని చంద్రబాబు నాయుడు ఆలోచనని, ఇది మంచిది కాదని అన్నారు. కాపు ఉద్యమం చేసిన వారిలో ఎక్కువ మంది జనసేన లో ఉన్నారన్నారు. ఈ విధంగా జనసేన పార్టీని పూర్తిగా లేకుండా చేయాలని చంద్రబాబు, లోకేష్‌లు తెరవెనుక కుట్ర చేస్తున్నారన్నారు. ఈ సంఘ టన ద్వారా మరో సారి రుజువు అయిందన్నారు. ప్రభుత్వం లో భాగస్వామిగా ఉన్న పవన్‌కళ్యాణ్ ఏం మాట్లాడుతారని ప్రశ్నించారు. చంద్రబాబు ఎప్పటికైనా పవన్ కళ్యాణ్‌ని కూడా జైలుకి పంపిస్తారన్నారు. పవన్ కళ్యాణ్ ప్రభుత్వం నుంచి బయటకి వచ్చి కాపులకి అండగా నిలవాలన్నారు. కాపులకి రిజర్వేషన్ ఇచ్చే ఆలోచన చంద్రబాబు కి లేదన్నారు. 2024లో జరిగిన ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ పై నమ్మకంతో ఎక్కువ మంది కాపులు కూటమి కి ఓట్లేసిన అధికారం కట్టబెట్టరన్నారు. కాపుల వల్లే కూటమి అధికారం లోకి వచ్చిందన్నారు. కాపులు నమ్మ కం వమ్ము చేయకుండా చంద్రబాబు కుట్ర పై పవన్ కళ్యాణ్ స్పందించాలని డిమాండ్ చేసారు. టిడిపి అధికారం లోకి రావడానికి కీలక పాత్ర పోషించిన కాపులకి జనసేన కి వెన్నుపోటు పొడిచేందుకు తండ్రి, కొడుకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేసులు బయటికి తీసే ప్రయత్నం చేస్తే రాష్ట్రంలో ఉన్న కాపులంతా ఐక్యంగా ఉండి వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చర్యలనిఖండించాలన్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరపు వెంకట సత్తయ్య, అల్లాడ కొండబాబు, ముద్ద శ్రీనివాసరావు, పోతంశెట్టి బాబ్జి తదితరులు ఉన్నారు.

Main tab page 62_Main tab page 62.qxd 6/4/2025 12:59 AM Page 1






# ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక వైసిపి కొత్త డ్రామాలు

**- ప్రజలకు వెన్నుపోటు పొడిచిందే వైసిపి - మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు, జూన్ 3, ప్రభాతవార్త**

గత వైసిపి ప్రభుత్వంలోనే వెన్నుపోటు రాజకీయాలు చేస్తూ ప్రజలకు వెన్నుపోటు పొడిచారని. వైసిపి స్వర్గీయ వైఎస్ఆర్ పేరుతో ప్రజలను మోసం చేశారని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ద్వజమెత్తారు. అల్లూరి జిల్లా అరకు నియోజక వర్గ కేంద్రం లో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే వెన్నుపోటు రాజకీయాలు ప్రజలకు వెన్నుపోటు పొడిచి అధికారం లేకుండా కూర్చున్నారు అని కూటమి ప్రభుత్వం లో చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక జగన్ రెడ్డి వైసీపీ నేతలు వైసీపీ పార్టీ కొత్త డ్రామాలు ఆడుతున్నారు అని కాంగ్రెస్ నీ అడ్డం పెట్టుకుని లక్షలు కోట్లు దోచుకుని వైఎస్సార్ ముఖ్యమంత్రి అవడానికి కారణం అయిన కాంగ్రెస్ పార్టీ నీ వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీ లో వెళ్ళడం వెన్నుపోటు కాదా ఎవరు శివ కుమార్ స్థాపించిన వైసీపీ పార్టీ నీ కబ్జా చేసి వైసీపీ పార్టీ నీ లాక్కున్న జగన్ వెన్నుపోటు కాదా ఎత్తుకుని పెంచిన బాబాయ్ ను గొడ్డలి వేటుతో పొడిచి చంపిన కిరాతుకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచింది జగన్ కాదా ఆస్తి కోసం తల్లి చెల్లిని ఇంటి నుండి గంతేసి కుటుంబాన్ని వెన్నుపోటు పొడిచింది జగన్ కాదా ఎన్నడు లేని విధంగా కూటమి ప్రభుత్వం లో జరుగుతున్న అభివృద్ధి ని చూసి ఓర్వలేక జగన్ కుట్ర చేస్తున్నారని కనీసం నిరుద్యోగులకు మెగా డి ఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇవ్వకుండా వెన్నుపోటు పొడిచింది జగన్ కాదా్ణ నెంబర్ 3 రద్దు ఐతే ఆ స్థానంలో మరో జీవో ఇవ్వకుండా ఆదివాసులకు వెన్నుపోటు పొడిచింది జగన్ కాదా కూటమి ప్రభుత్వం 70 శాతం హామీలు అమలు చేస్తే 4000 లకే పెన్షన్ పెంచి నెలకు 2720కోట్లు ఏడాదిలో 34000 కోట్లు ఖర్చు చేస్తున్నామని దీపం పథకం కింద 3 గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా ఇస్తున్నాం అని ఇప్పటికే 1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్లు రోడ్స్ వేశాం అని ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన 1674కోట్లు విడుదల చేశాం అని 203 అన్న క్యాంటీన్ లు తెరిచి 21 దేవాలయంలో నిత్య అన్నదానం ప్రారంభించాలని



కూటమి ప్రభుత్వం లో 990 కోట్లు పంచాయతీలకు కేటాయించి 4500 కోట్ల తో గ్రామాలలో 30వేల పనులకు శ్రీకారం చుట్టం అని ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలలో నమ్మకంగా ఉంటే అది చూసి ఓర్వలేనీ వైసీపీ కొత్త కుట్ర పన్నుతుంది అని వెన్నుపోటు చేసిన గత జగన్ ప్రభుత్వం నికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు జనసేన నియోజక వర్గ ఇంచార్జి చెట్టి చిరంజీవి మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు శోభకోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు దారెలా సర్పంచ్ పాండు రంగ స్వామి క్లస్టర్ ఇంచార్జీ లు సాయి రామ్ రమేష్ మురళి మాజీ జడ్పీటీసీ రమేష్ మాజీ సర్పంచ్ వెంకటరావు టీడీపీ నాయకులు తిరుపతి రావు కామేష్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రూ. 17 కోట్ల వ్యయంతో ఏ నిమల్ హాస్టల్స్ ఏర్పాటు

**- జిల్లా పశువైద్యాధికారి నరసింహులు**

**రాజవొమ్మంగి, జూన్ 3, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లాలో రూ 17 కోట్లు వ్యయంతో ఏనిమల్ హాస్టల్స్ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా పశు వైద్యాధికారి నరసింహులు అన్నారు. మంగళవారం జిల్లాలో గల అన్ని పశు వైద్య ప్రాంతీయ కార్యాలయంలో యోగా కార్యక్రమాలను నిర్వహించారు. అడ్డతీగల లో జరిగిన కార్యక్రమం లో పాల్గొని జడ్డంగి పశు వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్బంగా ప్రభాత వార్తతో అయన మాట్లాడుతూ జిల్లాలో గల పాడేరు, రంపచోడవరం, చింతూరు డివిజన్ ల్లో 77 యూనిట్లు ద్వారా ఏనిమల్ హాస్టల్స్ ప్రారంభించి 10 మంది ఒక గ్రూపు గా 20 తెల్లజాతి పశువులను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక్కో పశువు రూ. 1 లక్ష విలువ ఉంటుందన్నారు. ఈ హాస్టల్స్ ఏర్పాటుకు ట్రైకార్, జి. సి. సి, పశువైద్యశాఖ, ప్రభుత్వం కలిసి సహకారాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. పిచ్చి కుక్కలు పశువులు, ఇతర జంతువులను కరిస్తే నివారణకు ప్రతీ ఆసుపత్రిలో రక్ష రాబిస్ వ్యాక్సిన్ అందుబాటులో 200 డోసులు ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రంలో 20 వేల డోసులు ఉన్నట్లు వివరించారు. మారేడుమిల్లి, వై. రామవరం, పాడేరు డివిజన్లలో 32 వేలకోడి పిల్లలు హెయిఫర్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థలు సహకారంతో ఉచితంగా ఇస్తామన్నారు. గ్రామీణ యువతకు జీవనోపాది లక్ష్యమన్నారు. రాబోయే ఏడాదిలో 1,550 మినీ గోకులాలు నిర్మించడమే లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో అడ్డతీగల ఏ. డి. గణేష్, రాజవొమ్మంగి పశు వైద్యాధికారి డా. తరుణ్ కుమార్, జడ్డంగి లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనసూరి లక్ష్మణరావు, ఏ. హెచ్. ఏ సప్పా వీరబాబు, ట్రైనీలు సుప్రియ, శ్యామల పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ అసోసియేషన్ పాడేరు 29వ వార్షికోత్సవం

**పాడేరు,జూన్ 3, ప్రభాతవార్త:**



యునైటెడ్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్, పాడేరు 29వ వార్షికోత్సవం మంగళ వారం సాయంత్రం స్థానిక సీయోను ప్రార్ధన మందిరంలో ఘనంగా నిర్వహించారు. నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా ఆర్. అరుణ్ దయాల్ తిమోతి, ప్రధాన కార్యదర్శిగా కె. సుజిత్, ట్రెజరర్ గా పి. గ్లోరియస్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యు. సి. వై. ఎ. చీఫ్ ఆర్. జాన్, పాస్టర్లు దైవకృప, సొల్మన్ రాజు, జాన్ ఫ్రెడిక్, రత్నం, యోబు,యు సి వై ఎ సభ్యులు, కర్మేల్ టీమ్, పెదబయలు, క్రైస్తవ ఐక్య వేదిక, అరకు వాలీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు

**ముంచంగిపుట్టు, జూన్ 3, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల లబ్బూరు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం. శ్రీనివాస బాబు ఆధ్వర్యంలో 2025 ఖరీఫ్ సీజన్ కు గాను ఆయా గ్రామాల గిరిజన రైతులకు 90 శాతం రాయితీతో వరి విత్తనాలను గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు మరియు ముఖ్య నేతలైన ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా మంగళవారం వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిజన ప్రాంతంలో రైతులు సరైన మెలకువలు పాటిస్తూ మంచి దిగుబడి నిచ్చే వారి విత్తనాలను ఎంచుకొని వరి పంటను సాగు చేస్తే అతి తక్కువ కాలంలో మంచి దిగుబడి సాధించడమే కాకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస బాబుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు రైతులకు సూచించారు. ఆయా గ్రామ పంచాయతీల వారీగా పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం శ్రీనివాస బాబు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి వైసిపి నాయకులు ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ, మాకవరం సర్పంచ్, పనసపుట్టు సర్పంచ్, టిడిపి మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో. సన్యాసమ్మ (సంధ్య), వైసిపి జేసీ. ఎస్. జిల్లా కన్వీనర్ అరబీరు జగబంధు, జోలా పుట్టు మాజీ సర్పంచ్ వంతల రామస్వామి, బాబుజి, ఎఫ్ పిఒ. అధ్యక్షులు దశరథ్ తో పాటు గ్రామంలో పెద్దలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా ముగిసిన శ్రీ శ్రీ శ్రీ రాకాశమ్మ జాతర

**చింతపల్లి, జూన్ 3, ప్రభాతవార్త**




చింతపల్లి మండలం లంబసింగి గ్రామంలోని రాకాశమ్మ జాతర వైభవంగా ముగిసింది. మంగళవారం రాకాశమ్మ నృత్య ప్రదర్శనతో ఉచ్చ కోటి సభ్యులు జాతరను ముగించారు. లంబసింగి గ్రామ దేవత జాతర ఈనెల 1వ తేదీన ప్రారంభమైంది. తొలిరోజు అమ్మవారికి పూజలు జరిగాయి. రెండవ రోజు అమ్మవారిని గ్రామపుర వీధుల్లో ఊరేగించారు. అమ్మవారి నృత్య ప్రదర్శన స్వయంగా వీక్షించేందుకు వంద లాదిమక్తులు తరలివచ్చారు. మూడు రోజుల పాటు సాయంత్రం ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన పలు సాంస్క ృతిక కార్యక్రమాలను భక్తులను అలరింప చేశాయి.

## రేషన్ సరుకులు పంపిణీలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

**- ఇన్చార్జి తాసిల్దార్ ముజీబ్**

**డుంబ్రిగుడరూరల్, జూన్ 3, ప్రభాతవార్త**



రేషన్ సరుకులు పంపిణీలో నిర్లక్ష్యం చేస్తేడీలర్లపై చర్యలు తప్పవని మండల ఇన్చార్జి తాసిల్దార్ ముజీబ్ అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం రేషన్ సరుకుల పంపిణీ పై రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తాసిల్దార్ ముజీబ్ మాట్లాడుతూ మండలంలోని 65 సంవత్సరాలు వయసు పైబడిన రేషన్ కార్డుదారులు రేషన్ సరుకులు తీసుకునేందుకు రేషన్ దుకాణానికి రావలసిన అవసరం లేదని, సంబంధిత రేషన్ డీలర్లు వారి ఇంటి వద్ద వచ్చి రేషన్ సరుకులు పంపిణీ చేస్తారని చెప్పారు. 65 సంవత్సరాలు పైబడిన రేషన్ కార్డుదారులకు రేషన్ దుకాణం వద్ద ఏ డీలర్ అయిన పంపిణీ చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. రేషన్ డీలర్లు ప్రజలకు అందించే రేషన్ పంపిణీలో నిర్లక్ష్యం చేస్తేచర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ రాజు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలుమూరు వారి సిరిమాను సంబరాలు షురూ..

**పాడేరు, (శ్రీకాకుళం) జూన్3,. ప్రభాతవార్త**

గత నెల ఆరవ తేదీ నుండి ఈనెల పదవ తేదీ వరకు శ్రీ పెద్దమ్మ తల్లి, శ్రీ సన్నాల పోలమ్మ తల్లి, శ్రీ నూకాలమ్మ తల్లి, శ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీ దుర్గమ్మ తల్లి గ్రామదేవతల ఉత్సవాలు జరుగుతున్న విషయం విధితమే. ఇందులో భాగంగా రెండవ తేదీ సోమవారం శ్రీ నూకాలమ్మ తల్లి, శ్రీ పెద్దమ్మ తల్లి దేవతలను ఆయా దేవాలయాల నుండి దేవరలను ఊరేగింపుగా తీసుకువచ్చి చదురు గుడి వద్ద ప్రతిష్టించడం జరిగింది. సోమవారం సాయంత్రం 8 గంటలకు నూకాలమ్మ గుడి వద్ద ప్రారంభమైన అమ్మవారి ఉత్సవ ఊరేగింపు నక్క వీధి, దండి వీధి, మాఊరు వీధి, కలెక్టర్ బంగ్లా మీదుగా కొత్తపేట, కునుకుపేట, గ్రామాల్లో పర్యటించి తిరిగి నక్క వీధి వద్ద ఉన్న ఏర్పాటు చేసిన చదురు గుడికి ఉదయం 8 గంటలకు చేరుకుంది. అనంతరం అమ్మ వారిని ముగ్రాటలతో, దండకంతో ఘన స్వాగతం పలికారు. పోలు మూరు వారి ఆడపడుచుగా కీర్తించ బడుచున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి సినిమాను ఉత్సవం ఈనెల 10వ తేదీన చేయటానికి ఉత్సవ కమిటీ తీర్మానించింది. అదేవిధంగా, పెద్దమ్మ వారి సినిమాను కూడా అదే రోజు నిర్వహించనున్నారు. పెద్దమ్మతల్లి సిరిమాను మా ఊరు వారి కుటుంబ సభ్యులు అధిరోహ్నిచడం, నూకాలమ్మ అమ్మవారి సినిమాను పొలుమూరు వారి కుటుంబ సభ్యులు అధిరోహించడం దశాబ్దాల కాలంగా ఆనవాయితీగా ఉంది. నూకాలమ్మ, పెద్దమ్మ తల్లి దేవర్ల ఊరేగింపుతో సినిమాను పండుగకు అంకురార్పణ జరిగింది. రాత్రంతా జరిగిన ఊరేగింపులో కర్ర సాము, కత్తి సాము, వివిద కోలాటాలు, వేషధారణలు, ఆర్కెస్ట్రా తదితర కార్యక్రమాలతో రాత్రి తెల్లవార్లు ఊరేగింపు జరిగింది. అంతకుముందు ఉదయమే కాజీపేట వద్ద సినిమానుకు గుర్తించబడిన చింత చెట్టు వద్దకు పెద్ద ఎత్తున భక్తుల చేరుకుని పూజలు చేసి మానును నక్క వీధికి తరలించారు. ఈ ఊరేగింపులో పోలుమూరు వారి ప్రతినిధులు రామకృష్ణ, అచ్చుతరావు, జగదీశ్వరరావు, విశ్వేశ్వరరావు, గోవిందరాజులు, విజయకుమార్ దంపతులుతో పాటు గ్రామ పెద్దలు ఉత్సవ కమిటీ ప్రతినిధులు నక్క శంకర్రావు, పంకజాక్షన్ దేవ్, గోవింద మల్లిబాబు, సాదు గణేష్, మాఊరు కుమార్ స్వామి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## నేడు గంగవరంలో 5000 మంది గిరిజనులతో యోగా

**- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,జూన్3, ప్రభాతవార్త**

ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మందితో యోగ కార్యక్రమాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఆ రోజు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం బీచ్ రోడ్ లో 5 లక్షల మందితో నిర్వహించనున్న యోగ సాధన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. యోగాంధ్ర సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెల 21 నుండి ఈ నెల 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ యోగా కార్యక్రమాలు, పోటీలు నిర్వహిస్తున్న విషయం విధితమే. అదేవిధంగా ప్రతి జిల్లాలో ప్రతిరోజు థిమ్ బేస్డ్ యోగ నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఈనెల 4వ తేదీన గంగవరం మండలంలో జిల్లా పరిషత్ హై స్కూల్, జూనియర్ కాలేజ్ మైదానంలో 5,000 మంది ట్రైబల్ కమ్యూనిటీతో యోగాను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ వివరించారు. యోగ సాధనలో ప్రజలందరు భాగస్వాములు కావాలని, యోగ సాధన దినచర్యలో భాగం కావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## అక్రమాలకు పాల్పడిన ట్రైబల్ వెల్ఫేర్ ఇంచార్జీ డి.డి.రజనిని భర్తరప్ చేయాలి

**- దండకారణ్య ఉద్యోగ సమితి(డి.ఇ.ఒ)జి జిల్లా అధ్యక్షులు ధనంజయ్, ప్రధాన కార్యదర్శి పాతుని చిట్టిబాబు**

**పాడేరు,జూన్3, ప్రభాతవార్త**

ప్రస్తుతం జరుగుతున్న సాధారణ ఉపాధ్యాయ, ఉద్యోగ బదిలీలలో పాడేరు ఐ.టీ.డి.ఏ ఇంచార్జి డి.డి రజని ఘోరమైన అవకతవకలకు పాల్పడటమే కాకుండా జువెనైల్ జస్టిస్ కమిటీ, హైకోర్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అదేశాలను సహితం తుంగలో తొక్కి తనకు నచ్చినట్టు వ్యవహరిస్తు ఉపాధ్యాయ ఉద్యోగులను హక్కులను హరించివేస్తుందని దండకారణ్య ఉద్యోగ సమితి జిల్లా అధ్యక్షులు ధనంజయ్ తీవ్రంగా విమర్శించారు. జువేనైల్ జస్టిస్ కమిటీ, హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అదేశాల ప్రకారం బాలికలను లైంగిక వేధింపుల నుండి రక్షించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో బాలికల పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను మాత్రమే నియమించాలని, ఒకవేళ అర్హతగల మహిళా ఉపాధ్యాయులు లేని పక్షంలో ఏభై సంవత్సరాలు పై బడిన పురుష ఉపాధ్యాయులను నియమించాల్సి ఉన్నది. బాలికల పాఠశాలలో పని చేయుటకు ఆశక్తిగల అర్హత గల మహిళా ఉపాధ్యాయులున్నప్పటికి ఇంచార్జి డి.డి రజని మాత్రం పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడి పురుష ఉపాధ్యాయులను బాలికల పాఠశాలలో నియమించడం గమనార్హం.పాఠశాలల్లో విద్యార్థులకు పాఠలు చెప్పకుండా తప్పతాగి రోడ్లు వెంట తిరిగే కొంత మంది ఉపాధ్యాయుల సహకాంతో జువేనైల్ జస్టిస్ కమిటీ ఆదేశాలను సహితం ఏమాత్రం పట్టించుకోకుండా బేఖాతర్ చేస్తుందని డి.ఇ.ఓ నాయకులు విమర్శించారు. ఇంచార్జి డి. డి రజని ఆగడాలు గురించి ఇటీవల డి.ఎల్.ఓ కరపత్రం విడుదల చేసిందని అయినా సిగ్గు, శరం లేకుండా గిరిజన సంక్షేమ విద్యావ్యవస్థ ను నాశనం చేస్తున్నా చోటా గాళ్ల సహకారంతో తన అవినీతి ఆగడాలను కొనసాగిస్తుందని కనుక తక్షణమే జిల్లా కలెక్టర్ మరియు గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని, గిరిజన సంక్షేమ సాధారణ ఉపాధ్యాయ బదిలీల్లో కోర్టు ఆదేశాలు సహితం ధిక్కరించి అక్రమాలకు పాల్పడు తున్న డి.డి.రజనిని వ్యవహార శైలిని సుమోటోగా స్వీకరించి భర్తరప్ చెయ్యాలని, గిరిజన సంక్షేమ ఆశ్రమలను అవినీతి మయం చేసిన ఇంచార్జీ డి.డి రజనిపై దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ జాతీయ ఎస్టీ కమిషన్ కు ఆధారాలతో పిర్యాదు చేసిందని స్వీకరించిన జాతీయ ఎస్టీ కమిషన్ త్వరలోనే డిడి రజనిని సమన్లు ఇచ్చి విచారణకు పిలవ నుందని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ బదిలీల్లో జరిగిన అక్రమాలపై డి.ఇ.ఒ జిల్లా కలెక్టర్ దినేష్కుమార్కు ఫిర్యాదు చేస్తామని డి.ఇ.ఒ నాయకులు జి.దనుంజయ్,పాతుని.చిట్టిబాబు తెలిపారు.

## రేషన్ పంపిణీ చేసిన కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు,జూన్3, ప్రభాతవార్త**



స్థానిక సుంద్రుపుట్టు రేషన్ డిపో వద్ద జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ మంగళవారం లబ్దిదారులకు రేషన్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతీ లబ్దిదారునికి రేషన్ సక్రమంగా అందించాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. లబ్దిదారులు రేషన్ బియ్యాని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ ఓ బి. గణేష్ కుమార్, పాడేరు తాహశీల్దార్ వి. త్రినాధరావు నాయుడు, పౌర సరఫరాలశాఖ ఉప తాహశీల్దార్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అసలైన వెన్నుపోటు దారుడు జగన్‌రెడ్డే

**- ఐదేళ్లలో 85 శాతం హామీలకు జగన్ సర్కార్ ఎగనామం పెట్టింది - టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి సియ్యారి దొన్నుదొర**

**అరకులోయ, జూన్ 3 ప్రభాతవార్త**



రాష్ట్రం లో కూటమి ప్రభుత్వ పాలనలో శర వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలలో 70 శాతం హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేసిందని, ఇది చూసి ఓర్వలేకనే వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వం పై బురద జల్లుతున్నారని, అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డే అని తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి , ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను అన్నారు. మంగళవారం అరకులోయలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ దొన్నుదొర మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు కావాలనే డ్రామాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. చేసిన కుంభకోణాల నుండి ప్రజా దృష్టిని మళ్లించడానికే జగన్మోహన్ రెడ్డి బృందం డ్రామాలు ఆడుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని లక్షల కోట్లు దోచుకుని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసిపి పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి వెన్నుపోటు పొడిచారన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుండి గెంటేసి కుటుంబ వ్యవస్థకే జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని చెప్పారు. అన్న క్యాంటీన్లను రద్దుచేసి పేదలకు, కార్మికులకు జగన్ వెన్నుపోటు పొడిచారని తెలియజేశారు. కాగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం యాడాది కాలంలోనే ఇచ్చిన హామీలలో 70 శాతం హామీలను నెరవేర్చిందని వివరించారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని అసలైన వెన్నుపోటుదారుడు ఎవరో ప్రజలకు తెలిసినని చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి అరకులోయ మండల అధ్యక్షుడు లోకోయి మహదేవ్ , డుంబ్రిగుడ మండల అధ్యక్షుడు కిల్లో ఆనంద్ పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, పార్టీ నాయకులు వెంకట్, కుమార్, త్రినాథ్ , నాగరాజు, మహిళా నాయకురాలు నీరజ, వాటి సభ్యులు గంగ తదితరులు పాల్గొన్నారు.

## యోగాభ్యాసనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

**- సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్**

**అరకు రూరల్, జూన్ 3, ప్రభాతవార్త**





యోగాంధ్ర సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పర్యాటక కేంద్రమైన అరకులోయ లో గల గిరిజన మ్యూజియం వద్ద 952 మందితో యోగ సాధన కార్యక్రమాన్ని పాడేరు సబ్ కలెక్టర్ మంగళవారం ఉదయం పర్యాటక యోగాను ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలందరూ యోగ సాధనలో భాగ స్వాములు కావాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా ఈనెల 11వ తేదీన మారేడుమిల్లి, 17వ తేదీన చాపరాయి జలపాతాలు వద్ద పర్యాటక యోగ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. స్థానిక అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం మాట్లాడుతూ, నిరంతర యోగ సాధన తో ఆరోగ్యవంతులు అవుతారని, ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం రాదని, విద్యార్థులలో శారీరక మానసిక దృఢత్వంతో పాటు తెలివితేటలు పెరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగ సాధనకు ముందుకు రావాలని సూచించారు. ఈ యోగ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ ప్రాంతీయ చైర్మన్ దొన్నుదొర మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అని చెప్పారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా , ముఖ్యంగా వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు యోగాను సాధన చేయాలన్నారు . యోగ పై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. యోగ జిల్లా నోడల్ అధికారి ఎంపీఎస్ లోకేశ్వరరావు, పెద్దలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టేలి దాసు బాబు, వైస్ సర్పంచ్ చందు నిర్మల, మాజీ ఎంపీటీసీ కుమార్, నాగరాజు, త్రినాథ్, వెంకట్రావు, బాలు మరియు175 మంది యోగశిక్షకులు, పలువురు జిల్లా అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది, పలువురు పర్యాటకులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మరో శిశువు మృతి

**- రెండుకు చేరిన మరణాలు**

**రాజవొమ్మంగి, జూన్ 3, ప్రభాతవార్త**





మండలంలో మంగళవారం మరో శిశువు మరణం ఏలేశ్వరం ఆసుపత్రికి తరలించేసరికి చనిపోయింది. రెండు రోజుల్లో రెండు శిశుమరణాలు జరిగాయి. రెండవ తేదీ సోమవారం జడ్డంగి పి.హెచ్.సి కి వాతంగి గ్రామానికి చెందిన సంపంగి రాఘవ రెండో కాన్పుగా జన్మించిన మూడు నెలల ఆడ శిశువు శ్వాస సమస్యతో తీసుకు రావడం ప్రాథమిక చికిత్స చేసి అడ్డతీగల, రంపచోడ వరం ఆసుపత్రులకు రిఫర్ చేసిన అనంతరం రంప చోడ వరంలో ఆ శిశువు మరణించడం జరిగింది. దీనిపై మంగళవారం ఖిఖి పుట్టెడు దుఃఖంతో మాతృమూర్తి ఖిఖి అనే వార్త వెలువడింది. మంగళవారం లాగరాయి పి. హెచ్. సి పరిధిలో గల మొల్లిమెట్ల గ్రామానికి చెందిన ఎల్లం శిరీష మూడో కాన్పుగా జన్మించిన రెండు నెలల ఆడ శిశువు అస్వస్థకు గురికావడంతో రాజవొమ్మంగి పి హెచ్ సికి తీసుకొని వెళ్లారు. డా.సుష్మ ప్రాథమిక వైద్య సేవలు అందించి ఏలేశ్వరం రిఫర్ చేశారు. 108 లో పైలట్ రాజు, చిట్టిబాబులు, పర్యవేక్షణలో ఆశవర్కర్, కుటుంబీకులు ఏలేశ్వరం ఆసుపత్రికి చేరేసరికి ఆ శిశువు మరణించింది. రక్తంలో ఇన్ఫెక్షన్ రావడం వల్ల రిఫర్ చేసినట్లు డా. సుష్మ ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. పి.హెచ్.సిలో జరగాల్సిన ప్రసవాలు, మాతా శిశు సంక్షేమంపై అధికారులు కనీస సమీక్షలు లేవని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కనీస సౌకర్యాలపై అధికారులు పట్టించుకోవడం లేదు.

Main tab page 5_23_Main tab page 5_23.qxd 6/4/2025 12:59 AM Page 1



## మంత్రి ఆదేశాలతో ఐటీడీఏ పీఓ అపూర్వ భరత్ రాజుపేట కాలనీలో పర్యటన



**ఎటపాక, జూన్ 3, ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాజుపేట కాలనీలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వ శ్రీనివాస్ ఇటీవల జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి , జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా , మంత్రి ఆదేశాలతో చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్, ఆయా శాఖల అధికారులతో కలిసి మంగళవారం రాజుపేట కాలనీలో కాలినడకన తిరు గుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మువ్వ శ్రీనివాస్, రాజుపేట కాలనీలో ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న తెలంగాణ ఆంధ్ర సరిహద్దు విద్యుత్ సమస్య, రహదారులు, త్రాగునీటి సమస్యలను పిఓ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన ఆ సమస్యల పట్ల పరిష్కారం చూపుతామని పిఓ హామీ ఇచ్చారు. దీంతో రాజుపేట కాలనీ ప్రజలు, నాయకులు మువ్వ శ్రీనివాస్ ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కాక కామేశ్వరి, తహసిల్దార్ కారం సుబ్బారావు, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ ఎర్రయ్య, ఎలక్ట్రికల్ జేఈ పరశురాం, లైన్ మెన్ శంకర్, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, పసుపులేటి రాంబాబు, కోడి కాంతారావు , సుకోరాం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 12న గృహ ప్రవేశాలకు సిద్ధం చేయండి: ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు



**రాజవొమ్మంగి, జూన్ 3, ప్రభాతవార్త**

ఈనెల 12 తేదీ నాటిని ప్రభుత్వ గృహ నిర్మాణ లక్ష్యం పూర్తి అయ్యి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఎంపిడిఓ సూచించారు. ప్రభుత్వ గృహ నిర్మాణ ప్రగతిపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం జరిగింది. గృహ ప్రవేశ కార్యాక్రమాలను ప్రజాప్రతినిధులు చేతులు మీదుగా చేయడానికి ఏర్పాట్లు ఘనంగా చేయాలని ఎంపిడిఓ అన్నారు. మండలంలో 227 గృహాలకు 155 పూర్తి అయ్యాయని ఏ. ఇ వెంకటరాజు అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, హౌసింగ్ ఏ. ఇ వెంకటరాజు, వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు కోనేటి రాంబాబు, కార్యదర్శులు సంధ్యారాణి, గోవిందరాజు, కొచ్చా రాంబాబు, నాగేశ్వరరావు, వరప్రసాద్, శ్రీనివాస్, చంద్రవిజయలక్ష్మి, వీరయ్య, రవికుమార్, హేమశ్రీ, బాలశివప్రసాద్,, పి. శివ, కె. బాలురెడ్డి, చిరంజీవి, సన్నీ వరయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## 3 రోజుల్లో ఆర్అండ్బి స్థలాలను ఖాళీ చేయాలి: తహసీల్దార్ రామకృష్ణ



**చింతపల్లి జూన్ 3 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గల ఆర్ అండ్ బి స్థలాలను మూడు రోజుల్లోగా ఖాళీ చేయాలని స్థానిక తహసీల్దార్ టి. రామ కృష్ణ అన్నారు. మంగళవారం సంతబయలు వద్ద రెవెన్యూ అధికారులు అక్రమ కట్టడాలను గుర్తించారు. కొలతలు వేసి ఆర్. అండ్ బి స్థలాల్లో నిర్మించిన కట్టడాలను తొలగించాలని ఆదేశించారు. స్థానిక తహసీ ల్దార్ ఆర్అండ్ బి స్థలాల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా తహ సీల్దార్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధుల అభ్యర్థన మేరకు ఆర్ అండ్ బి స్థలాల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను స్వచ్ఛందంగా తొలగించుకునేందుకు గడవు ఇవ్వడం జరిగిందన్నారు. రహదారికి ఇరువైపులా రెవెన్యూ అధికారులు మార్కు చేసిన స్థలాన్ని ఖాళీ చేయాలన్నారు. అర్అండ్ బి స్థలాల్లో ఎటువంటి కట్టడాలు ఉండరాదన్నారు. నిర్ణీత సమయంలో ప్రజలు అక్రమ కట్టడాలను తొలగించక పోతే అర్అండ్ బి,రెవెన్యూశాఖ కట్టడాలను కూల్చివేస్తుందన్నారు. ఈ దిశగా ఆర్ అండ్ బి స్థలాలకు ఆనుకొని ఉన్న దుకాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి పెదిరెడ్డి బేతాళుడు. హెచ్ఐడబ్ల్యూవో పసుపులేటి వినాయకరావు. జీసీసీ ఉద్యోగుల సం ఘం నాయకుడు దురియ హేమంత్ కుమార్ , వీఆర్వో పండయ్య మరియు వర్తకులు పాల్గొన్నారు.

## యోగాతో మానవులకు సంపూర్ణ ఆరోగ్యం

**- పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖరరావు.**

**చింతపల్లి జూన్ 3 ప్రభాతవార్త**

యోగాతో మానవులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మూడు మండలాల పశుసంవర్ధకశాఖ ఉద్యోగులు, పశువైద్యులు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులు యోగా అశనాలు వే శారు. ఈసందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ యోగాకు ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చిందన్నారు. యోగా వల్ల శరీరధారుధ్యం, మానసిక ఉల్లాసం, మంచి ఆరోగ్యం కలుగుతుందన్నారు. ప్రతి వ్యక్తి రోజులో 3015నిమిషాల పాటు యోగా చేయడం ఆరోగ్యకరమన్నారు. యోగా దినచర్యలో ఒక భాగం కావాల న్నారు. ప్రభుత్వం యోగాంధ్రలో ప్రతి ఒకరు పాలిభాగస్తులు కావాలని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రతి ఒకరు యోగాపై చైతన్యవంతులు కావాలనీ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పశువైద్యాధికారులు దేశగిరి దమయంతి, చలంగి చాలిని, వెటనరీ అసిస్టెంట్ అప్పారావు , దేవుడు పాల్గొన్నారు.

## 50 శాతం రాయితీపై పశువులు దాణా సిద్ధం.. డా. తరుణ్ కుమార్

**రాజవొమ్మంగి, జూన్ 3, ప్రభాతవార్త**

ప్రభుత్వం 50 శాతం రాయితీపై రైతులకు అందించే పశువుల దాణా సిద్ధంగా ఉన్నట్లు రాజవొమ్మంగి పశువైద్యాధికారి సి. హెచ్. తరుణ్ కుమార్ మంగళవారం తెలిపారు. రాజవొమ్మంగి, జడ్డంగి, చెరుకుంపాలెం, కొమరాపురం రైతు సేవాకేంద్రాలకు వెళ్లి వివరాలు తెలిపి నగదు చెల్లించి తీసుకొని వెళ్ళవచ్చునని అన్నారు. జడ్డంగి రైతు సేవా కేంద్రంలో జడ్డంగి, కొమరాపురం, అమినాబాద్, వంచంగి గ్రామ సచివాలయాలకు కలిపి 5,500 కింటాళ్ళు దాణాను దించారు. చెరుకుంపాలెం రైతు సేవా కేంద్రంలో లో 30 బస్తాలలో దాణా 1,500 కిలోలు దించారు. రాజవొమ్మంగి రైతు సేవా కేంద్రంలో 5 వేల కిలోలు దాణా ఉన్నట్లు డా. తరుణ్ కుమార్ అన్నారు. దాణాకు వచ్చే రైతుల పశువులు వివరాలు ఆన్ లైన్ తో బాటు పశువులకు ట్యాగ్ ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో డా. చెరుకూరి తరుణ్ కుమార్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు, సచివాలయ పశు వైద్య సహాయకులు సుబ్బరాజు, గొంది రమణ, ప్రవీణ్ పాల్గొన్నారు

## 173 కిలోలు రేషన్ బియ్యం పట్టివేత.. ఒకరిపై కేసు నమోదు

**రాజవొమ్మంగి, జూన్ 3, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి శివాలయం వీధిలో లక్కొజు రామారావు అనే వ్యక్తి ఇంటిలో నిల్వ ఉంచిన 173 కిలోలు రేషన్ బియ్యాన్ని తమ రెవిన్యూ సిబ్బంది మంగళవారం పట్టుకొన్నట్లు రాజవొమ్మంగి తహసీల్దార్ అల్లు సత్యనారాయణ తెలిపారు. బియ్యంతో పట్టుబడిన రామారావుపై 6 ఏ కేసు నమోదు జరిగిందన్నారు. 173 కిలోలు బియ్యాన్ని రాజవొమ్మంగి కాంట్రాక్ట్ సేల్స్ ఉమేన్ లొసుల లక్ష్మి ద్వారా జడ్డంగి మండల లెవిల్ స్టాక్ పాయింట్ కు తరలించారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ ఇన్ స్పెక్టర్ చెల్లయ్యమ్మ, వీఆర్వో భూలక్ష్మి పాల్గొన్నారు.

## కూనవరంలో 8న బిజెపి జిల్లా రైతు సదస్సు

**- హాజరుకానున్న రాష్ట్ర, జిల్లా నాయకులు**

**కూనవరం, జూన్ 3, ప్రభాతవార్త**

ఈనెల 8వ తేదీన కూనవరంలో జిల్లా బిజెపి రైతు సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సులో రైతు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు విచ్చేయనున్నట్లు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల రామారావు, జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సదస్సుకు కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చిగురుపాటి కుమారస్వామి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకాలపాటి రవిరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి మఠం శాంత కుమారి, ఏపీ రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్లా బొజ్జిరెడ్డి లు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ రైతు సదస్సును విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కారం దొరయ్య, నోముల సత్యనారాయణ, కరక పవన్ కుమార్ లు పాల్గొన్నారు.

## బలపం గ్రామంలో ఆపరేషన్ పరివర్తన: యంఎఓ శ్రీనివాసరావు

**చింతపల్లి జూన్ 3 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం మారుమూల పంచాయతీ బల్పం గ్రామం లో ఆపరేషన్ పరివర్తన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని చింతపల్లి వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ పరివర్తనలో భాగంగా గంజాయి సాగును, అక్రమ రవాణాను దాని వలన కలిగే దుష్ప్రభావాలపై రైతులకు, యువతకు అవగాహన కల్పించామన్నారు. గంజాయి రవాణా వంటివి చేయడం వల్ల యువత జీవితాలు నాశన మయ్యే అవకాశం ఉందన్నారు. గంజాయి వంటి పంటలను పండించకుండా ఆసక్తి ఉన్న రైతులు రాజ్మా చిక్కుళ్ళు వరి వంటి వ్యవసాయ పంటలను పండించడానికి 90 రాయితీపై విత్తనాలను అందించడం జరుగుతుందని తెలియజేశామన్నారు. ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహ నిమిత్తం ఉపాధి హామీ పథకం ద్వారా వారికి కావలసిన అవకాడో సపోటా లిచ్చి డ్రాగన్ వంటి పండ్ల మొక్కలను అందించుటకు వివరాలు సేకరించడం జరిగిందన్నారు.

# నూరు శాతం ఉద్యోగాలు ఆదివాసీలకు కల్పించాలి

**రాజవొమ్మంగి, జూన్ 3, ప్రభాతవార్త**

ఏజెన్సీ లో నూరు శాతం ఉద్యోగాలు ఆదివాసీలకు కల్పించాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అన్నారు. ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ సాధనకు ఆదివాసీ గిరిజన సంఘం, ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో మే నెల 31 తేదీన సీతంపేటలో ప్రారంభమైన జీపు జాతా రెండోతేదీ రాత్రి మండలంలో డి. మల్లవరం గ్రామానికి చేరుకొంది. గ్రామసభలో ప్రధాన కార్యదర్శులు కిల్లో సురేంద్ర మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేస్తేనే ఆదివాసీలకు న్యాయం జరుగుతుందన్నారు. ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఏజెన్సీ టీచర్ పోస్టులు మినహాయించాలని డిమాండ్ చేస్తూ ఏజెన్సీలో నూరు శాతం ఉద్యోగాలు ఆదివాసీలకే కల్పించాలంటూ ఆదివాసీలు చేపట్టిన బంద్ విజయవంతం అయిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆరు శాతం రూలర్ రిజర్వేషన్ అమలు వలన ఏజెన్సీ ప్రాంత టీచర్ 766 పోస్టులకు ఆదివాసీలకు దక్కేది కేవలం 42 మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై గిరిజన సంక్షేమ మంత్రి జి సంధ్యా రాణి ఆదివాసీలకు 2వేలు పోస్టులు వస్తాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని దీన్ని గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 100 శాతం ఉన్న ఆదివాసీలకు 6శాతం ఉద్యోగాలు, 4 శాతం ఉన్న గిరిజనేతరులకు 94శాతం



ఉద్యోగాలు దక్కడాన్ని ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టర్ మెగా డీఎస్సీ నుండి మినహాయించిన డిమాండ్ చేస్తూ సాగుతున్న ఈ జీపుజాతను గిరిజనులు, నిరుద్యోగ గిరిజన యువతి యువకులు, డీఎస్సీ అభ్యర్థులు జయప్రదం చేయాలనికిల్లో సురేంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్, మండల అధ్యక్ష, కార్యదర్శులు కుంజం జగన్నాథం, కొండ్ల సూరిబాబు, గిరిజన, ఆదివాసీ సంఘాల నాయకులు కె ప్రవీణ్, కె గంగరాజు, కె దొరబాబు, పాల్గొన్నారు.

### గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుల బదిలీలపై డిఎల్ఓ సంఘం చేస్తున్న

## ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం



**పాడేరు,జూన్3, ప్రభాతవార్త**

గిరిజన ఉద్యోగుల కేంద్ర భవనంలో వివిధ ఉపాధ్యాయ విద్యార్థి ఉద్యోగ సంఘాల నాయకులు సమావేశం మంగళవారం ర్వహించారు. విద్యా విభాగంలో మొదటి రోజుప్పాడేరు ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ అభిషేక్ గౌడ, గిరిజన సంక్షేమ విద్యా విభాగం ఉపసంచాలకులు ఎల్. రజిని ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల: సమక్షంలో మొదటి సారిగా గ్రేడ్టూ హెడ్మాస్టర్ల కౌన్సిలింగ్ పారదర్శకంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐదు సంవత్సరముల కాల పరిమితితో బదిలీ జరిగాయన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జువైనల్ జస్టిస్ కమీషన్ నిబంధనల మేరకు బాలికల పాఠశాలలలో ఉన్న పురుష ఉపాధ్యాయులను సాధ్యమైనంత మేరకు బాలుర పాఠశాలలకు బదిలీ చేయడం జరిగిందన్నారు. అలాగే బాలుర పాఠశాలలలో పనిచేస్తున్న గ్రేడ్టూ ప్రధానోపాధ్యాయులను ఇతర ఉపాధ్యాయు లను బాలికల పాఠశాలలకు నిబంధనల మేరకు అధికారులు బదిలీ చేసి ఉన్నారన్నారు. నిబంధనలు అనుసరించి బదిలీలు జరిగేటప్పుడు ఒకరిద్దరూ పురుష/మహిళా ఉపాధ్యాయులకు వారు కోరుకున్న చోటికి బదిలీల ప్రయోజనం దక్కి ఉండకపోవచ్చు కానీ ప్రభుత్వ ఆదేశాలు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలను ఐటిడిఏ అధికారులు పాటించారే తప్ప ఎవరి మీద అధికారులు సొంత నిర్ణయాలు రుద్దలేదన్నారు. ప్రజా:, సంఘాలుగా చెప్పుకుంటున్న డి ఎల్ వో సంఘం ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఎంఎం 5అలాగే అన్ని కేడర్ల ఉపాధ్యాయ బదిలీలలో అనగా ప్రధానోపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లు సెకండరీ గ్రేడ్ మరియు, గ్రేడ్టూ ఇక్ తెలుగు పండిట్లు గ్రేడ్తో6 హిందీ పండిట్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ సంచాలకులు, వసతి గృహ సంరక్షకులు, మరియు నాన్ టీచింగ్ సిబ్బంది మరియు క్లాస్ 4 వర్కర్స్ బదిలీలు పారదర్శకంగా చేపట్టి పూర్తి చేయడం జరిగింది. ఈ బదిలీలలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఏ విధమైన అక్రమాలకు పాల్పడలేదు ఆదివాసీల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు అధికారి ఆదేశాలను పాటిస్తూ కృషి చేస్తున్న అధికారులపై అనవసరంగా బురద జల్లి వారి యొక్క వ మనో స్థైర్యాన్ని దెబ్బతీస్తే ఆదివాసీల అభివృద్ధిపై ప్రభావం చూపిస్తుంది. ఇప్పటికే గిరిజన విద్యా వ్యవస్థ రకరకాల కారణాలవల్ల విద్యా వ్యవస్థ కుంటుపడినట్లు గత పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో తేటతెల్లమయింది, దీనిని అధిగమించడానికి ఇప్పటికే విద్యాసంవత్సరం ప్రారంభంలోపే ఉపసంచాలకులు కార్యాచరణ ప్రకటించి ఉపాధ్యాయును కార్యోన్ముఖులు చేస్తున్నారు బదిలీల ప్రక్రియ జరుగుతున్న 10 రోజుల నుండి డిఎల్ఓ సంఘం నిద్రపోతున్నదా? నిరాధారమైన ఆరోపణలు చేసి అకారణంగా సంఘ సభ్యులకు మరియు అధికారులపై మచ్చ తేవాలని ప్రయత్నిస్తే అధికారుల ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా మీకు తీవ్రంగా హెచ్చరిస్తున్నాము. ఈ బదిలీలు ఏపీటీఎఫ్, జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఆర్, జగన్మోహన్ రావు వారి సంఘ సభ్యులు మరియు యుటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు మహేశ్వర రావు వారి సంఘ సభ్యులు చీకటి నాగేశ్వరరావు టి.ఆర్. టి యు జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు గంజాయి గెన్ను ఎస్ టి యు సంఘ ప్రతినిధులు గిడ్డి వరలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా శాఖ అధ్యక్షులు కంబిడి నీలకంఠం కార్యదర్శి ఎం.శోభన్ బాబు,ఎఐ బాబు జిల్లా అధ్యక్షులు జి. సోంబాబు , వర్కింగ్: ప్రెసిడెంట్ జి జనార్దన్: ఈ హై మజ్జి మరియు వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పి. సింహాచలం, అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రిను సమక్షంలో నిష్పక్షపాతంగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి పారదర్శకంగా బదిలీల ప్రక్రియ జరిగాయన్నారు. జిల్లా కలెక్టర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూచనల మేరకు పాడేరు డివిజన్లోని 11 మండలాలలో ఐదు వ్యాయామ పాఠశాలలు ఏర్పాటు చేసి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు డిడి రాష్ట్ర ప్రభుత్వం వారికి ప్రతిపాదనల ఆమోదానికి పంపి ఆదివాసీల విద్యార్థుల యొక్క క్రీడల అభివృద్ధికి దోహదం చేస్తున్నారు గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ విద్యా విభాగం ఉపాధ్యాయ బదిలీలు మరియు ప్రమోషన్లు మొదలగు అంతర్గత విషయాలలో డీఎల్ఓ సంఘానికి ఉపాధ్యాయ బదిలీలతో మీకు ఏమిటి సంబంధం? డి ఎల్ వో సంఘంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు సభ్యులా? ఒకవేళ సభ్యులైతే సభ్యత్వ రసీదుతో దానికి సంబంధించిన ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ వారికి పిఓకి విన్నవించి సంబంధిత పరిష్కరించుకోవచ్చు కదా? అంటూ వారు హితవు పలికారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి మారువారం

**- 3 వేల మందికి అన్న సమారాధన**

**అరకులోయ, జూన్ 3, ప్రభాతవార్త**

అరకులోయ మండలంలోని యండపల్లి వలస గ్రామంలో మంగళవారం శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి మారువారం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా జరిగింది. అమ్మవారి జాతర జరిగిన వారం రోజుల తరువాత గ్రామ పెద్ద ఎండపల్లి గంగరాజు ఇంటి నుండి ఘటాలు భారీ ఊరేగింపుగా శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి దేవాలయం కు చేరుకున్నాయి. అనాదికాలంగా వస్తున్న ఈ ఆచారాన్ని గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నాయకులు భక్తిశ్రద్ధలతో పాటించారు. అమ్మవారి మారువారం కార్యక్రమంలో ఘటాలతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం ను ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా మండలంలోని చొంపి పంచా యతీకి కొత్తవలస గ్రామానికి చెందిన కృష్ణమనాయుడు, అచ్చుయ్యమ్మ భక్త దంపతులు అమ్మవారి కి రెండు కేజీల 300 గ్రాముల వెండి త్రిశూలాన్ని బహుకరించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.



## మలేరియా జ్వరాలపై ఆదివాసీలు అప్రమత్తంగా ఉండాలి: వైద్యాధికారి డీ.కే హిమబిందు



**చింతపల్లి, జూన్ 3, ప్రభాతవార్త**

ఆదివాసీలు మలేరియా జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీ. కే .హిమ బిందు అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో వ్యాధుల సీజన్ ప్రారంభం కావడం వల్ల గ్రామాల్లో జ్వరాలు, అతిసారా ప్రభలే అవకాశం ఉందన్నారు. జ్వర బాధితులు విధిగా రక్త పరీక్ష లు చేయించుకోవాలన్నారు. మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలి అన్నారు. వ్యాధులు సోకిన వెంటనే ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఆదివాసులు కాచి వడబోసిన నీళ్లను తాగాలని, నిలువ ఆహారం తినరాదని ఆమె తెలిపారు. గర్భిణీలు క్రమంగా ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలని, ప్రసవానికి 10 రోజుల ముందు ఆసుపత్రిలో చేరాలన్నారు. ఆశా కార్యకర్తలు తమ పరిధిలో నున్న గ్రామాలను సందర్శించి ప్రజల యోగక్షేమాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. గ్రామాల్లో వ్యాధులు ప్రబలితే వెంటనే ప్రాథమిక చికిత్స అందించి పి.హెచ్.సికి సమాచారం ఇవ్వాలన్నారు. ఆశా కార్యకర్తలు విధులు పట్ల నిర్లక్ష్యం వహించరాదు అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ రాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లకండి టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీనాయుడు


**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఐదు సంవత్సరాల్లో ఎటువంటి అభివృద్ధి చేయకుండా కాలక్షేపం చేస్తూ నడిపించిన మీరు, మీ నాయకుడు సిగ్గుపడకుండా సంవత్సరాలు కాలంలో అభివృద్ధి చేసిన కూటమి ప్రభుత్వంపై బురద జల్లాలని ప్రయత్నిస్తే ప్రతిఘటన తప్పదని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు అన్నారు. కోట ఉరట్ల మండలం జల్లూరులో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి బుధవారం నాటికి సంవత్సరం కావస్తుందని, ఈ సంవత్సరాలు కాలంలో చేసిన అభివృద్ధి ప్రజల్లో కనిపిస్తుంటే కనిపించని వైసిపి నాయకులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లాడటం దారుణమని అన్నారు. 2019 20 సంవత్సరంలో ఎటువంటి అభివృద్ధి చేశారో మీరు చెప్పండి.. సంవత్సరాలు కాలంలో ఎటువంటి అభివృద్ధి చేశాము మేము చెబుతాము అందుకు మీరు సిద్ధమేనా అని కాశీనాయుడు సవాల్ విసిరారు. రాష్ట్రంలోనే కాదు పాయకరావుపేట నియోజకవర్గం ఏటువంటి అభివృద్ధి చేశారో చెప్పాలని అన్నారు. 2024 లోనే కాదు 2029 లో కూడా కూటమి ప్రభుత్వ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ప్రధానమంత్రి మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వం ఈ రాష్ట్రంలో ప్రభుత్వం బలంగా ఉందని, అటువంటిది కొన్ని రోజుల్లో జైలుకుపోయే వ్యక్తి ఈ రాష్ట్ర ప్రభుత్వం పై మాట్లాడటం దారుణం అన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే మీరు విస్మరించిన అనేకమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేటట్లు చేసామని అన్నారు. అధికారంలో ఉంటుండగా రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో చెల్లించలేని 1674 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు వచ్చిన మరుక్షణమే చెల్లించడం జరిగిందని ,మీ మోసానికి కళ్లెం వేసామని అన్నారు. రాష్ట్రంలో 20వేల కిలోమీటర్ల రహదారి సౌకర్యాలు కల్పించడం జరిగిందని మీరు అధికారంలో ఉంటుండగా ఒక్క కిలోమీటర్ రహదారి కూడా వేయలేదని ,ఉన్న రోడ్లకు గోతులు పరిమాణం పెంచారని విమర్శించారు. జగనన్న కాలనీలు పేరుతో దోపిడీ చేశారని కాశీ నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన మరుక్షణం పింఛన్లు మంజూరు తో పాటు జూన్లో అమ్మఒడి, ఆగస్టులో మహిళలకు బస్సు సౌకర్యం, సంవత్సరానికి గ్యాస్ కనెక్షన్లు ఇవన్నీ ప్రకటించడం జరిగిందని, కొద్ది రోజుల్లో రాష్ట్రంలో ప్రజలందరూ పండగ చేసుకోబోతున్నారని అన్నారు.

## రాష్ట్ర బిసి కమిషనర్కు వినతి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర బీసీ కమిషనర్కు బీసీలకు రుణ సౌకర్యాలు కల్పించడంతోపాటు గ్రామాల్లో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసి ఆ సెంటర్లో కుట్టు శిక్షణ ఏర్పాటు చేయాలని కోరుతూ తేజ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ దూలపల్లి నాగేశ్వరరావు తోపాటు పలువురు వినతిపత్రం అందజేశారు.

# ఏడాదిలోనే 70 హామీలను అమలు చేసిన కూటమి ప్రభుత్వం: ప్రగడ

**ఎలమంచిలి, జూన్ 3, ప్రభాతవార్త**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ కుంభకోణాల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి వైసిపి పార్టీ డ్రామాలు ఆడుతున్నదని, వైసీపీ ప్రభుత్వంలో తొలి ఏడాదిలో 10 శాతం హామీలు కూడా అమలు చేయకుండా అప్పటి ప్రభుత్వం వ్యవహరించిందని, మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి ఏడాదిలోనే 70 హామీలను అమలు చేసిందని, ఐదేళ్లలో 85 హామీలను అప్పటి ప్రభుత్వం ఎగనామం పెట్టిందని, జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని లక్షల కోట్లు దోచుకున్నారని, ఎత్తుకొని పెంచిన బాబాయిని గొడ్డలు తో వెన్నుపోటు పొడిచారని, ఆస్తి కోసం తల్లిని , చెల్లిని ఇంటి నుండి గెంటేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచారని, గత ఐదేళ్ల పాలనలో 85 హామీలను ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, మద్యం నిషేధమని మాట చెప్పి విషపూరిత మద్యం ను పేదలకు అందజేశారని, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ అని పేరు చెప్పి వెన్నుపోటు పొడిచారని, అన్నా క్యాంటీన్ రద్దుచేసి పేదలకు ,కార్మికులకు వెన్నుపోటు పొడిచారని, బీసీ, ఎస్సీ, ఎస్టి,మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచారని, కూటమి పాలనలో మొదటి నెలలోనే పింఛను నాలుగువేలకి పెంచి అమలు చేశారని, నెలకు 2720 కోట్లు అదేవిధంగా ఏడాదికి 34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని, 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు మొదటి సంతకం చేసి మాట నిలబెట్టుకున్నారని, దీపం పథకం క్రింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని, ఇప్పటికీ కోటి సిలిండర్లు ఇచ్చారని, ఈ పథకం కోసం ఏడాదికి 2684 కోట్లు ఖర్చు చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టారని, ఇప్పటికీ 1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్లు రోడ్లు బాగు చేశారని, మళ్లీ వర్షాలు వచ్చి దెబ్బతిన్న రోడ్లను బాగు చేస్తున్నారని ఇది నిరంతర ప్రక్రియ అని, మృత్యు కార్లు ఉపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు చేశారని, మృత్తికారుల సేవలో పథకం ద్వారా 20వేల ఆర్థిక సాయం కింద 259 కోట్ల రూపాయలు ఇప్పటికే




అందజేశారని, 203 అన్నా క్యాంటీన్లు తెరిచి పేద వాళ్ల కడుపు నింపుతున్నారని, 21 దేవాలయాల్లో నిత్యం అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్నారని, చెత్త పన్నును రద్దు చేశారని, గత ప్రభుత్వం పన్ను వేసింది గాని 83 లక్షల టన్నుల చెత్తను తీయలేదని, ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టినా 1674 కోట్లు విడుదల చేశారని, కూటమి ప్రభుత్వంలో 990 కోట్లు పంచాయతీలకు కేటాయించారని, 4500 కోట్లతో గ్రామాలలో 30 వేల పనులకు శ్రీకారం చుట్టారని, 94 కేంద్ర ప్రయోజీత పథకాలలో 73 పథకాలను పునరుద్ధించారని, 2025 26 బడ్జెట్లో బీసీల కోసం 47,456 కోట్లు కేటాయించారని, నాయి బ్రాహ్మణుల వేతనాలు 25వేలకు పెంచారని, చేనేతలకు జీఎస్టీ ఎత్తివేసారని, పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు, హ్యాండ్లూమ్స్ కు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా అందిస్తున్నారని, గీత కార్మికులకు 10 మద్యం షాపులు కేటాయించారని, స్వర్ణకారులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 వేల కిలో వాట్లు గాను మొత్తం 98 వేల సబ్సిడీ అందిస్తున్నారని, అధికారం లోకి వచ్చే తొలి ఏడాదిలోనే 70 హామీలను చేసిన ప్రభుత్వం మరొకటి లేదని, సంక్షేమం అభివృద్ధి సమపాలన లో చేయిస్తున్న నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. అసలైన వెన్నుపోటు దారుడు జగన్మోహన్ రెడ్డి, వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్టుగా ఉందని, జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పార్టీ చేస్తున్న దుష్ప్రచారం తిప్పి కొట్టి ప్రజలు అభివృద్ధి సంక్షేమ వైపు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి , యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, ఎలమంచిలి మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గొర్లి నానాజీ ,ఆదిమూర్తి పాల్గొన్నారు.

## నెలలో 122.4 యం.యం వర్షపాతం నమోదు

**రాజవొమ్మంగి, జూన్ 03, ప్రభాతవార్త**

మండలంలో మే నెలలో 19 రోజులు పాటు వర్షపాతం 122, 4 మి. మి లుగా నమోదు అయ్యిందని ఇన్ చార్జ్ ఏ ఎస్. ఓ చైతన్య తెలిపారు. సాదారణంగా 31 రోజులు లోపు 117.2 మి. మి. వర్షపాతం నమోదు కావాలన్నారు. మే ఒకటో తేదీన 24. 6 మి. మి అత్యధిక వర్షపాతం నమోదు అయ్యిందని అన్నారు.

## అధికార పార్టీ అక్రమాలను ఎండగట్టాలి : మాజీ ఎంపీ 'బెల్లానా'

చీపురుపల్లి, జూన్ 3 (ప్రభాతవార్త): అధికార కూటమి ప్రభుత్వం అక్రమాలను ఎండగట్టాలని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీని మరింత పటిష్టంగా బలోపేతానికి కలిసికట్టుగా పనిచేద్దామని కోరారు. విజయనగరం జిల్లా అనుబంధ విభాగాలు అధ్యక్షులు ప్రచార విభాగం వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, సోషల్ మీడియా విభాగం వై.వాసునాయుడు, సాంస్కృతిక విభాగం డా. బలివాడ నరేంద్ర కుమార్, ఐటీ వింగ్ అధ్యక్షులు గండవరపు హేమంత్ కుమార్, చీపురుపల్లి అసెంబ్లీ సోషల్ మీడియా కో కన్వీనర్ ఎల్.ప్రభాత్ కుమార్, విజయనగరం మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పి.ఏ.సి మెంబర్ బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియచేసిన తనపై నమ్మకంతో ఈ పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. 4తేదీన జరగబోయే వెన్నుపోటు దినం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ బెజ్జిపురపు విజయ్, మహంతి మురళి, వెంకీ, గణేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## నవధాన్య పొలాల సందర్శన

వేపాడ, జూన్ 3 ప్రభాతవార్త: ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నవధాన్య పంటలు వేసిన పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. వేపాడ మండలంలో ఉన్న ఆరు యూనిట్స్‌లో నువ్వుల్లో నవధాన్యాలు వేసిన పొలాలను డిపిఎంయు సిబ్బంది పరిశీలించారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
శ్రీ చిక్కవోలు లక్ష్మణరావు, తండ్రి : చి. రాములు, డి.నెం.4-14, కుమ్మరి వీధి బస్టాండ్, అలుగోలు గ్రామం, నెల్లిమర్ల, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535218.
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, పూల్‌భాగ్ బ్రాంచ్ నుండి శ్రీ చిక్కవోలు లక్ష్మణరావు గారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ఈ తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| P M ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ అకౌంట్ నెం. 8480727000029 | రూ. 11,40,000/- తేది. 01.10.2020 | రూ. 1,19,409.86 తేది: 14.05.2025 నాటికి | 11.85% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 03.05.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.1,19,409.86 (అక్షరాల ఒక లక్ష పంతొమ్మిది వేల నాలుగు వందల తొమ్మిది రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి
చరాస్తి : హైపోథికేషన్ నిబంధన క్రింద మంజూరు ప్రకారం సృష్టించబడిన ఆస్తులు
స్థిరాస్తి : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, అలుగోలు గ్రామం వద్ద సర్వే నెం.14/24 నందు విస్తీర్ణం 0.30 సెంట్లు లేదా 14.52 చ||గ||లలోని ఖాళీ స్థలం. హద్దులు : తూర్పు : నీటి కాలువ, దక్షిణం : వంజరపు బోడమ్మ గారి మెట్ట భూమి. పడమర : చిక్కవోలు లక్ష్మణ రావు గారి మెట్ట భూమి. ఉత్తరం : మత్స్య సూరప్పదు గారి మెట్ట భూమి.
టైటిల్ హోల్డర్: శ్రీ చిక్కవోలు లక్ష్మణరావు. CERSAI ID: 400090846334
తేది: 16.05.2025, ప్రదేశం: విజయనగరం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
M/s. కృష్ణ మోహన్ రైస్ మిల్, ప్రొప్రయిటర్: కొల్ల అప్పల బాలాజీ రామ ప్రసాద్, తండ్రి: కొల్ల అప్పల నాయుడు లేటు, డి.నెం.4/1, ఖాసాపేట గ్రామం, లక్కవరపుకోట మండలం, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535161.
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, పూల్‌భాగ్ (8480) విజయనగరం బ్రాంచ్ నుండి M/s. కృష్ణ మోహన్ రైస్ మిల్, ప్రొప్రయిటర్ : కొల్ల అప్పల బాలాజీ రామ ప్రసాద్, తండ్రి : కొల్ల అప్పల నాయుడు లేటు, వారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ఈ తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| MSME - OD/OCC అకౌంట్ నెం. 8480261000115 | రూ. 5,00,000/- తేది. 10.09.2018 | రూ. 3,01,033.00 తేది: 21.05.2025 నాటికి | 11.00% + 2 పీనల్ ఇంటరెస్ట్ |
| MSME అకౌంట్ నెం. 8480766000016 | రూ. 92,00,000/- తేది. 17.02.2018 | రూ. 10,13,878.68 తేది: 21.05.2025 నాటికి | 10.75%+2% పీనల్ ఇంటరెస్ట్ |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 18.05.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.13,14,911.68 (అక్షరాల పదమూడు లక్షల పద్నాలుగు వేల తొమ్మిది వందల పదకొండు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి
విజయనగరం జిల్లా, కొత్తవలస యొక్క రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, లక్కవరపు కోట పంచాయితీ & మండలం, లక్కవరపు కోట రెవెన్యూ గ్రామం, పాత సర్వే నెం.218/6, కొత్త సర్వే నెం.218/6 నందు విస్తీర్ణం 2565.20 చ||గ||లు లేదా ఎకరా 0.53 సెంట్లు లేదా 2144.84 చ||మీ||లలోని ఖాళీ స్థలం. హద్దులు : తూర్పు : ఆర్ & బి రోడ్డు, దక్షిణం : పుట్టా భీమ రాజు & ఇతరులు యొక్క ఖాళీ స్థలం. పడమర : మల్లా రామకృష్ణ & ఇతరులు యొక్క మామిడి తోట, ఉత్తరం : కొమ్మోజు శ్రీనివాస రావు గారికి చెందిన ఖాళీ స్థలం.
టైటిల్ హోల్డర్: శ్రీ కొల్ల అప్పల బాలాజీ రామ ప్రసాద్, CERSAI ID: 400018793085
తేది: 22.05.2025, ప్రదేశం: విజయనగరం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
శ్రీ రెడ్డి శివ, తండ్రి : రెడ్డి రమణ, C-46, పెద్ద వీధి, కోరుకొండ గ్రామం, విజయనగరం మండలం, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535214.
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, పూల్‌భాగ్ బ్రాంచ్ నుండి శ్రీ రెడ్డి శివ గారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ఈ తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| P M ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ అకౌంట్ నెం. 8480727000028 | రూ. 23,75,000/- తేది. 30.09.2020 | రూ. 4,60,774.18 తేది: 14.05.2025 నాటికి | 11.85% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 30.09.2024 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.4,60,774.18 (అక్షరాల నాలుగు లక్షల అరవై వేల ఏడు వందల డెబ్బై నాలుగు రూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి
చరాస్తి : హైపోథికేషన్ నిబంధన క్రింద మంజూరు ప్రకారం సృష్టించబడిన ఆస్తులు
స్థిరాస్తి : విజయనగరం జిల్లా, విజయనగరం ఎస్ఆర్ఓ, విజయనగరం మండలం, కోరుకొండ గ్రామం, పెద్ద వీధి వద్ద సర్వే నెం.101 నందు మొత్తం స్థలం విస్తీర్ణం 138.36 చ||గ||లు భూమిలోని ప్లింత్ ఏరియా 1170 చ||అ||లుతో అసెస్‌మెంట్ నెం.131, డోర్ నెం.1-131 మరియు ఎలక్ట్రిసిటీ బిల్ నెం. 121121R125000431 తో ఉన్న ఆర్‌సిసి స్లాబ్ భవనం. ప్లాట్ నెం.245 కొలతలు: తూర్పు నుండి పడమర : 17 అ||లు లేదా 5.18 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం : 73 ½ అ||లు లేదా 22.32 మీటర్లు. హద్దులు : తూర్పు : యండమూర్తి సన్ని బాబు గారి ఆస్తి, దక్షిణం : డ్రైనేజ్, పడమర : బందుర రమా గారి ఆస్తి, ఉత్తరం : సిసి రోడ్డు.
టైటిల్ హోల్డర్: శ్రీ శివ రెడ్డి, CERSAI ID: 400050790736
తేది: 16.05.2025, ప్రదేశం: విజయనగరం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్




## సిక్కింలో వరదల్లో చిక్కుకున్న తెలుగువారిని గ్యాంగ్‌టక్‌కు సురక్షితంగా తరలించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విజయనగరం తహసీల్దార్ కూర్మనాథ్ కుటుంబ సభ్యులతో కలిసి సిక్కిం విహారయాత్రకు వెళ్లి వర్షాల కారణంగా ఏర్పడిన వరదలలో చిక్కుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెంటనే స్పందించి, కేంద్ర హోంశాఖ మరియు రక్షణశాఖలతో నేరుగా సంప్రదించి, వరదలలో చిక్కుకున్న ఎనిమిది మంది తెలుగువారిని సురక్షితంగా గ్యాంగ్‌టక్‌కు తరలించే చర్యలు చేపట్టారు.

## 'వెన్నుపోటు'కు కేరాఫ్ జగన్: టిడిపి నేతల ధ్వజం

గజపతినగరం, జూన్ 3, ప్రభాతవార్త: వెన్నుపోటు అనే పదానికి జగన్మోహన్ రెడ్డి కేరాఫ్ అడ్రస్ అని, అలాంటి జగన్ వెన్నుపోటు దినం చేపట్టడం హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం నాయకులు విమర్శించారు. మంగళవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ మక్కువ శ్రీధర్, గజపతినగరం, దత్తిరాజేరు, గంట్యాడ, బొండపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, చప్ప చంద్రశేఖర్, కొండపల్లి భాస్కర్ నాయుడు, కోరాడ కృష్ణ విలేకరులతో మాట్లాడారు. తల్లి, చెల్లిని మోసగించిన జగన్మోహన్ రెడ్డి కంటే వెన్నుపోటుదారులు ఎవరు ఉంటారని ప్రశ్నించారు. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన ,జగన్మోహన్‌రెడ్డిలో అధికార దాహం తగ్గలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుజ్జి రాజు, తదితరులు పాల్గొన్నారు.



## సీతారామునిపేట రైతులకు న్యాయం చేయాలి

నెల్లిమర్ల, ప్రభాత వార్త:సీతారామునిపేట గ్రామంలో సాగుచేస్తున్న అయ్యవార్లంగారి భూమిపై రైతులకు హక్కులు కల్పించాలని పెద్దలు కోరారు.

## ప్రజల నమ్మకమే.. 164 సీట్లు విజయం : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి విరేష్ చంద్రదేవ్

కురుపాం, జూన్ 3 ప్రభాతవార్త కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసం నమ్మకంతోనే 164 సీట్లుతో ఘనవిజయం సాధించామని దానితోనే సమర్థవంతంగా సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ చంద్ర దేవ్ అన్నారు. మంగళవారం టీడీపీ ప్రభుత్వం సంవత్సరం పూర్తి సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది ఇదే రోజు ప్రజలు తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోయిందనిన్నారు. ఈ ఏడాది కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి ప్రాజెక్టులు మళ్లీ మొదలయ్యాయని, పెట్టుబడులు వస్తున్నాయని, రైతులకు, విద్యార్థులకు, యువతకు భరోసా కలిగిందని తెలిపారు.



## మరణానంతరం శరీర దానానికి రిటైర్డ్ ఎంఇఓ విజయ్ కుమార్ అంగీకారం

నెల్లిమర్ల, జూన్ 3 ప్రభాతవార్త: నెల్లిమర్ల మండలంలో ఎంఇఓ 2గా విధులు నిర్వర్తించి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఈపు విజయకుమార్ తన మరణానంతరం తన పార్థివ దేహాన్ని వైద్య పరిశోధనల నిమిత్తం, విద్యార్థుల ఉపయోగార్థం ఇక్కడి మిమ్స్ వైద్య కళాశాలకు దానం చేసేందుకు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు మిమ్స్ అనాటమీ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.అనిల్ కుమార్‌ను కలుసుకుని మంగళవారం స్వీయ డిక్లరేషన్ సమర్పించారు. తన మరణానంతరం తన శరీరంలోని అవసరమైన కళ్లు తదితర అవయవాలు కూడా తొలగించి వేరొకరికి ఉపయోగించుకోవచ్చని కూడా ఆ పత్రంలో విజయకుమార్ స్పష్టం చేశారు. మాస్టారి మరణానంతరం ఆయన కోరిక మేరకు ఆయన పార్థివ దేహాన్ని మిమ్స్ వైద్య కళాశాలకు అప్పగించేందుకు ఆయన సతీమణి సత్యవతి కూడా మరో డిక్లరేషన్ సమర్పించారు. వాటిపై కుమార్తె మోహన సాయి, మోనిష, సాక్షి సంతకం చేశారు. ఇందుకు ప్రతిగా విజయ్ కుమార్ మాస్టారికి అనాటమి విభాగం అధిపతి డాక్టర్ అనిల్ కుమార్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.



## యువకుడిపై పోక్సో కేసు నమోదు : బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి

రామభద్రపురం, జూన్ 3 ప్రభాతవార్త: కేంద్రంలో ఒక మైనర్ బాలికను ఫేస్‌బుక్‌లో వేధించినందుకు పోక్సో కేసు నమోదు చేసినట్టు బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి తెలిపారు. స్థానిక పోలీసులు స్టేషన్లో మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మెరకముడిదాం మండలం బుదరాయవలస గ్రామానికి చెందిన ఒక యువకుడు ఒడిషాలో ఐటీఐ చదువుతున్నాడు. అతను మండల కేంద్రంలో ఉన్న 15 సంవత్సరాల అమ్మాయికి ఫేస్‌బుక్‌లో ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక బాలిక ఫోటో ఉన్నట్టు క్రియేట్ చేశాడు. దానికి ఫ్రెండ్ రిక్వస్ట్ పెట్టి ఆ అమ్మాయికి సంబంధించి ఫోటోను న్యూడ్‌గా చిత్రికరించి బ్లాక్ మెయిల్ చేశాడు. ముందుగా ఒక రూ.500లు పంపాలని రిక్వస్ట్ పంపి తరువాత రూ. 8వేలు డిమాండ్ చేశాడు. దానికి అమ్మాయి ససేమిరా అనడంతో ఈ న్యూడ్ ఫోటోలు వైరల్ చేస్తానని బెదిరించాడు. అయినప్పటికీ అమ్మాయి లొంగకుండా ఇంటి పెద్దలకు చెప్పడంతో వారు గత నెల 2వ తేదీన రామభద్రపురం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి ఈ సైబర్ క్రైంను విచారణ చేయడానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. దీనిపై బొబ్బిలి రూరల్ సీఐ కె.నారాయణరావు, స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ వెలమల ప్రసాదరావు, డిజిటల్ టెక్నిక్స్ ఉపయోగించి నింధితుడిని తక్కువ సమయంలోనే పట్టుకున్నారు. మంగళవారం అతనిని అరెస్టు చేసి సాలూరు కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా బాలికలు, గృహిణులు సోషల్ మీడియాకు ఆకర్షితులు కావొద్దని, ముఖ్యంగా వ్యక్తిగత సమాచారం ప్రొఫైల్లో పెట్టవద్దని సూచించారు. చాలా మంది కేటుగాళ్లు అమ్మాయిలను వలలో వేసి మోసం చేయడానికి ఎన్నో యాప్‌లను వాడుకుంటున్నారని దీనిపై ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతే కాకుండా ఇటువంటి మోసాలకు పాల్పడిన వారిపై 1930కు గానీ, పోలీసు స్టేషన్లోగానీ ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కేసును అతి కొద్దిరోజుల్లో వేదించినందుకు బొబ్బిలి రూరల్ సీఐ కె.నారాయణరావు, ఎస్ఐ వెలముల ప్రసాదరావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.



## కొండగుంపాం యువకుడిపై పోక్సో కేసు నమోదు

నెల్లిమర్ల, జూన్ 3 ప్రభాతవార్త: మండలంలోని ఓ గ్రామానికి చెందిన దళిత బాలికను ప్రేమ, పెళ్లి పేరుతో మోసగించి శారీరకంగా లొంగతీసుకొని ఆ తర్వాత పెళ్లికి నిరాకరించిన మండలంలోని కొండగుంపాం గ్రామానికి చెందిన కందివలస వాసు అనే యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.గణేష్ తెలిపారు. గత ఆరేళ్ల కాలంగా ప్రేమ, పెళ్లి పేరుతో ఆ బాలిక వెంటపడి శారీరకంగా లొంగదీసుకుని తాజాగా పెళ్లికి నిరాకరించాడని దీంతో బాధిత బాలిక ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి నిందితుడు వాసును అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. వాసుపై ఫోక్సో కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

## స్పందించిన పంచాయతీ అధికారి

'వార్త' ప్రభావం



గజపతినగరం, జూన్ 3 ,ప్రభాతవార్త: మూడు రోజులుగా ఆ వీధి అంధకారంలోనే శీర్షికన ప్రచురితమైన వార్త కథనానికి పురిటిపెంట పంచాయతీ ఈవో శ్రీనివాసరావు స్పందించారు. యుద్ధ ప్రాతిపదికన వీధిలో లైట్లన్ని బాగు చేసి వెలుగులు నింపారు. అలాగే వీధి ప్రారంభంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. కాలవల్లో పేరుకుపోయిన పూడిక తీసివేశారు. దీంతో వీధి ప్రజలు వార్తకు అభినందనలు తెలుపుతూ, హర్షం వ్యక్తం చేశారు.

## గత వైకాపా పాలనలో అన్ని రంగాలు విధ్వంసం

### -జిల్లా తెదేపా అధ్యక్షుడు, డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున

విజయనగరం, జూన్ 6 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీని విమర్శించడానికి, ప్రభుత్వంపై మట్టి కొట్టడానికి పనికి మాలిన కార్యక్రమాలు చేపట్టవద్దని వైకాపా నాయకులకు విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు, డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున హెచ్చరించారు. మంగళవారం విజయనగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా నాయకులకు విధ్వంసం మీద తప్ప, అభివృద్ధి మీద శ్రద్ధ లేదన్నారు. భోగాపురం విమానాశ్రయం మీద నాడు వారు శ్రద్ధ పెట్టి ఉంటే 2020కో, 2021 సంవత్సరానికో పూర్తి అయి, ఈ ప్రాంతం అభివృద్ధి చెంది ఉండేదన్నారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన శంకుస్థాపనలు, ప్రారంభించిన పనులను వదిలేసి జగన్ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల తర్వాత మరలా శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. జగన్ రూ.వెయ్యి పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు తీసుకుంటే అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.వెయ్యి పెంచి చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ తీశారని, అన్న క్యాంటీన్లు తెరిచారని, దీపం 2 పథకం కింద ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను అందజేస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ త్వరలోనే అమలు చేస్తామని చెప్పారు. టిడిపి నాయకులు ఐవిపి రాజు, అల్తి బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.




## 'వెన్నుపోటు'.. 'గొడ్డలి వేటు' పేటెంట్ జగన్‌వే: ఏపి మార్క్ ఫెడ్ ఛైర్మన్ బంగారాజు



నెల్లిమర్ల, జూన్ 3 ప్రభాతవార్త : 'వెన్నుపోటు..గొడ్డలివేటు పేటెంట్ జగన్ రెడ్డిదేనని ఏపీ మార్క్‌ఫెడ్ ఛైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగారు రాజు విమర్శించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనిని, ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్‌ని అడ్డం పెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడని ఆయన విమర్శించారు. శివకుమార్ స్థాపించిన వైకాపాపార్టీని కబ్జా చేసి శివకుమార్‌కు వెన్నుపోటు పొడిచాడని బంగారు రాజు ఎద్దేవా చేశారు. టిడిపి నాయకులు కోరాడ తాతారావు , సిరివూరు మౌళి వర్మ పాల్గొన్నారు.

## 4 నెలలుగా జీతాలు, 2నెలల బిల్లులు లేవ్!



సాలూరు, జూన్ 3 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా భోజన నిర్వాహక కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు బిల్లులు వెంటనే విడుదల చేయాలని మంగళవారం పట్టణ విద్యాశాఖ అధికారి 2 వెంకట్రావుకు యూనియన్ నాయకులు వినతిపత్రం అందించారు. జూలై 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు, సుశీల, శ్రీదేవి, సీతమ్మ, రంగమ్మ, సంతోషి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 'కూటమి' ఏడాది పాలన సంబరాలు చేసుకుందాం : మాజీ మంత్రి పడాల అరుణ

గజపతినగరం, జూన్ 3 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా నాలుగో తేదీన ఘనంగా సంబరాలు నిర్వహించనున్నట్లు మాజీమంత్రివర్యులు, జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయాల వ్యవహారాల కమిటీ సభ్యురాలు పడాల అనేణ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ఏడాది పాలనలో ప్రజల మనసును దోచుకున్న కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉదయం 7:30 గంటలకు ముగ్గులు పోటీ, సాయంత్రం 6 గంటలకు దీపాలు వెలిగించడం, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకోవడం జరుగుతుందన్నారు. జనసేన నాయకులు ఆదాడ మోహన్, మునకాల జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం వార్త

## పార్వతీపురం మన్యం

## 'నీలమణి అమ్మవారి గుడి వద్ద రోడ్డు డిజైన్ మార్పు చేయాలి'

### నరసన్నపేట నుండి ఇచ్ఛాపురం వరకు జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలి

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కారితో రామ్మోహన్ నాయుడు ప్రత్యేక భేటీ**



పాతపట్నం వద్ద నిర్మిస్తున్న ఆర్ఓబి కారణంగా నీలమణి అమ్మవారి గుడి ప్రాంగణం ఎర్త్ వాల్ వల్ల మూసుకుపోవటం భక్తులకు ఇబ్బందికరంగా మారుతుందని 110 మీటర్ల విడక్ట్ నిర్మాణం చేపట్టి ఆలయానికి నేరుగా వెళ్లేలాగా మార్గం అందించాలని కేంద్ర మంత్రి నితిన్ గాడ్కరిని రామ్మోహన్‌నాయుడు ప్రత్యేకంగా కలిసి విన్నవించారు. దీనికి సుమారు 8 కోట్ల రూపాయల అదనపు ఖర్చు అవుతుందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. జిల్లా నుండి సాగే జాతీయ రహదారి 16 నరసన్నపేట వరకే ఆరు వరసలుగా ఉందని చెన్నై కలకత్తా జాతీయ రహదారిపై ఉన్న రద్దీ దృష్ట్యా నరసన్నపేట నుండి ఇచ్ఛాపురం వరకు ఆరు వరుసలగా విస్తరించాలని కేంద్ర మంత్రిని కోరారు.

## చంద్రబాబు అండ్ జగన్.. బోత్ ఆర్.. నాట్ సేమ్.. : మంత్రి సంధ్యారాణి

సాలూరు, జూన్ 2 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉన్న మహిళలు కట్టెల పొయ్యి మీద వంట చేయడానికి కష్టపడుతున్నారని దీపం పథకం పెట్టి గ్యాస్ స్టవ్‌లు అందించి అలాగే పొదుపు సంఘాలు పెట్టి ఆర్థిక సహాయంగా అండగా ఉన్న చంద్రబాబు సేమ్ టైం అమ్మకు చెల్లెలకి ద్రోహం చేసి ఇంటి నుండి బయటకు పంపించిన జగన్ రెడ్డి భోతార్ నాట్ సేమ్ అని మంత్రి సంధ్యారాణి ఫైర్ అయ్యారు. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద మీడియా సమావేశంలో మాట్లాడుతూ జూన్ 4వ తేదీ కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టిన పండగ రోజు అని ఎందుకంటే 151 సీట్లతో పాలన సాగిస్తున్న జగన్ రెడ్డికి 11 సీట్లుతో ఇంటికి పంపించిన దినమన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును వైసిపి అండ్ కో వెన్నుపోటు దినం అని ప్రచారం చేయడానికి సిగ్గుందా అని ప్రశ్నించారు. టిడిపి టౌన్ ప్రెసిడెంట్ చిట్టి,ఆముదాల పరమేష్,కూనిశెట్టి భీమా,హర్ష,సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## 'వెన్నుపోటు దినం'ను విజయవంతం చేయండి

గుర్ల, ప్రభాత వార్త: చీపురుపల్లి నియోజకవర్గ కేంద్రంలో చేపడుతున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు పిలుపునిచ్చారు.

## 'ప్రజలకు వెన్ను పోటు పొడిచిన 'కూటమి'

కురుపాం, ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని వైసిపి నాయకులు ఆరోపించారు. బుధవారం ఉదయం 10గంటలకు కురపాంలో గల పెట్రోల్ బంకు నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఆలయాలకు నిఘా కెమెరాలు

దత్తిరాజేరు, ప్రభాతవార్త: మండల పరిధిలో ఎనిమిది గ్రామ పంచాయతీలో ఉన్న దేవాలయాలకు నిఘా కెమెరాలు మంజూరయ్యాయని రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ కార్యదర్శి ఇనగంటి సురేష్ కుమార్ శర్మ తెలిపారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1. M/s శ్రీ ఆదిత్య మినరల్ వాటర్ ప్లాంట్, ప్రొప్రయిటర్ : కునుకు శోభరాణి, భర్త : వెంకటరావు, ఇంటి నెం.1-86, గుంకలం, చీపురుపల్లి, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535003.
2. శ్రీమతి కునుకు శోభరాణి, భర్త: వెంకటరావు, ఇంటి నెం.1-86, గుంకలం, చీపురుపల్లి, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535003.
3. శ్రీ. కునుకు రాము (హామీదారు కమ్ తనఖాదారు), తండ్రి : లేటు కునుకు పెంటయ్య, డి నెం. C-108, కునుకు వీధి, గుంకలం గ్రామం, చీపురుపల్లి, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535003.
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, పూల్‌భాగ్ బ్రాంచ్ నుండి M/s శ్రీ ఆదిత్య మినరల్ వాటర్ ప్లాంట్, ప్రొప్రయిటర్ : కునుకు శోభరాణి గారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ఈ తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| P M ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ అకౌంట్ నెం. 8480727000015 | రూ. 18,05,000/- తేది. 10.01.2020 | రూ. 6,65,930.74 తేది: 14.05.2025 నాటికి | 11.25% |
| GECL అకౌంట్ నెం. 170002516628 | రూ. 50,000/- తేది. 30.11.2021 | రూ. 31,241.41 తేది: 14.05.2025 నాటికి | 9.25% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. ... బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 30.09.2024 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.6,97,172.15 (అక్షరాల ఆరు లక్షల తొంభై ఏడు వేల నూట డెబ్బై రెండు రూపాయల పదిహేను పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. ...

SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. ...

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి
చరాస్తి : హైపోథికేషన్ నిబంధన క్రింద మంజూరు ప్రకారం సృష్టించబడిన ఆస్తులు.
స్థిరాస్తి : విజయనగరం జిల్లా, విజయనగరం వెస్ట్ ఎస్ఆర్ఓ, విజయనగరం మండలం, గుంకలం గ్రామం వద్ద సర్వే నెం.280/2 నందు విస్తీర్ణం ఎకరా 0.46 సెంట్లు లేదా 22.26 చ||గ||లలోని ఖాళీ స్థలం. హద్దులు : తూర్పు : బలగం అప్పల నాయుడు గారి పల్లపు భూమి, దక్షిణం : బలగం రమణ గారి పల్లపు భూమి, పడమర : రస్తా, ఉత్తరం : లెంక సత్యం గారి పల్లపు భూమి.
టైటిల్ హోల్డర్: శ్రీ కునుకు రాము, CERSAI ID: 400054894508
తేది: 16.05.2025, ప్రదేశం: విజయనగరం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1. M/s. ఆక్వా లైఫ్ ప్యాకింగ్ డ్రింకింగ్ వాటర్, ప్రొప్రయిటర్ : సుంకరి హరి నాథ్, తండ్రి : కృష్ణ, గింజేరు గ్రామం, గంట్యాడ మండలం, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535221.
2. శ్రీ సుంకరి హరినాథ్, తండ్రి : కృష్ణ, సౌమ్య ప్రియా అపార్ట్‌మెంట్స్ F B I, సింహాద్రి బ్లాక్, గోపాలపట్నం, పెందుర్తి, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్-530027.
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, పూల్‌భాగ్ బ్రాంచ్ నుండి M/s. ఆక్వా లైఫ్ ప్యాకింగ్ డ్రింకింగ్ వాటర్, ప్రొప్రయిటర్ : సుంకరి హరి నాథ్ గారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ఈ తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| P M ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ అకౌంట్ నెం. 8480727000026 | రూ. 23,75,000/- తేది. 25.09.2020 | రూ. 4,62,784.57 తేది: 14.05.2025 నాటికి | 11.85% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. ... బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 30.09.2024 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.4,62,784.57 (అక్షరాల నాలుగు లక్షల అరవై రెండు వేల ఏడు వందల ఎనభై నాలుగు రూపాయల యాభై ఏడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. ...

SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. ...

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి
చరాస్తి : హైపోథికేషన్ నిబంధన క్రింద మంజూరు ప్రకారం సృష్టించబడిన ఆస్తులు.
స్థిరాస్తి : విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం ఎస్ఆర్ఓ, భీమునిపట్నం మండలం, దాకమర్రి గ్రామం వద్ద ప్లాట్ నెం.245, "సౌభాగ్యనగర్" అను పేరుగల సుఖీభవ రియల్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే డెవలప్ చేయబడిన ఉడా చే ఆమోదించబడిన ఎల్.పి. నెం.83/2007, సర్వే నెం. 322/2P,334/1 P,3P,4P,337/1,2,3,4,5,6,338/1,2,4,5 & 341P, 357, 359/1,2,386/1,2P,3P,4,5, 7,8,9,10,11, 387/1P,2P, 388/1,2,3,4P, 389/2,3,4,5,6,7,8,9,10 & 390/5,6,9,10, 11P,12,13,14,15P నందు విస్తీర్ణం 226.6 చ||గ||లు లేదా 190.39 చ||మీ||లలోని ఖాళీ స్థలం. ప్లాట్ నెం.245 యొక్క కొలతలు : తూర్పు నుండి పడమర : 68 అ||లు లేదా 20.74 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం : 30 అ||లు లేదా 9.15 మీటర్లు, హద్దులు : తూర్పు : 40 అ||ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.246, పడమర : ఇతరులకు చెందిన భూమి, ఉత్తరం : ప్లాట్ నెం.244.
టైటిల్ హోల్డర్: శ్రీ సుంకరి హరినాథ్, CERSAI ID: 400050790911
తేది: 16.05.2025, ప్రదేశం: విజయనగరం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# శ్రీకాకుళం వార్త





## సముద్రతీరంలో యోగాంధ్ర

ఇచ్ఛాపురం, జూన్ 3 ప్రభాతవార్త: యోగాంధ్రలో భాగంగా మండలం డొంకూరు సముద్రతీరం ప్రాంతంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహాశీల్దార్ వెంకటరావు, ఎంపీడీఓ రామారావు, వెయ్యి మంది మండలస్థాయి యోగా పరిశీలకులతో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామారావు, ఏపీఓ శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి భార్గవి, సాడి సహదేవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యోగా సందేశం



కవిటి, జూన్ 3 ప్రభాతవార్త: మండలం కొత్తపాలెం ప్రపంచ యోగా దినోత్సవంలో భాగంగా సముద్రతీరంలో మంగళవారం ఉదయం యోగా శిబిరం నిర్వహించబడింది. ప్రకృతి ఒడిలో, లయబద్ధంగా సాగిన యోగాసనాలు శాంతి, సమతా, ఆరోగ్యాన్ని పటిష్టపరిచే సందేశాన్ని ప్రజలకు సంకేతంగా చాటాయి. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. యోగాభ్యాసంలో పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత, ఆర్ఎస్ఎస్ సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు సమూహంగా పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ శిబిరానికి ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ ముఖ్య అతిథిగా హాజరై, యోగ విద్య ప్రాధాన్యతను వివరించారు. మాజీ జెడ్పిటిసి బెందాళం రమేష్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు, ఏఎంసీ చైర్మన్ మణి చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, శ్రీనివాస్ రంగా, బెందాళం తిరుమలరావు, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహాశీల్దార్ మురళీమోహన్, ఎంఈఓ ధనుంజయ మజ్జి, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ , డిప్యూటీ ఎంపిడిఓ అబ్దుల్ ఖాన్, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు మరియు క్షేత్రస్థాయి ఉద్యోగులు పాల్గొన్నారు. సముద్రపు గాలుల్లో, ఉదయ కాంతుల్లో జరిగిన ఈ యోగా శిబిరం అందరికి మానసిక శాంతి, శారీరక ఉల్లాసాన్ని కలిగించిందని పాల్గొన్నవారు తెలిపారు.

## కేజీవలసలో అయోధ్య రామమందిరం ప్రతిష్ఠాపన

సంతబొమ్మాళి, జూన్ 3 ప్రభాతవార్త: సంతబొమ్మాళి మండలం కాపు గోదాయవలస గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీఅయోధ్య రామ దేవాలయం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగ రంగ వైభవంగా జరగనున్నాయి. గ్రామస్తులు, భక్తులు సహకారంతో అయోధ్య రామమందిరం అకృతి నమూనాతో రూపొందించిన ఈ మందిరం అత్యంత సుందరంగా నిర్మాణమైంది. గురువారం నుంచి శనివారం వరకు మూడు రోజులు పాటు సీతా రామ లక్ష్మణమూర్తులు ప్రతిష్టతో పాటు పూర్ణ కుండలు, ధ్వజ స్తంభం ప్రతిష్ట జరగనుంది. వేద పండితులు ఆధ్వర్యంలో మొదటి రోజు ఉదయం స్వామి వారి విగ్రహాలు గ్రామంలో తిరువీధి మధ్యాహ్నం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనములు, ఋత్విక్ వరుణ, పరిషత్తు, ప్రాయశ్చిత్తం సాయంత్రం జలాధివాసం ధాన్యాధివాసం, అగ్ని ప్రతిష్టాపన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ప్రతినిధులు కుత్తుము శివప్రసాద్ తెలిపారు. రెండో రోజు ఉదయం ప్రాతర ఔపాషన సామూహిక కుంకుమార్చన, సూర్య నమస్కారములు తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. మూడో రోజున వేద పండితులు స్వామి వారు ప్రతిష్ట మహోత్సవం, శ్రీసీతారాములు కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరగనుంది. ఈ ఆలయం ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా మూడు రోజులు పాటు పలు సంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, జానపద నృత్య ప్రదర్శన, సత్సంగ సమావేశం తదితర కార్యక్రమాలు జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు.



## టూరిస్టులకు ప్రత్యేక ప్యాకేజీలతో విమాన, రైలు సర్వీసులు

### -ఐఆర్‌సిటిసి ఎగ్జిక్యూటివ్ మేనేజర్ సంఘమిత్ర రావెల్

ఆముదాలవలస, జూన్ 3, ప్రభాతవార్త: శ్రీలంక రామాయణ యాత్రతో పాటు శంకరీ దేవి శక్తిపీఠంతో సహా పలు దేవాలయాలకు విమాన ప్యాకేజీతో పాటు విమాన సర్వీసులు టూరిస్టుల కోసం ప్రత్యేక సర్వీసులు నడపబడుతున్నట్లు ఐఆర్‌సిటిసి టూరిజం ఎగ్జిక్యూటివ్ మేనేజర్ సంఘమిత్ర రావెల్ తెలిపారు. మంగళవారం రైల్వేస్టేషన్ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 28 నుంచి జూలై 3 తేదీ వరకు కొలంబో, దంబుల్లా, క్యాండీ, నూప రే లియా, మహేశ్వరం దేవాలయం, దంబుల్ల గుహ దేవాలయం, శ్రీ లక్ష్మి నారాయణ పెరుమల్ ఆలయం, శ్రీ భక్త హనుమాన్ దేవాలయం, రంబడ, సీత అమ్మన్ ఆలయము, సీత ఎలియా, అశోక్ వాటిక, పంచముఖ ఆంజనేయ ఆలయము, కెలనీయ బుధ దేవాలయం, శక్తిపీఠంతో పాటు పలు దేవాలయాలను ఏడు రోజులు పాటు ఒక్కొక్క వ్యక్తికి రూ.89845/ అవుతుందని వివరించారు. విశాఖపట్నం నుండి కొలంబో వరకు తిరిగి మరల విశాఖపట్నం వరకు యాత్రికులకు పూర్తి సదుపాయాలను ఐఆర్సిటిసి చూసుకుంటుందని తెలిపారు. యాత్రికుల కోసం కేరళలో ఉన్న పలు ప్రదేశాలతో పాటు త్రివేండ్రంలో ఉన్న శ్రీ పద్మనాభ స్వామి ఆలయం అజిమల ఆలయం మరియు కోవలం బీచ్ అలాగే గుజరాత్ పుణ్యక్షేత్రాలతో పాటు అహ్మదాబాద్‌లో ఉన్న పలు దేవాలయాలతో పాటు గాంధీ ఆశ్రయము, నాగేశ్వర జ్యోతిర్లింగం, రుక్మిణి దేవాలయం, మహాత్మా గాంధీ జన్మస్థలం, సోమనాథ్ జ్యోతిర్లింగం, గంగేశ్వర మహాదేవి టెంపుల్, సర్దార్ సరోవర డ్యాం, లక్ష్మి విలాస్ ప్యాలెస్‌తో పాటు పలు విల్లాస్‌లు చూపించబడునని తెలిపారు. ఈ రైలు యాత్ర 12.9.25 నుండి 18.9.25 వరకు ఉంటాయని తెలిపారు. ఈ విమాన, రైలు విశాఖపట్నం నుండి బయలుదేరుతాయని వివరించారు. మరిన్ని వివరాల కోసం చందన్ కుమార్ 9281030748, సాయి ప్రసాద్ 9281495847 మరిన్ని వివరాల కోసం ఈ నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు, ఐఆర్‌సిటిసి సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



బూర్జ, జూన్ 3 ప్రభాతవార్త: అర్ట్స్(ఎఆర్‌టిఎస్) సంస్థ 33వ వార్షికోత్సవం, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఎఆర్‌టిఎస్ (యాక్షన్ ఫర్ రూరల్ టెక్నాలజీ అండ్ సర్వీసెస్) సంస్థ తన 33వ వార్షికోత్సవాన్ని, అలాగే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఒక మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనుంది. ఈ శిబిరం ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు, అర్ట్స్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించబడనుంది. ఈ శిబిరాన్ని ముఖ్య అతిథి కూన రవికుమార్ ఘనంగా ప్రారంభించనున్నారు.

**రక్తదానం చేయాలంటే అర్హతలు:**

వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. ఆరోగ్యంగా ఉండాలి. తేలికపాటి ఆహారం తీసుకున్న తర్వాత రావాలి. రక్తహీనత లేకపోవాలి, శిబిరంలో పాల్గొనే దాతలకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వైద్య బృందం ద్వారా వైద్య పరీక్షలు, రక్త సేకరణ నిర్వహించబడతాయి. అనంతరం రిఫ్రెష్‌మెంట్లు, ధృవీకరణ పత్రాలు అందించబడతాయి.

## నౌపడలో మలేరియాపై అవగాహన ర్యాలీ

సంతబొమ్మాళి, జూన్ 3 ప్రభాతవార్త: సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మలేరియా మాసోత్సవాలు నిర్వహించారు. వైద్యాధికారిణి డాక్టర్ పరిమళ ఆధ్వర్యంలో మలేరియా పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిరహించారు. గ్రామాల్లో దోమల పట్ల దోమలు నిల్వలు వాటి గుడ్లు పెరిగే ప్రాంతాలను గుర్తించి వాటిని నశింపజేసి దోమలు నివారణ చర్యలు ఈ నెలంతా కార్య క్రమాలు నిర్వహిస్తామని డాక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి గ్రామంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తిరిగి దోమలు నివారణ కోసం చర్యలు చేపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈఓ ఎంవి గోవిందరావు, జి.కుర్మనాయకులు, సూపర్వైజర్ సంపత్‌రావు, మోహన్‌రావు ఆరోగ్య సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.



## పేదలకు అన్న వితరణ

ఆముదాలవలస, జూన్ 3 ప్రభాతవార్త: కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్న ఇతరులతో పాటు వస్త్రాలు పంపిణీ చేశారు. మంగళవారం మెట్టెక్కి వలసకు చెందిన కొల్లి అనిల్ దంపతులు పాప పుట్టినరోజు సందర్భంగా అనాధలకు, వృద్ధులకు, వికలాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృత్విక్ ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తే పేదలకు మరింత ఆశ్రయం కల్పించడం జరుగుతుందని అన్నారు.



## రైతు రారాజుగా ఎదగాలి: ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



వీరఘట్టం, జూన్ 3 ప్రభాతవార్త: రైతు రారాజుగా ఎదగాలని, ఇందుకు కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో రైతులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉండి, వారికి అవసరమైన పనిముట్లు, విత్తనాలు, ఎరువులు సకాలంలో సరఫరా చేసి వారికి పూర్తి భరోసా ఇచ్చేది కూటమి ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు. రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూడటం కోసం ప్రభుత్వం వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి అన్ని విధాలా ఆదుకుంటుందని అన్నారు. 41 వ్యవసాయ పనిముట్లను ఆయా రైతులకు అందజేశారు. వరి విత్తనాలు జీలుగ నవధాన్యాలు విత్తనాలను పంపిణీ చేశారు. వీటిని సక్రమంగా ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన వారికి సూచించారు.

**మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా:**

పాలకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, ఇందుకు ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని ఎమ్మెల్యే జయకృష్ణ అన్నారు. ప్రజలకు అవసరమయ్యే రహదారుల సౌకర్యంతో పాటు తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం తదితర రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు తన వంతు ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్లి అభివృద్ధి చేసి తీరుతానని ఆయన ఘంటాపదంగా తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో గుంతలు లేని రహదారులను నిర్మించడం జరిగిందని మిగిలినవన్నీ కూడా యుద్ధ ప్రాతిపదికన చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మినారాయణ, టిడిపి నేత బల్ల హరిబాబు, సీనియర్ టిడిపి నేత కర్నేన అప్పలనాయుడు, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమామహేశ్వరరావు, వెలగాడ శ్రీనివాసరావు, టిఎన్టియుసి అధ్యక్షులు శశిభూషణరావు, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు గొర్లె గౌరు నాయుడు, జనసేన పట్టణ శాఖ అధ్యక్షులు సరిపల్లి అచ్యుతరావు, వ్యవసాయశాఖ ఏడి రత్నకుమారి, మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య, ఏఓ కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 38వేల క్వింటాల వరి విత్తనాలు పంపిణీకి సిద్ధం

### జిల్లా వ్యవసాయాధికారి త్రినాధస్వామి

కోటబొమ్మాళి, జూన్ 3 ప్రభాతవార్త: ఈ ఖరీఫ్‌లో వరిసాగు చేసే రైతులకు జిల్లాలో అన్ని రైతు సేవా కేంద్రాలలో 38వేల క్వింటాల వరి విత్తనాలు పంపిణీకి సిద్దంగా ఉంచామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాధస్వామి అన్నారు. ఆయన మంగళవారం మండలం నిమ్మాడ రైతు సేవా కేంద్రంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్‌తో కలిసి రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఏసీఎసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్‌లో రైతులకు విత్తనాలకు, ఎరువులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అన్ని రైతు సేవా కేంద్రాలలో ఇప్పటికే 38వేల క్వింటాల వరి విత్తనాలు, 9వేల మెట్రిక్ టన్నుల యూరియా, డీఏపీలను అందుబాటులో ఉంచామని వ్యవసాయాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎస్పీ కింజరాపు ప్రభాకర్, టెక్కలి ఏడీఏ బి.వి. తిరుమలరావు, మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, ఎంపీటీసీ పట్ట సింహాచలం, చౌదరి బాజ్జి, రైతులు పాల్గొన్నారు.



## 'మహిళా చట్టాలపై అవగాహన కలిగివుండాలి'

కోటబొమ్మాళి, జూన్ 3 ప్రభాతవార్త:మహిళలు వారి కోసం రూపొందించబడిన చట్టాలపై అవగాహన కలిగి వుండాలని జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ఎం.రోషిణి తెలిపారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులు, ప్యానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్స్‌తో అమె మాట్లాడుతూ పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నివారణ చట్టం ప్రకారం పని ప్రదేశం అంటే ప్రభుత్వ లేదా ప్రైవేట్ సంస్థలో మహిళలపై ఎటువంటి లైంగిక వేధింపులు జరిగినా తక్షణమే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా మహిళా ఉద్యోగి లేదా విద్యార్థిని గాని ఇటువంటి వేధింపులకు గురై తన ఫిర్యాదును అందజేయలేని స్థితిలో ఉంటే ఆమె తరపున ఆమె యొక్క రక్తసంబంధీకులు, బంధువులు లేదా తోటి ఉద్యోగులు కూడా ఫిర్యాదులను చేయవచ్చునన్నారు. ఈ సదస్సులో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎల్.శ్రీనివాసులు, ఏపీపీ ఆర్.శాంతి సంతోషి, ఎస్.తిరుపతి మరియు ప్యానెల్ న్యాయవాదులు పల్లి వాసుదేవరావు, వెంకట రావు, తదితరులు పాల్గొన్నారు.



## 'వెన్నుపోటు..గొడ్డలివేటు' పేటెంట్ గత ప్రభుత్వానిదే: టీడీపీ ఇంచార్జి పడాల భూదేవి

సీతంపేట, జూన్ 3 ప్రభాతవార్త: కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా ఆడుతున్న జగన్ ముఠాని పాలకొండ టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పడాల భూదేవి ఆరోపించారు. మంగళవారం ఆమె సీతంపేట తన కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొలి ఏడాదిలో 10శాతం హామీలను కూడా అమలు చేయని జగన్ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 70శాతం హామీలు అమలు చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మద్యపాన నిషేధంపై మాట తప్పి, మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికే వెన్నుపోటు పొడిచిన ఘనత దక్కుతుందన్నారు. మెగా డీఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచారన్నారు. అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదలను, కార్మికులను వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.మోహన్ రావు, సవర కుంపి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మందు బాబులకు అడ్డాగా మడ్డువలస నిర్వహిత కార్యాలయం!

రాజాం, జూన్ 3 ప్రభాతవార్త: అమ్మవారి కాలనీ సమీపంలో గల మడ్డువలస నిర్వహిత కార్యాలయం సమీప ప్రాంగణంలో రాత్రి పగలు తేడా లేకుండా మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారు. అలాగే కొంతమంది యువకుల మధ్యలో ఓ మహిళ కూడా మద్యం సేవించిందని పలువురు వాపోతున్నారు. ఈ మందు బాబుల వలన గుడికి వెళ్లే సాయిరాం భక్తులు, అలాగే మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తక్షణమే పోలీసులు స్పందించి ప్రాంగణంలో మందుబాబుల ఆగడాలు అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## మృతుని కుటుంబానికి జనసేన ఆర్థికసాయం

వీరఘట్టం, జూన్ 3 ప్రభాతవార్త: పాలకొండ మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన మృతుని శాశపు లక్ష్మి కుటుంబానికి మంగళవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు కొణిదల నాగబాబు చేతుల మీదుగా ఐదు లక్షల రూపాయలు చెక్కును అందజేసినట్లు జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు తూర్పు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు విలేకరులకు తెలిపారు. ఇటీవల సాసపు లక్ష్మి ప్రమాదవశాత్తు హైదరాబాద్‌లో సిమెంట్ పనిచేస్తుండగా, ఐదంతస్తుల భవనం నుంచి కిందపడి చనిపోవటం జరిగింది. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉండటంతో 5 లక్షల రూపాయల చెక్‌ను ఆమె భర్త శాశపు రాము వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ కూడా పాల్గొన్నారు.



## కార్యకర్త కుటుంబానికి జనసేన ఆర్థికసాయం

రేగిడి, జూన్ 1 ప్రభాతవార్త: జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం, పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాజాం నియోజకవర్గం ప్రమాదవశాత్తు గత ఏడాది మే 22వ తేదీన మరణించిన సంతకవిటి మండలంలోని క్రియాశీలక కార్యకర్త కెంబూరు వైకుంఠరావు కుటుంబ సభ్యులకు రూ.5,00,000 పరిహారం నాయకులు పొగిరి శివ సమక్షంలో ఎమ్మెల్సీ నాగబాబు, పిడుగు హరిప్రసాద్. అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ,శీగిదీతి చైర్మన్ కోరికాన రావి కుమార్ , తదితరులు పాల్గొన్నారు. పార్టీ పెద్దలతో మాట్లాడి భీమా వచ్చేలా ప్రయత్నం చేసిన నాయకులు వారాడ కిశోర్‌కి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రతి కార్యకర్తకు, ప్రతి క్రియాశీలక కార్యకర్త కుటుంబానికి బాసటగా నిలుస్తామ వారాడ కిశోర్ తెలిపారు.



## 'కూటమి' పాలన మోసాలను ఎండగట్టేందుకే 'వెన్నుపోటు దినం' కార్యక్రమం

### వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు

ఆముదాలవలస, జూన్ 3 ప్రభాతవార్త: మోసపూరిత మాటలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు అన్నారు. ఆమదాలవలసలో తన కార్యాలయం వద్ద విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 4 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో ఏడాదిలోనే రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలనను చూస్తున్నమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ప్రశ్నిస్తూ వెన్నుపోటు దినం కార్యక్రమంతో చంద్రబాబు కళ్లు తెరిపిస్తామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు ఎందుకు వేషామా అని అవేదన చెడుతున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఏడాది గడుస్తున్నా అమలు చేయకపోవడం కూటమి అసమర్థ పాలనను నిదర్శనమని తెలిపారు. హామీలను అమలు చేయకపోగా వాలంటీర్ల తొలగింపు, రేషన్ వాహనాలను తొలగించి ఎంతో మందిని రోడ్డున పడేశారన్నారు. కూటమి పాలనలో అన్ని వర్గాలకు అన్యాయమే జరిగిందని అన్నారు. ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రశ్నించేందుకు ఆమదాలవలసలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## టిసిఎస్ క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 80 మంది 'ఆదిత్య' విద్యార్థుల ఎంపిక

శ్రీకాకుళం, జూన్ 3 ప్రభాతవార్త: ఇటీవల కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ బహుళ జాతి సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించింది. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో తమ ఆదిత్య డిగ్రీ కళాశాల కోఎడ్ క్యాంపస్ విద్యార్థులు 60 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ఒక్క టిసిఎస్‌లో వివిధ విభాగాలకు శ్రీకాకుళం డిగ్రీ కళాశాలల నుండి మొత్తం 150 మంది ఎంపికైనట్లు ఇది శ్రీకాకుళం డిగ్రీ కళాశాలల చరిత్రలోనే అత్యుత్తమ రికార్డు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల సెక్రటరీ సుగుణారెడ్డి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాల క్యాంపస్ ఇంటర్వ్యూలకు మారుపేరుగా మారిందని ఆదిత్య డిగ్రీ కళాశాలలలో ఈ విద్యా సంవత్సరం ఇప్పటి వరకు 17,140 ఉద్యోగాలతో అత్యుత్తమ రికార్డు నెలకొల్పామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలలో అత్యధిక ఉద్యోగాలు సాధించిన సంస్థగా నిలిచిందని తెలిపారు. అనంతరం కళాశాల అకడమిక్ డైరెక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు మాట్లాడుతూ టిసిఎస్ సాఫ్ట్‌వేర్ లాంటి ప్రముఖ కంపెనీలకు 60 మంది విద్యార్థులు ఒక బ్యాచ్ నుండే ఎంపికవ్వడం హర్షనీయమని తెలిపారు. తమ శ్రీకాకుళం ఆదిత్య డిగ్రీ విద్యార్థులు ఇప్పటివరకు 767 ఉద్యోగాలు సాధించి ముందంజలో నిలిచారని తెలిపారు. అనంతరం కళాశాల చైర్మన్ డా.యన్.శేషారెడ్డి, డైరెక్టర్ బి.యస్.చక్రవర్తి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.



## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎంతో మేలు

### ఏపీ సీఎన్ఎస్ఎఫ్ ప్రాజెక్టు డైరెక్టర్ సత్యన్నారాయణ

కోటబొమ్మాళి, జూన్ 3 ప్రభాతవార్త: రైతులు రసాయనిక ఎరువులు, అధిక పెట్టుబడులు లేకుండా ప్రకృతి వ్యవసాయం ద్వారా నిరంతరం లాభాలను పొందవచ్చునని (ఏటీఎం) ఏపీ సీఎన్ఎస్ఎఫ్ ప్రాజెక్టు డైరెక్టర్ పూజారి సత్యన్నారాయణ అన్నారు. మంగళవారం మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో పూజారి శైలజ, కొత్తమ్మతల్లి ఫార్మర్ ప్రొడ్యూషర్ కంపెనీ సీఈవో సత్యప్రియలకు సంబంధించిన 50 సెంట్లు సాగుభూమిలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. రైతులు ఏక కాలంలో ఏడు పంటలు వేసే సౌకర్యం ఉంటుందని అందుకు ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటే తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభం పొందవచ్చునన్నారు. 46 రకాల సూక్ష్మ స్థూల పోషకాలు వలన భూమి సారవంతం పెరిగి భూతాపాన్ని కాపాడి రైతుకు ఆదాయాన్ని ఇస్తుందని ఆయన తెలిపారు. ఎన్ఎఫ్ఏలు శ్రీనివాస్, శివాజీల జరిగిన ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.




## 4 కిలోల గంజాయి పట్టివేత: ఇద్దరు అరెస్ట్

ఇచ్ఛాపురం, జూన్ 3 ప్రభాతవార్త: పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో 4 కిలోల గంజాయితో ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు సీఐ ఎం.చిన్నంనాయుడు తెలిపారు. బీహార్‌కు చెందిన మహమ్మద్ షెకావత్, ఒడిశానకు చెందిన దాళా బెహరా అనే ఇద్దరు గంజాయిని తరలిస్తుండగా టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు, రైల్వేస్టేషన్ సమీపంలో అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. దాళా బెహరా ఒరిస్సాకు చెందిన చిత్రసేన్ వద్ద గంజాయి కొని 20వేల రూపాయలకు నాలుగు కిలోల గంజాయిని తీసుకుని ప్యాకెట్ల రూపంలో తరలిస్తుండగా అరెస్ట్ చేసినట్లు చెప్పారు.



## ఆటోలకు క్యూఆర్ కోడ్ తప్పనిసరి : ఎస్ఐ సింహాచలం

సంతబొమ్మాళి, జూన్ 3 ప్రభాతవార్త: ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ తప్పనిసరి అని సంతబొమ్మాళి సబ్ ఇన్‌స్పెక్టర్ వై.సింహాచలం అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు క్యూఆర్ కోడ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ స్టిక్కర్ అంటించాలని అందులో ఉన్న బార్‌కోడ్ ద్వారా ఆటోల వివరాలు పూర్తిగా తెలుస్తాయన్నారు. మహిళలు ఆటోలో ప్రయాణం చేసే ముందు స్మార్ట్ మొబైల్‌లో క్యూఆర్ బార్‌కోడ్ స్కాన్ చేసుకోవాలని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత సంబంధిత ఆటోకి ధృవపత్రాలు లేకపోయినా బార్‌కోడ్ ద్వారా పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. ఆటో డ్రైవర్లు ఆటోలు నడిపే సమయంలో రహదారి భద్రతలను పాటించాలని, ప్రమాదాలు జరగకుండా నడపాలని ఎస్సై సూచించారు. హెచ్ సి వెంకట్రావు ఉన్నారు.



## అంబరాన్నంటిన శ్రీచింతామణి ఉత్సవం

కవిటి, జూన్ 3 ప్రభాతవార్త: భక్తిమయం, సాంస్కృతిక చైతన్యం, ప్రజలతో శ్రీచింతామణి అమ్మవారి ఉత్సవం మంగళవారంనాడు అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఉషోదయ యువజన సంఘం, శ్రీచింతామణి అభివృద్ధి కమిటీ, వర్తక సంఘం మరియు వివిధ యువజన సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అద్భుతంగా సాగింది. సాయంత్రం ఉషోదయ సంఘం భవనం నుంచి అమ్మవారి ప్రతిరూపాలను వేద మంత్రోచ్చరణల నడుమ ఊరేగించారు. వివిధ వేషధారణలతో,



భజనలు, భజంత్రీలు, బాణసంచాలతో సాగిన ఊరేగింపు పురవీధులను కదిలించింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, తమ ఆధ్యాత్మిక తృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు స్థానిక ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంగీత, నృత్య ప్రదర్శనలతో మేళవిన ఈ వేడుక భక్తులకు మహత్తర అనుభూతిని అందించింది. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్, జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ కడియల పద్మప్రకాష్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మేని ఛాయకు పంచదార!



ఆరోగ్యంగా ఉండాలంటే తీపికి.. అందులోనూ ప్రత్యేకించి పంచదారకు దూరంగా ఉండాలన్నది తెలిసిందే. కానీ ఆరోగ్యానికి చెరుపు చేసే పంచదార సౌందర్య పరిరక్షణలో మాత్రం కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు.

మరి అది ఎలాగో చూద్దాం రండి..

**లేలేత అధరాలకు....**

సాధారణంగానే పెదవుల మీద కొద్దిగా చక్కెర రాస్తే మృతకణాలు తొలగిపోయి మృదువుగా మారతాయి. కొద్దిగా చక్కెర తీసుకుని అందులో పాలు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో రోజూ రాత్రి పూట పడుకొనే ముందు పెదవులకు మెల్లగా మర్దన చేసుకుంటే గులాబీల్లాంటి లేలేత అధరాలు సొంతమవుతాయి. అయితే ఈ చిట్కా



ఎప్పుడో ఓసారి కాకుండా రెండు లేదా మూడు రోజులకోసారి పాటిస్తేనే సత్ఫలితాలు పొందవచ్చు.

**ఎసెన్షియల్ ఆయిల్‌తో..**

చర్మం పొడిబారి నిర్జీవంగా మారినప్పుడు చక్కెరని ఉపయోగించి తిరిగి దాన్ని సాధారణ స్థితికి తీసుకురావచ్చు. దీనికోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో మీకు నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్ కొన్ని చుక్కలు వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత చల్లని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం మళ్లీ కొత్త కళను సంతరించుకుంటుంది.

**వృద్ధాప్య ఛాయలు రానీయకుండా...**

చర్మం ముడతలు పడటం, సన్నని గీతలు కనిపించడం. వంటి లక్షణాలు ద్వారానే వయసు పైబడుతోందన్న విషయం పైకి తెలుస్తుంది. చక్కెరని ఉపయోగించడం వల్ల చర్మం ముడతలు పడకుండా కాపాడుకోవచ్చు. అలాగే చక్కెర సన్నని గీతలు కూడా కనిపించ కుండా చేస్తుంది. దీనికోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో నిమ్మరసం వేసి ముఖానికి రాసుకోవాలి. ఆరిన తర్వాత తడి గుడ్డతో తుడుచుకోవాలి. ఇది సూర్యరశ్మిలో ఎక్కువ సమయం ఉండటం వల్ల ఎదురయ్యే ట్యానింగ్, పిగ్మెంటేషన్ వంటి సమస్యలకు కూడా చక్కని పరిష్కారంగా ఉపయోగపడుతుంది.

**మేని ఛాయ కోసం...**

చర్మం రంగుని పెంచుకోవాలనుకునేవారు కొద్దిగా గంధం తీసుకుని అందులో రోజ్‌వాటర్, చక్కెర చెంచా చొప్పున వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి.

# తల్లుల ప్రోత్సాహంతో దేశ రక్షణలో..

బిడ్డకు ఏ చిన్న దెబ్బ తగిలినా తల్లడిల్లిపోతుంది తల్లి హృదయం. అందుకే వాళ్లు పెరిగి పెద్దైనా, ప్రయోజకులైనా వాళ్లనో కంట కనిపెట్టుకొని ఉంటుంది. అలాంటిది తమ బిడ్డల్ని దేశ రక్షణ కోసం పంపించడమంటే ఎంతో ధైర్యం కావాలి. అలాంటి ధైర్యసాహసాలకు మారుపేరుగా నిలుస్తున్నారీ అమ్మలు. తమ కూతుళ్లు, కొడుకుల్ని అత్యంత సాహసోపేతమైన రక్షణ రంగంలో ప్రోత్సహించి ఆదర్శంగా నిలిచారు. వీళ్లలో కొందరు అమ్మల అడుగుజాడల్లో నడుస్తూ త్రివిధ దళాల్లో అడుగుపెడితే.. మరికొందరు తమ తల్లుల ప్రోత్సాహంతో దేశ రక్షణలో భాగమయ్యారు. అలాంటి బ్రేవ్ మదర్స్ గురించి తెలుసుకుందాం..

**ముగ్గురినీ యుద్ధభూమికి పంపి..! ..**

త్రివిధ దళాల్లో చేరడమంటే ప్రాణాల్ని పణంగా పెట్టడమే! ఇలాంటి వృత్తిలోకి ఇంట్లో నుంచి ఒకరిని పంపడమే గొప్ప విషయం అనుకుంటే.. తన ముగ్గురు కొడుకుల్నీ భారత ఆర్మీలోకి పంపిన



మాతృమూర్తి జమునదేవి. ఉత్తరాఖండ్ లోని కరౌలీ అనే చిన్న గ్రామం ఆమెది. సైన్యంలో చేరాలని, దేశ సేవ చేయడం చిన్నతనం నుంచే కలలు కనే తన కొడుకుల ఆసక్తిని గుర్తించిందామె. వారిని ఆ దిశగా ప్రోత్సహించడమే కాదు.. దేశ సేవలోని గొప్పతనాన్ని వారికి పాఠాలుగా చెబుతూ వారిని మెరికల్లా తయారుచేసింది.. ఇలా తన దేశభక్తిని చాటుకున్న ఆమె కొడుకులు ఆ రాష్ట్రంలోని ఆయా రెజిమెంట్లలో సైనికులుగా విధులు నిర్వహిస్తున్నారు. 'వీళ్లు నా ఆణిముత్యాలు.. తమ జీవితాన్ని దేశసేవకు అంకితం చేశారు. వీళ్లు కేవలం నా కొడుకులే కాదు...మాత ముద్దుబిడ్డలు కూడా!

**తల్లీ కొడుకులు ఒకే చోట..**

తల్లీకొడుకులు/తల్లీకూతుళ్ల త్రివిధ దళాల్లో చేరడమే అరుదనుకుంటే.. ఒకే చోట ట్రైనింగ్ పూర్తిచేసుకొని అక్కడే బాధ్యతలు స్వీకరించడం మనమెప్పుడూ చూస్తుండడం. అయితే మాజీ మేజర్ స్మితాచతుర్వేది, ఆమె కొడుకు లెఫ్టినెంట్ రజత్ రంజన్ కిరణ్ విషయంలో ఇది సాకారమైంది.. స్మిత 1995లో చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసి సైన్యంలో చేరారు. కొన్నేళ్ల క్రితం మేజర్‌గా పదవీ విరమణ చేశారు. ఆమెనే స్ఫూర్తిగా తీసుకున్న ఆమె



కొడుకు రజత్ కూడా.. భారత సైన్యంలో చేరి దేశ సేవ చేయాలని సంకల్పించాడు. ఈ మక్కువతోనే దీనికి సంబంధించిన పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించాడు. 2022లో చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలోనే రజత్ కూడా శిక్షణ పూర్తి చేసుకొని విధుల్లో చేరాడు. ఇలా 27 ఏళ్ల ఒకే వ్యవధిలో తల్లీ కొడుకులు ఒకే చోట, ఒకే తరహాలో శిక్షణ పూర్తిచేసుకొని బాధ్యతలు స్వీకరించడం..దీనికి సంబంధించి రక్షణ శాఖ ట్వీట్ చేయడంతో అప్పట్లో ఈ తల్లీకొడుకులు వార్తల్లో నిలిచారు. తన స్ఫూర్తితో తన కొడుకు కూడా ఆర్మీలోకి రావడం, దేశసేవలో సంతోషంగా ఉందంటూ మురిసిపోతున్నారు మాజీ మేజర్ స్మిత.

**భర్తపోయినా కొడుకుని పంపి !** సాధారణంగా ఇంట్లో కుటుంబ సభ్యులైనా సైన్యంలో చేరి మరణిస్తే.. మరో వ్యక్తిని సైన్యంలోకి పంపే ధైర్యం చేయరు. కానీ రాజస్థాన్‌లోని కోటాకు చెందిన బబితాశర్మ ఈ ధైర్యం చేశారు. ఆమె భర్త సుభాష్‌శర్మ ఆర్మీలో సేవలందించారు. 1996లో బీఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్‌గా విధులు నిర్వర్తించే సమయంలో వీరమరణ పొందారాయన. అప్పుడు వీళ్ల బాబు క్షితిజ్ శర్మ వయసు తొమ్మిది నెలలు. అయితే తన భర్త పోయినా బబిత అధైర్యపడలేదు. తన కొడుకును పెంచి పెద్ద



చేసింది. ఉన్నత చదువు చెప్పించింది. అతడినీ సైన్యంలో పంపించాలను కున్న బబిత.. ఆ దిశగానే అతడిని తయారు చేసింది. 2014లో నిర్వహించిన ఎన్డీఏ పరీక్షలో ఆలిండియా 13వ ర్యాంకు క్షి తిజ్.. 2017లో ఆర్మీలో లెఫ్టినెంట్‌గా విధుల్లో చేరాడు. నా భర్త దేశసేవలో వీరమరణం పొందాడు.. అంటే తను అమరుడయ్యాడు. అందుకే నన్ను నేను వితంతువుగా ఎప్పుడూ భావించలేదు. దేశసేవలో తరించాలనుకున్న నాభర్త సజీవంగా ఉంచాలన్న ఉద్దేశంతో నా కొడుకును ఆర్మీలోకి పంపాలనుకున్నా. నా ఆశయాన్నీ నిజం చేసిన తనలోనే నా భర్తను చూస్తున్నా.. అంటూ ఎమోషనలయ్యారు బబిత.



**పాలమ్మి కూతురిని ప్రోత్సహించి ! ..**

నాలుగురు ఆడపిల్లలు, ఒక అబ్బాయిని పెంచి పోషించాలంటే. అదీ భర్త అండ లేకుండా ఏం కష్టమో మాటల్లో చెప్పలేం. హిమాచల్‌దేశం లోని మండీకి చెందిన ద్రుమతీ దేవిదీ ఇదే ఆరిస్థితి. 2017లో భర్తను కోల్పోయిన ఆమె.. ఒంటరి తల్లిగానే ఐదుగురు పిల్లల్ని పెంచింది. పాలమ్ముతూ, కూలి పనులు చేస్తూ వాళ్లను చదివించింది. అయితే ఆమె నలుగురు కూతుళ్లలో చిన్న కూతురు కరిష్మా ఠాకూర్‌కి భారత సైన్యంలో చేరాలన్నది చిన్ననాటి కల. ఇలా తన కూతురి ఇష్టాన్ని తెలుసుకున్న ద్రుమతి ఆమెను ఇదే దిశగా ప్రోత్సహించింది. ఈ క్రమంలోనే మండీలోని ప్రభుత్వ కళాశాల లో బీఏ చదువుతున్నప్పుడే ఎన్‌సీసీలో చేరింది కరిష్మ. వాళ్ల కాలేజీ నుంచి ఎన్‌సిసిలో చేరిన మొదటి విద్యార్థి మా అమ్మాయే! అటు ఆర్మీలో చేరాలని కలతో పాటు పోలీసాఫీసర్ కావాలన్న లక్ష్యాన్నీ పెట్టుకుంది తను. ఈ పరీక్షలకు సిద్ధమవడానికే 20 కిలోమీటర్లు ప్రయాణించేది. ఉదయం 7 గంటలకు ఇంట్లో నుంచి వెళ్తే తిరిగొచ్చే సరికి రాత్రి 7 అవుతుంది. ఏదైతేనేం.. ఆర్మీ రిక్రూట్‌మెంట్ పరీక్ష రాసి అందులో ఉతీర్ణత సాధించింది. గతేడాదే శిక్షణ పూర్తిచేసుకున్న నా కూతురు ఆర్మీలో లెఫ్టినెంట్‌గా ఉద్యోగం సంపాదించింది. ఓ తల్లిగా ఇంతకంటే గర్వించదగ్గ విషయం ఇంకేముంటుంది అంటూ ఎమోషనల్ అయింది.

## చెలి చిట్కా

డైనింగ్ టేబుల్ మధ్యలో పుదీనా ఆకును ఉంచితే ఆ వాసనకు ఈగలు, దోమలు దగ్గరకు రావు.

# వెండి వస్తువులు కొత్తగా..

వర్షాకాలంలో వెండి వస్తువులు నల్లగా మారే అవకాశాలు ఎక్కువ. ఇందుకు కారణం గాలిలో తేమ శాతం తక్కువగా ఉండటమే. ఇలా గాల్లోని తేమతో జరిగే రసాయనిక చర్య వల్ల వెండి నల్లగా మారిపోతుంది. ఫలితంగా అది మెరుపుని కోల్పోతుంది అందుకే వెండి వస్తువులను వీలైనంత వరకు గాలి తేమ తగలని ప్రదేశంలో భద్రపరచాలంటారు. అయితే ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఒక్కోసారి ఇవి నల్లగా మారి మెరుపు కోల్పోతుంటాయి. ఇలాంటప్పుడు కొన్ని ఇంటి చిట్కాలతో తిరిగి వాటిని మెరిపించవచ్చుంటున్నారు నిపుణులు.



**వేడి నీళ్లతో...** వెండి నగలు, వస్తువులపై బాగా మురికి పేరుకు పోయినప్పుడు వేడి నీళ్లతో దాన్ని సులభంగా శుభ్రం చేయచ్చు. ఇందుకోసం రెండు కప్పుల వేడి నీళ్లలో కొద్దిగా డిటర్జెంట్ పౌడర్‌ని కలపాలి. ఆ తర్వాత శుభ్రం చేయాలనుకుంటున్న వెండి వస్తువుల్ని అందులో కొద్దిగా కాసేపు ఉంచాలి. అనంతరం బయటకు తీసి, మెత్తని బ్రష్‌తో సన్నితంగా రుద్దాలి. ఆ తర్వాత పొడిగా ఉన్న మెత్తని వస్త్రంతో తుడిచేస్తే ఫలితం ఉంటుంది.

**ఉప్పు నీళ్లతో..** కాస్త నల్లగా మారిన వెండి వస్తువుల్ని ఉప్పు నీళ్లతో సులభంగా శుభ్రం చేసుకోచ్చు. కొన్ని నీళ్ల తీసుకని అందులో కొద్దగా ఉప్పు కలపాలి. దానిలో నల్లగా మారిన వెండి వస్తువుల్ని కాసేపు ఉంచాలి. ఆ తర్వాత మెత్తటి బ్రష్‌తో రుద్దిదతే నలుపు పూర్తిగా వదిలిపోయి పూర్వపు మెరుపును సంతరించుకుంటాయి.

**టూత్‌పేస్ట్‌తో...** టూత్‌పేస్ట్‌లో ఉండే క్యాల్షియం వెండి వస్తువులను ధగధగలాలా చేస్తుంది. ఈ క్రమంలో కొద్దిగా పేస్ట్‌ని తీసుకుని దాన్ని వెండి వస్తువుకు పల్చని పొరలా పూయలి. టూత్‌పేస్ట్ పూర్తిగా ఆరిపోయే దాకా ఆగాలి. ఆ తర్వాత టిష్యూ పేపర్‌తో తుడిచి నీటితో శుభ్రం చేసేయాలి. ఇలా చేస్తే వాటి మెరుపు తిరిగొస్తుంది. ఇంకా వెండి వస్తువుల నలుపు పూర్తిగా వదలకపోతే ఇది పద్ధతిని మరోసారి పాలో అయితే సరి.

# మట్టిలో ఆడనివ్వండి !

పిల్లలు మట్టిలో ఆడుతుంటే.. వద్దని చెప్పేస్తాం. చేతులు మురికి చేసుకుంటున్నారని కానీ, ఇది వారిలో వ్యాధినిరోధక శక్తిని పెంచడమే కాదు... మరెన్నో ఆరోగ్యకర ప్రయోగం అందిస్తుందని తెలుసా?



2024లో ఓ అమెరికన్ సైన్స్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం.. మట్టిలో ఉండే 'మైకోబ్యాక్టీరియం వాక్సీ' అనే సూక్ష్మజీవులు.. చిన్నారుల శరీరంలోకి ప్రవేశించి రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయని వెల్లడిస్తోంది. అంతేకాదు, ఇవి సెరటోనిన్ ఉత్పత్తిని పెంచి మానసిక ఆనందాన్నీ పెంచుతాయట. అలర్జీలు, ఆస్తమా వంటి వ్యాధుల ప్రమాదాన్నీ తగ్గిస్తాయి. ఇక, మట్టి టెక్స్చర్, చల్లదనం, వాసన.. వంటివి ఇంద్రియజ్ఞానాన్ని ఉత్తేజపరుస్తాయి. ఫలితంగా వారి నాడీ వ్యవస్థ బలోపేతం అవుతుంది. సులువుగా దేన్నైనా గ్రహించగల శక్తీ ఏర్పడుతుందట. అలానే, మట్టితో ఆటలాడుతూ తయారుచేసే ఇళ్లు, జంతువులు.. వంటి బొమ్మ రూపాలు వారిలో సృజనాత్మకతను పెంచుతాయి. దీంతో స్క్రీన్ టైమ్ కూడా తగ్గి శారీరకంగానూ చురుగ్గా ఉంటారట. మరి ఇప్పుడైనా వారిని మట్టిలో ఆడనిస్తారా?

# నిద్రలేమిని తరిమేయాలంటే..

సగ్గు బియ్యంతో కిచిడీ, పాయసం ఏది చేసినా సూపర్‌గా ఉంటుంది. పల్చగా జావ కాచి మజ్జిగ కలిపి తాగితే రుచి, బలం కూడా. కర్రపెండలతో తయారయ్యే సగ్గుబియ్యంలో ఏమేం సుగుణాలున్నాయో చూదామా..

- తెల్లటి పూసల్లా ఆకట్టుకునే సగ్గుబియ్యం ప్రొటీన్లు, పీచు, క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్లతో మంచి పోషకాహారం.
- తక్షణ శక్తినిస్తుంది కనుక ఉపవాసం విరమించాక కిచిడీ లేదా పాయసం చేసి తింటారు.
- వేడి తత్వం వల్ల గోధుమలు సరిపడని వాళ్లకి ఇది మంచి ప్రత్యామ్నాయం.
- ఇవి రక్తపోటును, కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రిస్తాయి. గుండెజబ్బులను అరికడ తాయి.
- అరుగుదలను మెరుగుపరుస్తాయి. కడుపుబ్బరాన్ని తగ్గిస్తాయి.
- ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతాయి.
- సన్నగా ఉన్నాం.. కొంచెం ఒళ్లు రావాలి అనుకునే వాళ్లకి సగ్గుబియ్యం తినటం వల్ల ప్రయోజనం ఉంటుంది.



ఇన్సోమ్నియాను పోగొట్టి హాయిగా నిద్రపట్టేలా చేస్తుంది.

- మెదడుకు మేలు చేస్తుంది. మానసిక ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యల నుంచి ఉపశ మనం పొందుతుంది.
- చర్మ సంరక్షణకు సహాయపడుతుంది. రక్త హీనత సమస్య ఉత్పన్నం కాదు. నరాల వ్యవస్థ మెరుగుపడుతుంది. చుండును పోగొడతాయి. జుట్టు రాలదు.
- చుండ్రును పోగొడతాయి.జుట్టు రాలదు.
- గర్భిణీలు సగ్గు బియ్యాన్ని ఆహారంలో చేర్చుకోవటం వల్ల బిడ్డ ఆరోగ్యంగా పెరుగుతుంది.
- సగ్గుబియ్యం పొడిని పాలలో కలిపి ఫేస్‌ప్యాక్ వేసు కుంటే ముఖంలో ముడతలు రావు.

# వంట సులువు

వంట చేయడం పెద్ద ప్రహసనం ఏమీ కాదు.. కూరగాయలు తరగటమే కాస్త కష్టమైన వ్యవహారం. ఆ పనిని తేలిక చేస్తుంది నాన్ ఎలక్ట్రికల్ డబుల్ బ్లేడ్ వెజిటబుల్ చాపర్. కోలగా టిఫిన్ డబ్బాలా కనిపించే ఈ సాధనంలో రెండు బ్లేడులు ఉండటాన కాయ గూరల్ని వేగంగా తరిగేస్తుంది. అప్పుడిక వంట సులువేగా మరి.



# పెద్దవారిని పలకరిస్తున్నారా !

ఇంట్లో నానమ్మను ఉపయోగపడని సామానుగా పోలుస్తూ.. పిల్లలు హేళన చేస్తుంటారు. అలాగే భావిస్తూ వాళ్లకు పలకరింపు కరవైతే ఇంటిల్లిపాదీ మధ్య ఉంటూనే వృద్ధులు ఒంటరితనాన్ని అనుభవిస్తారు. గతకాలానికి సంబంధించిన వివేసాలను మనకు అందించే వారధుల్లాంటి పెద్ద వాళ్లను సంరక్షించాలి. అప్పుడే మరింత కాలం వాళ్లు సంతోషంగా జీవిస్తారు. ఏదైనా ప్రత్యేకదినం లేదా నూతన సంవత్సరం అంటూ జీవితంలో తీర్మానాల పట్టిక తయారు చేస్తుంటాం. కెరియర్, ఆరోగ్యం కోసం ఇకపై ఎలా ఉండాలో ప్రణాళికలు వేసుకుంటాం. అలాగే ఇంట్లో వృద్ధుల సంరక్షణ కోసంకూడా మనకు మనం కొన్ని తీర్మానాలు చేసుకోవాలి. ఇంటిల్లిపాది ఉండగా, ఎవరో ఒకరే కాకుండా ప్రతి ఒక్కరూ



వాళ్లతో ఆత్మీయంగా ఉండాలి. ముఖకవళికలను బట్టి వారి మనసులో ఏముందో గుర్తించడం పిల్లలకూ నేర్పించాలి. శారీరక, మానసికారోగ్యానికి సంబంధించి వారిలో కలిగే చిన్న మార్పును కూడా కనిపెట్టాలి. రోజులో వాళ్ల కోసం కొంత సమయాన్ని కేటాయించాలని తీర్మానం చేసుకుంటే, ఆ సంభాషణలో వారి మనసు అర్థమవుతుంది. పలకరించి కాసేపు మాట్లాడితే చాలు. వారి మనసులో గూడుకట్టుకున్న ఒంటరితనం క్షణాల్లో దూరమవుతుంది.

**అనుభవాలను చెప్పిస్తే..** రోజు వారి నుంచి ఒక జీవితానుభవాన్ని అడిగి తెలుసుకోవాని మనకు మనమే తీర్మానం చేసుకోవాలి. కనీసం వారికి తెలిసిన వ్యక్తుల గురించి వాట్లాడమనడం లేదా ఏదైనా పౌరాణికగాథను చెప్పమనడం.. వంటివన్నీ వారిని మానసికంగా ఉత్తేజితులను చేస్తాయి. ఉత్సాహంగా గతకాలాన్ని నెమరువేసుకుంటారు. అప్పటి అనుభవాలను పంచుకుంటారు. అది వారిని సంతోషంగా ఉంచి ఆరోగ్యాన్ని పెంచుతుంది.

**కాసేపు నడిస్తే...** ఇంటి వరండా లేదా గార్డెన్‌లో పది నిమిషాలు వారిని నడిపించాలనే తీర్మానం తీసుకోవడం కూడా మంచిది. అది వారికి వ్యాయామం అవుతుంది. చెట్ల మధ్య నడిచేటప్పుడు వాళ్ల మనసంతా తేలికగా మారుతుంది. గతంలో వారు చేపట్టిన బాధ్యతలు, పిల్లల పెంపకంలో వాళ్లు తీసుకున్న జాగ్రత్తలను ప్రశంసిస్తూ, ప్రస్తుతకాలంలో వారు గుర్తించిన మార్పులను చెప్పమనాలి. ఇప్పటి పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతోపాటు సలహాలు, సూచనలూ తీసుకోవాలి. ఇవన్నీ వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయి. తామెందుకూ పనికిరావడంలేనే ఆత్మన్యూనత ఉంటే దాన్నుంచి బయటపడతారు.

**స్నేహం చేయాలి..** వాళ్ళను స్నేహితులుగా స్వీకరించాలి. ప్రేమించాలి. కెరియర్ లేదా నిత్యజీవితంలో ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళనలను వారితో పంచుకోవచ్చు. సమస్య వివరించి పరిష్కారాన్ని చెప్పమంటే చాలు. అనుభవంతో వాళ్లందించే సలహాలూ ఎంతో ఉపయోగపడతాయి. జీవితంలో లక్ష్యాలను చేరుకునేలా చేస్తాయి. వారిని అనుభవాలు పాఠాలై ముందుకు నడిపిస్తాయి. వారి నుంచి దొరికే నిస్వార్థమైన ప్రేమతో మనకూ కష్టం వస్తే చెప్పడానికి ఒకరున్నారనే భరోసావస్తుంది.

# మహా భారతం

ఆధ్యాత్మికం

సోమకుడనే రాజర్షి ఉంటాడు. ఆయనకు నూరుమంది భార్యలు. కానీ ఒకే ఒక పుత్రుడు. అతనిపేరు జంతుడు. తల్లులందరూ అతన్ని అల్లారు ముద్దుగా పెంచారు. ఒక రోజు ఆ పిల్ల వాని తోడమీద చీమకుట్టింది. వాడు గుక్కపెట్టి ఏడుస్తుంటే తల్లులందరూ తల్లడిల్లి పోయారు. సోమకుని దుఃఖానికి అంతులేదు. మంత్రులతో, ఋత్విజులతో తన బాధను చెప్పుకొని సలహాను కోరాడు ఋత్విజులు రాజుతో, మహారాజా! నీ భార్యలు నూరుమంది సంతానవతులు కావటానికి ఒక యజ్ఞం చేపిస్తాం. ఆ యజ్ఞానికి నియమం నీ ఏకైక పుత్రుడు జంతుడిని యజ్ఞపవువుగా చేసి అతడి కడుపులోని వపను హోమం చేసి ఆ పొగను రాణులందరూ వాసన చూడాలి, అన్నారు. ఆ రాజు అంగీకరించి ఆ యజ్ఞాన్ని జరిపించాడు. నూరుగురు భార్యలు పుత్రుల్ని కన్నారు. వారు పెద్దవారై శౌర్యప్రతాపాలలో తండ్రిని మించిన వారయ్యారు. (అరణ్య పర్వము తృతీయా శ్వాసము (పుట 293) శ్రీమందాంధ్ర భారతము– రామకృష్ణమఠం). ఈ కథను రోమశమహర్షి ధర్మరాజుకు చెబుతాడు). మహాభారతములో ఇలా ఉంది కదా అని ఈనాడు ఎవరైనా అలాంటి యజ్ఞాలను చేపిస్తామంటే ఎవరూ ఒప్పుకోరాదు. అలాంటి మాటల్ని నమ్మి బాగా చదువుకొన్న తల్లితండ్రులు తమ ఇద్దరు కుమార్తెలను చంపుకొన్న ఘటన మదనపల్లెలో జరిగినట్టు పత్రికలు చెబుతున్నాయి. అలాంటి బలులను ఇచ్చి పిల్లలు కల్గని స్త్రీలకు పిల్లలు కలిగేట్టు చేసే సామర్థ్యం ఆనాటి ఋత్విజులకు ఉండిండవచ్చు. పైగా ఆ యజ్ఞాన్ని జరిపించిన ఆ ఋత్విజుడు నరకానికి పోయినట్లు అదే భారతంలోనే స్పష్టంగా ఉంది నరకాగ్నిలోపడి మలమలమాడి పోయినట్టూ ఉంది. అలాంటి సలహాలు ఎవ్వరూ ఇవ్వరాదు, ఎవ్వరూ పాటించరాదు. రామాయణ, భారత, భాగవతాలనుండి అలాంటి వాటిని కాదు తెలివైన వారు గ్రహించాల్సినది. మన జీవితాలు బాగుపడటానికి ఏనాటికైనా ఉపయో కరమైన విషయాలు ఎన్నెన్నో ఉన్నాయి. భారతంలో వాటిని గ్రహించి మనం బాగుపడి, ఇతరులను బాగుపరచాలి. భారత రామాయణాలకు అర్హులైన వారుసులం అనిపించుకోవాలి మూఢ విశ్వాసం కారాదు.

- రాచమడుగు శ్రీనివాస్

# చేపల ఫ్రై రుచిగా..

- ముందుగా చేప ముక్కలను 20 నిమిషాలు పాలలో నానబెట్టా, తర్వాత పాలు తీసేయాలి. ఇలా చేయడం వల్ల నీచు వాసన తగ్గడమే కాకుండా అదనపు రుచి వస్తుంది.
- చేపముక్కలకు మసాలా పట్టించేటప్పుడు కొద్దిగా శనగపిండి లేదా బియ్యప్పిండిని జోడిస్తే.. ఫ్రై కరకలడుతుంది.
- ఉల్లిపాయల్లో తగినంత తేమ ఉంటుంది కనుక మసాలా పేస్ట్‌ను గ్రైండ్ చేసేందుకు నీళ్ల అవసరం లేదు. దానికి బదులు చెంచా నిమ్మరసం ఉపయోగించవచ్చు.
- ఉల్లి, అల్లం, వెల్లుల్లి పేస్టు, పసుపు, కారం ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, ఉప్పు కలిపి ముద్దలా చేయాలి. చేపముక్కలకి ఈ మిశ్రమాన్ని పట్టించి అరగంట ఫ్రిజ్‌లో పెట్టాలి. 4.ఫిష్ ఫ్రై యథాతథంగా చేపలతో చేయొద్దు, చేపలను ముక్కలుగా కోసి చేస్తేనే భాగుంటుంది. దీనికి ఎక్కువ నూనె అవసరం లేదు.
- నూనె మరీ వేడిగా ఉంటే నానబెట్టిన చేప ముక్కలు పాత్రకు అంటుకుంటాయి. తగినంత సెగలో వేయించాలి.



- ఎక్కువ మోతాదులో చేయాల్సివస్తే అనీ ఒకసారే వద్దు. కొన్ని కొన్ని ముక్కల చొప్పున వేయించండి. ఎక్కువ మొత్తంలో ముక్కలు వేస్తే నూనె ఎక్కువ పీల్చుకుంటుంది. పైగా ముక్కలు సరిగా వేగవు.
- చేపముక్కలను రెండు వైపులా బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. వహ్వా అనిపించే రుచి రావాలంటే పావుగంట పడుతుంది.

# 'షష్టిపూర్తి' విజయోత్సవం

నటకిరీటి డా.రాజేంద్ర ప్రసాద్,అర్చన, రూపేశ్, ఆకాంక్ష ప్రధాన పాత్రల్లో మా ఆయి క్రియేషన్స్ బ్యానర్ మీద రూపేశ్ నిర్మించిన చిత్రం షష్టిపూర్తి. పవన్ ప్రభ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 30న విడుదలైంది. ప్రస్తుతం ఈ మూవీకి మంచి ఆదరణ లభిస్తోంది. థియేటర్లలో



సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుండటంతో కల్చరల్ బ్లాక్ బస్టర్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, షష్టిపూర్తి అనేది కల్చరల్ బ్లాక్ బస్టర్ కాదు.. కల్ట్ బ్లాక్ బస్టర్. పెళ్లి పుస్తకం నుంచి షష్టిపూర్తి వరకు ఏ నటుడికి దక్కని సినిమా జర్నీ నాకు దక్కింది. మీడియా, ఆడియెన్స్ వల్లే మా షష్టిపూర్తి చిత్రం ఈ స్థాయి వరకు వచ్చింది. థియేటర్లో అందరూ చూసి ఏడ్చేస్తున్నారంటేనే మేం సక్సెస్ అయినట్టు. లేడీస్ టైలర్‌లో నేను చాలా అల్లరి చేశాను. ఆ నలుగురు చూసి నన్ను రఘురాం అని అన్నారు. అదే పాత్ర తాలుకా గొప్పదనం. మన కంటే మన పాత్రలే గుర్తుంటాయి అన్న ఎన్టీ రామారావు గారు చెబుతుంటారు. పవన్ ప్రభ నా మీద కథ రాసుకున్నారు. లేడీస్ టైలర్ తరువాత అర్చనను మళ్లీ ఇంత వరకు చూడలేదు. మాతో ఇలాంటి ఓ గొప్ప కథను, సినిమాను పవన్ ప్రభ చెప్పారు. కొడుకు కథ చెబుతూనే తల్లిదండ్రుల గురించి అద్భుతంగా చూపించారు. పవన్ కుమార్ అనే పేరుని అమ్మ చనిపోయాక ఆ పేరుని మార్చుకుని పవన్ ప్రభ అని పేరుగా పెట్టుకున్నారు. అమ్మ మీద అంత ప్రేమ ఉంది కాబట్టే ఇంత మంచి కథను రాసుకున్నారు.. అదే ఇప్పుడు కల్ట్ సినిమాగా మారింది. నాకు షష్టిపూర్తి చేసి తల్లిదండ్రుల్ని ఎలా చూసుకోవాలి.. ఎంతలా గౌరవించాలో, ప్రేమించాలో చూపించారు. ఇలాంటి చిత్రాలెన్నో ఇంకారావాలి. విజయ వాహినీ, ఏవీఎం స్టూడియో వంటి ఎన్నో గొప్ప ప్రొడక్షన్ కంపెనీల్లో పని చేసిన అనుభవంతో నిర్మాతగా రూపేశ్ గొప్ప స్థాయికి వెళ్తాడని చెబుతున్నాను. ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు అని అన్నారు. హీరో, నిర్మాత రూపేశ్ మాట్లాడుతూ, షష్టిపూర్తిని ఇంతలా సపోర్ట్ చేస్తున్న ఆడియెన్స్, మీడియాకు థాంక్స్. ఈ మూవీని థియేటర్లో చూస్తేనే మంచి ఫీలింగ్ వస్తుంది.

# 'బద్మాషులు' ప్రిరిలీజ్ ఈవెంట్

శంకర్ చేగూరి దర్శకత్వంలో బి బాలకృష్ణ, రమా శంకర్ నిర్మించిన తాజా చిత్రం బద్మాషులు. ఈ చిత్రం జూన్ 6న రిలీజ్ అవుతున్న సందర్భంగా చిత్ర యూనిట్ తాజాగా ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దర్శకులు తరుణ్ భాస్కర్, మాలిక్ రామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రిరిలీజ్ ఈవెంట్‌లో చరణ్ అర్జున్ మాట్లాడుతూ, మహేష్ చింతలకి అవకాశం వచ్చినట్లే చిత్ర పరిశ్రమంలో ప్రతి ఒక్కరికి ఒక రోజు వస్తుంది. ఒక శుక్రవారం రోజు ప్రతి ఒక్కరు స్టార్లు అయ్యే అవకాశం ఉంటుంది. కాకపోతే దానికి కాస్త టైం పడుతుంది. బద్మాషులు చిత్రంలో నటించిన ప్రతి ఒక్కరూ స్టార్లు కావాలని ఆశిస్తున్నా అని అన్నారు. ఈ చిత్ర ప్రిరిలీజ్ ఈవెంట్‌కి ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ, చాలామంది కామెడీని చాలా తేలిగ్గా తీసిపారేస్తుంటారు. కానీ ఆ కామెడీ సన్నివేశాలు వెనుక ఎంత కష్టం, నిజాయితీ దాగుందనేది చూసే వాళ్లకి అర్థం కాదు. చాలా టెన్షన్ పడుతూ రాత్రి వేళల్లో ఆ సన్నివేశాలు రాసాను. మన టాలెంట్‌తో నిజాయితీగా ప్రయత్నిస్తే మన కష్టానికి వడ్డీతో సహా ప్రతిఫలం దక్కుతుంది. మానాన్నకి కోపం వచ్చినప్పుడు నన్ను కామన్‌గా తిట్టే పదం బద్మాష్. బద్మాషులు చిత్రం మంచి విజయం సాధించాలి. ఆరవ తేదీ ప్రతి ఒక్కరు ఈ చిత్రాన్ని చూడండి అని తరుణ్ భాస్కర్ అన్నారు. డైరెక్టర్ మాలిక్ రామ్ మాట్లాడుతూ, టిల్లు స్క్వేర్ రాకముందు డిజె టిల్లు అనేది చిన్న చిత్రం. ఈ నగరానికి ఏమైంది చిత్రానికి ముందు పెళ్లి చూపులు అనేది ఒక స్మాల్ బడ్జెట్ మూవీ. ఈ రోజున విజయం



సాధించే చిన్నబడ్జెట్ చిత్రాలే రేపు పెద్దబడ్జెట్ చిత్రాలకు నాంది పలుకుతాయి అన్నారు. బద్మాషులు చిత్ర డైరెక్టర్ శంకర్ చేకూరి మాట్లాడుతూ, తరుణ్ భాస్కర్ అన్న ఈ చెత్త ప్రిరిలీజ్‌కి వచ్చి బద్మాష్ లో చిత్రాన్ని మరోస్థాయికి పెంచారు. అందుకు ఆయనకు కృతజ్ఞతలు. బద్మాషులు మూవీ రెండు గంటల పాటు ఫన్ రైడ్‌గా సాగుతుంది.

# 16న 'రాజా సాబ్' టీజర్

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ మూవీ రాజా సాబ్ రిలీజ్ డేట్ వచ్చేసింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ నెల 16న ఉదయం 10.52 నిమిషాలకు రాజా సాబ్ టీజర్ విడుదల చేయబోతున్నారు. ఈ మోస్ట్ అవేటెడ్ అనౌన్స్ మెంట్‌తో రెబల్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ అనౌన్స్‌మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో ప్రభాస్ డబ్బులతో నిండి ఉన్న గదిలో ఫెరోషియస్‌గా కనిపించడం ఆసక్తి కలిగిస్తోంది. మరోవైపు రాజా సాబ్ రిలీజ్ డేట్, టీజర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. రాజా సాబ్ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో ఈ సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకులకు ఎవర్ గ్రీన్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నారు డైరెక్టర్ మారుతి.



నటీనటులు- ప్రభాస్, నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, తదితరులు. టెక్నికల్ టీమ్-ఎడిటింగ్- కోటగిరి వెంకటేశ్వరరావు, సినిమాటోగ్రఫీ-కార్తీక్ పళని, మ్యూజిక్- తమన్, ఫైట్ మాస్టర్- రామ్ లక్ష్మణ్, కింగ్ సోలొమన్, ప్రొడక్షన్ డిజైనర్- రాజీవన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్ - ఎస్ కేఎన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్- టీజీ కృతి ప్రసాద్, పీఆర్ఓ- జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), వంశీ కాకా, కో ప్రొడ్యూసర్ - వివేక్ కూచిభొట్ల, ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్.




# 'కుబేర' ఆడియో లాంచ్

ధనుష్, నాగార్జున హీరోలుగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు తమిళ ద్విభాషా చిత్రం కుబేర ఆడియో లాంచ్ చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమానులు, మీడియా, చిత్ర పరిశ్రమ నుండి ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హీరోలు ధనుష్, నాగార్జున, హీరోయిన్ రష్మిక మందన్న, దర్శకుడు శేఖర్ కమ్ముల, మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్, నిర్మాతలు సునీల్ నారంగ్, జాన్వి నారంగ్, భరత్ నారంగ్, సిమ్రాన్ నారంగ్, సినిమాటోగ్రాఫర్ నికేత్ బొమ్మి, ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి, లిరిక్ రైటర్స్ వివేక, చంద్రబోస్, నంద కిషోర్ పాల్గొన్నారు. వారందరూ ఈ సినిమా గురించి తమ ఉత్సాహాన్ని పంచుకున్నారు. హీరోయిన్ రష్మిక మందన్న మాట్లాడుతూ, మీ ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. ఐ లవ్ యూ టూ. తన సినిమా వరల్డ్ లోకి నన్ను తీసుకొచ్చినందుకు శేఖర్ కమ్ముల గారికి కృతజ్ఞతలు. కుబేర నా కెరీర్‌లో చాలా స్పెషల్ ఫిల్మ్. ధనుష్‌తో మళ్ళీ కలిసి పనిచేయాలని వుంది. ఈసారి పూర్తి స్థాయి రొమాంటిక్



చిత్రం చేయాలని వుంది అన్నారు. దేవి శ్రీ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ చిత్రంలోని పాటలు, పోయిరా మామా, ట్రాన్స్ ఆఫ్ కుబేరా పట్ల అభిమానులకు చూపిన ప్రేమకు కృతజ్ఞతలు. కుట్టి నుండి వెంగై వరకు, ఇప్పుడు కుబేరా వరకు ధనుష్‌తో తన సంగీత ప్రయాణాన్ని కొనసాగిస్తూ, మరొక విజయవంతమైన సహకారం కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని అన్నారు. నిర్మాతలు పుష్కర్ రామ్మోహన్, సునీల్ నారంగ్ మాట్లాడుతూ, ఈ సినిమాకి అందరూ సపోర్ట్ చేశారు. ధనుష్ అద్భుతమైన వ్యక్తి. నాగార్జున ఇండియా మన్మధుడు. ఇలా అద్భుతమైన తారాగణం కలిసి చేసిన ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా మా టీం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. సినిమా జూన్ 20న చాలా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాము అన్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. ధనుష్ అద్భుతమైన వ్యక్తి, నటుడు, దర్శకుడు, నిర్మాత, గాయకుడు, గీత రచయిత, అరుదైన ఆల్‌రౌండర్. కుబేరా ఒక అద్భుతమైన చిత్రం. ధనుష్, నాగార్జున పెర్ఫార్మెన్స్ మెస్మరైజింగ్‌గా వుంటుంది. కుబేర బ్రిలియంట్ ఫిల్మ్. ఆడియన్స్‌కి చాలా న్యూ ఎక్స్‌పీరియన్స్ వుంటుంది. మూవీ టీంకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. హీరో నాగార్జున మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. అడయార్‌లో పుట్టి, గిండి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకున్నాను. చెన్నై కుటుంబంలో వివాహం చేసుకుని, ఇక్కడే తన కెరీర్‌ను ప్రారంభించాను. చెన్నై ప్రేక్షకుల నుండి సంవత్సరాలుగా తనకు లభించిన ప్రేమకు కృతజ్ఞతలు. కుబేర ఆడియన్స్‌కి ఖచ్చితంగా నచ్చుతుంది.

# 'చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి' టైటిల్ గ్లింప్స్

ఎమ్3 మీడియా పతాకంపై మహా మూవీస్ సౌజన్యంతో బిగ్ బాస్ ఫేమ్ అమరదీప్ చౌదరి, నటి సురేఖ వాణి కూతురు సుప్రీతా నాయుడు హీరో హీరోయిన్‌గా మాల్యాద్రి రెడ్డి దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెంబర్ 2 చిత్రం ఇది. అయితే ఈ చిత్రం చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి అనే టైటిల్ గ్లింప్స్‌ను పాత్రి కేయుల సమక్షంలో విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ సందర్భంగా చిత్ర విశేషాలు తెలియజేస్తూ, నిర్మాత మహేంద్ర నాథ్ కూండ్ల మాట్లాడుతూ, ఈ చిత్రాన్ని మేము లిమిటెడ్ బడ్జెట్‌తో ప్రారంభించాము. కానీ మా హీరో హీరోయిన్ కి ఉన్న పాపులారిటీ వల్ల మా చిత్రానికి క్రేజ్ పెరిగింది. అందరికి సుపరిచితం అయినా నటి నటులు రాశి గారు, వినోద్ కుమార్, సురేఖ వాణి, రాజా రవీంద్ర ఇలా చాలా మంది పాపులర్ నటీనటులతో ఈ చిత్రాన్ని నిర్మించాము. షూటింగ్ అంత పూర్తయింది, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభం అయ్యాయి. చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి అనే మంచి టైటిల్‌తో త్వరలో మీ ముందుకు వస్తాము అని తెలిపారు. హీరోయిన్ సుప్రీతా నాయుడు మాట్లాడుతూ, సినిమా స్టార్టింగ్ టైంలో నాకు భయం వేసింది కానీ ఇప్పుడు కాన్ఫిడెంట్ వచ్చింది. మా డైరెక్టర్‌కి థాంక్స్ మా హీరో అమరదీప్ కి థాంక్స్, షూటింగ్ టైంలో చాలా సపోర్ట్ చేశారు. మా నిర్మాత నన్ను తన ఇంటి అమ్మాయిలా చూసుకున్నారు. టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేసాము. విజువల్స్ చాలా బాగున్నాయి అని తెలిపారు. నటి సురేఖ వాణి మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుంది. మంచి మంచి కామెంట్స్ వచ్చాయి. సినిమా చాలా బాగా రావాలి సూపర్ హిట్ కావాలి అని కోరుకున్నారు. హీరో అమరదీప్ చౌదరి మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుంది, నా మొదటి సినిమాకి ఇంత మంచి టైటిల్‌లో వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. నా జర్నీలో మహేంద్ర లాంటి మంచి ప్రొడ్యూసర్‌ని నేను ఎక్కడ చూడలేదు. సినిమాని నమ్మితే ఎంత ఆయన ఖర్చు పెడతారు. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చాక సినిమా ఎందుకు లేట్ అవుతుంది అని అడుగుతున్నారు, చక్కగా ప్లాన్ చేసుకుని మంచి సినిమాతో రావాలని అనుకున్నాను, అని కుదరడానికి ఇంత సమయం పట్టింది. చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి మంచి సినిమా. మంచి ప్లానింగ్‌తో ఈ సినిమాచేసాము. ప్రేక్షకులందరికీ నచ్చుతుందన్నారు.



# జులై 11న 'ఘాటి' విడుదల

క్వీన్ అనుష్క శెట్టి, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ ఘాటి గ్లింప్స్‌లో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్‌లో అందరినీ ఆశ్చర్యపరిచారు. అనుష్క పుట్టినరోజున విడుదలైన గ్లింప్స్ అద్భుతమైన స్పందన వచ్చింది. దీని తర్వాత, తమిళ స్టార్ విక్రమ్ ప్రభు ఇంటెన్స్ అవతార్‌లో కనిపించిన క్యారెక్టర్ గ్లింప్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇది సినిమాపై ఉన్న బజ్‌ను మరింత పెంచింది. రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మిస్తారు. మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ అప్‌డేట్ ఇచ్చారు. ఘాటి జూలై 11న రిలీజ్ కానుంది. మేకర్స్ త్వరలో ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేయనున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అనుష్క, విక్రమ్ ప్రభు నది గుండా సంచులు మోసుకుంటూ వెళుతున్న విజువల్స్ ఇంటెన్స్ జర్నీని సూచిస్తున్నాయి. ఘాటి అనుష్క శెట్టి, దర్శకుడు క్రిష్ సక్సెస్ ఫుల్ మూవీ వేదం తర్వాత కలిసిన చేస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తున్నారు. మనోజ్ రెడ్డి కాటసాని సినిమాటోగ్రఫీని అందిస్తుండగా, నాగవెల్లి విద్యాసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ కాగా, చాణక్య రెడ్డి తూరుపు, వెంకట్ ఎన్ స్వామి ఎడిటర్. సాయిమాధవ్ బుర్రా మాటలు రాశారు. ఈ చిత్రం హై బడ్జెట్‌తో, అత్యున్నత స్థాయి సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది. ఘాటి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో సహా పలు భాషల్లో విడుదల కానుంది.



తారాగణం: అనుష్క శెట్టి
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, నిర్మాతలు: రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి, బ్యానర్: ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: మనోజ్ రెడ్డి కాటసాని ఆర్ట్ డైరెక్టర్: తోట తరణి సంగీతం: నాగవెల్లి విద్యా సాగర్ డైలాగ్స్: సాయి మాధవ్ బుర్రా కథ: చింతకింది శ్రీనివాసరావు ఎడిటర్: చాణక్య రెడ్డి తూరుపు, వెంకట్ ఎన్ స్వామి యాక్షన్ కొరియోగ్రఫీ: రామ్ క్రిషన్, పీఆర్వో: వంశీ శేఖర్.

# 'చెన్నై లవ్ స్టోరీ' టైటిల్ రెడీ

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం, యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ జంటగా కలర్ ఫొటో, బేబి వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన దర్శక నిర్మాత సాయి రాజేశ్, ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ మూవీకి చెన్నై లవ్ స్టోరీ టైటిల్ ఖరారు చేశారు. ఈ రోజు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా చేతుల మీదుగా ఈ సినిమా టైటిల్‌తో పాటు గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై సాయి రాజేశ్, ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. తొలి ప్రేమం తోపు కాదు, ఫస్ట్ లవ్ ఫెయిలైతే బెస్ట్ లవ్ ఎక్కడో మొదలువుతుందని చెబుతూ సాగిన గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. ఈ గ్లింప్స్‌లో హీరో కిరణ్ అబ్బవరం ఫ్రెష్ లుక్‌లో కనిపిస్తున్నారు. శ్రీ గౌరి ప్రియ స్క్రీన్ ప్రెజెన్స్ ఇంప్రెస్ చేసింది. సముద్రపు ఒడ్డున ఈ జంట ఫస్ట్ లవ్, బెస్ట్ లవ్ గురించి మాట్లాడుకున్న సంభాషణ ఆసక్తికరంగా, ఆలోచింపజేసేలా సాగింది. తొలి ప్రేమకు మరణం లేదు అనే బేబి సినిమాలోని ఫేమస్ డైలాగ్‌ను హీరోయిన్ చెబుతూ తొలిప్రేమే గొప్పదని అంటుంది. అందుకు హీరో స్పందిస్తూ తొలి ప్రేమం తోపు కాదు, ఫస్ట్ లవ్ ఫెయిలైతే బెస్ట్ లవ్ ఎక్కడో మొదలువుతుంది.. అని సమాధానంచెబుతాడు. అంతం వరకు అనంతమై సాగే ఈ జీవితంలో తొలి ప్రేమ ఒక మజిలీ మాత్రమేనని, అదే తుది కాదనే కాన్సెప్ట్‌ను ఈ గ్లింప్స్ ద్వారా మేకర్స్ అందంగా తెలియజేశారు. ఈ గ్లింప్స్‌కు తొలి ప్రేమే తోపు కాదే తోపు కాదే.. అంటూ మెలోడీ బ్రహ్మ మణిశర్మ బ్యూటిఫుల్ బీజీఎం సాంగ్ కంపోజ్ చేశారు.



నటీనటులు-కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ, తదితరులు.
టెక్నికల్ టీమ్- కాస్ట్యూమ్ డిజైనర్-దేవి పర్చూరి ఆర్ట్-భాస్కర్ ముదావత్, ఎడిటర్-సంతోష్ నాయుడు డీవోపీ- విశ్వాస్ డేనియల్, లిరిక్స్- అనంత్ శ్రీరామ్ మ్యూజిక్ డైరెక్టర్- మణిశర్మ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: విశాల దాట్ల, లైన్ ప్రొడ్యూసర్: శ్యామ్ ప్రసాద్ మేక, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), వంశీ కాకా, మార్కెటింగ్ హౌస్ ఫుల్, కో ప్రొడ్యూసర్: ధీరజ్ మొగిలినేని, ఇన్వెస్టర్స్: రమేష్ పెద్దింటి, శేఖర్ బాలబొమ్మ స్టోరీ: సాయి రాజేశ్ నిర్మాతలు: సాయి రాజేశ్, ఎస్ కేఎన్.

# 'అపాయవీడి హెచ్చరిక' తెలుగులో 'డేంజర్ బాయ్స్'

కన్నడలో అనూహ్య విజయం సాధించి వసూళ్ల వర్షం కురిపించిన అపాయవీడి హెచ్చరిక చిత్రం డేంజర్ బాయ్స్ పేరుతో తెలుగు ప్రేక్షకులను సైతం ఉర్రూతలూగించేందుకు సన్నద్ధమవుతోంది. ప్రముఖ దర్శకనిర్మాత శ్రీరంగం సతీష్ కుమార్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రిరిలీజ్ వేడుక హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ డేంజర్ బాయ్స్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేయగా, టీజర్‌ను ప్రముఖ దర్శకనిర్మాత డాక్టర్ లయన్ సాయి వెంకట్, పాటలను ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, జాతీయ మానవ హక్కుల కమిషన్ మెంబర్ సత్యవర్ధన్ విడుదల చేశారు. ట్రైలర్‌ను తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్ ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం బెంగళూర్ నుంచి మొత్తం చిత్రబృందం హైదరాబాద్ రావడం విశేషం. దండుపాళ్యం, కేజీఎఫ్ కాంతారా చిత్రాల కోవలో... కన్నడలో అనూహ్య విజయం సాధించిన ఈ చిత్రం తెలుగులోనూ సంచలనం సృష్టించడం ఖాయమని అతిథులు పేర్కొన్నారు. ఈ ట్రైలర్, సాంగ్స్ చూస్తుంటే... ఈ చిత్రం మరో మంజమల్ బాయ్స్ అవుతుందనిపిస్తోందని వారు తెలిపారు. యశస్విని క్రియేషన్స్ గీతా ఫిలిమ్స్ పతాకలపై శ్రీరంగం సతీష్ కుమార్ సమర్పణలో... వి.జి.మంజునాథ్ పూర్ణిమ ఎమ్.గౌడ్ నిర్మించిన ఈ చిత్రానికి రచన-దర్శకత్వం: అభిజిత్ తీర్థహళ్లి. వికాస్ ఉత్తయ్య, రాధా భగవతి, అశ్విన్ హాసన్, రాఘవ్ కొడబాద్రి, మిథున్ తీర్థహళ్లి ముఖ్య తారాగణంగా కన్నడలో విజయ దుందుభి మ్రోగించిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌కి సంగీత దర్శకుడు ఛాయాగ్రాహకుడు ఒక్కరే కావడం గమనార్హం. సునాద్ గౌతమ్ మ్యూజిక్, సినిమాటోగ్రఫీ డేంజర్ బాయ్స్ చిత్ర సంచలన విజయంలో సముచిత పాత్ర పోషించాయి. ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేసే అవకాశం ఇచ్చిన నిర్మాతలకు శ్రీరంగం సతీష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. తెలుగులో కన్నడ కంటే పెద్ద విజయాన్ని అందుకోవడం ఖాయమని పేర్కొన్నారు.



# మహిళల వన్డే వరల్డ్ కప్ ఖరారు

## సెప్టెంబరు 30 నుండి ప్రారంభం

## భారత్, శ్రీలంకలో పాల్గొననున్న 8 జట్లు

**న్యూఢిల్లీ:** భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్న మహిళల వన్డే ప్రపంచ కప్ ఖరారైంది. ఈ మేరకు దీనికి సంబంధించిన తేదీలు, వేదికలను ఐసీసీ ప్రకటించింది. ఈ గ్లోబల్ టోర్నమెంట్ 12 ఏళ్ల తర్వాత ఇండియాలో నిర్వహించబడుతోంది. వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ నవంబర్ 2న జరగనుంది. ఈ మ్యాచ్‌లు భారత్, శ్రీలంకలోని ఐదు నగరాల్లో జరుగుతాయి. వాటిలో బెంగళూరులోని ఎం.చిన్నస్వామి, గౌహతిలోని ఏసీఏ, ఇండోర్‌లోని హోల్కర్, విశాఖపట్నంలోని ఏసీఏవీడీసీఏ, కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియాలు ఉన్నాయి. ఈ వన్డే ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ నవంబర్ 2న జరగనుంది. ఇక



ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 30న బెంగళూరులో జరిగే మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. భారత జట్టు ప్రారంభ మ్యాచ్‌లో ఆడనుంది. మొదటి సెమీఫైనల్ మ్యాచ్ అక్టోబర్ 29న గౌహతి లేదా కొలంబోలో జరుగుతుంది. రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ అక్టోబర్ 30న బెంగళూరులో జరుగుతుంది. ఫైనల్‌కు చేరుకునే రెండు జట్లకు సన్నాహాలకు రెండు రోజుల సమయం లభిస్తుంది. మహిళల వన్డే ప్రపంచ కప్ టైటిల్ మ్యాచ్ నవంబర్ 2న బెంగళూరు లేదా కొలంబోలో జరగనుంది. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షి ణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్ దేశాలకు చెందిన 8 జట్లు మహిళల వన్డే ప్రపంచ కప్‌లో పాల్గొననున్నాయి. ఆస్ట్రేలియా ఈ టోర్నమెంట్‌లోకి డిఫెండింగ్ ఛాంపియన్‌గా ప్రవేశించనుంది. కాగా 2022లో న్యూజిలాండ్‌లో జరిగిన చివరి ప్రపంచ కప్ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఆస్ట్రేలియా ఏడుసార్లు టైటిల్‌ను గెలుచుకుంది. టోర్నమెంట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది.

# అర్జున్‌పై గుకేష్ తొలి క్లాసికల్ విక్టరీ


## మహిళల ఈవెంట్‌లో హంపి ఓటమి

**న్యూఢిల్లీ:** నార్వే చెస్ టోర్నమెంట్‌లో 7వ రౌండ్ తర్వాత, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ అద్భుతమైన ఆటతీరుతో క్లాసికల్ చెస్‌లో తొలిసారిగా భారత్‌కే చెందినగ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్‌ని ఓడించాడు. తెల్ల పావులతో ఆడుతూ, గుకేష్ మూడు గంటలకు పైగా వెనుకబడి ఉన్నా కానీ ఒత్తిడిలో కూడా గట్టిగా నిలబడ్డాడు. అర్జున్ తడబడినప్పుడు గుకేష్ ఆ అవకాశాన్ని ఉపయోగించుకున్నాడు. 19 ఏళ్ల దొమ్మరాజు ఇప్పుడు



11.5 పాయింట్లతో డిఫెండింగ్ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్ (11)ను అధిగమించాడు. దీంతో అర్జునన్ 7.5 పాయింట్లతో ఐదవ స్థానానికి పడిపోయాడు. ఇక ఫాబియానో కరువానా 6.5 పాయింట్లతో దిగువన ఉన్న వీ యిని ఓడించి 12.5 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. నకమురా 8.5 పాయింట్లతో నాల్గవ స్థానంలో ఉన్నాడు. ఇక మహిళల విభాగంలో జు వెంజున్ 11.5 పాయింట్లతో ముందంజలో ఉంది. అన్నా ముజిచుక్ (11) ఆర్మగెడాన్‌లో భారత్‌కు చెందిన కోనేరు హంపి (10.5)ను ఓడించింది. ఆర్. వైశాలి టైమ్ ట్రబుల్‌లో చైనాకు చెందిన లీ టింగ్జీ చేతిలో ఓడిపోయింది.

**మాగ్నస్ కార్ల్‌సెన్‌ను ఓడించడంపై గుకేష్:** 100కి 99 సార్లు, నేను ఓడిపోయేవాడిని. గుకేష్ వరుసగా సాధించిన రెండో క్లాసికల్ విజయం టైబ్రేక్ అవసరం లేదు మరియు ఎరిగైసి చేతిలో రౌండ్ 2లో ఓడిపోయినందుకు ప్రతీకారం తీర్చుకోవడం ఇది. రౌండ్ 6లో కార్ల్‌సెన్‌పై తిరిగి విజయం సాధించిన తర్వాత కూడా ఈ విజయం జరిగింది.





**న్యూఢిల్లీ:** ఇండోనేషియా ఓపెన్-2025 మూడు గేమ్‌ల థ్రిల్లర్‌లో మహిళల విభాగంలో భారత్ షట్లర్ పివి సింధు విజయం సాధించగా, మరో భారత షట్లర్ మాళవిక బన్సోడ్ తప్పుకుంది. అలాగే పురుషుల ఈవెంట్‌లో లక్ష్యసేన్, ప్రణయ్, అనుపమ ఉపాధ్యాయ్, రక్షిత రామరాజ్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు. మంగళవారం జరిగిన ఇండోనేషియా ఓపెన్‌లో రౌండ్ ఆఫ్ 32లో జపాన్‌కు చెందిన నోజోమి ఒకుహారాపై జరిగిన మూడు గేమ్‌ల థ్రిల్లర్‌లో రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత సింధు విజయం సాధించగా, లక్ష్య సేన్ మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించింది. గంటా 19 నిమిషాల పాటు జరిగిన హోరాహోరీ పోరులో సింధు 22-20, 21-23, 21-15 తేడాతో గెలిచింది. తొలి గేమ్‌ను కైవసం చేసుకున్న తర్వాత, వరుస గేమ్‌లలో మ్యాచ్‌ను ముగించే దిశగా దూసుకుపోయింది, కానీ ఒకుహారా తిరిగి పోరాడి నిర్ణయాత్మక స్థానాన్ని సంపాదించుకుంది. మూడవ గేమ్‌లో ఎక్కువ భాగం సింధు స్థిరమైన ఆధిక్యాన్ని కొనసాగించింది, బిడబ్ల్యూఎఫ్ సూపర్ 1000 ఈవెంట్‌లో రెండవ రౌండ్‌లో స్థానం సంపాదించడానికి తనకు మరియు ఒకుహారాకు మధ్య తగినంత దూరం ఉంచింది. ఇక పురుషుల సింగిల్స్‌లో లక్ష్య ఈ సీజన్‌లో తన ఐదవ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు, చైనాకు చెందిన షి యు క్వి చేతిలో 11-21, 22-20, 15-21 తేడాతో ఓడిపోయాడు. మరో భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ కూడా ఇండోనేషియాకు చెందిన అల్వి ఫర్హాన్ చేతిలో 17-21, 18-21 తేడాతో ఓడిపోయాడు. మహిళల సింగిల్స్‌లో, దక్షి ణ కొరియాకు చెందిన కిమ్ గా యున్ చేతిలో వరుస గేమ్‌లలో ఓటమి పాలైన తర్వాత అనుపమ ఉపాధ్యాయ నిష్క్రమించింది. స్థానిక క్రీడాకారిణి పుత్రి కుసుమ వార్దానీతో రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో 23 ఏళ్ల మాళవిక 21-16, 16-15 ఆధిక్యంలో ఉండగా, ఆమె మోకాలికి గాయం అయింది. దీంతో టై ప్రారంభమైన 54 నిమిషాల నుండి ఆమె వైదొలగాల్సి వచ్చింది. కోర్టు వెనుక నుండి కొట్టిన షాట్‌ను తిరిగి కొట్టడానికి ప్రయత్నిస్తుండగా ఎడమ కాలు జారి మాళవిక కిందపడి గాయం కావడంతో ఆటను కొనసాగించలేకపోయింది. అలాగే థాయిలాండ్‌కు చెందిన సుపానిడా కటేథాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆధిక్యంలో ఉన్నప్పటికీ, రక్షి త రామ్‌రాజ్ కూడా టోర్నమెంట్ నుండి నిష్క్రమించింది. భారత క్రీడాకారిణి 21-14, 15-21, 12-21 తేడాతో ఓడిపోయింది.

# బౌలర్లకు గుడ్ న్యూస్

## సింగిల్‌ఇన్నింగ్స్‌లో రెండు బంతులు

## బౌండరీ లైన్ వద్ద అందుకునే క్యాచ్‌లు

## క్రికెట్ కౌన్సిల్ న్యూ రూల్స్



**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ త్వరలోనే కొత్త నిబంధనలు తీసుకురాబోతోంది. ఇది బౌలర్లకు నిజంగా పండగలాంటి వార్తే అని చెప్పవచ్చు. వన్డే క్రికెట్లో గత కొన్ని సంవత్సరాలుగా రెండు బాల్స్ నిబంధన అమలు అవుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ రూల్ బౌలర్లకు పెద్దగా అనుకూలంగా లేదని బ్యాటర్లకు ఉపకరిస్తుందన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో క్రికెట్ నిబంధనల్లో పలు కీలక మార్పులను తీసుకురావాలని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న మూడు రూల్స్ సవరించాలని ఐసీసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. బౌలింగ్ జట్టు సింగిల్ ఇన్నింగ్స్ లో రెండు బంతులు వాడటం, బౌండరీ లైన్ దగ్గర అందుకునే క్యాచులు, కంకషన్ సబ్ స్టిట్యూట్ వాడకం వంటి నిబంధనల్లో మార్పులు చేయనుంది. రెడ్ అండ్ వైట్ బాల్ రెండూ ఫార్మట్లలోనూ ఈ మార్పులు జరుగుతాయి. టెస్టుల్లో జూన్ నుంచే, వన్డే ఫార్మాట్లో జులై నుంచి అమలు కానున్నాయి. ప్రస్తుతం వన్డేల్లో బౌలింగ్ జట్లు రెండు బంతులు వాడుతున్నాయి. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి 50వ ఓవర్ వరకు రెండు బంతులు వాడుతూ బౌలింగ్ చేస్తున్నాయి. అయితే ఇప్పుడు ఈ నిబంధన మారుతుంది. ఇకపై ఈ రూల్ 35 ఓవర్ల వరకే ఉంటుంది. అంటే 34 ఓవర్లు ముగిసే వరకు ఇరు జట్లు రెండు బంతులను వాడుకుని బౌలింగ్ చేస్తారు. కానీ35వ ఓవర్ తర్వాత 50వ ఓవర్ వరకు ఏదైనా ఒకటే బంతితో బౌలింగ్ చేయాలి. ఒకవేళ వర్షం వల్ల లేదా ఇతర కారణాల వల్ల మ్యాచ్ 35 ఓవర్లకు కుదించినట్లయితే ఇరు జట్లు కేవలం ఒక బంతితోనే బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ మార్పు జులై 2న జరగనున్న శ్రీలంక బంగ్లాదేశ్ మ్యాచ్ నుంచే అమలు కానుంది. ఈ మార్పు వన్డే ఫార్మాట్ పై ప్రభావం చూపే అవకాశం కూడా ఉంది. అలాగే క్రికెట్లో మరోకీలకమైన కంకషన్ సబ్ స్టిట్యూట్ రూల్ ను కూడా ఐసీసీ సవరించింది. మ్యాచ్ ప్రారంభం అవ్వకముందే ఇరు జట్లు ఐదేసీ సబ్ స్టిట్యూట్ ప్లేయర్ల జాబితా ఇవ్వాల్సి ఉంటుంది. దీనిలో ఒక వికెట్ కీపర్, ఒక్కో బ్యాటర్, పేస్ బౌలర్, స్పిన్నర్, ఆల్‌రౌండర్ ఉండాల్సిందే.మ్యాచ్ ఆడుతుండగాప్లేయర్ గాయపడి మైదానాన్ని వీడితే ఇంకో ఆటగాడిని అతని స్థానంలో కంకషన్ గా తీసుకుంటారు. ఇలా కంకషన్ గా వచ్చిన ప్లేయర్ బౌలింగ్ లేదా బ్యాటింగ్ చేయవచ్చు. ఇక ఈ కొత్త నిబంధనలు జూన్ 11 నుంచి డబ్ల్యూటీసీ ఫైనల్ ప్రారంభం కానుంది. లార్డ్స్ వేదికగా ఈ ప్రతిష్టాత్మక మ్యాచులో ఆస్ట్రేలియా సౌతాఫ్రికా తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచులో నిబంధనలు మార్పులేవి ఉండటం లేదు. తాజా డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్లో ఈ సవరించిన నిబంధన అమలు చేయనున్నారు అలాగే రివ్యూ, బౌండరీ లైన్ వద్ద క్యాచ్స్ అంశాల్లోనూ మార్పులు చేయనున్నట్లు సమాచారం.

# క్వార్టర్ ఫైనల్స్‌కు సిన్నర్



**న్యూఢిల్లీ:** రోలాండ్ గారోస్ టోర్నమెంట్‌లో టాప్ సీడ్ జానిక్ సిన్నర్ క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. పారిస్‌లో మంగళవారం జరిగిన ఈ టోర్నీలో 17వ సీడ్ ఆండ్రీ రుబ్లెవ్‌ను 6-1, 6-3, 6-4 తేడాతో టాప్ సీడ్ జానిక్ సిన్నర్ ఓడించాడు. దీంతో తన కెరీర్‌లో 11వ గ్రాండ్ స్లామ్ క్వార్టర్ ఫైనల్‌కు, రోలాండ్ గారోస్‌లో మూడవ స్థానానికి చేరుకున్నాడు. గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్‌లో సిన్నర్ వరుసగా 18వ మ్యాచ్ విజయం ఇది. సిన్నర్ ఇప్పటివరకు పారిస్‌లో 12 సెట్లలో కేవలం 30 ఆటలను మాత్రమే కోల్పోయాడు. గ్రాండ్ స్లామ్ ఈవెంట్లలో తన విజయ పరంపరను విస్తరించడం ద్వారా, ప్రపంచ నంబర్ 1 ఓపెన్ యుగంలో తొమ్మిదవ అజేయ స్థానం కోసం ఆండ్రీ అగస్సీ, బోరిస్ బెకర్, మాట్స్ విలాండర్‌లను సమం చేశాడు. మరో నాలుగు విజయాలు సాధిస్తే అతనికి తొలి రోలాండ్‌గారోస్ టైటిల్ మాత్రమే కాకుండా, ఆ అద్భుతమైన జాబితాలో ఏడవ స్థానాన్ని సాధించిన ఏకైక వ్యక్తిగా కూడా నిలవనున్నాడు. కాగా 2022 తర్వాత తొలిసారిగా తన సొంత మూడో రోలాండ్ గారోస్ క్వార్టర్ ఫైనల్ కోసం బిడ్డింగ్ చేస్తున్న రుబ్లెవ్ మ్యాచ్ అంతటా ఫస్ట్‌స్ట్రైక్‌ను కొనసాగించాడు. కానీ ఇటాలియన్ ఆటగాడు అరగంటలో మొదటి సెట్‌ను ముగించడంతో సిన్నర్ సొంత స్ట్రైక్‌ల ద్వారా పూర్తిగా అవుట్ అయ్యాడు. అయితే సిన్నర్ మూడు సెట్లలో 25 విన్నర్లను కొట్టాడు. రెండు గంటల మ్యాచ్‌లో ఎప్పుడూ సర్వీస్‌ను కోల్పోలేదు. చివరి రెండు సెట్లలో కలిపి ఒకే ఒక బ్రేక్ పాయింట్‌ను మాత్రమే ఎదుర్కొన్నాడు. అది మూడవ సెట్‌లో 2-2తో వచ్చింది, కానీ రుబ్లెవ్ రెండవ సర్వ్‌లో బ్యాక్‌హ్యాండ్ రిటర్న్‌తో కోర్టును కనుగొనలేకపోయాడు. మ్యాచ్‌లో 17వ సీడ్ ఆటగాడు చేసిన 39 అన్‌ఫోర్స్డ్ ఎర్రర్‌లలో ఇది ఒకటి. కాగా ర్యాంకింగ్స్‌లో వరుసగా 52వ వారం నంబర్ 1గా నిలిచిన సిన్నర్, తదుపరి ఎటిపి హెడ్2హెడ్ సిరీస్‌లో 3-1తో ఆధిక్యంలో ఉన్న అలెగ్జాండర్ బుబ్లిక్‌తో తలపడనున్నాడు. ప్రపంచ నంబర్ 62 బుబ్లిక్ గతంలో ఐదవ సీడ్ జాక్ డ్రేపర్‌ను ఓడించి చరిత్రలో సింగిల్స్ గ్రాండ్‌స్లామ్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్న తొలి కజకిస్తానీ వ్యక్తిగా నిలిచాడు.

# వాణిజ్యం

# నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, జూన్ 3:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు ఆరంభంలోనే తీవ్ర ఒడుదొడుకులకు లోనయ్యాయి. ఐటీ, ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాలు సూచీలను కిందకు లాగాయి. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ దీనికి తోడైంది. దీంతో ఆరంభంలో లాభాల్లో కదలాడిన సూచీలు,చివరకు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 81,492.50 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఓ మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచి ఇంట్రాడేలో 81,774.23 వద్ద గరిష్ఠాన్ని తాకింది. ప్రధాన షేర్లలో అమ్మకాలతో డీలా పడిన సూచి 80,575.09 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 636 పాయింట్ల నష్టంతో 80,737 వద్ద ముగిసింది. నిఫ్టీ 174 పాయింట్ల నష్టంతో 24,542.50 వద్ద ముగిసింది. అదానీ పోర్ట్స్, బజాజ్‌ఫిన్‌సర్వ్, బజాజ్‌ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటర్నల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టీసీఎస్, మారుతీ సుజుకీ, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, టాటా మోటార్స్, టాటా స్టీల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఎంఅండ్ఎం షేరు మాత్రమే లాభపడింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.56 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3,355 డాలర్ల వద్ద కొనసాగింది. ఆల్‌టైం గరిష్ఠానికి బ్యాంక్ నిఫ్టీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి ప్రధాన షేర్లు రాణించడంతో బ్యాంక్ నిఫ్టీ ఆల్ టైం గరిష్ఠాన్ని తాకింది. ఓ సమయంలో 56,161.40 వద్ద తాజా రికార్డును నెలకొల్పింది. తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో నష్టాల్లోకి జారుకుంది. కొన్ని రోజులుగా కొనుగోళ్లవైపు మొగ్గుచూపిన విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు గత రెండు ట్రేడింగ్ సెషన్ల నుంచి వరుసగా అమ్మకాలకు దిగారు. సోమవారం రూ.2,589 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఇది స్టాక్ మార్కెట్లపై ఒత్తిడి పెంచింది. అంతర్జాతీయ మార్కెట్లలో



బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 0.57 శాతం పెరిగి 65 డాలర్లకు చేరింది. ఒపెక్+ దేశాల నుంచి ఊహించిన దానికంటే తక్కువ ఉత్పత్తి నమోదు కావడం, రష్యాఉక్రెయిన్ యుద్ధ ఆందోళనలు.. వంటివి మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బ తీశాయి.

# భారత్‌తో త్వరలో ట్రేడ్ డీల్.. అమెరికా మంత్రి

**వాషింగ్టన్, జూన్ 3:** భారత్‌లో ట్రేడ్ డీల్ మరెంతో దూరంలో లేదని అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హోవార్డ్ లుట్నిక్ ఆశాభావం వ్యక్తం చేశారు. వాషింగ్టన్‌లో జరిగిన భారత్-అమెరికా వ్యూహాత్మక భాగ స్వామ్య వేదిక నాయకత్వ సదస్సులో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాలు సమష్టిగా ప్రయోజనాలను గుర్తించాయని పేర్కొన్నారు. ఇరు దేశాల చర్చలు చివరిదశకు చేరిన వేళ ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఇవి సుదీర్ఘకాలంగా జరుగుతున్న చర్చలను ముందుకు తీసుకెళ్లినట్లు వెల్లడించారు. సమీప భవిష్యత్తులోనే భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందాన్ని మీరు ఆశించవచ్చు. భారత్ సరైన వ్యక్తిని ఎంపిక చేసి పంపిస్తే, మా నుంచి చర్చలకు తగిన వ్యక్తిని పంపిస్తాం. అమెరికాతో ముందు ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకొన్న దేశాలకు మెరుగైన డీల్ లభిస్తుంది. జులై 4 నుంచి 9లోపు వచ్చే వారికి ఆ అవకాశం అందుకోవచ్చు అని లుట్నిక్ తెలిపారు. భారత్ కూడా ఈ వాణిజ్య ఒప్పందంపై ఆశాభావంగా ఉంది. ఇప్పటికే ప్రతిపాదిత ఒప్పందంపై న్యూఢిల్లీ చురుగ్గా పనిచేస్తోంది. దీనిపై కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్



మాట్లాడుతూ, ఇరు దేశాలు కలిసి పని చేయడంపై ఓ అభిప్రాయానికి వచ్చాయి. పరస్పరం మార్కెట్లలోకి ఇరుదేశాల వ్యాపారాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. మేము ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై పనిచేస్తున్నాం అని పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికా నుంచి వచ్చిన ఓ బృందం న్యూఢిల్లీలో పర్యటిస్తోంది. ఈ క్రమంలో చర్చలను ముందుకు తీసుకెళ్లి, జూన్ చివరికి వీటిని ఒకొలిక్కి తేనున్నాయి. 26శాతం ప్రతీకార సుంకాల నుంచి మినహాయింపు కోసం భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

# ఐదేళ్లలో 50 ఎయిర్‌పోర్టులు


**న్యూఢిల్లీ, జూన్ 3:** దేశవ్యాప్తంగా వచ్చే ఐదేళ్లలో 50 కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేసి మొత్తం ఎయిర్‌పోర్ట్‌ల సంఖ్యను 212కు పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం (ఐఎటిఎ) వార్షిక సమావేశంలో ఈ మేరకు కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. ఈ విస్తరణలో ఉడాన్ పథకం కీలకంగా వ్యవహరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దేశం అంతటా ప్రజలకు మరింత చౌకగా, అందుబాటు ప్రాంతాల్లో విమానప్రయాణం చేసేలా ఉడాన్ పథకం సంస్కరణలు తీసుకొస్తోంది. ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి 619 కొత్త మార్గాలను నెట్‌వర్క్‌లో జోడించింది. ఇది చిన్న



పట్టణాలు, నగరాలకు ప్రత్యక్ష విమాన కనెక్టివిటీని పొందేందుకు దోహదపడుతుంది. విమానాశ్రయాల సంఖ్యను విస్తరించడంపై ప్రభుత్వం దృష్టి సారించడంతోనే ఇది సాధ్యమవుతుందని మంత్రి చెప్పారు. ప్యాసింజర్ కనెక్టివిటీకి మించి భారత్ గ్లోబల్ మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్హాల్ (ఎంఆర్‌ఒ) హబ్‌గా కూడా నిలదొక్కుకుంటోంది. 2031 నాటికి ఎంఆర్‌ఒ విభాగం 4 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. దేశీయ, అంతర్జాతీయ విమానాల నిర్వహణ అవసరాలను తీర్చే ప్రపంచ స్థాయి సౌకర్యాలను సృష్టించే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.

# 300 మందికి మైక్రోసాఫ్ట్ ఉద్వాసన

**ముంబై, జూన్ 3:** ప్రముఖ సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ మైక్రోసాఫ్ట్ తాజాగా 300 మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించినట్లు కొన్ని నివేదికలు తెలిపాయి. మే నెలలో దాదాపు 6వేల మంది ఉద్యోగు లను తొలగించినట్లు తెలిపిన కొన్ని రోజుల్లోనే ఇలా మరో 300 మంది ఉద్యోగాలు కట్ చేయడం ఆందోళన కలిగిస్తుంది. ఈ తొలగింపులు సంస్థ విస్తృత సంస్థాగత పునర్నిర్మాణానికి అనుగుణంగా ఉన్నాయని కంపెనీ తెలిపినట్లు తెలిసింది. ఈ లేఆఫ్స్ ద్వారా కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, దీర్ఘకాల ప్రాధాన్యతలపై వనరులను కేంద్రీ కరించడం లక్ష్యంగా పెట్టుకు న్నట్లు పేర్కొంది. ఇటీవల టౌన్ హాల్‌లో మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల ఉద్యోగుల తొలగింపులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ లేఆఫ్స్ పనితీరుకు సంబంధించినవి కావని, వ్యూహాత్మక మార్పులో భాగంగా ఉన్నాయని ఆయన తెలిపారు. కృత్రిమ మేథ సామర్థ్యాలను మైక్రోసాఫ్ట్ వేగంగా విస్తరిస్తోంది. దాంతో ఎఐ మౌలిక సదుపాయాలు, దానిఅభివృద్ధి కోసం భారీగా పెట్టుబడులు పెడుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వివిధ ప్రాజెక్ట్‌ల్లో దాదాపు 30శాతం కోడ్ రాయడానికి సహాయపడుతుందని సత్య నాదెళ్ల తెలిపారు. ఇది ఆటోమేషన్, ఇంటెలిజెంట్ సిస్టమ్స్‌పై అధికంగా ఆధారపడడాన్ని సూచిస్తుందని



పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ తాజాగా ప్రకటించిన లేఆఫ్స్‌లో ఏ కేటగిరీ ఉద్యోగులను తొలగించిందో పేర్కొనప్పటికీ, క్రితం తొలగింపులో ప్రధానంగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ప్రాజెక్ట్ మేనేజర్లను లక్ష్యంగా చేసుకున్నారు. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయడంలో ఎఐ అసిస్టెడ్ కోడింగ్ టూల్స్‌ను మైక్రోసాఫ్ట్, మెటా ప్లాట్‌ఫామ్స్‌తో సహా ఇతర సంస్థలు ఎంచుకుంటున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంతర్గతంగా సంస్థల్లో తక్కువ మంది సిబ్బంది నియామకానికి కారణమవుతుందని సేల్స్‌ఫోర్స్ గత వారం తెలిపింది.

# పెరగనున్న ఉల్లి, టమాటా ధరలు!


**ముంబై, జూన్ 3:** ప్రస్తుతం కాస్త చౌకగా లభి స్తున్న ఉల్లిపాయ, టమాటాలు మరికొన్ని రోజుల్లో భారీగా ధర పెరిగే అవకాశం ఉంది. మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా ఉల్లిపాయ, టమోటా పంటలు దెబ్బతిన్నాయి. దీని కారణంగా టమాటాలు, ఉల్లిపాయల సరఫరా తగ్గింది. దీని ప్రభావం ధరలలో కనిపిస్తుంది. జూన్‌లోనే టమోటా ధర రిటైల్‌లో రూ.24 నుండి రూ.30కి పెరిగింది. ఇది రాబోయే రెండు వారాల్లో రెట్టింపు అవుతుం దని, నెలలో రూ.80 నుండి రూ.100కి చేరుకుంటుందని అంచనా. మరో వైపు, ఉల్లిపాయల ధరలు కూడా కిలోకు రూ.6 పెరిగాయి.రాబోయే ఒక నెలలో ఉల్లిపాయ ధర రూ.50కి చేరుకోవచ్చు. నిజానికి మే నెల రెండవ పక్షం రోజుల్లో మహారాష్ట్రలో ఉల్లిపాయ ధరలలో 20 శాతం పెరుగుదల కనిపించింది. దీని ప్రభావం దేశంలోని ఇతర మార్కెట్లలో లేదా దేశ రాజధాని ఢిల్లీలో కనిపిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఉల్లిపాయ, టమాటా రెండింటి పంట చాలా దారుణంగా ఉంది. భారీ వర్షాల ప్రభావం సరఫరాపై కూడా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో, ఉల్లిపాయ, టమాటా ధరలు మరింత పెరగవచ్చు. ఢిల్లీలో ఉల్లిపాయ, టమాటా ధరలు ఎంత పెరిగాయి. గత రెండు రోజుల్లో అంటే జూన్ 1, 2 తేదీలలో ఉల్లిపాయ, టమాటా ధరలు 40 నుండి 50 శాతం పెరిగాయి. మే 31న దేశ రాజధాని ఢిల్లీలో ఉల్లిపాయ రిటైల్ ధర కిలోకు రూ. 20 ఉండగా, జూన్ 2న అది కిలోకు రూ. 30కి పెరిగింది. మరోవైపు, గత



నెల చివరి రోజున టమాటా రిటైల్ ధర కిలోకు రూ.20గా ఉండగా, అది ఇప్పుడు కిలోకు రూ.35కి పెరిగింది.

# తగ్గనున్న వంట నూనెల ధరలు!

**న్యూఢిల్లీ, జూన్ 3:** ముడి వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో వచ్చే రెండు వారాల్లో రిటైల్ స్థాయిలో వంట నూనెల ధరలు 5-6శాతం తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇటీవలి కాలంలో దాదాపు 17శాతం పెరిగిన వంట నూనె ధరలు ఎట్టకేలకు దిగివచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. త్వరలోనే ఇది సింగిల్ డిజిట్‌కు చేరుకుంటుందని భావిస్తున్నట్లు నిపుణులు వెల్లడించారు. తగ్గిన సుంకాలవల్ల కలిగే ప్రయోజనం మరో 15 రోజుల్లో రిటైల్ ధరల్లో ప్రతిఫలిస్తుందని భావిస్తున్నారు. హోల్‌సేల్ మార్కెట్లు ఇప్పటికే ధరలు తగ్గుముఖం పట్టే సంకేతాలను చూపిస్తున్నాయని మార్కెట్ వర్గాలు తెలియచేస్తున్నాయి. ధరలదిద్దుబాటు కేవలం దిగుమతి చేసుకునే నూనెలకే పరిమితం కాదని కూడా తెలిపాయి. దిగుమతులపై ఆధారపడని ఆవనూనె కూడా వంటనూనెలపై కూడా 3-4శాతం తగ్గు దలను చూడవచ్చని తెలిపాయి. ముడి వంట నూనె, రిఫైన్డ్ ఆయిల్ సుంకాల మధ్య వ్యత్యాసం 12.5శాతం నుంచి 22.5 శాతానికి పెరగడం వల్ల కంపెనీలు ముడినూనెను దిగుమతి చేసుకుని దేశీయంగా శుద్ధి చేయడం చాలా ఖర్చుతో కూడుకుంది. అయితే తాజాగా 10 శాతం సుంకం తగ్గింపు నిర్ణయం ఈ విభాగంలోని వ్యాపారాలకు బూస్ట్‌గా నిలుస్తుందని కూడా తెలిపాయి. ప్రభుత్వ నిర్ణయంతో వంట నూనెల దేశీయ రిటైల్ ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.